|---|---|---|---|
| 270 | | కొండనాలుకకు | 2004 |
| 271 | | కొత్తచీపురు | 2005 |
| 272 | | కొత్తలోకం | 2005 |
| 273 | | తాతా నేను తెలుగు వాడినేనా? | 2007 |
| 274 | | తీర్పు | 1991 |
| 275 | | దూప | 1993 |
| 276 | | దేవుడు మాయమయ్యాడు | 2006 |
| 277 | | ధ్వని | 1993 |
| 278 | | నసీబు | 2002 |
| 279 | | పెండ్లిచూపులు | 2008 |
| 280 | | బదిలీ | 2008 |
| 281 | | మదర్‌టంగూ | 2006 |
| 282 | | ముసలం | 2009 |
| 283 | | రకం | 1993 |
| 284 | | రతం | 2002 |
| 285 | | లంచావతారం | 2006 |
| 286 | | వధువు కావాలి | 2008 |
| 287 | | వేదిక | 1992 |
| 288 | | సమత | 1993 |
| 289 | | సొబాను తెలుగు ఉగాది | 2009 |
| 290 | బోయిన భాస్కర్ | యామిని | 1992 |
| 291 | | గడ్డిపువ్వు | 1992 |

| | | | |
|---|---|---|---|
| 292 | | చురక (బాలల బొమ్మల కథల సంపుటి) | 1991 |
| 293 | | దైవాజ్ఞ | 1991 |
| 294 | | బొమ్మ మారింది | 1993 |
| 295 | | తొందరపాటు | 1993 |
| 296 | | గురువయ్య కక్కుర్తి | 1993 |
| 297 | | శేరుబియ్యం పని | 1994 |
| 298 | | తక్కువ శ్రమ ఎక్కువ పని | 1994 |
| 299 | | తేలు కుట్టిన దొంగ | 1994 |
| 300 | | సునందుడి తప్పు | 1994 |
| 301 | | పుల్లయ్య పని | 1994 |
| 302 | వాసాల నర్సయ్య | గురుదక్షిణ | 1995 |
| 303 | | నాలుగు గుద్దులు | 1995 |
| 304 | | చెడు స్నేహం | 1996 |
| 305 | | మంచి శుభ్రత | 1996 |
| 306 | | అత్తగారిల్లు | 1996 |
| 307 | | సహకారం | 1996 |
| 308 | | పెద్దలు పెద్దలే | 1997 |
| 309 | | అమ్మమాట | 1998 |
| 310 | | తలతీసిన గొయ్యి | 1998 |
| 311 | | కోశాధికారి ఎన్నిక | 1999 |
| 312 | | భలేకోతులు | 1999 |
| 313 | | యాదగిరి సన్యాసం | 1999 |

| | | | |
|---|---|---|---|
| 314 | | గురువయ్య సన్మానం | 1999 |
| 315 | | పోటి | 2000 |
| 316 | కె. వి. నరేందర్ | 'మనోగీతం' (సంపుటి) | 1991 |
| 317 | | మూగవోయిన నైటింగేల్ | 1991 |
| 318 | | సైనికుని ఉత్తరం | 1991 |
| 319 | | అక్రమం | 1991 |
| 320 | | ఆకురాలిన వసంతమై | 1991 |
| 321 | | ఏడడుగుల కింద | 1991 |
| 322 | | అద్దంలో అబద్దం | 1991 |
| 323 | | తెరతీయగ రాదా | 1991 |
| 324 | | ఓ మాధురి కథ | 1991 |
| 325 | | తెలుగు ప్రేమ | 1991 |
| 326 | | ఎడారి మృగం | 1991 |
| 327 | | చెల్లీ... కొత్త పెళ్ళి కూతురా | 1991 |
| 328 | | పేపర్‌లో ఆమె | 1991 |
| 329 | | నిన్నటిదాక శిలనైనా | 1991 |
| 330 | | ఈ కట్టెను కట్టెలు కాల్చకమానవు | 1991 |
| 331 | | దుశ్శాసనం | 1991 |
| 332 | | త్యాగమనే కావ్యంలో | 1991 |
| 333 | | దేవుడు విసిరిన రాళ్ళు | 1991 |
| 334 | | సున్నం కొట్టిన సమాధులు | 1991 |
| 335 | | ది సిటీ | 1991 |

| | | | |
|---|---|---|---|
| 336 | | అసంపూర్ణ చిత్రం | 1991 |
| 337 | | మరో మనోగీతం | 1991 |
| 338 | | తొందరపడి ఒక కోయిల | 1991 |
| 339 | | మబ్బు పట్టిన రాత్రి | 1991 |
| 340 | | 'అమ్మా' అంటే ఏంటి మమ్మీ | 1991 |
| 341 | | వానపాములూ కాటేస్తాయి | 1991 |
| 342 | | నిశ్చల నిశీధి | 1991 |
| 343 | | ఆమె | 1991 |
| 344 | | నిదురించే తోటలోకి | 1991 |
| 345 | | శాపగ్రస్తుడు | 1991 |
| 346 | | యుద్ధం (సంపుటి) | 1998 |
| 347 | | శత్రువు | 1998 |
| 348 | | మా తుఝే సలాం | 1998 |
| 349 | | పృథ్వీ | 1998 |
| 350 | | పేపర్‌బోయ్ | 1998 |
| 351 | | ముత్యమంత పలుకు | 1998 |
| 352 | | పసులు గాసే మొనగాడా... | 1998 |
| 353 | | బురదలో జాబిల్లి (సంపుటి) | 1998 |
| 354 | | ఎప్పుడూ ఎడారై | 1998 |
| 355 | | అమ్మ (సంపుటి) | 1999 |
| 356 | | అమ్మని పంచుకుందాం | 1999 |
| 357 | | అవిశ్వాసం | 1999 |

| | | | |
|---|---|---|---|
| 358 | | వెన్నెల | 1999 |
| 359 | | డెలివరీ | 1999 |
| 360 | | శై 'శవ'గీతం | 1999 |
| 361 | | గర్భగుడి | 1999 |
| 362 | | అమ్మ రాసిన ఉత్తరం | 1999 |
| 363 | | పొత్తి కడుపులో నెత్తుటి పుష్పం | 1999 |
| 364 | | ప్రస్థానం | 1999 |
| 365 | | అమ్మ డైరీలోంచి | 1999 |
| 366 | | నానమ్మ | 1999 |
| 367 | | మదర్2000 | 1999 |
| 368 | | దొరమల్లా వచ్చిందు | 2000 |
| 369 | | నడిపోడు | 2000 |
| 370 | | సూపర్ కిడ్ | 2000 |
| 371 | | రవిగాంచని చోట పైరవిగాంచున్ | 2000 |
| 372 | | పేదోడిగడీ | 2000 |
| 373 | | కాలుతున్న పూలతోట (సంపుటి) | 2000 |
| 374 | | ఘోస్ట్ రైటర్ | 2000 |
| 375 | | మార్పు | 2000 |
| 376 | | సర్పంచ్ గారి పిల్లి | 2000 |
| 377 | | వెంటాడే పిలుపు | 2000 |
| 378 | | గాలినైపోతాను గగనానికి | 2000 |
| 379 | | రంగుల కల | 2000 |

| | | | |
|---|---|---|---|
| 380 | | ఫైనాన్స్ భూతం | 2000 |
| 381 | | అత్తారింటికి దారేది | 2000 |
| 382 | | మ్యాచ్ ఫిక్సింగ్ (నాన్న సంపుటి) | 2000 |
| 383 | | మట్టి మనుసు | 2000 |
| 384 | | డియర్ ఫా | 2000 |
| 385 | | వై3కె | 2000 |
| 386 | | నాన్న డైరీ | 2000 |
| 387 | | డాడీ... డాడీ... | 2000 |
| 388 | | తెగిపోయిన పాట | 2000 |
| 389 | | ఆఖరిముద్దు | 2000 |
| 390 | | నాన్నని పంచుకుందాం | 2000 |
| 391 | | నాన్న గది | 2000 |
| 392 | | నాన్న తప్పిపోయాడు | 2000 |
| 394 | | అలసిపోయాను ప్రభు (నాతిచెరామి సంపుటి) | 2003 |
| 395 | | పరిహారం | 2003 |
| 396 | | దొరుంచుకున్న దేవక్క | 2003 |
| 397 | | హింసధ్వని | 2003 |
| 398 | | అవిశ్వాసం | 2003 |
| 399 | | అద్దంలో అబద్దం | 2003 |
| 400 | | గుండెనెందుకిచ్చావురా... దేవుడా | 2003 |
| 401 | | దేవుడు విసిరిన రాళ్ళు | 1991 |
| 402 | | చిగురుటాకు | 2003 |

| | | | |
|---|---|---|---|
| 403 | | రెప్పకింది ఉప్పెన | 2003 |
| 404 | | వెంటాడే పిలుపు | 2003 |
| 405 | | ఎ.బి.సి.డి. | 2003 |
| 406 | | సొంత ఇల్లు (సిటీ సంపుటి) | 2007 |
| 407 | | షపి బుక్ స్టాల్ | 2007 |
| 408 | | గాయాల చెట్లు | 2007 |
| 409 | | చిన్నీ ఆర్ట్స్ | 2007 |
| 410 | | వీకెండ్ | 2007 |
| 411 | | చీపురు | 2007 |
| 412 | | కటికోల్లు | 2007 |
| 413 | | గర్భగుడి | 2007 |
| 414 | | హిజ్రా | 2007 |
| 415 | | సిటి | 2007 |
| 416 | | విలేజ్ | 2007 |
| 417 | కొక్కుల పద్మావతి | పాలమీగడ | 1998 |
| 418 | | ప్రశంస | 2000 |
| 419 | | వారసురాలు | 2004 |
| 420 | | వీడని బంధాలు (సంపుటి) | 2000 |
| 421 | | ఎంతదాక నీ పయనం | 2000 |
| 422 | | ఒక అక్క కథ | 2000 |
| 423 | | కల | 2000 |
| 424 | | ఏ రకం జ్ఞానం | 2000 |

| | | | |
|---|---|---|---|
| 425 | | ఎదిగీ ఎదగని మనస్తత్వాలు | 2000 |
| 426 | | నిదానం ప్రధానం | 2000 |
| 427 | | న్యాయం చేకూర్చని చట్టం | 2000 |
| 428 | | సాగని నడక | 2000 |
| 429 | ముదిగంటి పాపిరెడ్డి | త్రోవ తప్పిన/తప్పని మనిషి | 2000 |
| 430 | | సుజాత | 2000 |
| 431 | | మమత | 2000 |
| 432 | | ఒత్తిడి | 2000 |
| 433 | | సాధ్యాసాధ్యలు | 2000 |
| 434 | | ఘరానదొంగ | 2000 |
| 435 | | దృఢ సంల్పం | 2000 |
| 436 | | విచిత్ర మనస్తత్వాలు | 2000 |
| 437 | | డబ్బు | 2000 |
| 438 | | ప్రభువు | 2000 |
| 439 | | వీడ్కోలు | 2000 |
| 440 | | యదార్థం | 2000 |
| 441 | | జీవితం | 2000 |
| 442 | | తగవు | 2000 |
| 443 | | అవసరం | 2000 |
| 444 | | ఆశ | 2000 |
| 445 | | ఏది నిజం ? | 2000 |
| 446 | | కుగ్రామం | 2000 |

| | | | |
|---|---|---|---|
| 447 | | ఆడ బతుకు | 2000 |
| 448 | | చివరి కాంక్ష | 2000 |
| 449 | | వాస్తవ భయం | 2000 |
| 450 | | ఇది కాదంటారా? | 2000 |
| 451 | కొక్కుల భాస్కర్ | తెగినపోగు | 1998 |
| 452 | మలయశ్రీ | సత్యం వధ ధర్మం చెర (ఐరేని కుండలు సంపుటి) | 1991 |
| 453 | | ఐరేని కుండలు | 1991 |
| 454 | | ఈ జీవితం ఒక వరమా? శాపమా? | 1991 |
| 455 | | హంతకుడు | 1991 |
| 456 | | ఇంద్రసభ | 1991 |
| 457 | | ఫారెన్ మొగుడు | 1997 |
| 458 | | ఎన్నికలు | 1997 |
| 459 | కాలువ మల్లయ్య | మా కథలు సంపుటి | 1991 |
| 460 | | ఆ ముగ్గురూ | 1991 |
| 461 | | వెంటాడే పాట | 1991 |
| 462 | | దొంగోడొచ్చిండు | 1992 |
| 463 | | కొత్తకలాలు | 1992 |
| 464 | | ఆకలి | 1992 |
| 465 | | అమ్మమ్మ | 1993 |
| 466 | | నేపథ్యం | 1993 |
| 467 | | పేగుబంధం | 1993 |

| | | | |
|---|---|---|---|
| 468 | | మరో గొంగళి పురుగు | 1994 |
| 469 | | బుద్ధగయ | 1994 |
| 470 | | చొందొర్సాని | 1994 |
| 471 | | అడ్డ | 1994 |
| 472 | | ఉరితాడు | 1995 |
| 473 | | భూమిస్వప్నం | 1995 |
| 474 | | ఎదురుచూపు | 1995 |
| 475 | | దొరగారి గడి | 1995 |
| 476 | | సంఘర్షణ | 1995 |
| 477 | | పురుగు | 1996 |
| 478 | | పంజరం | 1997 |
| 479 | | బాకీ బతుకులు | 1998 |
| 480 | | కరువు | 1998 |
| 481 | | ముగ్గురు మిత్రులు | 1998 |
| 482 | | హింస రచన (కాలువ మల్లయ్య కథలు సంపుటి) | 1991 |
| 483 | | టాకింగ్ డాల్ | 1991 |
| 484 | | జీవచ్చవం | 1991 |
| 485 | | అగ్నిగుండం | 1991 |
| 486 | | రూపాయి రూపాయి | 1991 |
| 489 | | అడవిగాచిన వెన్నెల | 1992 |
| 490 | | మళ్ళీ తల్లి ఒడిలోకి | 1993 |

| | | | |
|---|---|---|---|
| 491 | | గుప్పెడు మనుసు | 1993 |
| 492 | | మమతలేమరుగై | 1994 |
| 493 | | అల్లమురబ్బా | 1994 |
| 494 | | సృష్టికర్త ఆవేదన | 1994 |
| 495 | | ఎంగిలి చేత్తో | 1994 |
| 496 | | అమ్మ మీది సొమ్ములు | 1994 |
| 497 | | ఆంబోతు | 1994 |
| 498 | | గలుమ | 1995 |
| 499 | | నేలతల్లి | 1995 |
| 500 | | మస్కట్ మల్లయ్య | 1995 |
| 501 | | ఊంగరుమ్మడి బతుకు | 1995 |
| 502 | | అన్న | 1997 |
| 503 | | సృష్టికర్తల చిరునామా | 1997 |
| 504 | | నా తెలంగాణ | 1997 |
| 505 | | నిరుడు కురిసిన హిమ సమూహాలు | 1997 |
| 506 | | భద్రత | 1995 |
| 507 | | యుద్ధభూమి | 1998 |
| 508 | | దగా దగా | 1998 |
| 509 | | ఇమానంగా సెబుతున్న (అవ్వతోడు గిది తెలంగాణ సంపుటి) | 1998 |
| 510 | | పండుగనాడే మెతుకుల బువ్వ | 1998 |
| 511 | | బతుకుదెరువు లేకుంట పోయింది | 1998 |

| | | | |
|---|---|---|---|
| 512 | | ఆగమాగమయి పోయింది | 1998 |
| 513 | | కాట్లెకు పోతేనే తీరుద్దిగ | 1998 |
| 514 | | ఎడ్డిదై పోయిందూరు | 1998 |
| 515 | | అన్నం తినుడు రుసి కోసురమా? కడుపు నిండుటానిగా | 1998 |
| 516 | | బాల ముత్తయిదుపులింకా ఉన్నారు | 1998 |
| 517 | | ఏటికేతంబెట్టి ఎయిపుట్లు పండిత్తె | 1998 |
| 518 | | ఏడు వారాలనగల్దిగేసిండు | 1998 |
| 519 | | స్వాసంత్రమంటేందే...? | 1998 |
| 520 | | పొట్టోడుకని ఆరె సాంబయ్య గట్టోడే | 1998 |
| 521 | | అన్నమంటేంది... పరబ్రహ్మ స్వరూపం | 1998 |
| 522 | | పాలబుగ్గల సిన్నవాడా...? | 1998 |
| 523 | | తడిసి తడిసి మోపెడాయె | 1998 |
| 524 | | ఆనరాకుంటే పానంబొయ్యేదే | 1998 |
| 525 | | ఊరి ముత్తైదువ మిద్దె భూమక్క | 1998 |
| 526 | | పురాగ టిక్కటాసారు...? | 1998 |
| 527 | | గాయింత మడిసెక్కవోతెట్ల | 1998 |
| 528 | | అభిమానవతి సాకలొల్ల లింగవ్వ | 1998 |
| 529 | | ‘హరి’జనులేకాని హరి హరి దగ్గెరికిపోవద్దాల్లు | 1998 |
| 530 | | ఛీ ! యవ్వగాల్ల కాళ్ళు మొక్కడా | 1998 |
| 531 | | యారాలు చిన్నది కని పాలుచిన్నదా...? | 1998 |
| 532 | | మాకంటే పసురాలే నయ్యం | 1998 |

| | | | |
|---|---|---|---|
| 533 | | కల్లు మరిసిల్లి... గుళ్ళు మరిసి బళ్ళు చూడాలె | 1998 |
| 534 | | బడులే లేని పల్లెటూళ్ళలో... | 1998 |
| 535 | | అలుప సంతోషి నాగయ్య | 1998 |
| 536 | | బువ్వ లేకుంటెట్ల బతుకవలె | 1998 |
| 537 | | జనులనోల్లల్ల భారతం | 1998 |
| 538 | | దేవుళ్ళంటే... మతమంటె మాటలనుకుంటండ్రా... | 1998 |
| 539 | | కలియాన వైరాగెం | 1998 |
| 540 | | పసువుల గాల్చేటి ఈరమల్లయ్య | 1998 |
| 541 | | ఒక్క గొర్రెకు బ్యారం బెట్టెర కొచ్చాల మచ్చయ్య | 1998 |
| 542 | | దున్నపోతుల మల్లయ్య పటేలు | 1998 |
| 543 | | ఏరువాక సాగుమురో | 1998 |
| 544 | | మందమీద తోడేలు పడ్డట్టయింది | 1998 |
| 545 | | పరంపర (నేలతల్లి కథ సంపుటి) | 1991 |
| 546 | | సృష్టికర్త ఆవేదన | 1994 |
| 547 | | నేలతల్లి | 1995 |
| 548 | | దొరగారి భార్య | 1996 |
| 549 | | దాహం | 1997 |
| 550 | | కరువు | 1998 |
| 551 | | ద్రౌపది | 1999 |
| 552 | | మహాయజ్ఞం | 1999 |

| | | | |
|---|---|---|---|
| 553 | | ఇల్లు | 2000 |
| 554 | | మేము నుండి నేనులోకి | 2002 |
| 556 | | దేశంలో దొంగలుపడ్డారు | 2002 |
| 557 | | చెట్టు | 2003 |
| 558 | | గ్లో'బలైజేషన్' | 2003 |
| 559 | | తెల్లదుప్పటి | 2005 |
| 560 | | అక్షరాస్యత | 2005 |
| 561 | | స్వర్ణయుగం | 2006 |
| 562 | | హక్కు | 2008 |
| 563 | | అతడే చివరి తెలుగోడ...? | 2008 |
| 564 | | పరమాణువు | 2009 |
| 565 | | వానరావలె | 2009 |
| 566 | | పేగుమాడుతున్న వాసన | 2010 |
| 567 | | నెత్తుటి ప్రశ్న | 2010 |
| 568 | | ప్రకృతి అందాలు – విధ్వంస దృశ్యాలు | 2010 |
| 569 | తుమ్మేటి రఘోత్తంరెడ్డి | చావు విందు | 1991 |
| 570 | | ఉరి | 1992 |
| 571 | | జాడ | 1993 |
| 572 | | పనిపిల్ల | 1994 |
| 573 | | హంతకులు | 1997 |
| 574 | | కుంపటి | 1991 |
| 575 | | ఆచూకి | 1993 |

| | | | |
|---|---|---|---|
| 576 | అల్లం రాజయ్య | దయ్యాలు | 1993 |
| 577 | | యంత్రాలు | 1993 |
| 578 | | చమురు దొంగలు | 1993 |
| 579 | | ఒక తండ్రి | 1995 |
| 580 | | అతడు | 1995 |
| 581 | | తాగుడొద్దు తన్నులాటలొద్దు | 1995 |
| 582 | | గొడుగు | 1995 |
| 583 | | నిశ్శబ్ద తరంగాలు | 1995 |
| 584 | | చేపలు కప్పలు | 1998 |
| 585 | బెజ్జారపు వినో  కుమార్ | అంతరం (గవ్వల మూట సంపుటి) | 1994 |
| 586 | | అటాచ్‌మెంట్ | 1999 |
| 587 | | సంశయం | 1998 |
| 588 | | శిథిల గీతం | 1992 |
| 589 | | సముద్ర ముద్ర | 1992 |
| 590 | | నో మెషీన్ డే | 2001 |
| 591 | | ఐదో ఆశ్రమం | 1999 |
| 592 | | భూమి గాయం | 2000 |
| 593 | | సంక్రమణం | 1999 |
| 594 | | నాణానికి మూడో వైపు | 2000 |
| 595 | | శిథిల సంస్కృతి | 1997 |
| 596 | | చెదలు తినని ఆకాశం | 1992 |
| 597 | | గవ్వలమూట | 2002 |

| | | | |
|---|---|---|---|
| 598 | ఆడెపు లక్ష్మీపతి | నాలుగు దృశ్యాలు (సంపుటి) | 1997 |
| 599 | | అనివార్యం | 1991 |
| 560 | | ఆక్రోశం | 1991 |
| 561 | | నిశ్చలన చిత్రం | 1992 |
| 562 | | ముసల్దానిముల్లె | 1993 |
| 563 | | అనులోమం | 1994 |
| 564 | | జీవన్మృతుడు | 1995 |
| 565 | | తిర్యగ్రేఖ | 1996 |
| 566 | | విశిష్టగురుత్వం | 1996 |
| 567 | | వ్యభిచారం | 1997 |
| 568 | బి. ఎస్. రాములు / సత్యం / ప్రభాకర్/ మయూరి / కృషణమూర్తి | పాలు (సంపుటి) | 1991 |
| 569 | | బతుకు పయనం (సంపుటి) | 2005 |
| 570 | | బి.ఎస్. రాములు కథలు (సంపుటి) | 1998 |
| 571 | | వేపచెట్టు (సంపుటి) | 2003 |
| 572 | | అడవిలో వెన్నెల | 1993 |
| 573 | | మమతలు మానవ సంబంధాలు (సంపుటి) | 2000 |
| 574 | | తేనెటీగలు (సంపుటి) | 2004 |
| 575 | | ఇంటల్లుడు | 2005 |
| 576 | | ఇల్లాలు | 1991 |
| 577 | | ఐదవవాడు | 2000 |
| 578 | | కలహం | 1991 |
| 579 | | కామన్‌వెల్త్-1 | 2002 |

| | | | |
|---|---|---|---|
| 580 | | గాడిద | 1997 |
| 581 | | చెలిమ | 1997 |
| 582 | | చేయూత | 2000 |
| 583 | | జైలుజీవితం | 2005 |
| 584 | | తల్లిపాలు | 1999 |
| 585 | | తల్లిపాలుపిల్లడు | 1996 |
| 586 | | తులసి | 1999 |
| 587 | | తెల్లబట్ట – 1 | 1997 |
| 588 | | దక్షయజ్ఞం | 1997 |
| 589 | | దుస్తులు | 1997 |
| 590 | | నానమ్మ | 2004 |
| 591 | | పంజరం | 1999 |
| 592 | | పాతచీర | 1999 |
| 593 | | పారసైట్లు | 2000 |
| 594 | | పాలు | 1991 |
| 595 | | ప్రశాంతం | 2003 |
| 596 | | ప్రేమ | 1995 |
| 597 | | ప్రేమధార | 2000 |
| 598 | | ప్రేమికులు–1 | 1999 |
| 599 | | బంధీ | 1995, 1998 |
| 600 | | బడి | 1991 |

| | | | |
|---|---|---|---|
| 601 | | బతుకు పయనం | 2005 |
| 602 | | బరువు | 1995 |
| 603 | | మనుషులు కలిసిన శుభవేల | 1999 |
| 604 | | మమత | 1999 |
| 605 | | మలుపులు | 1999 |
| 606 | | మాయ | 1997 |
| 607 | | మార్పు | 1995 |
| 608 | | మెరుగు–1 | 1997 |
| 609 | | రాజకీయం | 1999 |
| 610 | | రియల్ఎస్టేట్ | 1996 |
| 611 | | వరలక్ష్మి | 1999 |
| 612 | | వరుసలు | 1999 |
| 613 | | వారసత్వం | 1999 |
| 614 | | వేదవతి | 1999 |
| 615 | | వైరుధ్యాలు | 1991 |
| 616 | | సంబంధం | 2000 |
| 617 | | సదువు | 1996 |
| 618 | | సహజాతాలు | 1991 |
| 619 | | సహజీవనం | 1999 |
| 620 | | స్మృతి | 1997 |
| 621 | | వేపచెట్టు | 2000 |
| 622 | | రాజయోగి చెప్పుల స్వామి | 2006 |

| | | | |
|---|---|---|---|
| 623 | | నాగశాల | 2001 |
| 624 | | భీమన్న | 2006 |
| 625 | | ఎవరికివారే | 2004 |
| 626 | | ఎనకట ఏముండె (తేనెటీగలు సంపుటి) | 1997 |
| 627 | ఉలి (ఉప్పుల లింగయ్య) | రాతి తేమ | 1999 |
| 628 | రేగులపాటి విజయలక్ష్మి | ప్రతీకారం (పరిష్కారం సంపుటి) | 1991 |
| 629 | బి.వి.ఎన్. స్వామి | సదువు | 2000 |
| 630 | | ఇబ్బంది | 2000 |
| 631 | | పరీక్ష | 2000 |
| 632 | | చావు ప్యాకేజి | 2010 |
| 633 | ఎనుగంటి వేణుగోపాల్ | క్షమించు కన్నా (అమ్మానాన్న సంపుటి) | 1995 |
| 634 | | ఋణం | 1997 |
| 635 | | ఎవరుపిలిచినా ఆ రెండక్షరాలే | 1998 |
| 636 | | పండుటాకులు | 2000 |
| 637 | | వసంతం ఎవరి సొంతం | 2007 |
| 638 | | అమ్మనై కరిగిపోతా | 2007 |
| 639 | | కన్నీటి కావ్యం | 2007 |
| 640 | | అమ్మ ఆవేదన | 2007 |
| 641 | | కనురెప్పలు | 2007 |
| 642 | | అమ్మనిర్ణయం | 2007 |
| 643 | | బాధ్యత | 2007 |
| 644 | | కన్నకొడుకు | 2007 |

| | | | |
|---|---|---|---|
| 645 | | పుత్రధర్మం | 2007 |
| 646 | | అమ్మనై లాలిస్తా | 2007 |
| 647 | | పంపకాలు | 2007 |
| 648 | | గోపాలం ప్రేమకథ (గోపాలం హాస్యకథలు) | 2008 |
| 649 | | వీరి వీరి గుమ్మడిపండు వీరి పేరెంటి | 2008 |
| 650 | | రామవ్వ గారి మనవడు | 2008 |
| 651 | | పాపం గోపాలం | 2008 |
| 652 | | యమలోకంలో భూలోకం | 2008 |
| 653 | | తగినశాస్తి | 2008 |
| 654 | | కథ మలుపు తిరిగింది | 2008 |
| 655 | | కవి గోపాలం | 2008 |
| 656 | | గోపాలం నాలిక్కరుచుకున్నాడు | 2008 |
| 657 | | బాస్స్.... | 2008 |
| 658 | | 2057 | 2008 |
| 659 | | నన్ను దోచుకుందువటే | 2008 |
| 670 | | మనసంతా నువ్వే (నవరసభరితం సంపుటి) | 2009 |
| 671 | | ఆషాఢమా మాకీ వగపెందుకే | 2009 |
| 672 | | ఆపరేషన్ సక్సెస్ | 2009 |
| 673 | | భలేవారండి మాంగారూ | 2009 |
| 674 | | పసందైన వంటకంబు | 2009 |
| 675 | | భవతీ భిక్షాందేహి | 2009 |
| 676 | | ఎడారిలో వసంతం | 2009 |

| | | | |
|---|---|---|---|
| 677 | | తల్లిమనసు | 2009 |
| 678 | | రుద్ర భైరవి | 2009 |
| 679 | | మా తుఝే సలామ్ | 2009 |
| 680 | | సెల్యూట్ | 2009 |
| 681 | | నీడలా మృత్యువు | 2009 |
| 682 | | వరుడు కావలెను | 2009 |
| 683 | | ది రేప్ | 2009 |
| 684 | | మగాడు | 2009 |
| 685 | | సీతే రాముడి కట్నం | 2009 |
| 686 | | ఆపద మొక్కులవాడు | 2009 |
| 687 | | మిలీనియం బేబి | 2009 |
| 688 | | లాలిపాటనై | 2009 |
| 689 | కూతురు రాంరెడ్డి | సంక్రాంతి కానుక (కాలుతున్న కట్టెలు సంపుటి) | 2010 |
| 690 | | పోరుబాట | 2010 |
| 691 | | కాగల కార్యం | 2010 |
| 692 | పూడూరి రాజిరెడ్డి | చినుకు రాలినది, చింతకింది మల్లయ్య | 2008 |
| 693 | అందె వెంకటరాజము | అర్ధరాత్రి సుప్రభాతం | 2006 |
| 694 | | పసివాని మూడో పెండ్లి | 2006 |
| 695 | | మైసమ్మ భయం | 2006 |
| 696 | | ప్రాథమిక ఉపాధ్యాయునికి సాష్టాంగ నమస్కారం చేసిన జిల్లా విద్యాధికారి | 2006 |

| | | | |
|---|---|---|---|
| 697 | | అంగడి వింతలు | 2006 |
| 698 | | విచిత్రమైన భక్తురాలు | 2006 |
| 699 | | కోతల రాయల్లు | 2006 |
| 700 | | మృత్యువును పిలిచిన తల్లి | 2006 |
| 701 | | మొండి ప్రయాణికుడు – బండ కండక్టరు | 2006 |
| 702 | | మనిషి దయ్యం | 2006 |
| 703 | | దురవస్థలో పడిన ఆర్య సమాజ భవనం | 2006 |
| 704 | | తలను బోడి చేసిన దొంగసబ్బు | 2006 |
| 705 | | పిస వెర్రివాడు | 2006 |
| 706 | | బస్సు దోపిడి నుండి కాపాడిన దేవుడు | 2006 |
| 707 | | యోగుల మహిమలు | 2006 |
| 708 | | అధ్యాపకుల ద్వంద్వయుద్ధం | 2006 |
| 709 | | మల్లెపూల బేరం | 2006 |
| 710 | | ఎవరి భయం వారిది | 2006 |
| 711 | | గణేశ నవరాత్రోత్సవాలెందుకు? | 2006 |
| 712 | | ఎన్నికల జాతర | 2006 |
| 713 | | సభలో చప్పట్లు | 2006 |
| 714 | | పాములవాండ్ల పెండ్లికి విచిత్ర వరదక్షిణ | 2006 |
| 715 | | లోకానుభవం లేని ప్రధానోపాధ్యాయుడు | 2006 |
| 716 | | వేళాపాళా లేని అర్ధరాత్రి మైకులో రికార్డు పాటలు | 2006 |
| 717 | | చిత్రమైన జిహ్వాచాపల్యం | 2006 |

| | | | |
|---|---|---|---|
| 718 | | నిదురపోతు పంతులు | 2006 |
| 719 | | రావిచెట్టును కౌగిలించుకుంటే సంతానం కలుగుతుందా? | 2006 |
| 720 | | విచిత్రమైన దోపిడి | 2006 |
| 721 | | అర్థం కాక జరిగిన అనర్థాలు | 2006 |
| 722 | | ప్రాణం మీదికి తెచ్చిన పిశాచం | 2006 |
| 723 | | శిక్షార్హులైన అరసికులు | 2006 |
| 724 | | విందులో సంకటం | 2006 |
| 725 | | అర్థమైందా? | 2006 |
| 726 | | వెంటబడిన కామినీ భూతం | 2006 |
| 727 | | బడి తనిఖీలో తడబాట్లు | 2006 |
| 728 | | ఎత్తు పెరిగిన మరుగుజ్జు | 2006 |
| 729 | | బలవంతపు భూత చికిత్స | 2006 |
| 730 | | యక్షగానం విచిత్రాలు | 2006 |
| 731 | | సైకిల్ నడిపే అభ్యాసం | 2006 |
| 732 | | గడుసరి విద్యార్థి | 2006 |
| 733 | | బస్సు ప్రయాణికుల తరణోపాయం | 2006 |
| 734 | | పండితం మన్యుడు | 2006 |
| 735 | | విచిత్రమైన సాంప్‌వాలా బాబా | 2006 |
| 736 | | గోండుల విలక్షణ సంస్కృతి | 2006 |
| 737 | | అనుమానాల స్కూళ్ల డిప్యూటి ఇన్స్పెక్టరు | 2006 |
| 738 | | డొక్కు బస్సు ఇక్కట్లు | 2006 |

| | | | |
|---|---|---|---|
| 739 | | బడి పంతుళ్ల విచిత్ర శిక్షలు | 2006 |
| 740 | | దురహంకారి ప్రయాణికుని పాట్లు | 2006 |
| 741 | | పరమ లోభుల దురవస్థలు | 2006 |
| 742 | | కాపీ కొట్టిన ఎమ్మెకాంద్రు | 2006 |
| 743 | | ఎం.ఎల్.ఏ గా సంభావించబడిన లెక్చరర్ | 2006 |
| 744 | | భార్యాశంకితుని రాక్షస చేష్టలు | 2006 |
| 745 | | అపశబ్ద భయం నాస్తి | 2006 |
| 746 | | జ్యోతిష పండితుని ఆశ్చర్యకరమైన జోస్యాలు | 2006 |
| 747 | | ఉపాధ్యాయుల ట్రేనింగులో అభ్యసన పాఠాల వింతలు | 2006 |
| 748 | | వీధి నాటకంలో విచిత్రాలు | 2006 |
| 749 | | అభినవ పరమానందయ్య శిష్యుడు | 2006 |
| 750 | | పంచావధానం | 2006 |
| 751 | | మారిన చలనచిత్రం | 2006 |
| 752 | | యోగి జోలికి పోయిన దుర్మార్గుడు | 2006 |
| 753 | | పరమ దుర్మార్గుడైన విద్యార్థి | 2006 |
| 754 | | గాలిలో ఎగిరే దీపాలు | 2006 |
| 755 | | పాదరక్షల ప్రహసనం | 2006 |
| 756 | | అంగడి బడి | 2006 |
| 757 | | రావణునికి భయపడిన హనుమంతుడు | 2006 |
| 758 | | పరమలోభి | 2006 |
| 759 | | కోయవాని జోస్యం | 2006 |

| | | | |
|---|---|---|---|
| 760 | | పూజ్యగురువును అవమానించిన ఫలం | 2006 |
| 761 | | భూతం కాని భూతం | 2006 |
| 762 | | పిసినిగొట్టు భూస్వామి | 2006 |
| 763 | | పెండ్లి సంబరం | 2006 |
| 764 | | గురుల అయ్యగారు | 2006 |
| 765 | వొడ్నాల సూర్య | కథ్రోడు | 2009 |
| 766 | | తోడు | 2004 |
| 767 | సబ్బని లక్ష్మీనారాయణ | బాధ్యత | 2002 |
| 768 | | నైజం | 2002 |
| 769 | | అతని అక్షరం మీద చెవి పెట్టి వినండి | 2004 |
| 770 | పెరికరాజు | విధి | 2002 |
| 771 | | మా అమ్మ | 2010 |
| 772 | పూదురి రాజిరెడ్డి | చినుకు రాలినది | 2010 |
| 773 | నూతన్ రాజు పవన్ ) | పిరికిబాట | 1993 |
| 774 | (కుమార్ రాజు | సాసంత్రం | 1993 |
| 775 | ఎం శ్రీనివాస రావు. (ఎం ,కరుణాకర్ ,ఆర్.ఎస్. ప్రభాకర్) | హసీనా | 1992 |
| 776 | పల్లె సురేశ్ బాబు | మనుసు లోగిళ్ళు | 1991 |
| 777 | | గుండెలో సవ్వడి | 1992 |
| 778 | నేరెళ్ళ శ్రీనివాస్‌గౌడ్ | కులవృత్తి | 2002 |
| 779 | | కల్పవృక్షం | 2002 |

| | | | |
|---|---|---|---|
| 780 | | కుట్ర | 2005 |
| 781 | | మార్పు | 2006 |
| 782 | | కాల సర్పం | 2008 |
| 783 | | మా బతుకులు | 2007 |
| 784 | | కల్లుమందువ | 2007 |
| 785 | | ధ్వంసం | 2007 |
| 786 | | ముండరాలు | 2007 |
| 787 | | కాటమయ్య | 2008 |
| 788 | | బంధుత్వం | 2004 |
| 789 | | బతుకమ్మ | 2005 |
| 790 | | చెరువు | 2005 |
| 791 | | ఇత్తడి కుండలు | 2005 |
| 792 | | పేదోళ్ళ బతుకులు | 2005 |
| 793 | | మురికి | 2004 |
| 794 | | అన్నదాత | 2002 |
| 795 | | క్షౌరశాల | 2005 |
| 796 | | ముంబాయి రైతు | 2005 |
| 797 | | మంత్రి | 2008 |
| 798 | | భూమి | 2009 |
| 799 | | పోరంబోకు | 2010 |
| 800 | | తుమ్మచెట్లు | 2008 |
| 801 | | ఆదర్శం | 2010 |

| | | | |
|---|---|---|---|
| 802 | | అక్క | 2006 |
| 803 | | సర్పంచ్ | 2010 |
| 804 | | ఉపాధి | 2010 |
| 805 | | హనుమంతుని పాదాలు | 2010 |
| 806 | | ఉప్పలం | 2010 |
| | | | |
| | | | |
| 807 | వేముల ప్రభాకర్ | బతుకుతొవ్వ | 1998 |
| 808 | | సప్త గోదావరి | 2004 |
| 809 | వెల్దండి శ్రీధర్ | పొక్కిలి | 2006 |
| 810 | | ఆరుద్ర పురుగు | 2007 |
| 811 | | మరణ మృదంగం | 2010 |

ఈ మూడవ తరంలో వచ్చిన కథాసాహిత్యం రాసిన రచయితల్లో సమాజంలో జరుగుతున్న అన్యాయాలను ఎదురించి పోరాడే తత్త్వాన్ని అలవరచుకొని కథలు రాయడంలో నిష్ణాతులుగా తయారయ్యారు. ప్రపంచీకరణను ధిక్కరిస్తూ, వివక్షను సవాలు చేస్తూ దేశీయతను, గ్రామీణీకరణను ప్రేమిస్తూ, పని సంస్కృతిని గౌరవించే కథలు ఈ తరంలో అధికంగా వచ్చాయి.

తెలుగు కథకు శాశ్వత కథాకేంద్రంగా ఈ జిల్లా కథాసాహిత్యం ఏర్పడే విధంగా కథాసాహిత్యం వెలువడింది. ఈ జిల్లా రచయితల కథలు వివిధ కథాసంకలనాల్లో, సంపుటాల్లో చోటు చేసుకొని

కరీంనగర్ కథను విశ్వవ్యాప్తం చేస్తున్నాయి. ఈ తరంలో రాసిన, రాస్తున్న కథకులు కొత్తగా కలం పట్టి కథలు రాస్తున్న వారికి మార్గదర్శకంగా నిలబడ్డారు.

# అధ్యాయం - ౨

# కరీంనగర్ జిల్లా కథాసాహిత్యం –వస్తు వైవిధ్యం

# అధ్యాయం - ౨

# కరీంనగర్ జిల్లా కథా సాహిత్యం - వస్తు వైవిధ్యం

## ౨.౧. కరీంనగర్ జిల్లా కథా సాహిత్యం - వస్తువు వర్గీకరణ :

"వస్తువు, ఇతివృత్తం అనే పదాలను సమానార్థకాలుగా వ్యవహరిస్తున్నాం. కానీ, ఈ రెంటికీ మధ్య కొంత వ్యత్యాసం ఉంది. రచయిత తన రచనకు స్వీకరించిన ముడిసరుకు వస్తువు. రచయిత చేతిలో ఒక 'ప్రక్రియ' ఆకృతిని పొందడంలో ఆ ముడి సరుకు పొందిన రూపం ఇతివృత్తం" (శివప్రసాద్, వల్లూరు (సంపా): 2016; పుట :70).

కథకు వస్తువే ప్రధానంగా కనిపిస్తుంది. రచయిత చెప్పే ప్రధాన విషయాన్ని వస్తువు అనవచ్చు. Content అనే ఆంగ్లపదానికి వస్తువు అని తెలుగులో వాడుతున్నాం. "సాహిత్యంలో వ్యక్తమయ్యే ప్రధాన భాగాన్ని వస్తువనవచ్చు. రచయిత సాహిత్యంలో వివరించిన ఆశయాన్ని వస్తువుగా చెప్పవచ్చు." ( మధుసూధన రావు. త్రిపురనేని : 1997, పుట:13). "నిగూఢ బీజస్థితి నుంచి వెలికివచ్చిన విషయాంకురం కథా వస్తువు. వికాసోన్ముఖత దీని స్వభావం. ప్రేరక బీజం ఏదైనప్పటికీ దానిలో ఉండే ఒకానొక విలక్షణత రచయితను ఆకట్టుకున్నప్పుడు కథావస్తువు రూపొందుతుంది" (దక్షిణామూర్తి.పోరంకి : 1988, పుట: 239) రచయిత ఎంచుకున్న అంశమే వస్తువు.

"ఒకానొక దృగ్విషయంలో ప్రత్యేకంగా నియమబద్ధంగా ఉన్న మూలకాల క్రమవిధానాల మొత్తమే వస్తువు. మనిషి, మానవ సంబంధాలు సామాజిక జీవితం వస్తువు అవుతుంది. కవిత్వంలో

వ్యక్తమయ్యే ప్రధానమైన concept ని వస్తువుగా చెప్పుకోవచ్చు.” (లక్ష్మీ కాంతం, పింగళి. 1986. పుట : 39). రచనలో వ్యక్తమయ్యే ప్రధానమైన అంశాన్నే వస్తువుగా చెప్పవచ్చు. “వస్తురూపాల సారంశమే కథ, స్థలకాలాల్ని వదిలి జీవితముండదు. జీవితాన్ని చిత్రించే కథ స్థలకాలాల్ని వదలదు”. (శ్రీధర్, వెల్దండి. (సంపా). 2015:257).

సమాజం, సాహిత్యం రెండూ ఒకదానితో ఒకటి ముడిపడి ఉంటాయి. మారుతున్న కాలానికి అనుగుణంగా సమాజంలో మార్పులు రావడం అనేది సహజంగానే కనిపిస్తున్నది. ఈ మార్పు అనేది సమాజానికి మేలు కలిగించే దిశగా ముందుకెలితే బాగానే ఉంటుంది. దానితో పాటు మారుతున్న కాలాన్ని దృష్టిలో ఉంచుకొని సమాజంలోని విషయాలను సాహిత్యంతో జోడించి సమాజాన్ని ముందుకు నడిపిస్తున్న సాహితీవేత్తలు కూడా ముఖ్యమే. ప్రపంచంలో జరుగుతున్న ప్రతి విషయాన్ని కూడా నిక్కచ్చిగా తమ సాహిత్యంలో ప్రత్యక్షంగానో, పరోక్షంగానో తెలియజేసేవారు ఒక సాహితీవేత్తలే. ప్రపంచ చరిత్రలో సామాజికంగా జరిగే విషయాలు కూడా తెలంగాణపై ప్రభావాన్ని చూపెడతాయి. అందులో పోరాటాల పురిటిగడ్డగా చెప్పుకునే మన కరీంనగర్ జిల్లా అంతో కొంతో ప్రభావం కనిపిస్తుంది. ఇక్కడి సాహితీవేత్తలు ఆ విషయాలకనుకూలంగా తమ సాహిత్యాన్ని సమాజంలోకి తీసుకుపోవడంలో ముందుంటారు.

1990 కి ముందు వరకు ఒక రకమైన పరిణామం అయితే తర్వత జరిగిన పరిణామాలు వేరుగా కనిపిస్తాయి. 1990 నాటికి భారతదేశంలో ఆర్థికమాంధ్యం ఏర్పడింది. విదేశీ బకాయిలు చెల్లించలేని స్థితికి వచ్చింది. అలా ఆర్థిక మాంధ్యం ఏర్పడటంతో ప్రపంచబ్యాంకు దగ్గర చేయి చాపాల్సిన పరిస్థితి ఏర్పడింది. దాంతో ఆ బ్యాంకు నియమాలన్నింటికి ఒప్పుకోవడం వలన ఆర్థిక

సవరణలు చేయాల్సి వచ్చింది. “1990 నాటికి భారతదేశం ప్రపంచబ్యాంకు ఒప్పందాలకు తలవొగ్గి నూతన ఆర్థిక విధానాలకు శ్రీకారం చుట్టింది.” (కథ 2000 , ఈ దశాబ్ది తెలుగు కథ, కాత్యాయని విద్మహే వ్యాసం, పుట: 159). ఇలాంటి విషయాలు తమ తమ రచనల్లో ఏదో ఒక ప్రక్రియ రూపంలో ప్రజలకు తెలియజేసే ప్రయత్నం చేసారు. “1990 లో ప్రారంభమైన దశాబ్దం తెలుగు కథకు స్వర్ణయుగం లాంటిదే. 1990 కంటే ముందువచ్చిన కథల కంటే వస్తువైవిధ్యం, శిల్పనిర్మాణంతో కూడిన చక్కని కథలొచ్చాయి” (విద్యాదేవి,ఎ : 2012; పుట: 57). 1990 కన్నా ముందు వచ్చిన కథల్లో వస్తువు ఒకే రీతిలో ఒకే మూస పద్దతిలో కనిపించినప్పటికి ఆ తర్వాత వచ్చిన కథల్లో జీవిత వాస్తవికథను చిత్రించే కథలు ఎక్కువగా రావడం జరిగింది. “దైనందిన జీవితంలో మనిషి నడకలో, నడతలో రాజకీయ, ఆర్థిక, సామాజిక ప్రభావాల వలన... అతనొక వైరుధ్యాల పుట్టగా మారిపోయాడు. సమాజం చీలికలూ, పీలికలూ అయిపోతునకొద్దీ, మనిషిని ‘స్వప్రయోజం’ ఒక్కటే శాసించే పరిస్థితి వచ్చేసింది” (విహారి, తెలుగు కథానిక ప్రస్థానం, 2015; పుట: 149). సమాజంలో మనిషి రాజకీయంగా, ఆర్థికంగా వచ్చిన మార్పుల వలన నేను, నాది, నా కుటుంబం మాత్రమే అనుకునే స్థాయికి దిగజారి మానవత్వాన్ని మంటకలుపుతున్న దృశ్యాలు మనకు కళ్ళకు కట్టినట్లుగా కనిపిస్తున్నాయి.

“స్వాతంత్ర్యం వచ్చాక కులవృత్తులకు ప్రాధాన్యం ఇవ్వాలని గాంధీజి లాంటి వాళ్ళు ప్రయత్నించినా అవి నిలబడలేదు. వృత్తులు మారినా కులాలు మాత్రం మారలేదు. దీనివల్ల ఆచార వ్యవహారాలు, సంప్రదాయాలు ప్రత్యేకతను పొంది కుల సంప్రదాయాలు, వర్గ సంప్రదాయాలు విడివిడిగా ఏర్పడ్డాయి” (శోభా, పేరిందేవి,2015 : పుట: 54). టెక్నాలజీ పెరగటం వలన

వృత్తులకు అంతరాయం ఏర్పడుతుంది. దానితో ఏ కులం వారు ఏ వృత్తి చేస్తున్నారో అర్థం కావడంలేదు. ఇంతకుముందు మంగలి వృత్తి వారు మాత్రమే ఆ వృత్తి చేసేవారు కాని ఇప్పుడు పట్టణాలలో ఆధునిక టెక్నాలజి పెరగడం వలన బ్యూటీసెలూన్లు పెరిగి ఆ వృత్తి ఏ కులస్థుడు చేస్తున్నాడో తెలియకుండా మారింది. వారి సాంప్రదాయాలకు మాయలేని మచ్చగా మారింది.

జీవితంలో మనిషి పుట్టుకనుండి చావు వరకు మనుగడ సాగించడానికి అనేక సమస్యలను, ఆటుపోట్లను ఎదురించాల్సి వస్తుంది. వాటిని ఎదురించే క్రమంలో సమాజంలోని కొన్ని పరిస్థితుల ప్రభావాలు మనిషిపై పడుతాయి. తెలంగాణలో భాగమైన ఈ జిల్లా పైన కూడా ఆర్థిక విధానాల ప్రభావం, ఉద్యమాల ప్రభావం, మనం అనుకుంటున్న ప్రపంచీకరణ ప్రభావం ఎక్కువగానే కనిపిస్తున్నాయి. ఇవి మనిషిని సామాజికంగా, ఆర్థికంగా ఎంతో దెబ్బతీసాయని చెప్పవచ్చు. దీనితో పల్లెల్లో ప్రశాంతమైన జీవితాన్ని నివసించే ప్రజలు పట్టణాలకు ఒక కార్మికునిగా వలస వెళ్ళడం, అక్కడ కూడా అనేక కష్టాలను ఓర్చుకొని చివరకు ఆత్మహత్యలు చేసుకోవడం, రైతులు అనేక రకాలుగా ఇబ్బందులను ఎదుర్కోవడం అప్పుల కూపంలో కొట్టుమిట్టాడుతూ ఆత్మహత్యలు చేసుకోవడం, ప్రపంచీకరణ దుష్ఫలిత ప్రభావంతో పల్లెల్లో కులవృత్తులు చేసుకొని బ్రతికే వారందరు బజారుపాలవడం, నిరుద్యోగం, ప్రజలపై రాజకీయాల ప్రభావం, శ్రామికదోపిడి జరగడం, మానవ సంబంధాల్లో మార్పులు రావడం, మనిషికి మనిషి సహాయం చేసే మంచితనం కరువవ్వడం, పర్యావరణం విధ్వంసం అవడం, దళితులపై వివక్ష చూపడం, ప్రతీదీ డబ్బుతో చూడటం అనేది పెరిగి మనిషికి మానవ సంబంధాలు దెబ్బతీయడం, హైటెక్ హంగులకుపోయి చనిపోయిన వ్యక్తిని నలుగురు మోయలేని పరిస్థితి రావడం, మోసాలు, దోపిడీలు ఇలా ఒకటేమిటి చాలా రకాల

వస్తువులు మనకు ఈ జిల్లా కథల్లో కనిపిస్తాయి. ఈ జిల్లా కథకులు ఆ సమస్యలను, పరిస్థితుల ప్రభావాలు, కుటుంబ వ్యవస్థ గురించి, అట్టడుగు వర్గాల గురించి, స్త్రీల గురించి, పిల్లల, వృద్ధుల గురించి, విప్లవించే ప్రజల గురించి, వలస బతుకుల గురించి, కులవృత్తుల గురించే కాక ఇలా మొదలైన సామాజిక సందర్భాలను వస్తువుగా స్వీకరించి కథలను రాయడం జరిగింది. ఈ జిల్లాలో 1991 నుండి 2010 చివరి భాగం వరకు ఎన్నో సంఘటనలు జరిగాయి. ఆ సంఘటనలను దృష్టిలోకి తీసుకొని ఈ జిల్లాలో వచ్చిన కథా వస్తువును ఈ కింది విధంగా విభజించవచ్చు.

i. చారిత్రక సంబంధమైనవి

ii. రాజకీయ సంబంధమైవి

iii. ఆర్థిక సంబంధమైనవి

iv. సామాజిక సంబంధమైనవి

v. వృత్తి జీవన సంబంధమైనవి

vi. ఉద్యమ సంబంధమైనవి

vii. దళిత సంబంధమైనవి

viii. గిరిజన సంబంధమైనవి

ix. బహుజన సంబంధమైనవి

x. సంస్కృతి సంబంధమైనవి

xi. స్త్రీవాద సంబంధమైనవి

## 2.2. కరీంనగర్ జిల్లా కథా సాహిత్యం – వస్తువు :

మనిషి ప్రాథమికంగా ఏకాంతవాసి. అతడు కుటుంబంగా అవతరించి సమూహంగా ప్రయాణించే పరిణామక్రమంలో తననుతాను పరిశీలించుకునేందుకు, చక్కదిద్దుకునేందుకు వివిధ కళారూపాలు అతనికి దగ్గరయినాయి. ఈ కళారూపాలలో అతడికి సన్నిహితంగా మెలిగిన సాహిత్య ప్రక్రియగా కథ మనకు కనిపిస్తుంది. సాహిత్యంలో నేటి కథ వాస్తవికతతో కూడిన రచనగా కనిపిస్తుంది. సాహిత్యం అనేది సమాజంలోని జీవిత సమస్యలను చిత్రికరిస్తుంది. అలా చిత్రికరించడంలో దేశంలో జరిగే సామాజిక, ఆర్థిక మరియు రాజకీయ ఇతర సంబంధమైన సందర్భోచిత విషయాలన్ని కూడా మనకు సాహిత్యంలో కనిపిస్తుంటాయి.

తెలుగు, కన్నడ సాహిత్యంలో తొలి సాహిత్యాన్ని అందించిన కరీంనగర్ జిల్లా మొదటి నుండి కథా సాహిత్యంలో ప్రాధాన్యత వహిస్తూ వస్తోంది. "కేంద్రీకృత చైతన్యం జగిత్యాల, కరువుతో కొట్టుమిట్టాడే హుస్నాబాద్, రాజకీయ వైవిధ్యాల్ని ఆదరించే హుజురాబాద్, జిల్లాలోని ప్రధాన పట్టణాలు. మహదేవపూర్ అటవీప్రాంతం, గోదావరీ పరివాహక ప్రాంతాలు మేధోవిలసిత క్షేత్రాలు. ఇక వైవిధ్య భరితమైన జిల్లాలో ప్రజల సుఖశాంతులను, కష్టాలకడగండ్లను, సమాజ చలనాన్ని నిశితంగా గమనించి కథలుగా మలచిన రచయితలు జిల్లాలోని ప్రతి ప్రాంతం నుంచి కన్పిస్తారు"(రాంబాబు, వేదగిరి (సంక) : 2010 : పుట: 30).

కరీంనగర్ జిల్లా కథాసాహిత్యం మొదటి నుండి తెలుగు సాహిత్యంలో ప్రాధాన్యతను సంతరించుకుంది. ఈ జిల్లా కథా సాహిత్యంలో ప్రతి అంశం కథా వస్తువుగా స్వీకరించబడింది. "ఎక్కడ సామాజిక సంఘర్షణ ఎక్కువగా ఉంటుందో అక్కడ ప్రజలు సమస్యలతో బాధ

పడుతుంటారు. సమస్యల సాధన కోసం ప్రజలు నిరంతరం ప్రయత్నిస్తుంటారు. అలాంటి సందర్భం నుంచి పుట్టుకొచ్చినవే జగిత్యాల జైత్రయాత్ర, కల్లోలిత ప్రాంతాల ప్రకటనలు. అభివృద్ధి వేగంగా జరుగుతుందనే భ్రమలు పటాపంచలైన చోట కళ్లకు కనిపించినవి చేనేత కార్మికుల ఆత్మహత్యలు, హుస్నాబాద్, కోహెడ, గంభీరావుపేట, జగిత్యాల ప్రాంతాల దుబాయి వలసలు, భూ పోరాటాలను ఉక్కుపాదంతో అణచివేసినప్పుడు ఉక్కిరిబిక్కిరయిన జమ్మికుంట, హుజురాబాద్, మహదేవపూర్ మొదలగు చోట్ల నుండి వెళ్ళిన రైతులు బొగ్గుబావి కార్మికులుగా అవతారమెత్తారు. సింగరేణి తవ్వకాల వల్ల తమ ప్రాంతానికి పరాయివారైన ప్రజలు నిర్వాసితులుగా మిగిలారు. (శ్రీధర్, వెల్దండి. (సంపా). 2015: 256). ఇలా అనేక సమస్యలు, సాధక బాధకాలు అన్ని ఒక్కచోట కలగలిపినట్లున్న జిల్లా ఇది.

ఈ విధంగా ఈ జిల్లా కథకులు వస్తువును ఎన్నుకునే క్రమంలో సిద్ధహస్తులుగా కనిపిస్తారు. కుటుంబ వ్యవస్థ గూర్చి, గ్రామీణ ప్రజల్ని గూర్చి, కార్మికుల్ని గూర్చి, కుల వృత్తుల గూర్చి, దళితుల గూర్చి, అట్టడుగు వర్గాల వారి గూర్చి, స్త్రీలు, పిల్లలు, వృద్ధుల గూర్చి, విప్లవించే ప్రజల గూర్చి విశ్లేషిస్తూ కథలు రాస్తున్నారు. ఇటీవల ప్రజా జీవనంలో వస్తున్న మార్పుల్ని వివరించడంలో కరీంనగర్ జిల్లా రచయితలు చాలా మేరకు కృతకృత్యులైనారని చెప్పవచ్చు. కథ రాయడానికి ఆ కథకుడు కొన్నిసార్లు తన స్వీయానుభవాలను ఆ వస్తువుకు జోడించడం జరుగుతుంది.

### 2.2.1. చారిత్రక కథలు :

“చరిత్ర అంటే లిపి పుట్టిన కొద్దికాలం తరువాతి మానవునికి సంబంధించిన వివరణ. చరిత్రకు ఆధారాలు శిలాశాసనాలు, తామ్ర పత్రాలు, గ్రంథాలు, నాణాలు, గతంలో పరిపాలించిన

రాజులు, వారు నిర్మించుకున్న కోటలు" (గౌతమరావు, జువ్వాడి (సంపా) : 1981: పుట : 06). గడిచిన కాలంలో మానవుడు తన చర్యల గురించి తెలియజేసేదే చరిత్రగా చెప్పబడుతుంది. ప్రాచీన కాలంలో మానవుడు ఆచరించిన, నిర్మించిన, పాలించినా మొదలైన వాటికి సంబంధించిన విషయాలను గురించి తెలియజేస్తుంది.

"మన ఊరికి దక్షిణ దిక్కున్న గుట్టల వరసలోని ఎత్తైన కొండమీద ఎలగందుల ఖిల్లా ఉంటది. కొండ కింద విశాలమైన మైదానం. ఆ మైదానంల గుఱ్ఱాల శాల, అతియార్ ఖానా, జైల్ ఖానా, దాన్ గారా, ధనఘురా, ఇట్లా వాల్ల అవసరాల కోసం ఆనాడు కట్టుకున్న కట్టడాల శిథిలాలు యిప్పటికీ ఉన్నయి, ఖిలా చుట్టూ కింద లోతైన ఆగడ్త, శత్రు దుర్భేధ్యమైన మేన్ దర్వాజాకు నారేపమొద్దుల తోటి జేసిన తలుపులకు ఇనుప మేకుల కవచం. ఏనుగులు సైతం విరుగగొట్టలేనంతటి బలమైన ముఖద్వారం. ఏనుగులతోనైనా, ఇనుపదూలాలతోనైనా దూరం నుండి ఉరికొచ్చి బద్దలుకొట్టకుండా చాలినంత స్థలం లేకుండా అడ్డంగాబలమైన రాతిగోడలు ఉంటాయి." (పెంటయ్య, వీరగోని :2014:పుట: 35). కాకతీయుల చరిత్ర పునాదుల్లో ప్రధాన భూమికను పోషించిన ఖిల్లాగా పేరొందినా ఈ ఎలగందుల ఖిల్లా ఎంతో ఘనమైన చరిత్ర ఉంది. ఈ ఖిల్లా దాదాపు వెయ్యి సంవత్సరాల చరిత్ర కలిగిన ప్రధానమైన కోట. ఎటుచూసిన ఎత్తైన ప్రాకారాలు, బురుజులు, ఎత్తైన రాతి గోడలు, చుట్టూ  కాలువ తవ్వకాలు మొదలైన పద్ధతులను పాటించి కోట నిర్మాణాన్ని సాగించడం జరుగుతుంది. ఇలా వేల సంవత్సరాల చరిత్ర కలిగిన కోట చరిత్రను తన కథలో ఇనుమడింపజేయడం వలన దాని చరిత్రను భావితరాలకు అందించినవారయ్యారు.

### 2.2.2. రాజకీయ కథలు :

దేశంలోని శాంతి భద్రతలను కాపాడటానికి, న్యాయాన్ని నిలబెట్టడానికి, వివిధ వ్యక్తులు దేశ కట్టుబాట్లును అతిక్రమిస్తే శిక్షను అమలు జరపడానికి, ప్రజల కోసం నిర్దేశించే పథకాలను అమలు జరపడానికి, బయటి దేశాల బారి నుండి మనదేశాన్ని రక్షించడానికి, దేశంలో ఎలాంటి అలజడులు జరగకుండా చూసేందుకు ప్రభుత్వం అవసరం అవుతుంది. మనది ప్రజాస్వామ్య దేశం. ప్రజల చేత, ప్రజల కొరకు, ప్రజలే పరిపాలించే వ్యవస్థ. ప్రజలు ఓట్లు వేసి ప్రతినిధులను ఎన్నుకుంటారు. ఆ ప్రజా ప్రతినిధులు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి ప్రజలను ఉద్ధరించాలి. ఇది ప్రజాస్వామ్య ప్రభుత్వ విధానం. ప్రపంచంలోకెల్లా అతి పెద్ద ప్రజాస్వామ్య ప్రభుత్వం మనదే. అయినప్పటికీ ప్రజల అభీష్టం మేరకు జరిగే రాజకీయం మనకు కనిపించదు. దౌర్జన్యంతో రాజ్యాన్ని హస్తగతం చేసుకొన్న ప్రభుత్వాలు ప్రజల బాగోగులు చూడకుండా ఏకపక్షంగా అధికారాన్ని చెలాయించే ఈ రాజకీయ వ్యవస్థను చూసి స్పందించే హృదయమున్న ఈ జిల్లా కథకులు తమ కథల్లో రాజకీయ సంబంధమైన విషయాలను చిత్రికరించారు. ప్రజాస్వామ్య వ్యవస్థను రాజకీయాన్ని, రాజకీయ నాయకున్ని, ఎన్నికలను, ఓటర్లను, ప్రభుత్వానికి అనుగుణంగా పనిచేసే పోలీసు వ్యవస్థను చూసి విసుగు చెందిన ఈ రాజకీయ వ్యవస్థను విమర్శిస్తూ తన కథా ఖడ్గాలను ఈ సమాజంపైకి ఝులిపించారు.

సమాజంలో పాలకులు అనేవారు ప్రజానికానికి ఒక తండ్రిలా ఉండాలి. ఆ పాలకులు ఆ ప్రజలను తమ స్వంత బిడ్డలుగా చూసుకోవాలి. కాని నేటి పరిస్థితి ఎలా ఉందంటే ప్రజలను సవతి బిడ్డలుగా చూడటం కనిపిస్తుంది. ప్రభుత్వం ఎప్పుడు కూడ ప్రజలకోసమే పని చేస్తుంది. వారి

బాగోగులకోసమే సంక్షేమ పథకాలను ప్రారంభిస్తుంది. అవి నిజంగా ప్రజలదగ్గరకు చేరుతే ప్రజలు అదృష్టవంతులౌతారు. ఒక పెద్ద మంచుగడ్డ చేతులు మారినకొద్ది ఏవిధంగానైతే కరిగిపోతూ చివరికి వ్యక్తి దగ్గరకు వచ్చేవరకు దాని ఆనవాళ్ళే కనిపించవు. అట్లాగే ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలదగ్గరకు చేరాలంటే మధ్యలో అడ్డుకునే నాయకులు చాలా మంది ఉంటారు. వచ్చినా అవి నాయకులు వెనకేసుకునే సరికే సరిపోతుంది. అదే విషయన్ని ఎదిరించి చెప్పిన వాళ్ళను వాళ్ల అగచాటున ఉండే వాళ్ళతో కొట్టించి, ఊళ్ళో పిచ్చొన్ని చేస్తారు. సరిగ్గా అలాంటి కథనే శ్రీనివాస్ గౌడ్ ఆదర్శం అనే కథను రాయడం జరిగింది.

"ప్రభుత్వం సర్పంచులకు చెక్ పవర్ ఎందుకిచ్చింది. అని అడిగినాడు సుబ్బయ్య. సుబ్బన్నా.... పెళ్ళానికి కొబ్బరినూనె, గాజులు, చీరె కొనుటకు, ఇంట్లోకి ఉప్పు, నూనె, చెక్కరి ఇంకా చిల్లర సామానులు కొనుక్కోవడానిక సర్పంచులకు చెక్ పవర్ ఇచ్చింది గవర్నమెంట్ అన్నాడు రాజేందర్. అట్లనా ఆశ్చర్యపోయాడు నర్సయ్య... గవర్నమెంట్ చెప్పదు ఊళ్ళో పలాన పనులు చేపిత్తున్నామని ప్రభుత్వానికి లేటర్ పెట్టి బ్యాంకు నుంచి రూపాయలు తీసుకుంటారు. మరింత వివరించి చెప్పాడు రాజేందర్". (శ్రీనివాస్ గౌడ్ నేరెళ్ళ, 2011: పుట : 46) అలా రాజేందర్ ప్రజలకు చెప్పినందుకు సర్పంచ్ వర్గీయుడైన మోహన్ చేత కొట్టించి ప్రజలచేత తిట్టించి చివరకు పిచ్చోన్ని చేసి పోలీసులకు పట్టిస్తాడు ఆ సర్పంచ్.

మనకు స్వాతంత్ర్యం వచ్చి దాదాపు అరవై, డెబ్బై సంవత్సరాలు గడిచినా కూడా కుళ్ళు, కుతంత్రాలతో కూడిన రాజకీయ వ్యవస్థ కొనసాగుతూనే ఉంది. ఈనాడు అనేక కారణాలతో అస్తవ్యస్తమైపోయిన సమాజాన్ని చూస్తూనే ఉన్నాం. సమాజంలోని ఏ రంగంలో చూసినా చెప్పే

మాటలకు, చేసే చేతలకు పొంతన లేకుండా పోయింది. ఈ విషయాలు రాజకీయ రంగానికి అతికినట్లుగా ఉంటాయి. ప్రతిదానికి లంచం ఇస్తేనే పనులు చేసే రోజులు వచ్చి నిజాయితీ కొరవడిన దృశ్యాలు అడుగడున తేటతెల్లం అవుతూనే ఉన్నాయి. ప్రజలకు అండగా నిలబడే నాయకులే అవినీతిపరులుగా మారి వారిని మోసం చేస్తున్న తీరు పెద్దింటి అశోక్ కుమార్ రాసిన 'చెత్తల చెదుగు' కథలో కనిపిస్తుంది. రైతులకు సహాయం చేస్తాడు అనుకొని ఓట్లేసిన ప్రజలను మోసం చేసే తీరు దీనిలో చూపించాడు. "గేటు బయట ఒక వ్యక్తి కారును చూసి అడ్డంగా పరిగెత్తుకచ్చిండు. కాశీరాములు సైగను చూసి డ్రైవర్ కారును స్లో చేసిండు. కారులోంచి బయతఖు చూస్తూ "అరే చంద్రం ఎటచ్చినవురా. అర్జంటు పని మీద పోతన్న. ఉండు అప్పటికి కలుద్దాం" అన్నాను ఎమ్మెల్యే కాశీరాములు. ఇంకో క్షణంలో కారు వేగాన్ని అందుకునేదే! "అన్నన్నా!... ఉండు ఒక్క నిమిషం. పేరు రాయించుకుండామని వచ్చిన. లక్ష రూపాయల పనిగావాలె" అంటూ జేబులోంచి పదివేలు జమచేసిన ఓచరును తీసి ఇచ్చిండు. ఓచరును చూసినంక కాశీరాములు మాట మారింది." (అశోక్ కుమార్.పెద్దింటి : 2009; పుట:30) మన చుట్టూర ఉండే మన నాయకులే డబ్బులు తీసుకొని ఆ కాంట్రాక్టర్లకు పనులను అప్పజెప్పడం వాడు చేసే పనిలో నుండి నాసిరకం పనులు చేయించి అనేక రకాలుగా అందులోనుండి తీసుకోవడం అందులోనుండి పై రాజకీయ నాయకులకు పర్సెంటేజిలు ముట్టజెప్పడం అనేది మనకు కనిపిస్తూనే ఉంది. ఇదే కథలో వారికిచ్చే వాట వాళ్ళకిస్తే ఏ పనినైనా చేయగలుగుతారు అని చూపించాడు. ఎమ్మెల్యే కాశీరాములు దగ్గరకు నోముల ముత్తయ్య వచ్చి ఒక నదిని లీజుకు అడుగుతాడు. ఆ సమయంలో ఇంతకుముందు ముత్తయ్య ఎమ్మెల్యేకు ముట్టజెప్పిన వాటను గుర్తుజేస్తాడు. "అన్నా ఐదేండ్ల కింద

కాలేజీకి పర్మీషన్ ఇప్పియ్యిమన్నా!....” అనుమానంగా అడిగిండు ముత్తయ్య. ఇప్పించ్చిన్నా లేదా..? మాటను అందుకున్నడు. ఆ... నేను మాత్రం మాట తప్పిన్నా.. అడిగిన వాటా ఇచ్చిన. అదేనోట పరంపోగు భూమి పట్టా అడిగిన్నా! నేను మాట తప్పిన్నా....! కోపంగా అన్నాడు ఎమ్మెల్యే కాశీరాములు. నేను మాత్రం వాటా తప్పిన్నా...! రియల్ ఎస్టేట్లో షేరు ఇచ్చిన.” (అశోక్ కుమార్.పెద్దింటి : 2009; పుట:27) అని ఇలా తనకు కావల్సిన పని చేయించుకొని దానిలో వాటా ఇవ్వడం కనిపిస్తుంది.

గ్రామాలలో ఉండే కొందరు నాయకులు స్వార్థంతో తమ వారికి కూడా హానిచేస్తున్న, చేయిస్తున్న తీరును తెలుపుతుంది శ్రీనివాసగౌడ్ రాసిన “కాట్మయ్య” కథ. ఏదైనా సమస్య వస్తే పరిష్కరించే విధానాల్లో కూడా ఆలోచించే ధోరణి, భవిష్యత్తుపై దృష్టి ఇలా ఎన్నో అంశాలను ఆలోచిస్తూ సమస్యను ఇంకా జటిలంచేసే విధానాన్ని కూడా రాజకీయ నాయకులు కలిగి ఉంటారు. ఈ నేపథ్యంను ‘కాటమయ్య’ కథలో స్థానిక ఎమ్మెల్యే ప్రవర్తించిన తీరును గమనించవచ్చు. ఈ కథలో రైతులకు, గీతకార్మికుల మధ్య చిన్న సమస్యను పరిష్కరించక రాజకీయ నాయకుడు చేసే ఆలోచన విధానంను గమనిస్తే రాజకీయ నాయకులు ఎంత స్వార్థబుద్ధితో ఉంటారో తెలుస్తుంది. “గౌడులు ఎక్సైజ్ అధికారులకు ఫిర్యాదు చేసారు. ఎక్సైజ్ అధికారులు స్పందించలేదు. గౌడులు పోలిస్టేషన్లో ఫిర్యాదు చేసారు. పోలీసులూ స్పందించలేదు. స్థానిక ఎమ్మెల్యే దగ్గరికి వెళ్ళి గౌడులు తమ గోడును వినిపించారు. ఎమ్మెల్యే రైతులను పిలిపించాడు. రైతులు రెండు వందల మందికి పైగా ఉన్నారు. గౌడులు కేవలం పదిహేనుమంది మాత్రమే ఉన్నారు. రైతుల తరుపున ఎంపిటిసి రాజయ్యదొర గౌడుల తరుపున కాటమయ్య నాయకత్వం వహించారు....

గౌడుల ఓట్లు కేవలం అరవయికి మించి లేవు. గ్రామస్తుల ఓట్లు పదమూడు వందలవరకు ఉంటాయి. పైగా ఎం.పి.టి.సి రాజయ్య ఎమ్మెల్యే మనిషి ప్రజలందరు రాజయ్య వెంట ఉన్నారు. ఎమ్మెల్యే గౌడుల పక్షం వహిస్తే గ్రామమే దూరం అవుతుందని ఆలోచించిన ఎమ్మెల్యే చాలాసేపటి తర్వాత నాకు మీటింగుంది మరో రోజు మాట్లాడుదాం అని వెళ్ళినాడు ఎమ్మెల్యే." (శ్రీనివాస్ గౌడ్, నేరెళ్ళ. 2008 : 95) ఈ విధంగా నేటి రాజకీయ నాయకుల ఆలోచన ప్రజాసంక్షేమం పక్కకు పెట్టి స్వసంక్షేమం కోసమే ఎక్కువ పాటుపడుతున్నట్లుగా అంతరార్థంగా ఉన్నవిషయాన్ని గమనిస్తాం. అంతా రాజకీయంగా మార్చుకునే తీరును ఈ కథలో చిత్రించాడు రచయిత. అక్కడికి వచ్చిన వారిని గమనిస్తూనే కళ్ళతోనే తనకు పడే ఓట్ల సంఖ్యను లెక్కించుకొని, ఎవరిని కాదన్న తనకే చేటు. తన భవిష్యత్తుకు ఏ ప్రమాదం ఏర్పడుతుందో అని తలచుకొనే తీరును నేటి స్థితికి ప్రతిబింబంగా మలిచాడు రచయిత.

పేదలంటే సర్పంచుకు చేటు. తను వాళ్ళు వేసిన ఓట్లతోనే గెలిసిండు. కాని వాడు ఐదేళ్ళు మాత్రమే ఉండే అధికార దర్పంతో స్వార్థాన్ని మనసులో పెట్టుకొని దళిత పేదవాళ్ళను అనేక రకాలుగా హింసించడానికి ప్రత్నిస్తాడు. చివరకు వాళ్ళ గుడిసెల్ని కూడా కాలబెట్టిస్తాడు. అధికారం పోయేసరికి ఊరినుండి పారిపోతాడు. ఇలా అధికార మదంతో పేద ప్రజలను మోసంచేసిన తీరును కలకోటి కిషన్ రావు పేదవాడి కన్ను అనే కథలో చక్కగా చూపించారు. "సర్పంచ్ సాబ్ నీ చుట్టాలైనంత మాత్రాన వెనుకేసుకోకు. మాకు భూముల్లేవు, నౌకర్లు లేవు. వున్నా పోయినా గీ రెండు రెక్కలే. ఎవ్వలు సచ్చినపోయేది గీ భూమిలకే. ఈ వూరోల్లు ఇక్కడ నౌకరు చేయద్దు. రాత్రంత నువ్వు మీటింగుపెట్టి లొల్లి ముదిరితే 'కుమార్' గాని ఇంటిమీన దాడిచేయాలన్నవట. అవసరమైతే

చంపుంట్రి నేను చూసుకుంటానన్నవట" (రాములు, బి.ఎస్. (సంపా): 2003: పుట :49) ఈ కథలో సర్పంచ్ అయిన రవిశంకర్ రెడ్డి అధికారం చేతుల్లో ఉంటే ఎలాంటి పనికైనా వెనకాడని స్వార్థపూరితమైన రాజకీయం చేసాడని దళిత ప్రజలను చంపడానికైన వెనకాడడని తెలపడం జరిగింది.

ఎన్నికలు, ఓటర్లకు సంబంధించిన కథలుచూసినట్లయితే చాలా దొరుకుతున్నాయి. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన మన దేశం స్వాతంత్ర్యం నుండి ఎన్నికలకు పెద్దపీట వేసి ప్రజాస్వామ్య విలువలను కాపాడుకుంటూ వస్తుంది. మొదటిసారిగా మనదేశంలో 1951వ సంవత్సరంలో ఎన్నికలు జరిగాయి. ప్రభుత్వం ఐదేళ్ళకొకసారి ఎన్నికలను నిర్వహిస్తుంది. ప్రజాప్రతినిధిని ఈ ఎన్నికల్లో ఓట్లువేసి ఎన్నుకుంటాం. ఈ ఎన్నికల్లో ఓటర్లు వేసే ఓట్లకు ఎంతో ప్రాధాన్యం ఉంటుంది. ఎన్నికల్లో వివిధ పార్టీల అభ్యర్థులు పోటీ చేస్తారు. ప్రజలు తమకు నచ్చిన వారినో, తమ బాగోగులను చూస్తుందనుకున్న పార్టీ అభ్యర్థులనో ఎన్నుకుంటారు. ఎన్నికలు వచ్చాయంటే రాజకీయ నాయకుడు ఎన్నో కలలు కంటారు. వీటితో రాజకీయ నాయకుడి జీవితం ఆశ్చర్యకరంగా మారుతుంది. ఎన్నికలు వచ్చాయంటే  ఎప్పుడు కనిపించని వాళ్ళు కనిపిస్తారు. అమాయక ప్రజలనుండి గద్ద వలే ఓట్లను  తన్నుకుపోతాడు. ఆపద్బాంధవునిలా మాట్లాడుతూ నేను గెలిస్తే మీ కష్టాలు తీరుతాయని ఉపన్యాసాలిస్తారు. వాటిని విని అమాయకపు ప్రజలు ఓట్లు వేసి గెలిపిస్తారు.  గెలిచిన తర్వాత ఆ నాయకుడు ప్రజాసేవ అనే మాటను పక్కనపెట్టి ధనార్జన కోసం పరితపిస్తాడు. ప్రజల ఆశలు అడియాశలౌతాయి. అదే విషయాన్ని పి.చంద్ 'ఎన్నిక(ల్ల)లు అనే కథను రాయడం జరిగింది. దుబ్బగూడెంలో ఆకలి చావులతో చనిపోయిన ఆ కుటుంబ పరిస్థితులు

జీవితాంతం వెంటాడుతూనే ఉంటాయి. ఎన్నికలలో అది చేస్తాం ఇది చేస్తాం అని బీరాలు పలికే నాయాకులకు చెంపాపెట్టులా ఈ కథ నడుస్తుంది. ఎన్నికల సమయం వచ్చింది. అప్పుడు విలేకరి ఒకరు ఆ నియోజక వర్గంలో తిరిగి రిపోర్టు తయారు చేసే క్రమంలో ప్రజల్లోకి వెళ్ళి గత నాయకుడు చేసిన వాటి గురించి చెప్పండి అడిగినప్పుడు ఆ గ్రామ ప్రజలు ఒక్కొక్కరు ఒక్కొక్క రీతిలో సమాధానం ఇవ్వడం జరుగుతుంది.

"ఎన్నికలు జర్గితేంది జర్గకుంటేంది సారు అంటూ నిర్లిప్తత వ్యక్తం చేసిండు ఓ కూలి... అది చేస్తాం ఇది చేస్తాం అంటూ పోయిన సారి ఎన్నికల్లో హామీలు ఇచ్చిండ్లు. సి.యం.పి.ఎఫ్ ఆఫీసు హైద్రాబాద్ నుండి ఇక్కడికి తీసుకొస్తామన్నారు. గెలిచినంకా ఆ మాట మరిచిపోయిండ్లు అంటూ ఓ కార్మికుడు రుస రుసలాడిండు. వేజుబోర్డులు పరిష్కారం కాక మేము సమ్మెలు చేస్తే పట్టించుకోలే బావుల్లో ప్రమాదాలు జర్గి కుప్పలు కుప్పలుగా చస్తే పలకరించిన పాపాన పోలే అన్నాడు మరో కార్మికుడు. కొత్త బావులు తెరిపిస్తాం ఈ ప్రాంత నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు... తీరా వచ్చేసరికి ఉన్న ఉద్యోగాలు ఊడ పీకుతుంటే వీళ్ళు చేసిందేమి లేదు అంటూ నిరుద్యోగి కోపానికొచ్చిండు.." (చంద్.పి. : 2004 : పుట : 52). హామీలు ఇచ్చినప్పుడు ఆశపడి ఓట్లేస్తారు ఆ ఓట్లే వారి పొట్టను కొడతాయని వారెప్పుడు ఊహించరు. ' కాకులను కొట్టి గద్దలకేసినట్టు' ఆ హామీలకు వచ్చే డబ్బులు ప్రజలకు అందకుండా చేసి గద్దలు మేసినట్లుగా ఆ ధనాన్ని లోపలేసుకుంటారు. ఎన్నికలు వచ్చినప్పుడు హామీలు చాలానే ఇస్తారు కానీ వాటిలో కొంతవరకైనా ప్రజలుకు మేలు జరిగితే బాగుంటుంది.

ఎన్నికలు వచ్చాయంటే కొందరికి మా నాయకుడు గెలుస్తాడు మాకు న్యాయం జరుగుతుంది అని, మరికొంత మందికి బ్యానర్లు కట్టడం, ప్రచారం చేయడం లాంటి వాటితో ఉపాధి దొరుకుతుంది. ఇలా ప్రజలకు ఎన్నికలు వచ్చాయంటే ఒక హడావిడి జాతరలా కనిపిస్తుంది. ఈ విషయాన్ని అందె వెంకట్రాజము ఎన్నికల జాతర కథలో " ఒక సాధారణపు ఎన్నికల వాతావరణం బాగా వేడెక్కి జోరందుకున్నది. ఎం.ఎల్.ఏ సీటుకు ఆరున్నర అభ్యర్థులు పోటీ చేస్తున్నారు. ఆరున్నర అభ్యర్థులేమిటంటే ఆయా పార్టీల టికెట్లతో పోటీ చేస్తున్న పక్కా అభ్యర్థులు నలుగురు. ఇద్దరు డమ్మీ అభ్యర్థులు, మరొక ముగ్గురు గెలుస్తామని కాక డబ్బు సంపాదిస్తామని నిలబడిన స్వతంత్ర్య అభ్యర్థులు. ఈ ఐదుగురు రెండున్నర అభ్యర్థులన్నమాట... పార్టీల వారి రకరకాల బ్యానర్లు, గోడల మీది రాతలు, జండీలు, మైకులు, బ్లు, జీబులు, బాబులు– బస్తీ అంతా ఏదో మహోత్సవం వలె, పెద్ద జాతర వలె సందడి సందడిగా గజిబిజిగా బిజీబిజీగా కలకలంగా చెలరేగుతున్నది." (వేంకటరాజము, అందె; 2006; పుట: 35,36). ఎన్నికలు వచ్చాయంటే చాలామందికి ఉపాధి దొరుకుతుంది. మైకులు పెట్టే వాళ్లకు, జండాలు తయారు చేసేవాళ్లకు, గోడలమీద రాసే కళాకారులకు, ఆడిపాడే ధూంధాం కళాకారులకు, కరపత్రాలను ఇంటింటికి పంచే కార్యకర్తలకు ఇలా ఉపాధి లేక జీవనం గడుపుతున్నవారికి ఒక ఎన్నికలు అయిపోయే వరకు ఒక జాతరలా కోలాహలంగా సాగిపోతుంది. ఎప్పుడైతే ఎన్నికలు అయిపోతయో అప్పుడు కళాకారులది, కార్యకర్తలది మళ్లీ యధా జీవనం.

ఓటింగ్ జరగడానికి ముందురోజు పార్టీల అభ్యర్థులు ప్రజలకు మందు తాగించడం, బిర్యానీలు తినిపించడం, డబ్బులు పంచడం తర్వాత పార్టీల వారు గెలవడం, గెలవకపోవడం అనేది

అభ్యర్థి భవిష్యత్తు పై ఆధారపడటం అనే అంశాలు మనం సమాజంలో చూస్తున్న విషయాన్ని "ఎన్నికల ఓటింగు రోజు రానే వచ్చింది. గుంపులు గుంపులుగా పాదచారులై కొందరు బండ్లలో కొందరు ఆయా పోలింగ్ బూతులకు వెళ్లి ఓటు వేసి పోతున్నారు. వాతావరణం పైకి ప్రశాంతంగా ఉన్నట్లే ఉండి లోలోన ప్రచండంగా ఉన్నది. అభ్యర్థుల ప్రచారకులు, అభిమానులు, అనుయాయులు హడావుడి పడుతున్నారు. కడచిన రాత్రి కక్కుర్తితో బాగా తాగించిన వారి పార్టీ గుర్తుకు వేయక దిగని మద్యం మైకంలో వీడని నిద్రమబ్బులో ఎందరో ఓటర్లు భ్రమపడి మరొక పార్టీ గుర్తుకు ఓటు వేసిన విషయం తెలిసి అయోమయంలో పడ్డారు ప్రచారకులు." (వేంకటరాజము, అందె ; 2006; పుట: 36). ఓటింగ్‌కి ఒకరోజు ముందు ఓటర్లకు పంచిన బిర్యానీ, మందు మొదలైన ఇతర తాయిలాలు పంచడం వలన గెలిచిన అభ్యర్థులకు ఆనందాన్నిస్తే గెలవని అభ్యర్థులకు విషాదాన్నివ్వడం జరుగుతుందనే విషయాన్ని కథలో చక్కగా ఇనుమడింపజేసారు.

దొరతనం రాజకీయాల్లోకి ప్రవేశించిన స్థితిని తెలిపే కథలు కూడా చాలా ఉన్ని. "వ్యవసాయ పనులకు రోజువారీ కూలీలకి పోయే జనం భూస్వాముల చేలల్లో కూలీపనులు అన్నీ పూర్తయిన తదుపరి  తప్ప ఇంకొకరి పనులకు పోవడానికి వీల్లేదు. కూలీ రేటు కూడా ఇతరులు ఇచ్చేదానికన్నా దొరలు ఇచ్చేది తక్కువగా ఉంటుంది. అయినా ఎక్కువ కూలీ దొరికే తావుకు పోవడానికి వీల్లేదు. ఎవరన్నా అతిక్రమిస్తే తన్నులు – తిట్లు – జరిమానాలు తప్పవు". (జగిత్యాల జంగల్ మహల్ (విప్లవోద్యమ చారిత్రక రచనలు – 1) : 2012 : పుట : 87 ). ఊళ్ళల్లో దొరలదే రాజ్యం. దొరలకు కొన్ని వందల ఎకరాల భూమి ఉండేది. దాన్ని సాగు చేయడానికి ఊళ్ళోని

రైతులను ఉపయోగించుకొని వేతనాన్ని తక్కువగా ఇచ్చేవారు. ఇది ఏంటని అడిగితే ఊరి నుండి బహిష్కరణలు, జైలు శిక్షలు విధించేవారు. ఇలా పల్లెల్లో శ్రామికుల సమస్యలకు తావు లేదు.

ఊళ్ళో దొరలదే రాజ్యం, వాళ్ళేది చెపితే అది చెయ్యాలి, వారింట్లో, పెరట్లో వెట్టి చాకిరి చేసి పెట్టాలి చివరకు ఆ పని చేసిన వాడికి కనీస కూలి కూడ ఇవ్వని పరిస్థితులు ఉండేవి. ఊళ్ళో ఆ దొరలు చేసే కుటిల పనులకు నక్సల్స్ వారిని బెదిరించడం జరుగుతుంది. అలా బెదిరించడంతో అన్నీ వదిలేసి పట్నం పోయి అనేక రకాల వ్యాపారాలు చేసి అధికంగా సంపాదించి చాలా రోజులకు మళ్ళీ ఆ ఊళ్ళోకి వచ్చి ప్రజలను మచ్చికచేసుకోవడం ప్రారంభిస్తాడు. అలా ప్రారంభించడంలో ఏదో కుట్ర దాగి ఉందని ప్రజలకు తెలియడంతో వానికి ఎలాంటి అధికారాలు దక్కకుండా చేసే చక్కని కథ 'దొర మల్లాచ్చిండు' కె.వి. నరేందర్ రాసాడు.

గ్రామాలలో ఉండే దొరలు, భూమే ఆధారం చేసుకొని బతికే అమాయకులైన ప్రజలను మోసం చేసి వారి దగ్గర నుండి భూములను లాక్కోవడం మనకు కనిపించిన విషయమే. అలాంటి సన్నివేషాన్నే తీసుకొని ఎవరి సేవకులు? కథలో వీరగోని పెంటయ్య చాలా చక్కగా వర్ణించారు. రాజగౌడు కుటుంబం ఉన్నకాడికి తిని సంతోషంగా గడిపే కుటుంబం. ఆ గౌడుకు రోడ్డును ఆనుకొని కొంత భూమి ఉంది. ఆ భూమినే నమ్ముకొని వ్యవసాయం చేస్తూ సాయంత్రం కల్లు గీసి అమ్ముకునే రైతు. అలాంటి వ్యక్తి భూమి మీద నందయ్య అనే దొర కల్లు పడి ఆ భూమిలో రైస్ మిల్లు కట్టాలని ఉంటుంది. దానికి ఆ రాజగౌడ్ కి బ్రాంది లాంటి మందు అలవాటు చేసి తాగించి అతని చేత ఆ భూమిని నందయ్య రాయించుకుంటాడు. రాజగౌడ్ తాగి తాగి చనిపోతాడు. ఇదే విషయాన్ని కోర్టు వరకు తీసుకెళ్ళినా రజగౌడు కుటుంబానికి అన్యాయం జరుగుతుంది. రాజకీయా

నాయకుడైన మంత్రి కూడా ఆ దొర పక్షాననే నిలబడటం దీనిలో కనిపిస్తుంది. “ఆ! బాలక్కా! నీ సంగతి ఆర్డీవోతో మాట్లాడిన. ఆ భూమి నీ భర్త నంబయ్య పటేలుకు అమ్మిండట. పట్టగూడ అయిందట. నీకురాదు. ఇగ అనవసరంగ దిరుగకు ఇంటికిపో అని మంత్రి అన్నడు... అట్లెట్ల దొరా బాంచెన్. ఆ భూమి మా పెద్దలప్పటినుంచి మాదె. నాకో మొగ నలుసున్నడు. ఆని సంతకమన్న, నా సంతుకమన్న లేకుంట అది నంబయ్య పటేలకు పట్టెట్లయొంది దొరా? అని బాలవ్వ అనగానే ఇగో బాలమ్మా! నాకబద్దాలడరాదు. మిమ్ములను అనవసరంగా తింపుకోవడం నాకిష్టంలేదు. అంటూ బుగ్గకారెక్కి వెళ్ళిపోయాడు.”(పెంటయ్య, వీరగోని :2014: పుట: 16). తన బాధను చెప్పుకుందామని మంత్రి దగ్గరకు వచ్చిన బాలవ్వకు మంత్రి కూడా నందయ్య వైపే ఉండటం నిరాశకు గురిచేసింది. పేదలకు అండగా నిలబడాల్సిన నాయకులు కూడ దొరలతో దోబూచులాడి ప్రజలను మోసం చేస్తున్నారు.

పోలీసు వ్యవస్థ రాజకీయనాయకులకు ఎలా తోడ్పడుతందో తెలిపే కథలు కూడా చాలానే ఉన్నాయి. ప్రజాస్వామ్యానికి పోలీసు వ్యవస్థ ఒక రక్షణ కవచంలా పనిచేస్తుంది. ప్రభుత్వం జరిపే పనిలో దీనికి భాగస్వామ్యం ఉంటుంది. పోలీసులు అధికార దర్పంతో ప్రజల రక్షణ కోసం పనిచేయాల్సిన తీరు మారుతుంది. సామాన్య ప్రజలకు రక్షణ కల్పించాల్సిన పోలీసులు జాతీయ నేతల విగ్రహాలకు, పార్టీ కార్యాలయాలకు, ప్రజాప్రతినిధుల ఇళ్ళకు రక్షణ కల్పిస్తున్నారు. రాజకీయ నాయకులతో స్నేహం చేసి అధికారాన్ని వారి గుప్పిట్లోకి తెచ్చుకుంటున్నారు. దీనివలన ప్రభుత్వం చేతిలో పోలీసుల వ్యవస్థ కీలుబొమ్మలాగా తయారైంది.

### 2.2.3. ఆర్థిక సంబంధమైన కథలు :

'వేదమూలమిదం బ్రాహ్మ్యం, భార్య మూలమిదం గృహం కృషిమూలమిదం ధాన్యం, ధనమూలమిదం జగత్' అని జనవ్యవహారంలో ఉన్నట్లుగా బ్రాహ్మణులకు వేదం మూలము, గృహానికి భార్య మూలము, ధాన్యానికి కృషి మూలము అట్లాగే ఈ జగత్తు అంతటికి ధనమే మూలము. ప్రస్తుతం నేటి సమాజం డబ్బు కీరి సంపాదననే ముఖ్యమని, ధనమూలం ఇదం జగత్ అని నమ్మి డబ్బు వెనక పడి చిన్న చిన్న ఆనందాలన్నింటిని కూడా కోల్పోతున్నాడు. సమాజంలో ధనానికున్న ప్రాధాన్యత మరేదానికి లేదని చెప్పవచ్చు అన్ని రంగాలలో ధనమే రాజ్యమేలుతుంది. మారుతున్న సమాజంలో దేశ ఆర్థిక వ్యవస్థ బలంగా ఉన్నప్పుడే గ్రామాలలోని ప్రజలు సంతోషంగా గడుపుతారు. ఆర్థిక వ్యవస్థ గ్రామీణ వ్యవస్థ పైననే ఆధారపడి ఉంటుందని చెప్పవచ్చు. ఈ వ్యవస్థ బాగుండాలంటే పల్లెలు సుభిక్షంగా పంటలు పండాలి. సహజంగా ఆర్థిక వ్యవస్థను మూడు రకాలుగా విభజించారు.

1. పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థ
2. సామ్రాజ్యవాద ఆర్థిక వ్యవస్థ
3. మిశ్రమ ఆర్థిక వ్యవస్థ

పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థలో ధరల సూచి మొత్తం ప్రైవేటు సంస్థల దగ్గర ఉంటుంది. దీనిలో స్వేచ్ఛపరమైన వ్యాపార లాభార్జనకే మొగ్గు చూపడం జరుగుతుంది. సామ్రాజ్యవాద ఆర్థిక వ్యవస్థలో ధరల సూచి మొత్త ప్రభుత్వ ఆధీనంలో ఉంటుంది. ప్రజల సంక్షేమార్థమే ఈ ఆర్థిక వ్యవస్థ రూపొందించబడింది. మిశ్రమ ఆర్థిక వ్యవస్థలో ధరల సూచి ప్రభుత్వ మరియు ప్రైవేటు సంస్థల

ఆధీనంలో ఉంటుంది. 1948లో వచ్చిన పారిశ్రామిక విధానం ఈ మిశ్రమ ఆర్థిక వ్యవస్థకు పునాదులు వేసింది. 1948 నుండి 1991 వరకు ఆర్థిక వ్యవస్థ అనేక ఒడిదుడుకులకు లోనైంది. ద్రవ్యోల్బణం ఎక్కువగా ఉండటం, వృద్ధి రేట్లలో తగ్గుదల, విదేశీ మారక నిల్వల్లో తగ్గుదల, పేదరికం, నిరుద్యోగం పెరిగిపోవడం, ఆదాయ అసమానతలు అధికంగా ఉండటం, దిగుమతుల్లో పెరుగుదల, ప్రణాళికేతర వ్యయంలో పెరుగుదల ఇలా ఇవన్నీ ఆర్థిక వ్యవస్థ మీద ప్రభావం చూపెట్టడం వలన అప్పటి పి.వి.నర్సింహారావు ప్రభుత్వం ఎల్‌పిజి పేరుతో 1991 లో నూతన ఆర్థిక సంస్కరణలు అమలు చేసింది. అదే ఎల్.పి.జి (LPG)

ఎల్ అంటే లిబరలైజేషన్ (సరళీకరణ)

పి అంటే ప్రైవేటైజేషన్ (ప్రయివేటీకరణ)

జి అంటే గ్లోబలైజేషన్ (ప్రపంచీకరణ)

ఈ నూతన ఆర్థిక సంస్కరణలు పేదరికం, ఉద్యోగం, ఆదాయ అసమానతలు లేకుండ చూడటం మొదలైన లాభాల కోసమే ప్రవేశపెట్టడం జరిగింది. దానిలో భాగంగా పారిశ్రామిక వ్యవస్థలో యంత్రాలు పెరగడంతో కూలి దొరక్క, వృత్తి పనులు మందగించి పూట గడవడమే కరువైన స్థితిలో మధ్య తరగతి కుటుంబంలో ఆరోగ్య పరమైన సమస్యలు, పెళ్ళిళ్లు, ఇతర పేరంటాలు జరుపుకోవడం కష్టతరమైన స్థితిలో వలసలు వెళ్ళడం ప్రారంభం అయింది.

### 2.2.3.1. వలస కథలు :

దేశంలో అమలవుతున్న ఆర్థిక సంస్కరణల వల్ల, ప్రజా జీవితంలో అనేక మార్పులు చోటు చేసుకున్నాయి. సంస్కరణల ప్రభావం వల్ల తీవ్రమైన అంతరాలు ఏర్పడ్డాయి. వృత్తులు కోల్పోయి

మనుషులు, పుట్టిన చోట ఉండలేక బతుకు దెరువు కోసం విదేశాలకు వెళ్ళాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. ఆ పరిస్థితులు కుటుంబాల్లో చేసిన అలజడులు చాలా ఉన్నాయి. ఇలా వలస వెళ్లడం వలన మానవ సంబంధాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ప్రపంచీకరణ మూలంగా పారిశ్రామిక ప్రగతి, సాంకేతిక ప్రగతి అభివృద్ధిలో పోటీ పడ్డాయి. వాటి ఫలితాలు మాత్రం పేద ప్రజలకు అందలేదు, అందక పోవడమే కాక సామాన్య ప్రజలు తీవ్రంగా నష్టపోవడం కూడా జరిగింది. అలా వలస వెళ్ళిన వారి జీవనోపాధి, సంస్కృతి మట్టికొట్టుకు పోయాయి. వారికి అందాల్సిన ప్రతిఫలం అందలేదు. అలా అందకపోవడంతో ఆకలికి అలమటించారు. చివరకు పని వెతుక్కుంటూ, ఉన్న ఊరుకు, కన్నవారికి దూరంగా వెళ్ళి బతకాల్సి వచ్చింది. దాంతో దేశంలో అనేక వలసలు ప్రారంభమయ్యాయి. అటువంటి వలసలను దృష్టిలో పెట్టుకొని ఈ జిల్లా కథకులు పెద్దింటి అశోక్ కుమార్, కె.వి. నరేందర్, నేరెళ్ల శ్రీనివాస్ గౌడ్, జూకంటి జగన్నాథం, బెజ్జారపు వినోద్ కుమార్ లాంటి మొదలైన కథకులు వలస ఇతివృత్త నేపథ్యంలో కథలను రాసారు.

జూకంటి జగన్నాథం రాసిన కథ 'వలస' ఈ కథలో రెండు తరాల జీవితం ఉంది. తండ్రి పుట్టిన ఊరు వదిలి సిరిసిల్ల పట్టణానికి వస్తే, కొడుకు సిరిసిల్ల పట్టణం వదిలి పొరుగు రాష్ట్రం పోవాల్సి రావడం అనేది విషాదం జీవితం వాళ్ళను ఒక దగ్గర ఉండనీయకుండా తరిమింది. ఈ వలస కథలో మైసయ్య మిల్లుతో చేసే బట్ట ప్రభావానికి తన సంసారంతో సహా పుట్టిన ఊరు వదిలి సిరిసిల్ల పట్టణం చేరారు. కాని అతని కొడుకు రాజేశం మాత్రం ఉన్న ఊళ్ళో రెండువేల రూపాయలు బాకీ అవడంతో కట్టుకున్న భార్యను వదిలి, కన్న తల్లిదండ్రులను వదిలి, భీవండికి వలసపోవాల్సి రావడం దీనిలో కనిపిస్తుంది.

"మిగిలిందేమో కానీ మళ్ళీ రాజేశంకు బాకీ అయింది. రెండువేలు – పెళ్ళి చేసుకున్నాడు. కాని బాకీ ఎట్లా తీర్చాలని మల్లాగుల్లాలు పడ్డాడు. మనసుకు ఏ ఆలోచనా రాలేదు... ఇక్కడ వచ్చే నాలుగైదు వందలతో నీ అప్పు తీరదు. ఇల్లూ కట్టవు. కాబట్టి భీవండికి ఓ సంవత్సరం పోయి వస్తే సరి. అక్కడ ఇదే పని కానీ, ఇక్కడి లెక్క తేపతేపకు కరెంటు పోదు. ఎప్పటికీ పైగా కూలీ ఎక్కువే." (జగన్నాథం, జూకంటి : 2004 : పుట: 06).

ఇక్కడ వలసతో మానవ సంబంధాలు దూరమవ్వడం, రాజేశంకు పెళ్ళయిందన్నట్లే కాని, వసతులు లేని ఇంట్లో అతని కాపురం ఏ విధంగా సాగిందో కథలో ఈ విధంగా చెప్పాడు.

"కొత్త భార్య ఆలోచన తప్ప – చెల్లి తోడురాగా భార్యతో సినిమాకు కూడా పోయిండు. ఆమెతో చొరవగా మాట్లాడే అవకాశం రాలేదు. ఉన్న రెండు గదుల్లో ఒక దాంట్లో నాయినా, అవ్వ, చెల్లె, తమ్ముడు పడుకుంటారు. వంటిల్లు అదే రాజేశంకు పడకటిల్లు, రాత్రి మాట్లాడడానికి వీలు లేదు. బయటకు మాటలు వినిపిస్తాయి. అదీగాక భార్యకు కొంచెం సిగ్గు దానికితోడు పగలు బీడీల కంపెనీలోకే – అందుకని ఇద్దరి మధ్య సైగలే తప్ప మాటలు తక్కువ. మాట్లాడినా ఏ గోడకో, ఇంటి కప్పుకో చెప్పుతున్నట్లు మాట్లాడుకొనేవారు. మనసు విప్పి మాట్లాడుకోలేదు. పూర్తి సిగ్గులు, బిడియాలు పోనేలేదు. పెళ్లయిన పదిహేను రోజులకే ఆషాఢమాసం వచ్చింది. రెండువేల రూపాయల అప్పు గురించి మరిచిన రాజేశం తీరిక దొరికేసరికి మరల తప్పు ఆలోచన వచ్చింది." (జగన్నాథం,జూకంటి : 2004 : పుట: 06). కథలో దుర్భరమైన దరిద్రానికి కారణం ఉంది. ఆ దారిద్ర్యం వల్ల కలిగిన వారు దీనిలో కనబడతారు. రాజేశం అప్పుగురించి ఆలోచించి, అప్పు తీర్చుటకు భీవండి బయలు దేరుతారు. రాజేశం లాంటి కార్మికులు దుర్భరమైన పరిస్థితుల్లో

కాపురం చేస్తుంటే, తన యజమాని మాత్రం బంగళాలు కట్టిండు. కానీ రాజేశం వలస వెళ్ళడం కనిపిస్తుంది.

మరో కథలో తన ఆత్మాభిమానాన్ని చంపుకొని కుటుంబానికి, దూరంగా ఎడారి ప్రదేశానికి (విదేశాలకు) వెళ్లి అక్కడ ఉండాలని లేకున్నా తప?పని పరిస్థితుల్లో ఉబ్రియా ఎడారిలో అనాధలా గొర్రెల కాపరిగా ఒంటరి జీవితాన్ని గడిపిన నర్సయ్య ధీనావస్థను జూకంటి జగన్నాథం 'యాతన' కథలో చక్కగా కళ్లకు కట్టినట్లుగా వివరించాడు.

"ఉబ్రియా ఊరుకు నర్సయ్య వున్న ప్రదేశానికి దగ్గర దగ్గర అరవై, డెబ్బై కిలోమీటర్ల దూరమైనా వుంటుంది. సుదూరంగా మిణుకు మిణుకు లైట్లు ఏ ఊరువో కనబడుతున్నాయి. ఇండియాలో పుట్టిన ఊరిలో ఎందరి మధ్య సందడిగా పుట్టి పెరిగిండో గాని ఇక్కడ సౌదీలోని ఉబ్రియా ఎడారిలో ఒంటరిగా అనాధగా గొర్రెలతోపాటు గొర్రెగా, మేకలతో పాటు మేకగా భయంకరంగా ఒంటి ఊపిరి ప్రాణంగా బతుకుని దినదినగండంగా గడుపుతున్నాడు." (జగన్నాథం, జూకంటి : వైపని; 2004 : పుట : 84). ఎడారి దేశంలో తనతో మాట్లాడటానికి కూడా ఎవరు లేని పరిస్థితి ఏర్పడింది. ఉన్న ఊర్లో ఎంతో మంది పలకరించే వాళ్లు కాని అక్కడ మేకలు, గొర్రెలు ఒక నర్సయ్య తప్పా ఎవరు లేరనే ఆ ఆవేదనను చక్కగా చిత్రికరించాడు.

కుటుంబ పరిస్థితులు సరిగ్గా లేకపోవడంతో కూలిపని చేస్తే వచ్చే డబ్బు సరిపోకా వలస కార్మికునిగా వెళ్లడానికి సిద్ధమై విదేశాల వీసాకోసం ఇంట్లోని కుటుంబ సభ్యుల నగలు, ఆస్తులను తాకట్టు పెట్టి కష్టాలపాలవ్వడం, అక్కడికెళ్లాకా కూడా ఒంటరి జీవితాన్ని అనుభవించే ఇతివృత్తాన్ని తీసుకొని బెజ్జారపు వినోద్ కుమార్ 'భూమి గాయం' కథను రాయడం జరిగింది.

"రాజేశంకు దోహాఖతర్ వెళ్లడానికి విజా వచ్చింది. ఎన్ని పైసలు నింపుమన్నడు...? వేడి వేడి పూరిలందిస్తూ అన్నాడు దస్తగిరి. ప్లేన్ టికెట్‌తోని కలిపి 60 వేలు నింపాలే... ఇంటికి వచ్చిన రాజేశం గద్దెమీద కూచోని ఆలోచనల్లో మునిగిపోయాడు. బిడ్డ పేరు మీద ఫిక్స్ చేసిన డబ్బులు పదివేల దాక ఉన్నాయి. కమల మీద ఉన్న పుస్తెలతాడు, గుండ్లు అమ్మితే ఏడు వేల దాక వచ్చాయి. ...ఇంకా ముప్పయి అయిదు వేలు కావాలి. ఎలా సర్దాలో అర్థం కాలేదతనికి." (వినోద్‌కుమార్, బెజ్జారపు ; గవ్వలమూట ; 2003 ; పుట: 54). ఈ విధంగా ఉన్న ఊర్లో సరిగ్గ పని దొరకక విదేశాలకు వెళ్దామని అనుకుంటే అక్కడికెళ్లడానికి అన్నీ అమ్ముకొని వెళ్లాల్సిన పరిస్థితి ఎదురైన విషయాన్ని వివరించాడు.

### 2.2.3.2. ఆర్థిక దోపిడి :

సమాజంలో అమాయకత్వంతో, నిరక్షరాస్యతగా అజ్ఞానిగా ఉన్న ప్రజానికాన్ని ఆసరాగా చేసుకొని కొంతమంది పెత్తందారులు వారి అవసరాలను గుర్తించి దోపిడికి గురి చేస్తున్నారు. అలాంటి  దోపిడికి గురౌతున్న వారిలో కులవృత్తులనే నమ్ముకొని జీవనం జీవనం గడుపుతున్న పల్లె ప్రజానీకమే ముందు వరసలో కనిపిస్తారు. ఈ దోపిడి వస్తువును కథగా మలచిన వాళ్లలో ఈ జిల్లా కథకులు కూడా ఉన్నారు.

వృత్తిదారులు వారికి ప్రభుత్వం నుండి వచ్చే పథకాలు కావచ్చు మొదలైన వాటి గురించి ప్రభుత్వ ఆఫీసుల చుట్టూ తిరిగి తిరిగి వేసారిపోయి చివరకు అదికారులు లంచం అడగడం వాటితో ఈ వృత్తిదారులను ఏ విధంగా మోసం చేస్తారు అనే సన్నివేశాన్ని తీసుకొని నేరెళ్ల శ్రీనివాస్ గౌడ్ 'కల్పవృక్షం' కథలో ఆర్థికంగా దోపిడికి గురౌతున్న వైనాన్ని చిత్రించాడు.

"మీ చెట్ల్లకు నెంబరేయించుకోరా... అన్నాడు విషయాన్ని పక్కకు తింపుతు.

మీరు అనుడే గాని అచ్చుడేది అన్నాడు గంగరాజం గౌడ్.

ఎనిమిది రోజులకు వస్తాం.... మరి మాకు ఏమైనా ఉండా...?

ఏంది సారూ.. ఏం గవాలే మీకు... దావతా...

అదేం కాదు మాకు రావాల్సిన మామూళ్లు మాకు ఇయ్యుండ్రి..

ఎంతియ్యమంటారు సార్... ఐదు వేలు... నేనేమి ఎక్కో అడుగుతలేను..." (శ్రీనివాస్ గౌడ్, నేరెళ్ల : మా బతుకులు : 2009 పుట: 26). ఇక్కడ ఈత చెట్లకు, తాటి చెట్లకు నెంబర్ వేస్తేనే గాని ఏదైనా విపత్తు జరిగిన సందర్భంలో ప్రభుత్వం నుండి డబ్బులు వస్తాయనే ఉద్దేశంతో వృత్తిదారులు అధికారుల దగ్గరికెళ్లినప్పుడు వారు లంచం ఇస్తేనే వచ్చి నంబర్ వేస్తాం అని అనడం, గంగరాజం గౌడ్ వారిని బ్రతిమాలిన కూడా వినకుండా వారడగడం జరుగుతుంది. తప్పని పరిస్థితుల్లో డబ్బులు ఇవ్వడం జరుగుతుంది. ఈ వాస్తవికమైన సంఘటనలు నేటికి ప్రభుత్వ కార్యాలయాల వద్ద జరుగుతూనే ఉన్నాయి.

ఆర్థిక సంస్కరణలు మధ్య తరగతి కుటుంబంలో అనేక సమస్యలను తెచ్చిపెట్టాయి. పేదవాడు ఇంకా పేదవాడుగానే ఉన్నాడు. ధనికుడు ఇంకా ఎక్కువ సంపాధించి ధనికుడు గానే ఉంటున్నాడు. రోజూ కష్టపడి సంపాదించిన కూలి వేతనం నిత్యవసర వస్తువులకే సరిపోక బతుకీడుస్తున్న సామాన్య మధ్య తరగతి జనం ఎంతో మంది ఈ సమాజంలో ఉన్నారు. ఒకప్పుడు కొంత రైతుల కల్లాల్లోకి వెలితే కొన్ని రోజులకు సరిపడ ధాన్యం దొరికేది. కాని నేడు యంత్ర వినియోగం పెరగడం వలన ఆర్థికంగా మానవ సంబంధాలపై ప్రభావం చూపిన కథ కాలువ

మల్లయ్య రాసిన 'ఎంగిలిచేత్తో' కథలో చక్కగా వివరించారు. మధ్య తరగతి దళిత స్త్రీ దుబ్బమ్మ. ఈమె రైతుల పంట చేతికొచ్చిన తర్వాత ఆ కల్లాలు దగ్గరికెల్లి తన చేత్తో ధాన్యాన్ని ఊడ్చి కొంత కాలానికి సరిపడ ధాన్యాన్ని సేకరించేది. కాని నేడు ఆ పరిస్థితి పోయి పూట గడవని స్థితి ఏర్పడింది. "మునుపు ఒక్క కల్లం ఊడిస్తే కుంచెడడ్లు దొరికెటియి ఇప్పుడు 34 కల్లాలూడ్చినా మానెడు దొరుకుతలేవు" ( మల్లయ్య, కాలువ; 1999 : పుట :211 )

రైతులు పండించిన పంటకు ప్రభుత్వం సరైన గిట్టుబాటు ధరను కల్పించకపోవడం వలన అప్పులకు గురై, భూస్వాముల బాధలు తట్టుకోలేక ఆస్తులను అమ్ముకొని ఆత్మహత్యలు చేసుకోవడమో, వలసలు వెళ్ళడమో కనిపిస్తుంది. "వెట్టి పనుల్లోను, మామూళ్ళ పేరిట లక్షలాది రూపాయలను వసూలు చేసి రైతంగాన్ని అప్పుల పాల్జేసి దొరలు, వాళ్ళ మూలగులను పీల్చివేసారు. వారి బతుకులు చితికిపోయాయి."(జగిత్యాల జంగల్ మహల్ (విప్లవోద్యమ చారిత్రక రచనలు–1): 2012 : పుట: 24 ).

### 2.2.4. సామాజిక సంబంధమైనవి :

సాహిత్యం సమాజ సంబంధి అని చెప్పుకున్నట్లుగా సమాజంలోని మంచిని, చెడును రెండింటిని స్వీకరించి వాటిని సాహిత్యానికి అనుసంధానం చేసి పాఠకలోకానికి ఒక హితవును చెప్పాలి. సమాజం పరిస్థితులను బట్టి మంచి చెడుగాను, చెడు మంచిగాను మారుతుంటాయి. సామాన్య జనం ధనానికి, అధికారానికి లొంగిపోయి తమ జీవికను సాగిస్తుంటారు. మనిషి ఒంటరిగా జీవించడం అనేది చాలా కష్టతరమైనది. సాటి మనుషుల సహకారంతో ఏదైనా సాధించగలడు. ప్రేమాభిమానాలు కలిసిన కుటుంబం అనే చట్రంలో జీవించడం మనిషి

అలవర్చుకున్నాడు. అలా మనిషి కుటుంబంతో గడపడం అనేది సమాజంలో ఒక భాగంగా గుర్తించబడుతుంది. మనిషి లేకుండా సమాజం అనేదే లేదంటే మనం అర్థం చేసుకోవచ్చు. మనిషి బ్రతకాలంటే సమాజంలో కొన్ని నియమ నిబంధనలను పాటించాల్సిందే. అదే కుటుంబం. కుటుంబంలో ఉండే ప్రతి బంధుత్వం కూడా మనిషికి ముఖ్యమైనదే. తల్లిదండ్రులు, సోదరిసోదరులు,భార్యాపిల్లలు మొదలైన సంబంధలు ముఖ్యమైనవిగా చెప్పవచ్చు.

### 2.2.4.1. మానవ సంబంధాలకు సంబంధించిన కథలు :

"No man is an isolated entire of it every man is a piece of the continent a part of the main. ఇది సమాజ శాస్త్రజ్ఞుల భావన. సమాజమన్నది ఒక నైరూప్య భావన. ఒక ప్రదేశానికి నిర్ణీతమైన పేరుకాదు. పరిమిత జనసంఖ్యకు సంకేతమూ కాదు. ఒకే కులానికి, ఒకే ప్రాంతానికి యీ పదం పరిమితమైంది కాదు. అంతేకాక ఒక దేశానికి హద్దు రూపం కాదు. ఒకే సంస్కృతి, దానితో సంబంధ స్పృహ వున్న జన సమూహం సమాజం." (దక్షిణామూర్తి, పోరంకి;1988: పుట: 457). విశ్వంలో ఒక ప్రత్యేకమైన జీవిగా పరిణితి చెందినవాడు మానవుడు. అలాంటి మానవుడు తన మనుగడ కోసం ప్రకృతిని ఆసరాగా చేసుకొని తన చుట్టూరా ఉండే జీవరాశితో, మానవులతో సుఖమయ జీవితంకోసం సంబంధాలను ఏర్పరచుకొని సమాజంతో జీవించడం జరుగుతుంది. ఇలా మానవులే కాక ఇతర జీవరాశులు (జంతువులు, క్రిమికీటకాలు) కూడా ఒకే చోట గుంపులు గుంపులుగా బ్రతకడం జరుగుతుంది.

సాహిత్యం సమాజ సంబంధి. అని చెప్పుకున్నట్లుగా సమాజంలోని మంచిని, చెడును రెండింటిని స్వీకరించి వాటిని సాహిత్యానికి అనుసంధానం చేసి పాఠకలోకానికి ఒక హితవును

చెప్పాలి. సమాజం సువిశాలమైనది. కనుక పరిస్థితులను బట్టి మంచి చెడుగాను, చెడు మంచిగాను మారుతుంటుంది. సమాజంలో కుటుంబం ఒక భాగమే కనుక కుటుంబ సంబద్ధమైన కథలు. సంఘానికి సంబంధించిన కథలను ఈ భాగం కింద విశ్లేషించడం జరిగింది.

పెద్దింటి అశోక్ కుమార్ రాసిన "తెగిన బంధాలు" కె.వి. నరేందర్ రాసిన "అమ్మ" "నాన్న" కథల సంపుటులు. అలాగే 'అత్తారింటికి దారేది కథ (1992). "వెంటాడే పిలుపు" కథలు మరియు "నడిపోదు" కథలో కుటుంబ సంబంధాలను ఈ విధంగా తెలిపాడు. "తండ్రి పెద్దకొడుకుతో ప్రతి విషయం చర్చించేవాడు. కన్నా అని ముద్దుగా పిలిచేవాడు. చిన్నోడిని తల్లి చింటూ అంటూ పిలిచేది. వీర్రాజుకి ఏ ముద్దు పేరు రాలేదు. ఒరే.... నడిపోడా అనే పిలుపు తప్పా."(రాములు, బియస్ (సంపా). 2003: 126) అంటూ కుటుంబంలో నడిపోడిగా పుట్టినప్పుడు వాడు మానసికంగా అనుభవించే బాధలను గురించి రాయడం జరిగింది.

కాలువ మల్లయ్య రాసిన "బామ్మర్ది" పి. చంద్ రాసిన "ఓ తండ్రి కథ", పెరిక రాజు రాసిన 'మా అమ్మ', కొక్కుల పద్మావతి రాసిన 'వారసురాలు, భారతి కథలు, వొడ్నాల సూర్య రాసిన 'తోడు' కథ, నేరెళ్ళ శ్రీనివాస్ గౌడ్ రాసిన 'బంధుత్వం' కథ, నల్లాల లక్ష్మిరాజం రాసిన 'రాజవ్వ కొడుకు' కథ, రేగులపాటి విజయలక్ష్మి రాసిన 'అలుపెరుగని మహిళ' కథ, ఎనుగంటి వేణుగోపాల్ రాసిన 'దాస్యం, మట్టి జీవితాలు, నిర్ణయం, రోగం, ముసలమ్మ' కథలు కూడా మానవ సంబంధాలను గురించి తెలుపుతున్న కథలు. ఇలా మానవ సంబంధాల గురించిన కథలు చాలానే వచ్చాయి.

**2.2.4.1.1. తల్లి :**

కుటుంబంలోని సంతానానికి ముఖ్య కారకులు తల్లిదండ్రులు. వీరిలో స్త్రీని తల్లి జనని లేదా అమ్మ (Mother) అంటారు. సృష్టిలో ప్రతి ప్రాణికీ మూల కారణం  అమ్మ కన్న తల్లి బిడ్డని తొమ్మిది నెలలు గర్భాశయంలో పెంచి, తర్వాత జన్మనిచ్చిన ప్రేమమూర్తి. ఆ తర్వాత పాలు త్రాగించి, ఆహారం  తినిపించి, ప్రేమతో పెంచుతుంది. అందుకే తల్లిని మించిన ప్రేమమూర్తి ఈ ప్రపంచంలోనే లేదంటే అతిశయోక్తి కాదు. తల్లిని అమ్మ, మాత అని కూడా అంటారు. ప్రపంచంలో కెల్లా  తీయనైన పదం అమ్మ. అమ్మ ప్రేమ కంటే గొప్ప ప్రేమ, అమ్మ కంటే గొప్ప భద్రత ఎక్కడా లేదు.

"దేవుడు ప్రతిచోట ఉండలేడు. అందుకే తల్లిని సృష్టించాడు"( పూర్విత (సంక). 2012 : పుట: 194). అని జ్యూయిస్ సామెత ఉన్నది. "తల్లి ప్రత్యక్ష దైవం. అందుకే మనమంతా మాతృదేవోభవ అంటున్నది. తల్లి ప్రాశస్త్యం అంతా యింతా కాదు. కుటుంబంలో, సమాజంలో, సాహిత్యంలో, జీవితంలో, ప్రపంచంలో ఎక్కడ చూసినా అమ్మ స్థానం నిరుపమానం. తమిళంలో 'తాయిల్ శిఱందదు ఒరు కోయిలమ్ ఇల్లై' అని ఓ సామెత ఉంది. దానికర్థం 'తల్లిని మించిన కోవెల లేదు' అని." (నరేందర్, కె.వి. : 1999: పుట: 05) ఆది శంకరాచార్యులు అమ్మను గురించి, "కు పుత్రోజాయేత క్వచిదపి కు మాతా న భవతి" అంటాడు. చెడ్డ పుత్రుడు వుంటాడు కావచ్చు కాని చెడ్డ తల్లి మాత్రం వుండదు అని అంటాడు. అలాంటి అమ్మ గురించి ఈ జిల్లా కథకులు చాలానే కథలు రాయడం కనిపిస్తుంది. కె.వి. నరేందర్, ఎనుగంటి వేణుగోపాల్, పంజాల

జగన్నాథం, కూతురు రాంరెడ్డి లాంటి మొదలైన కథకులు అమ్మ గురించి కథలను రాయడం జరిగింది.

అమ్మ...! ఆ పదంలో ఆప్యాయత, అనురాగం, ఆనందం, ఆత్మీయత, ఆదర్శం, కమ్మదనం, తీయదనం ఇంకా ఎన్నెన్నో ఉన్నాయి. అనురాగం, ఆనందం అందిస్తుంది. అలాంటి అమ్మను రాజకీయ ఊబిలో పడి ఆస్థి పంపకాలు జరుపుకొని చివరకు అమ్మను కూడ పంచుకుందాం అని నీ దగ్గర కొన్ని రోజులు నా దగ్గర కొన్ని రోజులు అంటూ అమ్మను పంచుకుంటున్న వైనం మనం నేటి సమాజంలో చూస్తూనే ఉన్నాం. ఈ వాస్తవ సంఘటనను కె.వి. నరెందర్ 'అమ్మను పంచుకుందాం' కథలో చూపించడం జరిగింది.

"రుక్కమ్మా... నీ కొడుకులు నిన్ను పంచుకుంటారట. ముగ్గురిల్లల్లో ఎన్ని నెలల చొప్పున వుంటావో చెప్పు అన్నాడు.  ఆ మాట విన్న నానమ్మ ఉగ్రురాలైంది. నా పేగు పంచుకున్నోళ్ళు... ఇవ్వాళ నన్ను పంచుకుంటారట్రా అని వూగిపోయింది"

"ఇంక్ ప్యాడ్ మీద స్వస్తిక్ లాంటి ముద్రని కొట్టి రెండూ నాన్నమ్మ చేతికిచ్చాడు...

నానమ్మ ఓటు ఏ కొడుక్కి వేస్తుంది...?

నానమ్మ బ్యాలెట్‌తో బరువుగా నడుచుకుంటూ పరదా ప్రక్కకెళ్లింది.

నాలో ఉత్కంఠ.... ఏ గుర్తుకేస్తుంది...??

పెదనాన్న కుండ గుర్తుకా...?

చిన్నాన్న కాగడా గుర్తుకా...?

...నానమ్మ ఇద్దరి కొడుకుల మీద ప్రేమతో రెండు గుర్తులకి ముద్ర వేసావు... కానీ అది చెల్లదు అన్నాను...

నా అంతరాత్మ సాక్షిగా చెల్లుతుందిరా... జీవితంలో ఇప్పటికి పద్నాలుగు సార్లు ఓటేసాను కాని ఇప్పటిదే సరైంది." (నరేందర్, కె.వి. :1999 : పుట: 29,31). రుక్కమ్మ ఇద్దరు కొడుకులు పోటాపోటీగా సర్పంచ్ గా పోటి చేస్తున్నారు. ఓటింగు రోజు రుక్కమ్మ ఓటు వేయడానికి వచ్చి ఓటు వేస్తుంది. ఆ ఓటు రెండు గుర్తులమీద వేస్తుంది. అలా ఎందుకు వేసావు అని అడిగినప్పుడు ఆ ఇద్దరు నాకు కావలసిన వాళ్ళే అందుకే ఇద్దరికి వేసాను అని చెప్తుంది. అంటే తల్లి తమ బిడ్డలను ఎప్పుడు సమానంగానే చూస్తుంది. ఒకరిని తక్కువ మరొకరిని ఎక్కువ అని చూడటం మాత్రం ఉండదు.

ఎంతో కష్టపడి, నానా ప్రయాసలు పడి కొడుకులను పెంచిన తమ తల్లిదండ్రులు వృద్ధాప్యంలో ఉన్నప్పుడు చివరి చూపుకు కూడా రానప్పుడు ఆ తల్లి పడే ఆవేదనను 'అమ్మ ఆవేదన' కథలో ఎనుగంటి వేణుగోపాల్ మన ముందుంచాడు. నాన్న మంచాన పడ్డాడు మిమ్మల్నొక్కసారి చూడాలంటున్నాడని ముగ్గురు కొడుకులకి ఫోన్ చేస్తుంది.

"నాన్నగారి పరిస్థితి విషమించింది. ఇప్పుడేంటమ్మా కొత్తగా !

ఆయన మంచంలో పడి అయిదేళ్ళవలేదూ? నీ మంగళసూత్రం గట్టిది కాబట్టి బ్రతికున్నారింకా.

దగ్గరుంటే చెంప చెళ్ళనిపించేదే! సహనం కూడగట్టుకుందా తల్లి... ఇంకా బ్రతికున్నారు కనుకనే ... తండ్రిగా ఆయన మనసు చితికి పోలేదు కాబట్టే... మిమ్మల్నోసారి చూడాలని

తాపత్రయ పడుతున్నారు. ఒక్కసారి వచ్చి పోనాన్నా! అని బుజ్జగించి, బ్రతిమిలాడింది" (వేణుగోపాల్, ఎనుగంటి : 2007 : పుట: 37). ఒక్కొక్కరు ఒక్కొక్క కారణం చెప్పి చివరకు రారు. వాళ్ళొస్తారు అని ఎదురుచూస్తూనే తన ప్రాణం పోయింది. అప్పుడచ్చిన ఆ కొడుకులకు తలకొరివి పెట్టే హక్కు మీకు లేదని తగిన గుణపాఠం చెప్తుంది.

ప్రస్తుత సమాజంలో కొడుకులు తల్లిని పట్టించుకోకుండా ఆధునిక సాంకేతిక సమాజానికి అలవాటు పడుతూ వారిని వృద్ధాశ్రమంలో వేసేవారెంతో మంది ఉన్నారు. వృద్ధులయ్యాక వాళ్ళను పట్టించుకునే నాథుడే కరువవుతున్న క్రమంలో వాళ్ళు పడే ఆవేదన అంతా ఇంతా కాదు అది వర్ణనాతీతం. పిల్లలు ఉద్యోగ రిత్యా వేరేవేరే ప్రాంతాలలో నివసిస్తుంటారు. తల్లిని చూడటానికి వారికి సమయం దొరకట్లెదంట అలాంటి వారి కోసమే మదర్స్ డే అని పెట్టడం జరిగింది. ఆ రోజు మాత్రమే గుర్తుకొస్తుందా అమ్మా అని తల్లి పడే బాధను 'అమ్మ రాసిన ఉత్తరం' కథలో కె.వి. నరేందర్ చాలా చక్కగా చూపించడం జరిగింది. ఆ తల్లికి పిల్లల దగ్గర నుండి ఉత్తరం వస్తుంది. అ ఉత్తరం చేరగానే ఆ తల్లి వారికి ప్రత్యుత్తరం రాస్తుంది.

"మే 10 న అందరం వస్తున్నామని... ఆ రోజు మదర్స్‌డే కాబట్టి... అంతా కల్సి నాకు పండుగ చేస్తామని రాసారు. మీ ఉత్సాహం చూసాక సంతోషమేసినా అదంతోసేపు నిలువలేదు. ఎందుకో తెల్సా... ? ఏడాదిలో ఒకరోజు తల్లికోసం కెటాయించడమేమిట్రా ? కన్నవాళ్ళ జీవితం క్షణక్షణం తల్లిదండ్రుల శ్వాసతో, ఆశతో చుట్టేయబడివుంటే ... కొడుకులు కూతుళ్లు మాత్రం పాశ్చాత్య నాగరికంలో పడి వెర్రి పండగలకి ఆదరణ చూపడమేంటి" (నరేందర్,కె.వి. :1999 : పుట: 50). అంటూ ఉత్తరం రాయడం మొదలు పెడుతుంది. తల్లిదండ్రులు ప్రేమ, పలకరింపు,

ఆసరాలను మాత్రమే కోరుకుంటారు. కానీ వాటిని మనం నేటి సమాజంలో పాశ్చాత్య పోకడలకు పోయి మానవసంబంధాలకు విలువ లేకుండా చేసుకుంటున్నాము. ఇలా ఒకటేమిటి నరేందర్ రాసిన "అమ్మ" కథల సంపుటి నిండా తల్లి గురించే ఉన్నాయి.

తల్లి గుణగణాల్ని, ఔదార్యాని పొగుడుతూ ఆమె పట్ల ప్రేమను ఆప్యాయతను వ్యక్తం చేస్తూ వచ్చిన కథల్లో బి.ఎస్. రాము రాసిన 'తల్లి సాలు పిల్లాడు' కథ ఒక ప్రత్యేక కథగా మనకు కనిపిస్తుంది. తన తల్లితో ఉన్న అనుబంధాన్ని తన కథలో ఒక ఆత్మకథ రూపంలో చూపించడం జరిగింది. "నాన్న పోయాక అమ్మను మారు మనువు (మారు పెళ్ళి) అడిగారు....

అమ్మ బొంబాయిలో ఉన్నప్పుడు బీడీలు నేర్చుకుంది... ఆమె దగ్గర ఎంతో మంది బీడీలు నేర్చుకున్నారు... భర్తలేని స్త్రీగా అమ్మ ఎన్ని అవమానాల పాలైందో – అవన్నీ హృదయంలోనే దాచుకుంది. ఎవరికీ చెప్పేది కాదు. చెప్పి పరువు కించపరచుకోవడం ఎందుకు అని లోలోనే కుమిలిపోయేది" (రాములు.బి.ఎస్. : 1998 : పుట : 114). ఇలా తన తల్లి ఏవిధంగా బాధలు పడిందో తన ఆత్మకథలా సాగే తల్లి సాలు పిల్లాడు కథలో చెప్పడం జరిగింది.

కే. వి. నరెందర్ రాసిన వెన్నెల కథలో ఏ దిక్కులేని ఆసరా లేని తల్లి తన పిల్లల్ని పెట్టుబడిగా భావిస్తుంది. ఆమె తన స్వార్థం కోసం చేసిన పని తన కొడుకే తనను చంపేసి జైలుకెళ్లడం కనిపిస్తుంది. ఇదే కథలో అమ్మ మీద ప్రేమతో అమ్మను బ్రతికించుకోవడం కొరకు చేసిన దొంగతనంతో జైలుకెళ్ళే మరో కొడుకు కనిపిస్తుంది. ఒకరికి తల్లిపై అసహ్యం వేయడం, మరొకరికి ప్రేమించడం చూపించిన కథగా మనకు వెన్నెల కథ కనిపిస్తుంది.

ఇక మరో కథలో తల్లుల పట్ల కొడుకులకుండే వాస్తవికమైన ప్రేమను నానమ్మ కథలో చూపించడం జరిగింది. మాతృదేవోభవ అని పూజించే మన దేశంలోకి విదేశీ పండుగలు వచ్చి సంస్కృతిని ఎంతగా చిన్నాభిన్నం చేసిందో తెలిపే కథ 'మదర్స్‌డే'. ఈ కథలో తన తల్లిని విడిచి విదేశాలకు వెళ్లడం అక్కడి నుండే మదర్స్‌డే రోజుననే అమ్మకి ఫోన్ చేసి పలకరించడం మిగితారోజులన్ని మరచిపోవడం అనే నీచమైన సంస్కృతిని చూపించాడు. ఇందులో మాతృప్రేమ రాజీపడటం కనిపిస్తుంది. ఈ కథలే కాకుండా 'డెలీవరీ, శై'శవ' గీతం, అమ్మ రాసిన ఉత్తరం, పొత్తి కడుపులో నెత్తుటి పుష్పం, (ప్ర)స్థానం, అమ్మడైరీలోంచి, నానమ్మ, మదర్2000,' అనే కథలు కూడా అమ్మను వివిధ కోణాల్లో చూపించడం కనిపిస్తుంది. వీరే కాకుండా ఎనుగంటి వేణుగోపాల్ 'అమ్మనై కరిగిపోతా, అమ్మ ఆవేదన, అమ్మ నిర్ణయం, అమ్మనై లాలిస్తా' మొదలైన కథలు రాయడం జరిగింది. ఈ విధంగా అమ్మను ఇతివృత్తంగా చేసుకొని అమ్మ గురించిన ప్రతి విషయాన్ని అనేక కోణాల్లో కళ్లకు కట్టినట్లు చూపించారు.

**2.2.4.1.2. తండ్రి :**

సమాజంలో తల్లి తర్వాత అంతటి గౌరవం దక్కాల్సిన మరో వ్యక్తి తండ్రి ఒక్కడే. అమ్మ పైన సాహిత్యంలో చాలా మంది కవులు, రచయితలు కథల్లో, కవిత్వంలో మొదలైన చోట్లా వర్ణించడం జరిగింది, కాని నాన్న గురించి ఏ సాహిత్యంలో కూడా అంతగా కనిపించదు. నాన్న అనిపించుకోవడం జీవితంలో గాఢమైన అనుభూతిని కలిగిస్తాయి.

నాన్న కుటుంబంలో యజమానిగా ఉంటూ, మౌనంగా ప్రేమనిచ్చెనలు కట్టగలడు. అలాంటి నాన్నను కేంద్ర బిందువుగా చేసుకొని కే.వి. నరెందర్, ఎనుగంటి వేణుగోపాల్, పెద్దింటి అశోక్

కుమార్ లాంటి ఈ జిల్లా కథకులు కథలను రాసారు. నాన్నను వస్తువుగా తీసుకొని సింగిల్ కాన్సెప్ట్‌తో కె.వి. నరేందర్ ఒక సంపుటినే రాయడం జరిగింది. ఇందులోని ఒక్కోక్క కథ దేనికదే ప్రత్యేకతను చాటి చెప్తుంది.

మ్యాచ్ ఫిక్సింగ్, కొడుకు నేర్పిన పాఠం, మట్టి మనుసు, డియర్ ఫా, సూపర్ కిడ్, వై 3 కె, నాన్న డైరీ, ఆమె, డాడీ డాడీ, తెగిపోయిన పాట, ఆఖరి ముద్దు, నాన్నని పంచుకుందాం, నాన్న గది, నాన్న తప్పిపోయాడు ఈ 14 కథలతో నాన్న పేరుతో కథా సంపుటినే వెలువరించాడు.

సమాజంలో నాన్నకు ఒక ప్రత్యేక స్థానం ఉంది. అలాంటి నాన్నను మోసం చేయడం అనేది ఈ 'మ్యాచ్ ఫిక్సింగ్' కథలో చెప్తాడు. క్రికెట్లో ఏవిధంగానైతే మనకు మ్యాచ్ ఫిక్సింగ్ లాంటివి జరుగుతాయో కుటుంబంలో కూడా నాన్న మీద అలాంటి మ్యాచ్ ఫిక్సింగ్ జరుగుతాయని తెలుపుతుంది. కొడుకులు, కోడళ్లు ఆవకాశవాదులుగా మారి, కుటుంబ విలువల్ని ధ్వంసం చేస్తున్న తీరును ఈ కథలో చూపించడం జరిగింది. ఉన్నట్టుండి ఆదివారం అరుంధతికి గుండెలో నొప్పి వచ్చింది. అప్పుడు పరంధామయ్య హాస్పటల్ కి తీసుకొని పోతే అక్కడ ఓపెన్ హార్ట్ సర్జరీ చేయాలి అని చెప్తారు. అప్పుడు తన కోడలు ఉండి నా ఫ్రెండు హార్ట్ కు సంబంధించిన డాక్టరే కనుక అక్కడికి తీసుకెళ్దాం అని చెప్పగానే తీసుకెళ్ళి అక్కడ ఆ డాక్టర్ ఇచ్చిన మందులతో కాస్తంత ఉపశమనం దొరుకుతుంది. కాని అదే రోజు రాత్రి అరుంధతి చనిపోతుంది. ఓ రోజు పరంధామయ్య శిష్యుడైన డాక్టర్ ఇలా చెప్తాడు " అమ్మ గార్ని ఆ రోజు హాస్పిటల్ కి తీసికొచ్చాక నిజానికి ఓపెన్ హార్ట్ సర్జరీ చేయాల్సి ఉంది. కాని మీ కోడలు, డాక్టరమ్మ ఫ్రెండవటంతో రేపో మాపో చచ్చే ఈ ముసలావిడకి హార్ట సర్జరీ చేసి రెండు లక్షలు ఖర్చు చేయటం ఎందుకని ఒప్పించ్చింది అన్నాడు" (నరేందర్,కె.వి :

2002: పుట: 31) ఈ కథలో తన కొడుకు, కోడలు కలిసి తన తండ్రిని ఏవిధంగా మోసంచేసారో వివరంగా చెప్పడం జరిగింది.

కొడుకు నేర్పిన పాఠం కథలో నాన్న గురించి కొడుకుకి అర్థం కావాలంటే నాన్నవి అయ్యాజనే నాన్న విలువ తెలుస్తుందనే విషయాన్ని తెలిపాడు. నాన్నంటే భయం అనే ఒక దురుద్దేశాన్ని తొలగించేలా చేస్తున్న నాన్నల గురించి ఈ కథలో వివరించాడు.

తండ్రి కూడబెట్టిన సంపదను కొడుకులకు పంచి పెడతాడు. అలా పంచి పెట్టగా మిగిలిన తనను కూడా కొడుకులు పంచుకోవాలనటమే సమాజంలో ఇది చాలా కుటుంబాల్లో జరుగుతున్నదే. ఆ తండ్రికి నలుగురు కొడుకులు వాళ్ళ ఇల్లలో తినే పాశ్చాత్య ఆహారపు అలవాట్లు వృద్ధాప్యంలో తనకు పడకున్నా కూడా నోరు విడిచి అడగలేని దైర్యం లేక సర్దుకుపోతూ హింసను అనుభవిస్తున్న ఓ తండ్రి కథనే 'నాన్నను పంచుకుందాం'. దీనిని కె.వి. నరేందర్ రాసాడు. నాన్న కొడుకులకు ఎందుకు పనికి రాని ఆస్తిగా కనిపిస్తాడు అందుకే వాళ్లంటారు అమ్మను బతికించినా బాగుందు ఇంటిపనులనైనా చేస్తుండేది. అలా కొడుకులు అన్నప్పుడు ఆ తండ్రి పడినా బాధ వర్ణణాతీతం. "ఓ రోజు ఆకలి బాధ తట్టుకోలేక 'అమ్మా... తొమ్మిది గంటల వరకల్లా వంట చేయ్యకూడదా' అన్నాడు మాటలు కూడ దీసుకుంటూ... ఆనాటి వరకు నిశ్శబ్దంగా వున్న కోడలు తన అక్కసుని భళ్లున కక్కేసింది. మాకేమైనా ఉద్యోగాలున్నాయా? ఊళ్లేలాల్సి ఉందా? ఏదో చిన్న బిజినెస్ తో బతుకుతున్నాం. తొమ్మిది గంటలకు వంటచేసి హాట్ పాట్లలో సర్దిపెట్టడానికి మీ కొడుకు గెజిటెడ్ ఆఫీసర్ కాదు. బిజినెస్ చేసుకునే వాళ్లకి తిండి విషయంలో వేళాపాలా వుండదు. అర్థం చేసుకోరూ.... అంది విసుగ్గా" (నరేందర్,కె.వి : 2002: పుట: 138). షుగర్ ఉన్న తను

కడుపును చంపుకోలేక ఎప్పుడో పన్నెండు గంటలకు పెట్టే తిండి కోసం ఎదురు చూడలేక నోరిడిచి అడిగినప్పుడు ఆ కోడలు పలికిన మాటలు. మానవ సంబంధాలకు విలువనివ్వకుండా మానవత్వం అనేది లేకుండా ప్రవర్తిస్తున్న తీరును ఈ కథలో చూపించడం జరిగింది.

డియర్ ఫా కథలో పిల్లలను చిన్నప్పుడే తండ్రులు ఏ హాస్టల్‌లో వేద్దాం అని ఆలోచించే తల్లిదండ్రులను చివరకు కొడుకులు పెరిగి పెద్దయ్యాక ఏ వృద్ధాశ్రమంలో వేయడం ప్రస్తుత సమాజంలో ఒక చెంపదెబ్బలాగా కనిపిస్తున్న విషయాన్ని ఈ కథలో చూపించాడు. కుటుంబ వ్యవస్థకు దూరంగా ఉంచి చదివించడం వలన బంధుత్వాల విలువలు తెలియక ఓల్డ్ ఏజ్ హోం లలో తల్లిదండ్రులను వేసే విషాధకరమైన సన్నివేశాలను ఈ కథకుడు చూపించాడు.

### 2.2.4.1.3. భర్త :

స్త్రీ వివాహం చేసుకున్న పురుషున్ని భర్త అంటారు. మొగుడు, పెనిమిటి, పతి అనే పర్యాయ పదాలుగా వాడుతున్నాము. భారతదేశ సాంప్రదాయం ప్రకారం భర్త అనగానే రాముని లక్షణాలు ఉండాలని కోరుకుంటారు. ఒక సగటు భారతీయ స్త్రీ తన భర్త రామునిలాగే ఉండాలి అనుకుంటుంది. భర్త మీద ప్రేమ ఆప్యాయతలు ఎలా వున్నయో యాతన కథలో జూకంటి జగన్నాథం తెలుపుతాడు. " అవ్ గని కోపమచ్చిందా మా మీద పిల్లల సదువు సంధ్యలెట్టని అంటే గనుక నీకు నా మీద మత్తుగ బొండిగెలవంటి కోపం వుండవచ్చు- గని నాకు మాత్రం పోయే దనుక పోపో అన్నాగానీ నీవు పోయి అక్కడ సేరిన్నుంచి సగం నిద్ర సగం బువ్వ అయితుంది నా మనసు ఏందో నీకు తెల్వదా ఎక్కువ ఏమి చెప్పాలె పిల్లలకు, నాకు నీ మీద పానం గుంజుతుంది" (జగన్నాథం, జూకంటి, 2004:పుట : 91). అప్పుల పాలై పూట గడవడం కష్టమై సౌదీ, ఇరాక్,

ఇరాన్ లాంటి దేశాలకు ఈ జిల్లా నుండి వలస పోతుంటారు. అలా వెళ్లేటప్పుడు బాగానే ఉన్నా భర్త మీద ప్రేమ ఉన్నప్పటికి చెప్పలేకపోతుంది. కానీ అక్కడికెళ్ళిన తన భర్త ఇక్కడ లేడని తల్లడిల్లిపోతుంది.

సమాజంలో భార్యాభర్తలు ఇద్దరు బండికున్న చక్రాలవంటివారు. అందులో ఏ ఒక్క చక్రం పనిచేయకపోయినా బండి ముందుకు సాగదు. వారిద్దరు కష్టనష్టాలను ఎదుర్కొంటూ ప్రేమానురాగాలను పంచుకుంటూ సహాయ సహకారాలు చేసుకుంటూ ఆ జీవన బండిని ముందుకు నడిపించాలి. ఏదైనా వృత్తి పని చేస్తున్నప్పుడు పరస్పర సహకారం ఉండాలి. పరస్పర సహకారం లేకపోతే ఆ వృత్తిలో ఆటంకాలు ఏర్పడవచ్చు. ఈ వస్తువును ఇతివృత్తంగా చేసుకొని మలయశ్రీ ఐరేని కుండలు కథలో "పుల్లతోని అడుగున కోసి తీసి వెంకమ్మ చేతికందిస్తే, వెంకమ్మ అప్పుడే పుట్టిన పసికూనలవలె పదిలంగా రెండు చేతులతో పట్టుకొని ఎండల ఆరబెట్టేది. వాటిని కోళ్లు, కుక్కలు తొక్కకుండా ఓ కంటా చూస్తూ కాస్త పదన ఆరిన తర్వాత కుండలను పులిపచ్చిగా ఉండగానే చలుప చెక్కతోని చరిచి సంపూర్ణ ఆకారాలను ఇచ్చేది. కుండను తిప్పుతూ చరిచిన కొద్ది మట్టి సాగి ఆకారం పెరిగి దాని రూపం పూర్తి అయ్యేది." ( మలయశ్రీ, ఐరేని కుండలు: 2006 : పుట: 106). ఇక్కడ భర్త సారె పైన కుండకి తొలి ఆకృతిని ఇస్తే భార్య మిగిలిన పూర్తి కుండ రూపం రావడానికి సహకారం చేస్తుంది. మట్టి ఒక కుండగా మారడానికి ఇద్దరి సహాయ సహకారం అవసరం ఉంటుందనే విషయాన్ని ఈ కథలో చక్కగా చిత్రించాడు.

ఈ విధంగా భార్య భర్తల మధ్య సంబంధాన్ని ఈ జిల్లా కథకులు కే.వి. నరెందర్ సింగిల్ కాన్సెప్ట్ ఇతివృత్తంతో 14 కథలతో నాతిచెరామి సంపుటిని, కూతురు రాంరెడ్డి వంకతాడు కథ,

పెద్దింటి అశోక్ కుమార్ ఇగురు కథ, నేరెళ్ల శ్రీనివాస్ గౌడ్ మార్పు , కల్లు మండువా కథలు మొదలైన కథకులు కథలను రాయడం జరిగింది.

**2.2.4.1.4. భార్య :**

పురుషుడిని వివాహం చేసుకున్న స్త్రీని భార్య అంటారు. సతి, ఇల్లాలు, పత్ని అనేవి భార్య పదానికి పర్యాయ పదాలు. 'సర్వలక్షణ సంపన్నా నారీణాముత్తమా వధూ' అని భార్యను గురించి వాల్మీకి రామాయణంలో చెప్పినట్లుగా భార్య అనగానే సీతాదేవిలా ఉండాలని అంటారు.

'కార్యేషు దాసీ, కరణేషు మంత్రీ, రూపేచ లక్ష్మీ, క్షమయా ధరిత్రీ,

భోజ్యేషు మాతా, శయనేషు రంభా షట్కర్మ యుక్తా కుల ధర్మపత్నీ'.

అని మన పురాణాలలో చెప్పినట్లుగా ధర్మపత్ని ఇంటి పనులు చేయడంలో దాసీగా, ఆలోచనలు ఇచ్చేటప్పుడు ఒక మంత్రిలాగా, అలంకరణలో లక్ష్మీదేవిలాగా, ఓర్పు సహనంలో భూదేవిలాగా, భోజనం పెట్టే విషంలో తల్లిలాగా, పడకటింటిలో రంభలాగా ఇలా ఆరు రకాలుగా ఉండాలని చెప్పడం జరిగింది. ఈ లక్షణాలన్ని ఉన్న భారతీయ స్త్రీని ఒక దేవతలాగ చూడాలి అని అంటారు. కాని నేడు మన సమాజంలో వస్తు వ్యామోహం, డబ్బు వ్యామోహం పైన ఉన్న దృష్టి మన కుటుంబ బాంధావ్యాలపై లేదని చెప్పవచ్చు. భార్య ఉద్యోగం చేయకపోతే పూట గడవటంలేదని భార్యలను హింసించే భర్తలు నేటికి మనకు తరచుగా కనిపిస్తూనే ఉన్నారు. వాళ్ళు పడే బాధలను గురించి పట్టించుకోకుండా వారిని మానసికంగా వేధించే వారే కనిపిస్తున్నారు. ఒక వ్యక్తి డబ్బు కోసం తన భార్యను కిరాయి గర్భవతిగా ఉండటానికి బలవంతంగా ఒప్పిస్తాడు చివరకు ఆ భార్యనే కోల్పోయిన విషయాన్ని 'పరిహారం' కథలో కె.వి. నరేందర్ చాలా చక్కగా చూపించడం జరిగింది.

పత్రికలో రెంటల్ మదర్ కావలెను అని, అందుకు గాను 5 లక్షల రూపాయలు మీకు అందుతుంది అని ప్రకటన రాగానే భర్త తన భార్య చేత ఏవిధంగానైనా ఒప్పించాలనుకుంటాడు. చివరకు ఒప్పించి ఆమె గర్భంలోకి పిండాన్ని ప్రవేశపెట్టిన తర్వాత ఆమె ఆవేదనను భర్త పట్టించుకోక ఏడు నెలలకే ఆమెకు నొప్పులు వచ్చినప్పుడు ఆ భర్త పడే ఆనందం అంతా ఇంతా కాదు. రెండు నెలల ముందే డబ్బులు నా చేతిలోకి వస్తున్నాయని సంబరపడిపోతాడు. ఆమె పడే బాధను మాత్రం పట్టించుకోడు. లోపల ఉన్న బిడ్డతో ఆమె బాధ ఇలా "నా తప్పేమి లేదురా కన్నా... నా కడుపును వ్యాపార వస్తువుగా మార్చాడే అతడు.... వరకట్నం నించి ముదలు బతుకంతా పీల్చినాడు... స్కానింగుల్లో ఆడపిల్లని తేలినప్పుడల్లా అబార్షన్ పిల్స్ మింగించినవాడు. డబ్బు సంచుల కోసం ఇంటిముందు గర్భసంచి కిరాయికివ్వబడును అనే బోర్డు తగిలించాలని చూస్తున్నవాడు... అతన్ని శపించరా... ఈ అమ్మ అప్పుడూ... ఇప్పుడూ... ఎప్పుడూ మారలేదురా... సువర్చలకి అనుకోకుండా నొప్పులు మొదలయ్యాయి.... అంబులెన్స్ లో తరలించాక అందరికన్న ఎక్కువ సంతోషించింది రాజేషే... రెండు నెలల ముందే బిడ్డ పుట్టబోతుందని..." (నరేందర్,కె.వి : 2003: పుట: 39). మనిషి డబ్బుకి ఇచ్చినంత విలువ కూడ తన భార్యకు ఇవ్వలేకపోతున్నాడంటే మానవ బంధాలు ఎంత దారుణంగా మారుతున్నాయో అర్థం చేసుకోవచ్చు.

సోవియట్, రష్యా, చైనా లాంటి దేశాలలో రాజకీయలలో స్త్రీని ఏవిధంగానైనా పైకి తీసుకురావలని వంటింటి నుండి దూరం చేసే విధంగా చూస్తున్న నేటి మన భారత రాజకీయాల్లో మాత్రం దానికి విరుద్ధంగా కనిపిస్తుంది. గర్భవతి అయిన తన భార్య రాజకీయ పదవిని

నిలబెట్టుకోవడం కోసం తన భార్యను అబార్షన్ చేసుకొమ్మని నానా హింసలు పెట్టి చివరకు తన పంథానే నిలబెట్టుకున్న దుర్మార్గుడైన ఒక భర్త కథను కె.వి. నరేందర్ 'అవిశ్వాసం' లో తెలిపాడు.

"అదేంటండీ. ఆడపిల్ల పుట్టాలని ఇద్దరం కోరుకున్నాం. అదే ఫలించబోతుంది.

అక్కర్లేదు... మనకిప్పుడు పిల్లలద్దు. అబార్షన్ చేయిద్దాం.

రామకృష్ణ మాటతో నెత్తిన పిడుగులు పడ్డట్టు నివ్వెరపోయింది శ్వేత.

అ...బా...ర్ష...నా...??

మాటలు కూడదీసుకుంటూ నిశ్చేష్టురాలై అడిగింది.

అవును. అబార్షనే. అది పుడితే నీ పదవికి గండం మన కొంపకే అరిష్టం" (నరేందర్, కె.వి. :1999 : పుట: 25). అంటూ ఆమెను నానా హింసలకు గురిచేస్తాడు. అమ్మ కాబోతున్నాననే ఆనందం ఎంతో కాలం నిలవనీయలేదు ఆ దుష్ట భర్త. ఆమెకు పదవి కన్న తల్లి కావడం ముఖ్యమని చెప్పినప్పటికీ వినిపించుకోక ఆమె కడుపులో పిడికిలితో గుద్దుతాడు అంటే స్త్రీలకు ఇచ్చే రిజర్వేషన్లను భర్తలు అనుభవించి పదవిని దుర్వినియోగంగా మార్చుకుంటూ భార్యలను తల్లులు కాకుండ చేస్తున్న చరిత్రను తెలుపుతుంది.

భర్త తాను చేసే పోరాట ఉద్యమంలోకి రమ్మని భార్యను ప్రోత్సహిస్తాడు. కాని ఆమె అడవుల్లోకి వెళ్ళడమే ఉద్యమం కాదు ఇక్కడే ఉండి ప్రజలను చైతన్యపరచాలి, పిల్లల బాగోగులు చూసుకోవాలి కదా అని భర్తను ప్రశ్నించడంలో ఒక ఇల్లాలికి ఉన్నటువంటి బాధ్యతలను 'వైరుధ్యా'లు కథలో బి.ఎస్.రాములు చాలా చక్కగా చూపించడం జరిగింది. "నాకు సాతగాదు. ఈ పసిపోరగాండ్లను యిడ్సిపెట్టి ఎటనివస్తరు? ఎట్లనివస్తరు? అయినా నువ్వెటుపోతే అటు

నేనెందుకు రావాలె అసలు.... నీతోటి సంసారం చెయ్యకపోతే ఎవలతోటన్న అనిపియ్యి. సన్నాసుల తీర్గ తిరుగుదామంటే కుదురుతదా – ? లగ్గం జేసుకున్నది గిందుకేనా?" (రాములు.బి.ఎస్.1998: పుట: 70) అని అనడంలో ఇల్లాలి బాధ్యతలను తెలపడం జరిగింది.

భర్త తనకు చెప్పకుండా ఉద్యమం కోసమని అడవి బాట పడతాడు. ఆ తర్వాత పోలీసులు తన భర్త ఆచూకి తెలపమని ఆ ఇల్లాలిని వేధించడం జరుగుతుంది. అష్టకష్టాలు పడి పిల్లల్ని పెంచుతుంది. పితృస్వామ్య వ్యవస్థలో ఆ ఇల్లాలు పడే బాధలు, కన్నీళ్లను దిగమింగుకొని పిల్లల బాధ్యతలను నెత్తిన మోస్తున్న ఇల్లాలి కథను బి.ఎస్. రాములు 'ఇల్లాలు' కథలో తెలపడం జరిగింది. త్యాగాలే తప్పా హక్కులు లేని సామాజిక జీవితం ఆ ఇల్లాలుది అని ఈ కథలో చెప్పాడు. "ఆమెది ఒంటరి ఆకాశం. ఆ ఊరి ఆకాశం నిండా నిర్బంధం నిరాశా చీకటి పరుచుకుంది. ఆమె పిడికెడు గుండె జడుసుకుంటుంది. అయినా ఆమె జీవిస్తోంది. బతక్క తప్పదు కనక జీవిస్తోంది. ఆత్మహత్యంటే అసహ్యం, భయం కనుక జీవిస్తోంది. పిల్లల మీద మమకారం కనుక జీవిస్తోంది. అందుకే ఆమె చావలేదు. అందుకే చనిపోదామనుకొని చనిపోలేకపోయింది" (రాములు, బి.ఎస్.1998: పుట: 73). భూమయ్య తన భార్య అయిన సుశీలకు చెప్పకుండా అడవి బాట పట్టగానే ఆమెను సమాజంలో ఒక చిన్న చూపు చూడటం జరుగుతుంది. ప్రతిరోజు పోలీసులు వచ్చి ఆమెను తన భర్త ఆచూకి చెప్పమని వేధించడంతో చనిపోవాలనుకున్నప్పటికి పిల్లలపైన ఉన్న మమకారమే ఆమెను బతికేలా చేసింది. భర్త వదిలిన కుటుంబ భారాన్ని మోసి చివరకు ఆవిడ కొడుకు కూడ అడవి బాట పట్టడం తండ్రిలాగే చనిపోవడం జరుగుతుంది. ఆమెకంటూ సామాజిక

జీవితం అనేది శూన్యంగా మిగిలి ఒక త్యాగాల పుట్టగా మారి అడవిలో ఆకు రాలినట్లుగా ఆమె కూడా చనిపోతుంది.

### 2.2.4.1.5. కొడుకు :

పున్నామ నరకం నుండి రక్షించేవాడు కొడుకు అంటారు. మన సమాజంలో మగ సంతానానికి ఆడ సంతానంకంటే విలువ ఎక్కువ ఇవ్వడం కనిపిస్తుంది. మగవాడైతే కష్టపడి పనిచేసి డబ్బు సంపాదిస్తాడని పాత కాలంలో కొడుకులు కావాలనుకొనేవారు. కానీ నేటి సమాజంలో కొడుకులు తల్లిదండ్రులను అతి దయానీయ పరిస్థితుల్లోకి నెట్టెస్తున్నారు.

పుట్టక ముందే పిల్లాడ్ని ఏ హాస్టల్లో వేద్దాం అనే ఆలోచించే తల్లిదండ్రులకి ఈ కథ ఒక చెంపదెబ్బ. ప్రయోజకుడిని చెయ్యాలనే తపనలో ఇరవై ఏళ్లు హాస్టల్ జీవితానికి అంకితం చేస్తే... అనుబందాలు, ఆప్యాయతల విలువేంటో రేపటి తరానికి తెలియకుండా పోతుంది. ఖచ్చితంగా దాని ఫలితం పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న ఓల్డ్ ఏజ్ హోంలు. ఉమ్మడి కుటుంబ వ్యవస్థకు దూరంగా వుంచి చదివించడం వల్ల, ఆ చదువుల్లో సామాజికత లోపించడం వల్ల, రెక్కలొచ్చిన కొడుకులు విదేశాలకు ఎగిరిపోతే... రెక్కలు తెగిన పక్షుల్లా తల్లిదండ్రులు విలవిలలాడక తప్పదు. ఎంత చదువుకున్నా ఓల్డ్ ఏజోంలో వదిలిపెట్టడం వారికి న్యాయంగా, ఆదర్శంగా అన్పించడం ఎంత విషాదకరమైన అంశమో కె.వి నరెందర్ రాసిన 'డియర్ ఫా' కథ మనకి తెలియజేస్తోంది.

### 2.2.4.1.6. నాన్నమ్మ :

కె. వి. నరెందర్ రాసిన నాన్నమ్మ కథలో బతికున్నప్పుడు నానమ్మను సరిగా చూసుకోని పెదనాన్నలు, నాన్న ఆమె చనిపోయాక అట్టహాసంగా దినాలు చేయడం నచ్చని మన్ ప్రీతమ్

మూగగా రోదించడం తప్ప ఏమీ చేయలేకపోతాడు. ఆమె జ్ఞాపకాలు..... అతన్ని వేధిస్తాయి. ముగ్గురు కొడుకులు పెద్ద ఉద్యోగస్తులే కనుక పెద్దకర్మని గొప్పగా చేస్తున్నారనుకుంటాడు. నానమ్మ డైరీలోని ఐదురోజుల విశేషాలను చదివాక ఆమె పడ్డ కష్టాలకు కన్నీళ్ళొస్తాయి. బి.ఎస్. రాములు కూడ నాన్నమ్మ కథను రాసారు.

**2.2.4.1.7. సోదరులు :**

దేశేదేశే కళత్రాణి దేశేదేశే చ బాంధవా

తంతుదేశం నపశ్యామి యత్ర భ్రాతా సహోదరః"

(సూర్యనారాయణశాస్త్రి, సన్నిధానం. 1959: పుట: 305)

దేశదేశాలలో కావాలంటే ఎక్కడైనా భార్య దొరుకుతుంది. దేశదేశాలలో ఎక్కడైనా బంధువులు దొరుకుతారు కాని సోదరులు ఎక్కడ దొరకరు అని రామాయణంలో చెప్పడం జరిగింది. ఏ బంధుత్వమైనా కావాలనుకుంటే దొరుకుతుంది కాని సోదర బంధుత్వం మాత్రం ఎక్కడ కూడా లభించదు అంటే రక్త సంబంధానికి ఉన్న విలువను దీనిలో తెలపడం జరిగింది. కానీ నేటి మన సమాజంలో మాత్రం అన్నదమ్ములు మాత్రం కుళ్ళు రాజకీయాల కోసం, ఆస్తుల కోసం, ఇళ్ళ స్థలాల కోసం కొట్టుకుంటున్నారు, ప్రాణాలు తీసుకుంటున్నారు బద్ద శత్రువులకన్న ఎక్కువైపోతున్నారు. నేడు అన్నదమ్ములందరు తల్లిదండ్రుల దగ్గర నుండి విడిపోవడం అనేది సహజంగా కనిపిస్తున్న విషయం. "ఆస్తి పంపకాల సమయంలో మూడు కుటుంబాల్లోనూ ఏదో తెలీని ఉద్రిక్తత. మనసులు మూగవోయి గుండెల్నిండా స్మశాన స్తబ్ధత.... నూరేళ్లయినా చావు తప్పదు. వెయ్యేళ్లేయినా వేరు తప్పదు... ఫలితంగా అదేవూర్లో వ్యవసాయం చేసుకునే పెదనాన్న,

చిన్నాన్న వేరే ఇళ్లల్లో కాపురం పెడితే ఉద్యోగరీత్యా రోజూ కరీంనగర్ కు వచ్చిపోయే మా నాన్నతోపాటు శాస్వతంగా మేం కరీంనగరం వచ్చేసం... ఈ మధ్య కాలంలో పెద్దనాన్న, చిన్నాన్న మధ్య గొడవలు పెరిగి బద్దశత్రువులై వూర్లో వుండి కూడా నాన్నమ్మ దగ్గరికి ఒక్కరోజు కూడా వెళ్లలేదు"(నరేందర్,కె.వి: 1999: పుట: 30). అన్నదమ్ముల మధ్య గొడవలు రావడానికి ఆస్తి, రాజకీయాలే ముఖ్య కారణంగా మనకు కనిపించే కథ ఇది. వాటి మోజులో పడి కన్న తల్లిదండ్రులనే మరచిపోతున్న వైనాన్ని అమ్మను పంచుకుందాం కథలో కె.వి. నరేందర్ చాలా చక్కగా వివరించారు.

"ఎవ్వలుంటరు బిడ్డ ఇంట్ల... మీ ముగ్గురు మామలు ఇదువరకే ఏరువడ్డ సంగతి నీకెరికేనాయె... అయింతిద్దరు చిన్న మామలు గూడా ఏరువడ్డరు. ఎన్నేండ్లున్నా ఏరువడుడు తప్పది నిజమే కాని, ఏరువడ్డా ఒగల మంచోగలు కోరుకుంటుంటే మంచిగుండు... ఒకలంటొగలు కారాలు మిరియాలు నూరుకుంటుండ్రు... మీ నాయిన్న మీ మామలను పంచపాండవులోలె చూడాలనుకున్నడు కాని వీళ్లేమో కొట్లాడి సత్తండ్రు" (మల్లయ్య, కాలువ : 1998: పుట: 91). మారుతున్న సమాజానికనుగునంగా అన్నదమ్ములందరు విడిపోయి వాళ్ళది వాళ్ళు కూడా పలకరించుకునే స్థితిలో లేకుండా బద్ధ శత్రువులుగా మారటం కనిపిస్తుంది.

### 2.2.4.2. పెండ్లి సంబంధమైనవి :

"మనిషి మనుగడకు, వంశాభివృద్ధికి ప్రేమాభిమానాల వ్యక్తీకరణకు ఏర్పరచుకున్న వ్యవస్థనే వివాహం" (సుందరం, ఆర్వీ. ఎస్ : 2004; పుట: 239). భారతీయ సమాజంలో అత్యున్నతమైన వ్యవస్థ ఏదైనా ఉందంటే అది ఒక వివాహ వ్యవస్థే అని చెప్పబడుతుంది. ధర్మార్థ

కామ మొక్షాలైనా నాలుగు పురుషార్థాలలో ఒకటైన కామాన్ని ఒక ధర్మ బద్ధంగా, శాస్త్రీయ బద్ధంగా జరుపుకోవడానికి ఋషులు ఎంచుకున్న మార్గమే వివాహం. ఎక్కడో పుట్టి ఎక్కడో పెరిగిన వారు కేవలం ఒక వివాహం అనే బంధంతో ఒకటై ఒకరినొకరు శారీరక, మానసిక స్థితి గతులలో విడదీయరాని బంధంగా ఏర్పడటం అనేది మన భారతీయ సాంప్రదాయంలో కనిపిస్తున్నది. మన సాంప్రదాయం ప్రకారం వివాహం 8 రకాలుగా కనిపిస్తుంది.

i. బ్రహ్మ వివాహం
ii. దైవ వివాహం
iii. ఆర్ష వివాహం
iv. ప్రజాపత్య వివాహం
v. అసుర వివాహం
vi. గాంధర్వ వివాహం
vii. రాక్షస వివాహం
viii. పైశాచిక వివాహం

మొదటి నాలుగు వివాహాలు హిందూ ధర్మశాస్త్రాలు ఆమోదించినవిగా తర్వాతి నాలుగు వివాహాలు ధర్మశాస్త్రాలు ఆమోదించనివిగా కనిపిస్తున్నాయి. ఇలా ఋషులు ఎంచుకున్న వివాహ వ్యవస్థ వేల సంవత్సరాలుగా దృఢమైన, పటిష్టమైన వ్యవస్థగా పరిఢవిల్లుతూ యావత్ ప్రపంచానికే తలమానికంగా నిలిచింది. కానీ ప్రస్తుత కాలంలో వివాహ వ్యవస్థ పట్ల గౌరవం తగ్గిపోయి జీవితాంతం ఒకరికి ఒకరు తోడుంటామని పెళ్లిలో చేసిన ప్రమాణాలకు విలువనివ్వడం లేదు.

వివాహం జరిగిన తర్వాత నాది, నేను అనే స్వార్థపూరితమైన భావాలను మనసులో ఉంచుకొని కుంచితమైన మనసులతో ఆలోచిస్తూ చిన్న చిన్న సమస్యలను కూడా బూతద్దంలో చూస్తూ, ప్రపంచీకరణ, పాశ్చాత్య పోకడలకు పోతూ జీవితంలో ఆ బలిష్టమైన బంధాన్ని విడాకులనే కత్తితో నరికేస్తున్నారు.

పూర్వకాలంలో విడాకులు తీసుకోవడానికి ఒక బలమైనా కారణాలను వెతుకేవారు. కానీ నేడు కలిసి ఉండటం కోసం కారణాలను వెతుక్కుంటున్నారు. ఆ కాలంలో వివాహ బంధం అనేది తల్లిదండ్రుల మీద ప్రేమతోనో మరేదానితోనో కానీ తాను మళ్ళీ తల్లిదండ్రులకు భారం కాకుడదనే ఆలోచన వల్ల బంధాలు నిలిచి ఉండేవి. జీవితంలో కష్టసుఖాలు తెలుసుకొని వాటి ప్రాధాన్యతను గుర్తించి ఏవిధంగానైనా ఎన్ని బాధలు భరించైనా తమ వివాహ బంధాన్ని కాపాడుకునే వారు. క్షణికావేశాలకు పోయి బంధాలను తెంచుకోకూడదనే విషయాన్ని 'అలసిపోయాను ప్రభు' కథలో కె.వి. నరేందర్ చాలా చక్కగా చూపించాడు. "మీ గొడవ వింటే బయం వేసింది వదినా.... పంతాలు పట్టింపులనేవి సంసారంలో క్షణికంగానే ఉండాలి తప్ప... శాశ్వతం కాకూడదు. వైవాహిక బంధాన్ని కలిపేది కేవలం మూడుముళ్ళమ్మా... వాటిని తెంపేసుకోవటం చాలా సులువు. కానీ సంసారాన్ని నడిపేది మాత్రం సర్దుబాటు. ఇది మూడు ముళ్ళకన్న గొప్పది. అది లేకపోతే ఈ పాటికి ఇంటికిద్దరైనా (విడాకులు తీసుకున్న) నీలాంటి వాళ్ళుండేవారు" (నరేందర్, కె.వి. 2003 : పుట: 20). జీవితంలో సర్దుబాటు అనేది లేకపోతే సంసారాలు కూలిపోతాయి. వాటిని మళ్ళీ పేర్చడమంటే చాలా కష్టంతో కూడుకున్నది. సంసారంలో నాది, నేను అనే పదాలను తీసేసి వాటి

స్థానంలో మనది, మనము అనే పదాలను చేర్చి బంధాన్ని నిలుపుకోవాలి తప్ప తెంచుకోవడానికి ఆరటపడకూడదు.

### 2.2.4. వృత్తి జీవన సంబంధ కథలు :

మానవుడు తన జీవనాన్ని ముందుకు కొనసాగించడానికి కూడు, గూడు, గుడ్డ అనేవి ప్రాథమిక అవసరాలుగ ఉపయోగపడుతున్నాయి. ఈ సమాజ సామూహిక జీవన విధానంలో వాటిని ఉత్పత్తి చేసుకొని కనీస అవసరాలను తీర్చుకునేవారు. అలా ఉత్పత్తి చేసుకున్న వాటిని ఒకరికరు వస్తుమార్పిడి చేసుకొని సుఖమయ జీవితాన్ని గడిపారు. ఇలా వస్తువును ఉత్పత్తి చేయడం అనేది రానురాను కాలంలో వృత్తులుగా ఏర్పాటు అయ్యాయి. అలా వృత్తిని ఆధారంగా చేసుకొని కులాలు పుట్టుకొచ్చాయి. వస్తువును ఉత్పత్తి చేస్తూ వృత్తిగా మారడం అనేది ఆధునిక సమాజంలో ఒక ముఖ్యమైన వనరుగా కనిపిస్తుంది.

సమాజంలోని ఆర్థిక విధానాన్ని ప్రభావితం చేసిన వృత్తులు, వాటి సమస్యల గురించి ఈ జిల్లా కథకులు అనేక కథలు రాయడం జరిగింది. ఈ కథలు ఆలోచనాత్మక ధోరణిలో కనిపిస్తున్నాయి. వృత్తులను స్థూలంగా సాంప్రదాయిక వృత్తి, ప్రత్యామ్నాయ వృత్తి అని రెండు రకాలుగా. విభజించవచ్చు.

**సాంప్రదాయక వృత్తులు:** పూర్వకాలం నుండి వంశపారంపర్యంగా వచ్చే కులవృత్తులు సాంప్రదాయక వృత్తులు. అవి వ్యవసాయం, చేనేత, కమ్మరి, కుమ్మరి, మ్యాదరి, చాకలి, మేర, గౌడ, మంగలి, యాదవ మొదలైన కులవృత్తులు సాంప్రదాయక వృత్తులు.

**ప్రత్యామ్నాయ వృత్తులు :** కులవృత్తులపై ఆధారపడకుండా ఇతర వృత్తులపై ఆధారపడే వృత్తులు. అవి బీడీలు చేయడం, డ్రైవర్ పని చేయడం, బొగ్గుపని చేయడం, కార్మికులుగా పని చేయడం మొదలైన ఉద్యోగాలు చేయడం అన్ని కూడా ప్రత్యామ్నాయ వృత్తులుగా కనిపిస్తున్నాయి.

### 2.2.5.1. కులవృత్తులు:

మానవుడు తన నిత్యావసరాల కోసం చేసే పనిని ఆధారంగా చేసుకొని కులాలుగా ఏర్పడటం జరిగింది. " కంటికి కాయగడ్డలుగా కనిపించిన ముడి పదార్థాలను ఆహారంగా మార్చిన ఆదివాసీల అన్వేషణ భారతదేశ సంస్కృతికి తొలిమెట్టు. చర్మాన్ని తోలుగా మార్చి ఆ పరిశ్రమలో చెప్పు, డప్పులను సృష్టించిన మాదిగ పరిశ్రమ ఈ దేశ చరిత్రకు రెండోమెట్టు. ప్లేటోకు సైతం కర్ర, కత్తిసాము తెలియని రోజుల్లోనే సభ్య సమాజంగా రూపొంది గ్రామరక్షణకు పూనుకున్న మాలతత్త్వం మూడోమెట్టు. మురికిలా జీవించే సన్యాసికి బట్ట శుభ్రత నేర్పిన చాకళ్ళు, తిన్న తిండి ఒంట బట్టకుండా చేసే తల బరువును వదిలించే మంగళ్ళు ఈ చరిత్రకు నాలుగోమెట్టు. గొడ్డు మాంసం, గొర్రె మాంసం, బర్రె పాలు, ఆవు పాలు ఆహారంలో భాగంగా మార్చిన గొల్ల కురుమలు ఐదోమెట్టు. మట్టి ముద్దను నాగరికతకు గుర్తుగా సారెను ఉపయోగించి కుండగా మార్చిన కుమ్మరి, ఇనుమును కాల్చి కత్తిగా, సుత్తిగా మలచిన కమ్మరి, కర్రను నాగలిగా మలచిన వడ్రంగి ఈ దేశపు పెట్టుబడిదారీ వ్యవస్థకు ప్రాణం పోసిన వాళ్ళు ఆరోమెట్టు". (ఐలయ్య, కంచె : 2004 : పుట: 27) అని ఒక్కొక్క వృత్తిని బట్టి కులాలు ఏర్పడ్డాయి అని వివరించారు.

"శాతవాహనుల కాలంలో వృత్తి శ్రేణులేర్పడినాయి. హాలికులు, శెట్టు, గధికులు (మందులు తయారు చేయువారు), వర్తకులు (వడ్రంగులు), కమ్మరి వారు, కొలికులు (నేతగాండ్రు), తిలపింసకులు (గానుగవాండ్రు), గోతి, మూర్ధక మున్నగు వృత్తుల పరంగా కులాలేర్పడినాయి." (మల్లయ్య, కాలువ. మా 'నేటి' కరీంనగర్: 2006: పుట: 07).

ప్రపంచీకరణ నేపథ్యంలో నేడు అన్ని కులవృత్తులు ఛిద్రమైపోతున్నాయి. సంస్కృతీ వైభవ చిహ్నాలైన వృత్తి కళాకారుల పనితనం చిన్నబోయింది. కమ్మరి, కుమ్మరి, చేనేత, చాకలి, కల్లుగీత లాంటి వృత్తులు కనుమరుగౌతున్నాయి. వీరి బతుకుల్లోని బాధలను కొందరు కథకులు కథలను రాసారు. ప్రపంచీకరణ ప్రభావం వలన గ్రామాలలో ఒకరిపై ఒకరు ఆధారపడి జీవనం సాగించే పరిస్థితి పోయి యంత్రాలను నమ్ముకొని బతుకును వెళ్లదీసుకునే దౌర్భాగ్యం నేడు కలిగింది. గంగిరెద్దుల వాళ్లు, సాధనసూరులు, పంబాలోళ్లు, బుడబుక్కలోళ్లు, వీధి బాగోతాలు, చిందు బాగోతాలు మొదలైన వృత్తి కళాకారులు అంతరించిపోయి ప్రసార మాధ్యమాలు (T.V. Computers, Mobiles etc.) పెరిగిపోయాయి.

నేటి సమాజంలో వృత్తి మనిషి జీవన స్థితిగతుల్ని మార్చే విధంగా ఏర్పడింది. ప్రజలు వ్యవసాయం, చేనేత, కమ్మర, కుమ్మర, చాకలి మొదలైన వృత్తులు తమ వృత్తుల రూపం మార్చుకోవడంతో దుర్భర పరిస్థితులు ఏర్పడిన సందర్భాలు కూడా కనిపిస్తున్నాయి. "కాలక్రమేణ వచ్చిన పరిణామాల వల్ల – ముఖ్యంగా పారతంత్ర్య జీవనం వల్ల – దేశీయమైన వృత్తులు నీరసించడం మొదలైంది." (దక్షిణామూర్తి, పోరంకి కథానిక స్వరూప స్వభావాలు: 1998; పుట: 552). ఆధునిక సమాజంలో యాంత్రిక వినియోగం పెరగడం వలన కులవృత్తులు

అంతరించిపోయే దుస్థితి ఏర్పడింది. ఒకప్పుడు వ్యవసాయం చేసే వారి దగ్గర ఎడ్లు, బండి, నాగలి, జంబు(గొర్రు), కొడవలి, పార మొదలైన వ్యవసాయ పనిముట్లు ఉండేవి. వాటిని తయారు చేయడానికి కమ్మరి దగ్గరికెళ్ళేవారు, అక్కడ వారు తయారు చేయడంతో వారి జీవనం కూడా. సాగేది. ఒక వృత్తిని ఆసరాగా చేసుకొని మరొక వృత్తి వారు తమ జీవితాన్ని గడిపేవారు. ఇలా వివిధ వృత్తులకు సంబధించిన వస్తువును ఈ జిల్లా కథకులు తమ కథల్లో ఇనుమడింపజేసారు. వాటిని పరిశీలిద్దాం.

### 2.2.5.1.1. వ్యవసాయం :

ఒక నిర్దిష్టమైన పద్ధతిలో జంతువులను, మొక్కలను పెంచి, పోషించి వాటి ద్వారా సమాజానికి ఆహారాన్ని అందించే పద్ధతిని వ్యవసాయంగా పిలవడం జరుగుతుంది. ఈ వ్యవసాయాన్ని ఆధారంగా చేసుకొని అనేక కులవృత్తులు తమ జీవన మనుగడను కొనసాగిస్తున్నారు.

“చాళుక్య కాకతీయుల కాలంలో చతుర్వర్ణ వ్యవసాయమే ప్రధాన వృత్తి” (మల్లయ్య, కాలువ: మా ‘నేటి’ కరీంనగర్: 2006 పుట: 07), శాతవాహనులు, చాళుక్యులు, కాకతీయుల కాలంలో వ్యవసాయం ప్రధాన వృత్తిగా కనిపిస్తుందని చారిత్రక ఆధారాలు తెలుపుతున్నాయి.

పూర్వం ఆదిమానవులు జంతువుల మాంసం, పండ్లు, కాయలు, దుంపలు మొదలైన ఆహరాన్ని తీసుకునేవారు. తర్వాత వ్యవసాయ పద్ధతులు నేర్చుకొని ఆహారాన్ని ఉత్పత్తి చేసేవారు. క్రీ.పూ. 3000 నాటికే ఈజిప్షియన్లు, మెసపుటేమియన్లు వ్యవసాయ పద్ధతులను, ఎరువులను వాడి

పప్పుదినుసులు, పశుపోషణ కావించినట్లు చరిత్ర ఆధారాలు చెప్తున్నాయి. వ్యవసాయం మూడు రకాలుగా కనిపిస్తుంది.

**ఖరీప్ కాలం :** జూన్ నుండి అక్టోబర్ వరకు సాగుచేసే పంటలు. మొక్కజొన్న, వరి, జొన్నలు, మొదలైన పంటలు.

**రబీ కాలం :** అక్టోబర్ నుండి మార్చి వరకు సాగుచేసే పంటలు. గోదుమ, పెసర్లు, మినుములు మొదలైన పంటలు.

**జైద్ కాలం :** మార్చి లేదా ఏప్రిల్ నుండి జూన్ వర్కు సాగుచేసే పంటలు. పుచ్చకాయలు. దోసకాయలు, కూరగాయలు మొదలైన పంటలు.

వ్యవసాయాన్ని చేసే రైతులు అనేక కష్టనష్టాలను అనుభవిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న సామ్రాజ్యవాద ప్రపంచీకరణలో బూతద్దం పెట్టి వెతికినా మంచి కనిపించడంలేదు. వ్యవసాయ ఆధారిత ప్రజలను అన్ని రకాలుగా ప్రపంచీకరణ మింగేసింది. బహుళజాతి కంపెనీలు. తయారుచేసిన మందులను అమ్ముకోవడం కోసం ఇతర దేశాలు నష్టపోయిన పర్వాలేదు. మాకు మాత్రం లాభాలు రావాలనే దురాలోచనతో రైతులు మాత్రం తీవ్రంగా నష్టపోతున్నారు. విత్తిన విత్తనాలు మొలకెత్తక మందుకొడితే పురుగుకు బదులు కాయ చచ్చిపోయి రైతు నష్టాల బారిన పడి ఆత్మహత్యలు చేసుకుంటున్న దుస్థితిని మనం ప్రత్యక్షంగానే చూస్తున్నాం.

రైతుల కష్టాలు ఏ విధంగా ఉంటాయో కల్తీ మందులు ఉపయోగించి అవి పనిచెయ్యక ఆత్మహత్య చేసుకున్న జీవిత వృత్తాంతాన్ని జూకంటి జగన్నాథం 'రాజయ్య మజిలీ' కథలో వివరించారు. "పత్తి చేసుకు 'లగోడి' పదిహేను వేల వరకూ అయ్యింది. మొదటిసారి అటుపెట్టి

ఇటుపెట్టి పత్తి ఏరితే ఆరు ఎకరాలకు కలిపి నూట ఇరవై క్వింటాళ్ళు రావాలనుకుంటే పదమూడు క్వింటాళ్ళు అయ్యాయి. ధర పద్దెనిమిది వందలు క్వింటాలుకు పలికింది. అమ్మిన పత్తి బాకీ కిందకి సేటు జమ కట్టమన్నాడు. శనగలు బుక్కి చెర్ల చేతులు కడుకున్నట్లయింది. అరవై వేలదాకా అప్పు అయ్యి కూచుంది. సంక్రాంతి తర్వాత పత్తి మీద ఆశతో బిడ్డ పెండ్లి పెట్టుకుంటే పంట నోట్లే మన్ను కొట్టింది. మూడు చొప్పున తీసుకున్న మిత్తితోపాటు అప్పును నేను బతికివుంటే తీర్చడం వల్ల కాదు. కళ్ళలో నీళ్ళు తిరుగగా మిగిలిన అరలీటరు మోనోక్రోటపాస్ మందును తీసుకొని మొండి ధైర్యంతో ముందుకు నడిచాడు." (జగన్నాథం, జూకంటి, 2004 : పుట :81). ఈ విధంగా పంటలు వేస్తే కల్తీ అందులతో ఉపయోగంలేక, మద్దతు ధర రాక, చేసిన అప్పులు తీరక ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి వచ్చిందని రైతు ఆత్మహత్యకు దారి తీసిన కారణాన్ని బలంగా వ్యక్తీకరించారు. ఇదే విధంగా కాలువ మల్లయ్య నేలతల్లి కథను, నేరేళ్ళ శ్రీనివాస్ గౌడ్ అన్నదాత, చెరువు కథలను రాసారు.

ఈ విధంగా ఈ జిల్లా నుండి రైతును వస్తువుగా స్వీకరించి వచ్చిన కథలు కోకొల్లలుగా కనిపిస్తాయి. భూమినే నమ్ముకొని తమ జీవితాలను ముందుకు నడుపుకుంటున్న రైతు జీవితాన్ని గురించి, భూమి కోసం రైతు పడే ఆవేదనను ఈ జిల్లా కథకులు కళ్ళకు కట్టినట్లు చూపించారు. దున్నేవాడిదే భూమి, మిగులు భూముల పంపకం లాంటి ఆశయాలతో రైతుల భూపోరాట ఉద్యమాలు ఈ జిల్లా నుండే ప్రారంభం అయ్యాయని చెప్పవచ్చు. అల్లం రాజయ్య రాసిన 'సృష్టికర్తలు' కథా సంపుటి అంతా రైతుల గురించిన కథలే కనిపిస్తాయి. ఒక పల్లెటూరి బక్క రైతుకు ప్రభుత్వ విధానాల ద్వారా సామాజిక న్యాయాన్ని అభివృద్ధిని అందుకోవడం అసాధ్యమైందనే

తీరును 'అడివి మనిషి' కథలో తెలుపుతాడు. అల్లం రాజయ్య రాసిన ప్రతి కథ దాదాపు రైతును. ఆధారం చేసుకొనే ఉంటుంది.

నక్సల్బరీ, జగిత్యాల జైత్రయాత్ర ఉద్యమాలు పెద్ద ఎత్తున ఎగిసిపడటానికి ప్రధాన కారణం రైతు. అలాంటి రైతు జీవితాన్ని గురించి గణపతిగా పేరొందిన ముప్పాళ లక్ష్మణరావు రాసిన కథ 'ఎత్తండి పిడికిళ్లు', కాలువ మల్లయ్య రాసిన"ఊరూరి కథ' తుమ్మేటి రఘోత్తమరెడ్డి రాసిన 'ఈ భూమి ఎవరిచ్చింద్రు', 'నా పాత స్నేహితుడు', 'సవారి' కథలు, బి.ఎస్. రాములు రాసిన 'మమకారం', 'కర్షక', 'షురూ' కథలు, పి. చంద్ రాసిన 'సన్నజీవాలు' మొదలైన కథకులు రైతుల జీవితాల్ని గురించి కథలెన్నింటినో రాసారు.

**2.2.5.1.2. చేనేత :**

బట్టలు నేసే వారిని నేతకారుడు అంటారు. వీరు చేసే వృత్తిని చేనేత వృత్తిగా పిలవడం జరుగుతుంది. వీరు రాట్నం, మగ్గం మొదలైన సాధనాలను ఉపయోగించి చీరలు, పంచెలు మొదలైన వస్త్రాలను తయారుచేస్తారు. వ్యవసాయం తర్వాత ఎక్కువగా తన జీవనోపాధి కోసం: చేస్తున్న వృత్తులలో ఈ చేనేత వృత్తి రెండవదిగా కనిపిస్తున్నది..

ఈ చేనేత వృత్తి ఏర్పడటానికి ముందు దేవతలు, మనవులందరూ దిగంబరులుగా ఉండేవారట. వారి దుస్థితికి దేవతలందరు సిగ్గుపడి శ్రీహరిని వేదుకుంటే వారికి అభయమిచ్చి మార్కండేయుడే మీకు మార్గం చూపుతాడని అప్పుడు వస్త్రాలు తయారౌతాయి. ఈ వస్త్రాలను, తయారుచేయడానికి పరికరాలు రాక్షసుల శరీరంను సృష్టించబడతాయని పద్మశాలీల కులపురాణం అయిన భావనాఋషి పురాణంలో చెప్పబడింది.

1990 నుండి ఎప్పుడైతే ప్రపంచీకరణ ప్రభావం పడిందో అప్పటి నుండి చేనేత వృత్తిపై చాలా పెద్ద భారం పడి చతికిలపడింది. ప్రపంచీకరణ ప్రభావం వలన తీవ్రంగా నష్టపోయిన వృత్తులలో ఈ చేనేత వృత్తి ఒకటిగా కనిపిస్తుంది. యాంత్రిక శక్తి రావడంతో స్వదేశీ వస్త్రాలను ధరించడం మానేసి విదేశీ వస్త్రాలపై మోజు పెంచుకోవడం చేనేత వృత్తి ఆగం అయిందనే విషయాన్ని బి.ఎస్. రాములు తన 'బతుకు పయనం' కథలో "ఎక్కడ చూసిన రెడిమెడ్ బట్టలు. ఇతర దేశాలకెళ్లి కూడా వస్తున్నాయి. అవి వేసుకుంటే ఖదరట. ఇక్కడికెళ్ళి పత్తి, నూలు ఎగుమతి చేసుడెందుకో? అక్కడి బట్టలు దిగుమతి చేసుకోవడెంమెందుకు? బొంబాయిల సాంచలు(మిల్లులు) అంటూ తేలినంకా శాలోల్లందరి బతుకు ఆగం అయిపోయింది. అని నానమ్మ అంటుండేది. వద్దనంగా పెద్దనాన్న బొంబాయి పోయి ఏం బాపుకున్నడు ? వాళ్ళ ఫ్యాషన్లతోటి మన బట్ట పోటి. పడతదా? గాంధీ కాలం నాడు చేనేత అన్నరు. స్వదేశీ అన్నరు. ఇప్పుడంతా ఎక్కడికిపోయింది. దీని వల్ల తమ బతుకుల్లో మన్నువోస్తున్న మిల్లులు,"(రాములు.బి.ఎస్.; 2003 : పుట: 42). అని చెప్పడం జరిగింది. స్వాతంత్రోద్యమ కాలంలో చేనేత వస్త్రాలనే వాడాలి. స్వదేశీ వస్తువులనే కొనాలి. అని అన్నారే కానీ అది నేడు ఆచరణలో లేకుండా పోయింది. దీని వల్ల చేనేత వృత్తినే నమ్ముకున్న పద్మశాలీల బతుకు ఆగంగా మారింది. ఇక్కడి నుండి వస్త్రానికి కావలసిన ముడి సరుకు విదేశాలకు వెళ్తుంది. అక్కడి నుండి మనకు వస్త్రాలు వస్తున్నాయి. దాని వలన వృత్తికారులు జీవనం సాగడం కష్టంగా తయారయ్యాయి. అదే ముడి సరుకుతో మనమే తయారుచేసుకుంటే వృత్తిని కాపాడుకున్న వారిగా మిగులుతాం జీవనోపాధి దొరుకుతుందనే సందేశాన్నివ్వడం ఈ కథలో కనిపిస్తుంది.

చేనేత వృత్తినే నమ్ముకొని జీవనం సాగిస్తున్న వారి దుర్భర జీవనాన్ని జూకంటి జగన్నాథం. తన 'వైపని' కథలో వృత్తిలోని లోటుపాట్లు, కష్టనష్టాలను, ఒకవేలా పనిచేసినా గిట్టుబాటుకాక పొట్టనింపుకోవడం కష్టతరమైన సన్నివేశాలను చిత్రీకరించాడు. "అక్క దగ్గరికి పోయి సూసచ్చిన్నే నిన్న పొద్దాకి నూకల పరం కొనుకచ్చుకొని తిన్నారట. పొద్దుటి నుంచి తిండి వండుకోలేదు. బీడీలు చేస్తుంది.పిల్లగాండ్లు ఇంటిదగ్గరే ఉన్నారు. గోలీలు ఏసుకుంటున్నావే అంటే గుడ్లల్ల నీళ్ళు కుక్కుకొని ఊ.... అంది...... అక్కకు ఏమన్న ఇత్తమంటే నా దగ్గర జేబుల బుడ్డపైసలేదు. దాని గిన్నెల అన్నం మెతుకులేదు." (జగన్నాథం, జూకంటి: వైపని; 2004 ; పుట: 127). అంటూ చేనేత వృత్తినే నమ్ముకొని చివరకు తినడానికి కూడా తిండి లేనటువంటి పరిస్థితి నుండి ఆత్మహత్య చేసుకునేవరకు చేరుకోవడం కనిపిస్తుంది. ఈ కథలో చేనేతకారుల వాస్తవిక జీవితాన్ని మన కళ్లకు కట్టినట్లుగా చిత్రీకరించడం కనిపిస్తుంది.

### 2.2.5.1.3. రజక :

వీరభద్రుని అవతారం అయిన మడేలయ్యకు ఒక పాపం తగులుతుంది. ఆ పాప పరిహారం కోసం ముప్పై కోట్ల మంది దేవతలు విడిచిన వస్త్రాలను పన్నెండు సంవత్సరాలపాటు పిండినట్లైతే పాపపరిహారం జరుగుతుందనడంతో పన్నెండు సంవత్సరాలపాటు ఆ వస్త్రాలు పిండుతాడు. అది పూర్తైన తర్వాత శివుడు ప్రత్యక్షమై ఏదైన వరం కోరుకో అని చెప్పడంతో తనకు ఈ చాకలి వృత్తి కావాలని కోరుకుంటాడు. వందని కూడు, వడకని బట్ట, పిండని పాడి, ఇంటి ముందర తడి వస్త్రాలు తగ్గిపోకుండా, ఎటువంటి ధనవంతుల చీరలు ధరించినా తమను ఏమి అనకుండా ఉండాలని కోరుకుంటాడు. దానికి శివుడు అలాగే అని దీవించి ముందుగా నీకు అన్నం పెట్టినవారు ముక్తిని

పొందుతారు. ఒకవేళ నీకు అన్నం పెట్టని వారు వచ్చే జన్మలో కప్పగా మారుతారు. ఇంట్లో ఏ శుభకార్యం జరిగినా నీకు కట్నకానుకలు వస్తాయి అని ఆసీర్వదించి మాయమవుతాడు. అలా వరాన్ని పొందిన మడేలయ్య వంశం వారే ఈ చాకలి (రజక వృత్తి) వారు. గ్రామదేవతల దగ్గర ఎక్కువగా వీరే పూజారులుగా ఉంటారు. అంతటి మహోన్నతమైన వృత్తిని చేపట్టిన చాకలివారు ధన్యులుగా చెప్పవచ్చు. ఇలాంటి ఈ రజక వృత్తిని తీసుకొని ఈ జిల్లా కథకులు కథలను రాయడం జరిగింది.

నేరెళ్ల శ్రీనివాస్ గౌడ్ తన 'మురికి' కథలో చాకలి వారు పడుతున్న సాధకబాధకాలను వర్ణించడం జరిగింది. కాలంతోపాటు మారుతున్న విషయాన్ని తెలుపుతూనే ఈ వృత్తి చేసే వారి జీవనంలో మార్పును కూడా ఆశించాడు ఈ కథలో. ఈ వృత్తి వారేకాక మిగిలిన వారు కూడా పోటికివస్తున్నారనీ సూచన ప్రాయంగా తెలిపాడు. ఈ కథలో ఆర్థికస్థితిలో చితికిపోతున్న దృశ్యాన్ని హృద్యంగా చిత్రించాడు. "చాకలి గురువయ్యకు జ్వరం వచ్చింది. శరీరం కాలుతుంది. రాత్రి నుంచి జ్వరంతో వణికిపోతున్నాడు. ఎంకటి కొడుకునే చూస్తున్నాడు. గురువయ్య జ్వరంతో అవస్థలు పడుతున్నాడు. ఎంకటి మనసంత తల్లడిల్లపోతుంది. కన్నీరు కారుస్తుంది. రాజమ్మ ఇంట్లో పైసా లేదు. గోలీలు ఎలా కొనాలి? ఎంకటికి కన్నీరు ఆగలేదు" (శ్రీనివాస్ గౌడ్, నేరెళ్ళ.;2006; పుట : 45).

ఈవిధంగా రజకుల జీవితంలోని దుర్భర పరిస్థితుల్ని కళ్ళకు కట్టే ప్రయత్నం చేసాడు. తన తండ్రిని బతికించుకోవడానికి కొడుకు వెంకటి పడిన మనోవేదనను గమనించవచ్చు. డాక్టరుకు చూపించలేని నిస్సహాయతతో కొట్టుమిట్టాడుతున్న దృశ్యాన్ని ఆవిష్కరించాడు రచయిత.

ఇదే విధంగా పట్టణంలో రజకవృత్తిలో చాలీచాలని జీతాలతో నెట్టుకొస్తున్న జీవితాన్ని 'హక్కు' కథలో గమనించవచ్చు. గ్రామంలో, పట్టణాలల్లో ఉండే చాకలి వృత్తి వ్యత్యాసాన్ని చూపెట్టడం జరిగింది. “చాకల్దాన్నవ్వా....! నవ్వుతూ లోపలికచ్చింది లింగమ్మ, ముందు గదిలో నిల్చుంది. వంటగదిలోంచి బయటకొచ్చింది లలితమ్మ. ఆ మాట చాలా కాలం తర్వాత విన్నట్టు ఆశ్చర్యంలో నోరు తెరిచింది. ఏంది లలితవ్వా... ఏదో వినరాని మాట విన్నట్టు నోరప్పలిత్తివి... భలేదానివే లింగమ్మ.. ఇదేమన్న ఊరనుకుంటున్నవా? చాకలన్నవ్వా అంటే కంకెడంత బువ్వ బోటు తెచ్చెయ్యడానికి....... తాను పదిండ్లలో బట్టలుతుకుతుంది. వచ్చే ఆదాయం బట్టకు పొట్టకు సరిపోతలేదు. తన జీతం చాలారోజులుగా పెరగలేదు. జీతం పెంచమనాలి. పెరుగుతున్న ధరల వల్ల వస్తున్న కూలీ పోటీపడటం లేదు" (మల్లయ్య, కాలువ.: 2010 :పుట : 236). ఇలా రజకులు పట్టణంలో పడుతున్న అవస్థలను గమనించవచ్చు. పదిండ్లలో పని చేసినా శ్రమకు తగ్గ ఫలితం రాకపోయేసరికి బతుకు దినదిన గండంగా మారింది. వచ్చే జీతం పెరిగిపోతున్న నిత్యవసర సరకులకు సరిపోవడం లేదు. ఈ విధంగా నేడు రజక జీవితాల్లోని ఆర్థిక స్థితిగతులను వాస్తవిక ప్రాముఖ్యత ఇచ్చి హృద్యంగా బహిర్గత పరిచారు.

### 2.2.5.1.4. గౌడ :

గౌడీ లేదా గౌడీకం అంటే సంస్కృతంలో 'కల్లు' అని అర్థం. పూర్వం ఆదిశంకరాచార్యులకు ముందున్న బ్రాహ్మణులు యజ్ఞాలు చేసినప్పుడు పశుబలి ఇచ్చి గౌడీకాన్ని తాగేవారని చరిత్ర చెపుతున్నది.

"పుడితె గౌడయి పుట్టాలి లేదా రాజయి పుట్టాలి'

'గౌండ్లోల్లకు మొగ్రి బింకెడు కల్లుంటే మోకల్లమంటి అన్నం' అనే సామెతల వలన తెలుస్తుంది. బింకి నిండా కల్లు కారితే వానికి అన్నం దొరుకుతుంది. లేకపోతే లేదు. అప్పట్లో కల్లు బింకిల పడితే రాజులాగా బ్రతికేవారు వాళ్ళకు కరువనేదే ఉండేది కాదు. తాళ్ళు ఎక్కి కల్లు గీయడం, అమ్మడం వాళ్ల వృత్తి. దీనిని దేవతలు 'సురపానం' అని పిలిచేవారని తెలుస్తుంది. దేవతలు కూడా సురపానాన్ని సేవించి సేదతీరేవారట. కల్లు అమ్మగా వచ్చిన డబ్బులతో వారి జీవనాన్ని కొనసాగించేవారు. కాని సమాజంలో వచ్చిన మార్పుల వలన గౌండ్ల వృత్తికి ఆదరణ కరువైంది. "నా చిన్నతనంలో సాలోల్లు దారంతో నేసిన బద్దెలు తెచ్చి మోకుకు చుట్టుకుందురు. తరువాత బద్దెలకు బదులు సైకిల్ టైరు మోకుకు సైకిల్ ట్యూబు గుజికి చుట్టుకుంటున్నారు. ఇప్పుడు పొట్టెల మోకు పోయి వైరు మోకులు వచ్చినాయి. బింకులకు బదులు ప్లాస్టిక్ డబ్బాలు బుంగలకు. బదులు క్యానులు వాడుతున్నారు. "(శ్రీనివాస్ గౌడ్, నేరెళ్ల : మా బతుకులు : 2008: పుట: 01). అని తన ఆవేదనను, వృత్తిలో వచ్చిన మార్పులను చెప్పుకొచ్చాడు.

ఈ గౌడ వృత్తి గురించి జిల్లా కథకులు నేరెళ్ల శ్రీనివాస్ గౌడ్, పెద్దింటి అశోక్ కుమార్ మొదలైన కథకులు కథలను రాయడం జరిగింది. గౌండ్లవారి అస్థిత్వంపై వెలువడిన తొలి కథల సంపుటి 'మా బతుకులు' దీన్ని నేరెళ్ళ శ్రీనివాస్ గౌడ్ రాసాడు. అస్థిత్వం అంటే అన్యాయానికి, మోసానికి, వివక్షకి గురౌతున్న సమయంలో తమ ఉనికిని చాటుకోవడం. అలాంటి వివక్షకు అనేక సమస్యలకు బలౌతున్న గౌండ్ల వృత్తి జీవన స్థితిగతులను కళ్ళకు కట్టినట్లు చూపించాడు. ఈ సంపుటిలో 12 కథలున్నాయి. ప్రతి కథ కూడా గౌడ వృత్తిలో ఉన్న సాధకబాధకాలను కల్లకు

కట్టినట్లు చూపించడం జరిగింది. వాళ్ల జీవితాల గురించి, వారి సంస్కృతి గురించి, వారి వృత్తిలో ఉండే సంఘర్షణల గురించి అదేకులంలో పుట్టి కథలు రాస్తున్న శ్రీనివాస్ గౌడ్ యదార్థ జీవిత దృశ్యాలుగా కనిపిస్తాయి.

'కుల వృత్తి' కథలో వెంకటగౌడ్ కల్లు మండువా దగ్గర ఉన్నప్పుడు అతని భార్య సద్ది తీసుకోని వస్తుంది. ఆ అన్నం తినడానికి వెంకటగౌడ్ వెళ్ళినప్పుడు అక్కడికి తాగడానికి వచ్చినవారికి అతని భార్య కల్లు పంపుతున్నప్పుడు ఎలాంటి దౌర్జన్యాలకు పాల్పడతారో తెలిపే కథ. "పెద్ద తాటివనం... తాటి వనం మధ్యలో గుంపులు గుంపులుగా ఈతచెట్లు, ఒక పెద్ద మర్రిచెట్టు, ఒక రాగి చెట్టు ఆ చెట్ల కింద గీత కార్మికుల కల్లుమండువలు, ఆ కల్లుమండువలో కల్లు ప్రియుల కోలాహలం. కోలాహలంగా ఉన్న జనం మధ్యలోంచి భర్త దగ్గరకి వెళ్లి ఔ..... పిలిచింది. విజయలక్ష్మి.

ఏం.... అడిగాడు వెంకటి గౌడ్

బువ్వ దెచ్చిన తినుపో అంటూ సద్దన్నం చేతికిచ్చింది. సద్దన్నం తీసుకొని నేను జల్ది బువ్వ దినత్త ఇక్కన్నే వుండు.... ఇగో గీ తాతకు కల్లు పోసిన... అక్కడ... గా... ఈత చెట్లకాడున్న ముగ్గురికి కూడా కల్లు నేనే పోసిన వాళ్లు అంచుమంటే ఒక్కసారంపు... విజయలక్ష్మి ఆకు తీసుకవచ్చి ఒక దమ్ము వంచి లొట్టి కింద పెట్టినంక కూర్చో... అంటూ కుర్చీని చూపించాడు.

సార్.... నేనుపోతా... అన్నది కూర్చోనన్నట్లు

ఆమె ఎద పొంగులను ఓర చూపులతో చూస్తున్నాడు..."( శ్రీనివాస్ గౌడ్, నేరెళ్ల మా బతుకులు : 2008 పుట: 13,19). అంటూ కొనసాగించాడు. అంటే సమయం దొరకనంత పని

ఉండేది. ఆ సమయంలో భర్త ఏదైన పనికి వెళ్ళినప్పుడు భర్త స్థానంలో భార్య కల్లును పోయడానికి వచ్చినప్పుడు కల్లు ప్రియులు ఆమెను అనేక దుశ్చర్యలకు గురిచేసేవారు. అయినా చెప్పుకోలేని పరిస్థితి ఉండేది.

ప్రస్తుతం ఈ గీతవృత్తినే నమ్ముకొని జీవనం సాగిస్తున్న వారి జీవనం రోజురోజుకి దిగజారిపోతున్న విధానాన్ని, ఆదాయం లేక వారు పడుతున్న వేదనను వాస్తవిక జీవితాన్ని 'కాలసర్పం' కథలో నేరెళ్ల శ్రీనివాస్ గౌడ్ చక్కగా చిత్రించాడు. "సుధాకర్ కు ఇద్దరు బిడ్డలు. పెద్ద బిడ్డ మరో నెలయితే తొమ్మిదో తరగతిలో చేరుతుంది. చిన్న బిడ్డ ఏడో తరగతిలో చేరుతుంది. ఇద్దరాడిపోరగాండ్లయిరి. ఎట్ల లగ్గం జెయ్యాలె...? పెట్టిపోతలు ఏంచెల్లి తెచి పొయ్యాలే...? తను రూపాయి సంపాయించింది లేదు. ఇగ సంపాదిస్తానన్న నమ్మకం లేదు. కల్లు బుంగలు పొంగుతున్నాయి. ఎంతసెడి అమ్ముకున్న నూరు రూపాయలత్తయి. కల్లు అమ్ముడు పోకనే సగం మంది గౌండ్లోల్లు దేశంగాని దేశం పోయినారు. (శ్రీనివాస్ గౌడ్. నేరెళ్ల మా బతుకులు : 2008 పుట: 49).

గౌడవృత్తినే నమ్ముకున్న వారి జీవితం ఏవిధంగా దారిద్రంలోకి నెట్టివేయబడుతుందన్న విషయాన్ని ఈ కథలో చూపించాడు. ఇప్పుడున్న పరిస్థితుల్లో ఈ వృత్తిని నమ్ముకుంటే నష్టాలే తప్పా లాభాలు లేవని భవిష్యత్తులో పూర్తిగా కనుమరుగయ్యే అవకాశాలెక్కువగా ఉన్నాయని గ్రహించి విదేశాలకు వలస కార్మికులుగా పోయి జీవనాన్ని సాగిస్తున్నారు.

ఈ వృత్తిని గురించి నేరెళ్ల శ్రీనివాస్ గౌడ్ కల్పవృక్షం, కుట్ర, మార్పు, మా బతుకులు, కల్లుమండువ, ధ్వంసం, కాటమయ్య, ముండరాలు, గౌడపురాణం, కథలు, బి.వి.ఎన్ స్వామి రాసిన

'కుంఠనం' కథ, వెల్దండి శ్రీధర్ రాసిన 'పొక్కిలి' కథ, బెజ్జారపు వినోద్ కుమార్ రాసిన 'సంశయం' కథ, కటుకోజ్వల మనోహరా చారి రాసిన 'దూరపు కొండలు', 'ఆడెపు లక్ష్మీపతి 'నాలుగు దృశ్యాలు', 'త్రిభుజపు నాలుగో కోణం' కథలు, వీరే కాకుండా కొక్కుల పద్మావతి, పంజాల జగన్నాథం, నాగేంద్ర శర్మ, వేముల సత్యనారాయణ లాంటి మొదలైన కథకులు కులవృత్తుల సమస్యలను చిత్రీకరిస్తూ రాయడం జరిగింది.

**2.2.5.1.5. యాదవ :**

పశుపోషణ వృత్తిగా కలిగిన వారు యాదవులు. మాహాభారత కాలంలోని శ్రీ కృష్ణుడిని ఆరధ్యదైవంగా భావిస్తారు. వీరిని గురించి పెద్దింటి అశోక్ కుమార్ ఇగురం కథలో చక్కగా చెప్పాడు. ఈ కథలో సమస్యగా ఉన్న తమ గడ్డంపోతును వెట్టిగా తీసుకోవాలనే కుతంత్రం నుండి ఎలా తప్పించుకోవాలో భర్తకి భార్య చెప్పిన ఉపాయాన్ని చక్కగా చూపించాడు. "ఇప్పుడు ఎట్లంటవే మరీ. ఏం జేద్దామంటవు. దాన్ని కండ్లల్ల పెట్టుకున్న కడుపుల దాసుకొని సాదుకున్న. ఇచ్చుడుకు ధైర్యమత్తలేదు. రెండు తోడెళ్ళు అదిమి పట్టి గుంజితే ఎక్కువ తక్కువ తెగితె ఎక్కడ కొట్లాట మొదావుతుందోనని చెరి సగం తెగ్గొట్టి మురిసిపోయే మేకనీతి మనది. ఇయ్యకపోతే మనమీద ఉంచుతరు. కులమని దండుగని సంపుకతింటరు. తోడెళ్లు అదిరిస్తే పారిపోతాయి. వీళ్ళుగట్లగాదు.. వీళ్ళనుంచి మన గడ్డంపోతును తప్పించాలంటే ఇగురం కావాలె.. ఇగురం". (అశోక్ కుమార్, పెద్దింటి; 2002: పుట :136). తోడెళ్ల కన్న ప్రమాదకరమైన వారు మన మధ్యనే తిరిగే మనుషులున్నారు వారినుండి మన మేకల మందను కాపాడుకోవాలని మార్గనిర్దేశం చేసి మలుపు తిప్పిన యాదవ భార్య గురించిన కథ ఇది.

### 2.2.5.1.6. మంగలి (నాయి బ్రాహ్మణులు)

సంస్కృతంలో మంగలం అంటే 'శుభ్రం లేదా శుచి' అని చెప్పవచ్చు. అంటే మంచిచేసేవారు మంగలులు. తల వెంట్రుకలు, గడ్డం పెరిగి మనిషిని చికాగు పెడుతున్నప్పుడు మంగలి శుభ్రం చేస్తాడు. అలా శుభ్రం చేయడంవల్లే మంగలి అని పేరు వచ్చి ఉండవచ్చు. ప్రపంచీకరణ వలన ఆధునిక జీవన విధానాన్ని, సౌందర్య భావాల్ని పాశ్చాత్య సంస్కృతి నిర్దేశిస్తున్న నేపథ్యంలో క్షురకుల వృత్తి తన విలువను కోల్పోతుంది. వ్యక్తిగతంగా క్షౌరం చేసే పనులు పోయి సెలూన్లు వచ్చి క్షుర వృత్తి ఎలా ధ్వంసం అవుతుందో, పెళ్లిలలో మార్పులు రావడంతో కూడా ఈ వృత్తికి కలిగిన నష్టాన్ని పెద్దింటి అశోక్కుమార్ 'తెగిన బంధాలు' కథలో "మధురానుభూతిలోంచి లింగం ఇంకా తేరుకోలేదు. అతని కళ్ళముందు నెత్తికి రుమాలు సుట్టుకొని నుదుట బొట్టుపెట్టుకొని పోలురాసుడు, భోజలు బండికాని కనిపిస్తుంది. పిల్లయినా, పిల్లగాడైనా ఎవరో ఒక తాడుతో భోజలకానిపై కూర్చోవలసిందే! దొర్సానీ... వడ్లుతేంన్రి. ఇవ్వేసాలుతాయా..? పెండ్లిరేపనగా మైలపోలు తీసుడు. ఇత్తడి తట్టలోని వడ్లను దోసిడితో ముంచి పోలుపోస్తున్నాడు. బండికాని చుట్టూ నాలుగు గీతల చతురస్రం దాని చుట్టూ మరొకటి. అంచులకు గుండాలు. అడ్డంగీతలు. పోలుముంతల చుట్టూ దారం మామిడాకుల కంకణాలు, ఐదుగురు వరుసగా పోలుపోసుడు. ఇల్లుతీరు తట్ట పెద్దిండ్లల్లో పెద్దతట్ట నెత్తికి నూనె పెట్టి పెయ్యంతా పసుపురాసి కాల్లవి వెల్లవి గోర్లు కత్తిరించి పెయ్యి మీదున్న బట్టలు తనకే! తాతల తండ్రులనాటి చరిత్ర, ఏండ్ల తరబడి పెండ్లీలతో మమేకమైన జీవితాలు. ఆధునికతకు అలవాటు పడ్డాక మారిన అలవాట్లు. అలవాట్లకు తగినట్టుగా మారిన కులవృత్తులు. "కత్తి కలప పట్టుకొని ఇండ్లు దిరిగి గడ్డాలు గొరిగే స్థానం లోంచి ఎదిగిన

పోరగాండ్లు, రోడ్డుమీది టేలా డబ్బులోకి చేరడం, ఊర్లో జరిగే పెండ్లిలను నమ్ముకొని తను ఊరిలోనే ఉండడం.. అన్నీ గుర్తుకొస్తున్నాయి. కత్తికట్నం అడిగే రోజులొచ్చి కత్తికి పనిలేక కత్తెర పట్టుకొని రోడ్డున పడే రోజు వరకు బేరీజు వేసుకున్నాడు" (అశోక్ కుమార్, పెద్దింటి. 2002: పుట : 65).హైటెక్ పద్ధతిలో పాశ్చాత్య సౌకర్యాలతో వ్యాపిస్తుంటే వృత్తిని నమ్ముకున్న క్షురకులు, ఆర్థిక స్తోమత లేనివారు, కూలీలుగానైనా మారిపోవాలి, లేదా వలసలు పోయి జీవితాలు ధ్వంసం అవుతున్న క్షుర జీవనాన్ని ఈ కథలో చక్కగా చిత్రించాడు..

మంగలి వారిని గురించి నేరెళ్ల శ్రీనివాస్ గౌడ్ క్షౌరశాల కథలో చక్కగా వర్ణించాడు. సమాజంలో వీరిని చిన్న చూపు చూడటం జరుగుతుంది. ఈ వృత్తిని సంఘం నుండి బహిష్కరించిన తీరును క్షౌరశాల కథలో చక్కగా దృశ్యమానం చేసాడు. "మనకు పైసలచ్చేదాక దుబ్బయ్యకు సాకలివాళ్లను బట్టలుతుకుడు బంద్ చేయాలి, దుబ్బయ్యతో ఎవరు మాట్లాడవద్దు. మాట్లాడిన వారికి ఐదువేల రూపాయలు దండుగ అన్నాడు. అక్కడున్న వాళ్లందరు రంగయ్య, ఎల్లయ్య మాటకు ఒప్పుకున్నారు." (శ్రీనివాస్ గౌడ్, నేరెళ్ల; 2006 : పుట : 68). ఊరిలోని వారందరు ఒక్కటై మంగలి దుబ్బయ్యను బహిష్కరించడమే కాకుండా బహిర్గత సహాయసహకారాలు అందించవద్దని తీర్మానం వంటి దుశ్చర్యలకు పాల్పడిన విషయాన్ని వర్ణించాడు.

### 2.2.5.1.7. కుమ్మరి వృత్తి :

మట్టిని ఉపయోగించి కుండలు పొయ్యిలను ఇతర వంట పాత్రలను తయారు చేసే వారిని 'కుమ్మరులు' అంటారు. వారి వృత్తి వంశ పారం పర్యంగా వస్తున్నది. సాహిత్యంలో 'కులాలుడు' అనే పదాన్ని వాడినట్లు తెలుస్తుంది. సాహిత్యంలో వీరికి సంబంధించి ఒక కథ కూడా కనిపిస్తుంది.

ఒకరోజు బ్రహ్మ తన కుమారులకు చెరకు గడను భాగాలుగా చేసి ఇస్తాడు. ఆ చెరకు గడను తీసుకున్న వారిలో అందరు తిన్నారు కాని ఒక్క కుమ్మరి మాత్రం పనిలో నిమగ్నమై తినలేదు. బ్రహ్మ ఇచ్చిన చెరకు గడను మట్టిపై పెట్టి మరచిపోతాడు. ఆ గడకు వేర్లు వచ్చి పెద్ద చెరకు మొక్కగా అవుతుంది. కొన్ని రోజులకు బ్రహ్మ తన కుమారులను నేనిచ్చిన చెరకు గడలను ఇవ్వండి అని అడిగినప్పుడు ఎవరు ఇవ్వరు. ఒక్క కుమ్మరి మాత్రమే చెరకు మొక్కను ఇస్తాడు. అప్పుడు బ్రహ్మ తన పని పైన ఉన్న ఏకాగ్రతను మెచ్చుకొని ప్రజాపతి అనే బిరుదును ఇవ్వడం జరిగింది. అంటే కుండను చేసేటప్పుడు ఏ చిన్న పొరపాటు జరిగినా అది పాడై పోతుంది. కనుక ఆ పనిమీదనే ఏకాగ్రత ఉండటమనేది ముఖ్యమైనది. ఈ కుమ్మరి వృత్తి గురించి ఈ జిల్లా కథకులు పెద్దింటి అశోక్ కుమార్, మలయశ్రీ, నేరెళ్ళ శ్రీనివాస్ గౌడ్ మొదలైన కథకులు కథలు రాయడం జరిగింది.

మన సంస్కృతిలో భాగంగా పండగల సందర్భంలో కావచ్చు, పెండ్లిలలో కావచ్చు కుండల అవసరం చాలా ఉంది. అదే విషయాన్ని నేరెళ్ళ శ్రీనివాస్ గౌడ్ తన 'ఇత్తడి కుండలు' కథలో "పండగ వచ్చిందంటే ఎవరికైనా సంతోషమే. పండగ మీద ఆధారపడి బతికేవారి సంతోషానికి అవధులు లేవు. ఎల్లలు లేవు. అటువంటి వారిలో కుమ్మరి రామలింగం ఒకరు. దీపావళి, మహాశివరాత్రి, సట్టి మల్లన్న, ఎల్లమ్మ, పోషమ్మ లాంటి బోనాల పండుగలు, లగ్గాల రోజులు. వచ్చినాయంటే రామలింగంకు చేతినిండా పని, కడుపునిండా తిండి దొరుకుతుండి."( శ్రీనివాస్ గౌడ్, నేరెళ్ల ; పేదోళ్ల బతుకులు; 2006 పుట: 33), బోనాల పండుగలు, పెండ్లిలు వచ్చాయంటే కుండలతో అవసరం ఉంటుంది. కనుక కుమ్మరి వాళ్లకు పని దొరుకుతుంది.

కాని ప్రస్తుత పరిస్థితుల్లో కుండల వినియోగం తగ్గింది. వారి బతుకులు ఛిన్నాభిన్నంగా మారినాయి. ఈ వృత్తిలో వచ్చిన మార్పులను వారి ఆర్థిక పరిస్థితిని పెద్దింటి అశోక్ కుమార్ రాసిన 'తెగిన బంధాలు', 'కాగుబొత్త' కథల్లో వారి జీవన స్థితిగతులను చాలా చక్కగా వివరించాడు. కాలం మార్పులకు లోనౌతున్నట్లే వీరి వృత్తి మొదట్లో మంచిగా సాగినా తర్వాత తర్వాత వీరి కుండలను ఆదరించే వారే కరువయ్యారు. ఇదే విషయాన్ని కళ్లకు కట్టినట్లుగా కాగుబొత్త కథలో చూపించారు.

ఆ ఊరిలో జాతర సమయం వచ్చింది. అప్పుడు గుడిలోని పంతులు కుమ్మరి లింగం దగ్గరకు వచ్చి ఒక 20 'కాగులు' (పెద్దకుండలు) చెయ్యాలి. జాతరకి వచ్చే జనం తాగే నీళ్లకోసం ఉంచాలి అనగానే ఆ కుమ్మరి ఆశతో చేస్తాను అని ఒప్పేసుకొని పనిని ప్రారంభిస్తాడు. భార్యాభర్తలిద్దరు రాత్రనక పగలనక కష్టపడి ఆ 20 కాగులను తయారుచేసి పంతులు దగ్గరికి తీసుకెళ్తాడు. అప్పుడు ఆ పంతులు వీరిని పట్టించుకోకుండా ఉండటంతో ఈ లింగమే కల్పించుకొని అయ్య మీరు చెప్పినట్లు 20 కాగులు తయారు చేసి తెచ్చాము అని చెప్పడంతో "అరె ఆ ముచ్చట. నీకు మొన్ననే చెబుదామనుకొని మర్చిపోయిన. ఈ జాతర చేయవట్టి ఆగమాగముంది. కాగులు కొంటె నాలుగైదు వేయిలు కావాలె. దాంట్లో నీళ్లు తెచ్చి నింపుడుకు ట్రాక్టర్ కిరాయికి గావాలె. మొత్తం ఏడెనిమిది వేయిల ఖర్చు. మొన్ననే నీ కొడుకు వచ్చి అక్కడ నీళ్ల పాకెట్లు అమ్ముకుంటనన్నడు. అమ్ముకున్నందుకు మాకే రెండువేయిలిస్తనన్నడు". (అశోక్ కుమార్, పెద్దింటి. 2002: పుట: 148). అలా పంతులు చెప్పిన మాట వినగానే కుమ్మరి లింగంకు కళ్ళు బైర్లుకమ్మినట్లుగా అయింది. తన కొడుకే తన వృత్తికి ద్రోహం చేస్తాడా అని కోపంతో ఊగిపోయినప్పటికి కొడుకును ఏమనలేని నిస్సాహయ స్థితిలోకి జారిపోతాడు. ఈ ప్రపంచీకరణ

ప్రభావంతో బ్రతుకులు ఆగం అయ్యాయి. వారి దగ్గర సత్తువా లేకున్నా బ్రతకడానికి డబ్బుల కోసం కష్టపడినా బూడిదలో పోసిన పన్నెరులా తయారైందని విషయాన్ని చాల చక్కగా చూపించాడు.

మరోచోట "గెటవుట్ ఫ్రం హియర్... ముసలాడికి తెలివిలేదు నిన్ను నాపక్కనుంచాడు. మట్టివాసన భరించలేకున్నాను ఒళ్ళుకప్పుకోవడం కూడా తెలియదు. నీపేరేంటి..? చిన్నగా ఊపిరి పీల్చుకంటూ అడిగింది గోద్రేజ్ ఫ్రిజ్" (అశోక్ కుమార్, పెద్దింది. 2002: పుట : 138). ప్రపంచీకరణలో వచ్చిన ఫ్రిజ్ మట్టికుండను కించపరుస్తూ మాట్లాడటంలో కుమ్మర వృత్తి, కుండ ఉపయోగం. తరువాతి తరం వారికి తెలియకుండా పోతుంది.

వృత్తి జీవనంలో ఉన్న భార్యాభర్తలు ఒకరికొకరు సహకరించుకోవటం, కుమ్మరి వృత్తిలో ఉన్న అవసరాలను తెలిపే కథ 'ఐదేనీ కుండలు'. ఈ కథను మలయశ్రీ రాశాడు. కుమ్మరి దంపతులు కలిసి కుండలు చేస్తున్న విధానాన్ని ఇందులో వివరించడం జరిగింది. ప్రధాన పాత్రగా గురవయ్య కనిపిస్తాడు. గురవయ్య సారికోల ఒక కొసను (సారే) చక్రం రంధ్రంలో పెట్టి రెండో కొస చేతులను కొంత దూరంగా పట్టుకొని వేగాన్ని పెంచుతూ గిరగిరా తిప్పుతున్నాడు. చక్రం వేగం. పెంచుకుంది. చక్రంపై సిద్ధం చేసుకున్న మట్టిని వేసి తడిబట్ట పేలిక పట్టుకొని చేతి వేళ్ళతోనే కుండలను,మూతలను ఎన్నో పాత్రల ఆకృతులను చేస్తుంటాడు. ఈ విధంగా కుమ్మరి వృత్తి గురించి చాలానే కథలు వచ్చాయి.

### 2.2.6. ఉద్యమ సంబంధమైనవి :

#### 2.2.6.1. రైతాంగ పోరాటం :

ఊరుకుంటే ఏమిరాదు పోరాటం ద్వారానే ఏదైనా సాధించుకోగలం అనే విశ్వాసంతో రైతు తమ న్యాయసమ్మతమైన హక్కుల కోసం, తరతరాలుగా కొనసాగింపబడుతున్న భూస్వాముల దోపిడి దౌర్జన్యాలను నిలదీస్తూ ముక్తకంఠంతో ప్రశ్నిస్తూ, ముందుకు వచ్చారు. పోరాటాలు ఒక గ్రామం నుండి మరో గ్రామానికి వ్యాపిస్తూ చిన్న నిప్పురవ్వ దావాగ్ని రగిల్చిన విధంగా వందలాది గ్రామాలు పోరాటాలలోకి కదిలాయి. వ్యవసాయ కూలీలు, భూమిలేని పేద రైతాంగం సాంఘిక రాజకీయ అణచివేత, ఆర్థిక దోపిడీలను ఎదిరిస్తూ నిలబడ్డారు. ప్రతిచోట బంజరు భూములు ఆక్రమిస్తూ కూలీరేట్లు పెంచుకుంటూ, దండుగలు వాపసు వసూలు చేసుకుంటూ, వెట్టిచాకిరీ "బంద్" గావిస్తూ సమరశీల స్వభావంతో పోరాటాలు చేపట్టారు. ఈ పోరాటంలో భూస్వాములకు వ్యతిరేకంగా పీడిత ప్రజలంతా ఉప్పెనలా ముందుకు సాగారు.

"కరీంనగర్ ఆదిలాబాద్ జిల్లాల రైతాంగం వీరోచితంగా పోరాటాలు నడిపి ఎర్ర జెండాను మరింత సమున్నతంగా నిలుపుతూ భారతదేశ రైతాంగ పోరాటంలో రక్తాక్షరాలతో తమ చరిత్ర రాస్తున్నారు. ఉద్యమం చూసి బెంబేలెత్తిన భూస్వాములు పల్లెల నుండి పట్టణాలకు పారిపోయారు. ప్రభుత్వ సహాయంతో కిరాయి పోలీసు మూకలను రంగంలోకి దించారు. అరెస్టులు, కాల్పులు మొదలగు అన్ని పద్ధతులు ఉపయోగించి ఉద్యమాన్ని లొంగతీయాలని ప్రయత్నించారు" (జగిత్యాల: జంగల్ మహల్ 2012 పుట: 20). రైతులు తమ భూముల్ని కాపాడుకునే క్రమంలో సాగించిన ఈ ఉద్యమ పోరాట క్రమాన్ని ఈ జిల్లా కథకులు 1970, 1980 దశాబ్దాలలో జరిగిన ఈ ఉద్యమాలను రెండవ తరం కథకులే కాకుండా మూడవ తరం కథకులు కూడ తమ కథల్లో ఈ ఉద్యమ ఇతివృత్తాన్ని చక్కగా చిత్రించారు.

అల్లం రాజయ్య రాసిన 'చేపలు' కథలో ఊర్లో జరిగిన మార్పులను చిత్రీకరించిన విధానం కనిపిస్తుంది. ఈ కథలో దొరలకు దోచుకోవడానికి ఏ విధమైన వెసులుబాటు ఉందో చూపించాడు. వారి మీద తిరుగుబాటును, వారు చేయించిన అణిచివేతను చిత్రీకరించారు. గ్రామీణ భూస్వామ్య వ్యవస్థ ఏ విధంగా ఉంటుందో రాజయ్య కథలో చిత్రించారు.

ఉర్లో పటేలు, పట్వారీలు తమకు నచ్చిన భూమిని ఏ విధంగా స్వాధీనపరుచుకుంటారో, అందులో పట్వారి నైజాన్ని, దొర నైజాన్ని చేపల గుణంతో పోల్చి చెప్పడం ఈ కథలోని విశేషం.

ఊర్లో దొర, పట్వారీలు కలిసి క్రింది కులాల వాళ్ళ భూములు ఏ విధంగా గుంజుకుంటున్నారో కథ ద్వారా తెలుస్తుంది. ఒక వ్యక్తి ఎన్నివిధాలుగా అణచబడతాడో, అణచబడ్డవాడు బలహీనుడైనా సరియైన సమయం వస్తే ఏ విధంగా తిరగబడ్డాడో తెలిపే సన్నివేశాలు కథలో ఉన్నాయి, పల్లెల్లో ఉబుసుపోకకు రైతాంగ పోరాటాలు జరగలేదు. వ్యక్తుల ధన, మాన, ప్రాణాలు హరించి, వారితో వెట్టి చేయించుకోవడం వల్ల, కూలీలందరు ఒక్కటి కావడం, సంఘం పెట్టుకోవడం, దాని ఆధ్వర్యంలో పనిచేయడం జరిగింది. సక్కాశాలు తన సర్వస్వం ఏ. విధంగా కోల్పోయింది వివరించిన విధం ఈ విధంగా ఉంది.

"నేను కాదన్నానా బిడ్డా! మనుషులంతా మందోళ్ళే గా నమ్మికతోనే బతుకుతున్న.... మనిషెసుకున్న సొమ్ము అన్ని కుక్కను చేసి ఆదిస్తది.. మీ సిన్ని పందేడ్లు నాతోనుండలేదా! ఏమంట గా పెందురు గాని కన్ను బడ్డదో! దాన్నెత్తుక పోయిందు.... భూములు గుంజుకోంగ ఏమనన్నన!. ఎడ్లవుసం గుంజుకొంగ ఏమనన్నన! ఏమన్ననో ఏమనలేదో నా మనసు కెరుక....ఒంటిగాన్ని సేత ఇంటికిరాదట..... మీ సిన్ని పోయిన్నాడు అని గుంతుకే పిసికేత్తామనుకున్న. కని ఆడెవడు మోతుబరి

రైతు! అవెనుకవలున్నరు? పెద్దార... ఊళ్ళో పెద్దమనిషి పంచాయితులు, పదాపులు దెంపటోడు ఆ... నా మనసుల గీ ఇసారం అనికి తెలిసిపోద్ది. రెండోకంటికి డెల్వకుంట సక్కాశన్ని బొంద బెట్టిత్తరు. నక్కారదు గట్లెందుకు సత్తడు? నేను సత్తె ఎవడేదుత్తడు– నువ్వేడుత్తావ్ బిడ్డా! ఆశాలు పెదిమలు ఎందుకో వణికాయి" (రాజయ్య, అల్లం; 1996: పుట: 115).

ఈ విధంగా సాగిన కథలో ఊర్లలో ప్రతి మనిషి, దొరల బారిన, వారి మనుషుల బారిన పడనోల్లు లేదు. అటువంటి వారందరిని ఒక్కదగ్గరకు చేర్చి ఉద్యమాలు చేసేలా చేసారు కరీంనగర్ జిల్లాలోని మద్దునూరు గ్రామవాసులు. వ్యవసాయ కూలీలకు (స్త్రీ, పురుషులు) కూలీ రేట్లు పెరగాలనీ, నెల జీతాలు, సంవత్సర పెట్టుబడులు పాలేర్ల జీతగాళ్లు)కు పెరగాలనీ, వెట్టిచాకిరీని రద్దుచేయాలనీ, భూస్వాములకు ఇచ్చే అన్ని రకాల మామూళ్లను నిలుపుదల చేయాలని, భూస్వాములు కాజేసిన లక్షలాది రూపాయల దండుగల డబ్బు వాపస్సు ఇవ్వాలనీ, బంజరు, పోరంబోకు, బంచరాయి, శిఖం – భూములను భూస్వాముల అక్రమ ఆక్రమణ నుండి రైతు కూలీ సంఘం నాయకత్వంలో తిరిగి ఆక్రమించుకోవాలనీ, భూస్వాముల అక్రమ ఆక్రమణలో గల అడవులలో గల కలపను స్వాధీనం చేసుకోవాలనీ, ఇండ్ల స్థలాలు కావాలనీ మొదలగు నినాదాలపై రైతాంగం కదిలారు. కొద్ది దినాల లోపుగానే జగిత్యాల తాలుకాలో రైతుకూలీ పోరాటాల ఉప్పెన ఎగసింది.

### 2.2.6.2. తెలంగాణ ఉద్యమం :

భాషా ప్రయుక్త రాష్ట్రాల అవతరణలో ఆంధ్రప్రదేశ్ మొదటి వరుసలో ఉంది. ఆంధ్రరాష్ట్ర రాజధాని నగర సమస్యని తీర్చడానికి ఆంధ్రప్రదేశ్ ఏర్పడిందనే విషయం అడుగు వరుసలోకి

నెట్టబడింది. ఒక నిజం సమాధిలోకి వెళ్ళి, అబద్ధం అందమైన మడతల్లో ఉపరితలాన విహరిస్తున్నది. కృష్ణానది కుడి, ఎడమ కాలువలు, నీటి రాజకీయాల్లోని చాణక్యాన్ని నిరూపించాయి. ఒక అబద్ధం, పచ్చి నిజంగా చలామణి అవుతున్నది. ఆరుగాలం శ్రమించి ఆహార పంటలు పండించే వారికి, వాణిజ్య పంటల వ్యవసాయం నేర్పడం ఒక పరిణామం. దాంతో ఆహారపంటల రైతు ఆత్మహత్యల రుతువు లోకి, వాణిజ్యపంటల వ్యాపారి అందలాల వరుసలోకి వెళ్ళడం ఒక క్రమం. నేర్పడం, నేర్చుకోవడం రెండూ అభివృద్ధి వైపు జరగాలి. నేర్చుకొనేవారు ఒక మెట్టుదిగితే, నేర్పేవారు రెండు మెట్లు ఎదగడం జరిగింది. అనాగరికులనే నిందవేసి, సంస్కృతిని కాలరాసి, తమ నాగరికాన్ని రుద్దడం ఒక మాయోపాయం. చదువు సంధ్యలు లేనివారని, పాలనా వ్యవహారాలకు తగనివారని, అన్ని ఉద్యోగాల్లోకి చొరబడి, తమ నిరుద్యోగాన్ని వదలించుకొని, ఇతరుల్ని, పనికిరాని వారిగా నిరూపించడం ఒక చాణక్యం. అన్ని యాసల్లో, నా యాసే భేషయా, అదియే భాషయా అనడం ఒక నంగనా చితనం. ఇలా చెప్పుకుంటూ పోతే అనేకం కనిపిస్తాయి.

తెలంగాణ ప్రజల వెనకబాటుతనం వలసాంధ్రులకు వరమైంది. ఇక్కడి భూమి జాగలు అక్కడి సిరిసంపదలుగా మారాయి. వనరులపై పట్టు బిగించిన చేయి, ఈ ప్రాంతపు పాలకుల్ని సైతం తరాష్టులుగా మార్చింది. ఆకలి అందుకోవడాన్ని నేర్పుతుంది. అందులో భాగంగానే ఇక్కడ పోరాటాలు విలసిల్లాయి. తమవారితో పోరు సలిపినవారికి, పరాయివారో లెక్కా ప్రత్యేక తెలంగాణ ఉద్యమం అక్కడి నుండే వచ్చింది. తెలంగాణలో ఈ కోవనుండే కథలు, కవిత్వం పాటలు మొదలైన సాహిత్యం వెలువడింది. సాహిత్యం మాత్రమే ఉద్యమాలను యధాతథంగా చిత్రిస్తాయనే బలమైన నమ్మకం ఏర్పడింది. ఈ జిల్లా కథకులు కూడా ఈ తెలంగాణ ఉద్యమ నేపథ్యాన్ని తీసుకొని కథలు

రాసారు. పంజాల జగన్నాథం, కూతురు రాంరెడ్డి, పెద్దింటి అశోక్ కుమార్, పి. చంద్, బి.వి.ఎన్ స్వామి మొదలైన కథకులు తెలంగాణ ఉద్యమాన్ని తమ కథల్లో బలంగా చూపించారు.

1969 నాటి ఉద్యమ కాలంలో జరిగిన ఒక సంఘటనను ఒక జ్ఞాపకంగా గుర్తుంచుకొని ఆనాటి వాస్తవికతను పంజాల జగన్నాథం తన 'చేదుజ్ఞాపకం' కథలో చక్కగా కళ్లకు కట్టినట్లుగా చూపించారు. "అది 1969 వ సంవత్సరం, 12వ తరగతి చదువుతున్న రోజులు, ఫిబ్రవరి మాసం, వార్షిక పరిక్షలు తెగరాస్తున్న సమయం, క్లాసులు సీరియస్ గా నడుస్తున్నాయి... కరీంనగరం నడిబొడ్డున 20 ఎకరాల మైదానంలో మల్టీపర్పస్ హైస్కూల్... పట్నం నుంచి తెలంగాణా ఉద్యమ నాయకులచ్చింౘు. మీటింగ్ బెట్టినం. వాళ్ళు చెప్పింది ఇనుండ్రి అన్నారు. సమావేశ మందిరం విశాలంగ ఉంది. అంతా శాబాద్ బండ పరిచి ఉంది. మందిరానికి ఉత్తరం వైపు ఎత్తైన గద్దెతో వేదిక కట్టి ఉంది. వేదికమీద రెండు టేబుళ్ళు, నాలుగు కుర్చీలు, మైకు.. అరెంజి చేసిండ్రు. పైకప్పు గోడలు సున్నం పలస్తర్ చేసి ఉంది. పైకప్పుకు అక్కడక్కడ పెచ్చులు ఊడినయి. పట్నం నుండి వచ్చిన విద్యార్థినేత మాట్లాడుతున్నాడు. మనిషి పొట్టిగ, నల్లగ, లావున్నాడు. బుర్రమీసాలున్నాయి. అతను మెడికోనట. అతని పేరు మల్లికార్జున్ అని చెప్పిండ్రు.

ఆయన మైకు ముందునిల్చొని 'జై తెలంగాణా' అంటూ ఉపన్యాసం మొదలుపెట్టిండు.

"ప్రియమైన విద్యార్థుల్లారా! 1956లో ఆంధ్ర, తెలంగాణా కలిసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడింది. అప్పుడు వెనుకబడిన తెలంగాణా ప్రాంతం అభివృద్ధి కోసం కొన్ని హామీలు, ప్యాకేజీలతో పెద్ద మనుషుల ఒప్పందం ఏర్పడింది. దాన్ని తుంగలో తొక్కిండ్రు. నిధుల కేటాయింపు, జలవనరులు, ఉద్యోగాల పంపిణి, ఉపాధి కల్పన అన్నింట్ల అపారమైన నష్టం జరిగింది. ఫలితంగా

ప్రాంతాల అభివృద్ధిలో గాని.., ప్రజల్లోగాని అంతరాలు, అసమానతలు ఏర్పడినయి. ఆంధ్రోళ్ళు తెలంగాణోళ్ళను అన్ని రంగాల్లో ఇష్టమచ్చినట్లు దోచుకుంటుండ్రు. ప్రత్యేక తెలంగాణా రాష్ట్రం సాధిస్తేనే మన కష్టాలు గట్టెక్కుతాయి. జై తెలంగాణా...! జై జై తెలంగాణా...!!".. అంటూ ఉద్వేగ భరితంగా స్పీచ్ ముగించిండు." (ఎల్లారెడ్డి, కర్ర ; 2011; పుట : 35, 36). అంటూ ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తర్వాత తెలంగాణ ప్రాంతంలో జరుగుతున్న అన్యాయాలను తన ఉపన్యాసంతో అక్కడ ఉన్న విద్యార్థులను మేల్కొలిపి ఉద్యమబాటలో నడవాలి అని చైతన్యపరిచిన విధానం ఈ కథలో కనిపిస్తుంది. జై తెలంగాణ అనే మాటను వింటేనే విద్యార్థుల్లో ఉత్తేజం పెరిగిపోయేదని దానితో ర్యాలీలు, తహసీల్ ఆఫీసు, కలెక్టర్ ఆఫీసుల వద్ద దర్నాలు చేసేవారు.

అదేవిధంగా 1969లో జరిగిన ఉద్యమాన్ని కూతురు రాంరెడ్డి 'పోరుబాట' కథలో చక్కగా వర్ణించారు. "హైదరాబాద్‌తో సహా తెలంగాణ ముఖ్యపట్టణాలే కాక ప్రతీ పల్లె తెలంగాణ నినాదాలతో అట్టుడుకుతున్నది. విద్యార్థులు, విద్యావేత్తలు, ఉద్యోగులు ఊపిరిపోస్తున్న ప్రతి తెలంగాణ బిడ్డ పిడికిలెత్తి తెలంగాణ సాధన కోసం గళాలు పగిలేలా నినదిస్తూ అధికార పీఠాన్ని కంపింపజేస్తున్నారు... రైళ్ల రాకపోకలకు అంతరాయం కలిగింది. ఉదయం ఆరుగంటలకు పెద్ద ఎత్తున తెలంగాణ ఉద్యమకారులు సికింద్రాబాద్ స్టేషను చేరుకొని పట్టాలపై బైటాయించారు. ఉదయం వెళ్లాల్సిన ఏపి, రాజధాని, కోణార్క్, ఇంటర్ సిటీ ఎక్స్‌ప్రెస్ లు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. దాదాపుగా అన్ని ప్లాట్ ఫారాలపై రైళ్ల పరిస్థితి అదే". (ఎల్లారెడ్డి, కర్ర ; 2011; పుట : 67). అంటూ ఉద్యమం సాగిన విధానాన్ని చక్కగా చిత్రించాడు. చిన్నా పెద్దా అనే తేడా

లేకుండా ప్రతి ఒక్కరు తెలంగాణ కోసం ఉద్యమంలో పాల్గొన్నారు. రైళ్ల రాకపోకలు, బస్సులు అన్నీ రవాణా సౌకర్యాలన్నీ కూడా రద్దు చేసేలా ఉద్యమం చేసారు.

ఈ ఉద్యమాన్ని సద్దుమణిగించడంకోసం కేంద్ర ప్రభుత్వం ఒక కమిటీని ప్రకటించగానే ఆ కమిటీ విధివిధానాల కోసం అన్ని బంద్ లు కూడ ఆపు చేసారు. శ్రీ కృష్ణ కమిటి ప్రకటించిన అంశాలు తెలంగాణ ప్రాంత ప్రజలను మోసం చేసింది. ఆ కమిటీలు ప్రకటించిన నివేదిక గురించి ఇదే (పోరుబాట) కథలో "కాలయాపన చేయడానికే కమిటీలు... అణగతొక్కడానికే కమిటీలు ఉద్యమకారుల మనసు మళ్లించడానికే ఈ కమిటీలు... 1956 నుండి ఎన్ని కమిటీలు, ఎన్ని ఒప్పందాలు. సఫలీకృత మయ్యాయనీ!..? ఎన్ని మనకు లాభం చేకూర్చాయనీ!..? 1973 నాటి ఆరు సూత్రాల పథకం చూడడానికి కాస్త ఆశాజనకంగా ఉన్నా ఆచరణలో మాత్రం ఆంధ్రప్రాంత వాసులకే ప్రయోజనం చేకూర్చింది. తెలంగాణ మాత్రం చోద్యం చూస్తు ఎలా కూలబడి ఉందో అలాగే ఉంది. ఆవేశంగా చెప్పుకు పోతున్నాడు రమేష్." (ఎల్లారెడ్డి, కర్ర ; 2011; పుట : 73). ఆ కమిటీలు ఇచ్చిన నివేదికలు అన్ని కూడా తెలంగాణ ప్రజలను నిండా ముంచాయి.

అదే విధంగా తెలంగాణ ఉద్యమ ఇతివృత్తాన్ని తీసుకొని పెద్దింటి అశోక్ కుమార్ 'రేపు మాపు అను ఒక విడాకుల కథ', బెజ్జారపు రవీందర్ 'నిత్య గాయాల నది' కథ, పి. చంద్ 'తెలంగాణ తల్లి' కథ, బి.వి.ఎన్ స్వామి 'వర్తమాన చిత్రపటం' కథలను రాసారు. వీరే కాకుండా మొదలైన కథకులు తెలంగాణ ఉద్యమ సంబంధ కథలను రాసారు.

### 2.2.6.3. కార్మికోద్యమం :

రైతాంగ పోరాటం జరుగుతున్న సమయంలో ప్రభుత్వం నిర్బంధం విధించింది. పోలీసులు రైతులను అనేక రకాల హింసలకు గురిచేయడం ప్రారంభించారు. అప్పుడు రైతులు తమ ప్రాణాలను కాపాడుకోవడానికి గనుల ప్రాంతాలలో ఉన్న తమ బంధువుల దగ్గరికి వెళ్లడంతో గనులలో పనులు చేసే కార్మికులకు తెలిసింది. రైతులకు ఏ విధమైన అన్యాయం జరిగిందో అదే కార్మికులకు కూడా జరిగింది. అర్ధపూట లీవు కోసం కూడా ఒదిగి ఒదిగి అడగటం తప్పా వారు చేసేదేమిలేని పరిస్థితి ఏర్పడింది. వీరిపైన దొరల జులుం ఎక్కువైంది. ఈ పరిస్థితి మారడం కోసం కార్మికులు పోరాడటం నేర్చుకున్నారు. సింగరేణి కార్మికుల పోరాటంలోని సాధకబాధకాలను ప్రపంచానికి తెలియజేయాలనే ఉద్దేశంతో కార్మికుల్లోనుండే కొందరు సాహిత్యం ద్వారా తెలియజేసే ప్రయత్నం చేసారు. అందులో భాగంగానే అల్లం రాజయ్య కార్మిక కలం పేరుతో, పి. చంద్ లాంటి ఈ జిల్లా కథకులు కార్మికుల వెతలను వారి కథల్లో ఇనుమడింపజేసారు.

పి.చంద్ రాసిన జడ్తి కథలో తమ భూమిలోని సంపద వల్ల రైతులు, కార్మికులు భూనిర్వాసితులవుతే, అరబ్బులు కోటీశ్వరులవుతున్నారు. బొగ్గుకోసం బ్లాస్ట్ చేయబడే కృత్రిమ భూకంపాల మధ్య ఎందరో అనారోగ్యం పాలవడమే గాక వారికి కరెంట్, నీరు, కూడు, గూడు కూడా కరువై ఈ నేపథ్యంలో ఒక ఊరంతా బలిచ్చే మేకలా 'జడ్తి' కి గురికావడం ఈ కథాంశం. ఓపెన్‌కాస్టు బొగ్గుగని ప్రాంతపు పదేళ్ళ జీవిత చిత్రణను ఒక ఉపాధ్యాయుని అనుభవాల రూపంలో వివరించిన కథ.

1981 ఏప్రిల్ నుండి జూన్ వరకు సింగరేణి కాలరీల్లో 56 రోజులపాటు సుదీర్ఘంగా సమ్మె జరిగింది. ఆ తరువాత కూడా కార్మికులు పెద్ద ఎత్తున ఉద్యమం చేసారు. ఆ ఉద్యమంలో కార్మికులు వారి కోరికల సాధన కొరకు సమ్మె చేసారు. ఈ ఇతివృత్తాన్ని తీసుకొని కార్మిక, డి మురళీదర్ పేర్లతో అల్లం రాజయ్య 'నివురుగప్పిన నిప్పు', 'సమ్మె సింగరేణి కథలు','గీటురాయి' కథలు , తుమ్మేటి రఘోత్తంరెడ్డి 'బొగ్గుపొరల్లో' కథ, కాలువ మల్లయ్య 'నాయకుడు' కథ, మొదలైన కథకులు కథలను రాసారు.

### 2.2.7. సంస్కృతి సంబంధమైనవి :

మానవుడు మనుగడకోసం ప్రకృతిలో సాగించిన పోరాటంలో ఒక్కొక్క విజయం సాధించడం ద్వారానే అభివృద్ధి పథంలో ముందుకూ పోతూ వచ్చాడు. అయితే ప్రకృతిలో మనిషి ఒంటరిగా పోరాడలేదు. సామూహికంగా, సమిష్టిగా పోరాడాడు. అందువల్ల ప్రకృతిపై విజయం సాధించినప్పుడు మానవుడు సమిష్టిగానే సంతోషం పంచుకున్నారు. ఆ సంతోషాలే కాలక్రమంలో పండుగలుగా, పబ్బాలుగా మారా

#### 2.2.7.1. పండుగలు :

పండుగ శబ్దం అనేది పర్వం నుంచి పబ్బం, పండుగ అనే రూపాలు సిద్ధించాయి. పండుగలు ఒక నిర్దిష్ట కాలానికి సంబంధించిన ఆచారాలుగా చెప్పవచ్చు. పర్వం అంటే కాలవిభజన, పర్వకాలంలోని ఆచరణే పండుగ. సంవత్సరంలో విశేష సందర్భాలలో లెక్కలేవన్ని పండుగలు ఉన్నాయి. చైత్రం మొదలుకొని పాల్గుణం దాకా చేసే పండుగలతోపాటు జాతరలు,

ఉత్సవాలు, తిర్నాలు ఇలా అనేకం ఉన్నాయి. ఈ విధమైన జాతరలు, ఉత్సవాలు, తిర్నాలు ఆయా సందర్భంగా వృత్తిదారులు నిర్వహిస్తూ వీటిని ఇంకా చైతన్యవంతంగా జరుపుకుంటారు.

పండుగ సందర్భాలలో నిర్వహించు పాత్రను, అలంకరణను, ఊరంత చేసే హడావిడిని, పలకరింపులు మొదలైన ఎన్నో అంశాలను స్పృషిస్తూ, వివిధ వృత్తులు పండుగలు ఎలా జరుపుకుంటారో తెలిపే అంశలను రచయితలు దృశ్యమానం చేశారు. ముందుగా ఇంటిలో ఆడవాళ్ళు ఇంటిని అలంకరించుకునే విధానాన్ని కాలువ మల్లయ్య 'ఇల్లు' కథలో కళ్ళకుకట్టే ప్రయత్నం చేశారు. "ఇల్లంతా పుట్టమన్నుతో అలికేది. ఇంటిచుట్టూ తీనెలు తీసెది. సున్నాలు, ముగ్గులు ఎంత ఆరాటం అమ్మకు. పందిరి నిండా మామిడాకులు, తోరణాలు సందులేకుండా పచ్చపచ్చగా తోరణాలు" (మల్లయ్య, కాలువ. 2010 పుట: 148). పండుగ సందర్భాలలో ఇంటిని అలంకరించుకునే విధానం మనం ఊళ్ళలో చూస్తున్నాం.

ఈవిధంగా చేయటానికి పవిత్రతోపాటు, శుచిశుభ్రత అనే అంశాలు కూడా కారణం. కావచ్చు. పండగ సందర్భాలలో ఇంటిలోని ఆడవాళ్లు చేసే అలకడం, సున్నాలు వేయడం, ముగ్గులు పెట్టడం మొదలైన ఎన్నో ఆరాటాలు, తాపత్రయాలు ఆడవాళ్లు పనుల భారంతో మునుగిపోవడం వంటి విషయాలను ఈ కథలో స్పృశించిన విధానం గమనించవచ్చు.

ఇదేవిధంగా అన్ని సామాజిక వర్గాలతోపాటు జరుపుకునే పండుగ 'బతుకమ్మ' పండుగ. తెలంగాణలో దీనికి ప్రత్యేకత ఉంది. ఈ పండుగ నేపథ్యాన్ని గురించి కూతురు రాంరెడ్డి 'బతుకమ్మ' కలిపింది ఇద్దరిని' అనే కథలో స్పృశించిన విధానం పాఠకులకు ఆశ్చర్యచకితులను చేస్తుంది. "శివయ్య ఇంకా రాలేదు. పూలెప్పుడు తెస్తాడో? బతుకమ్మను ఎప్పుడు పేరువాలో? బారెడు.

పొద్దెక్కింది అంటూ పురమాయించి వెళ్లిపోయింది. వస్తాదే మనుపటిలెక్క దొరుకుతుందా ఆ పువ్వు గుట్టలు, శిలకలు పట్టుకొని తిరుగుతున్నదో ఇంతలో. గునుగు, బంతిపూవన్న ప్లాస్టిక్ కవర్లను చాపపై పెట్టి అసలే పూత కరువయితుంటే జనాలు తెల్లారక ముందే ఎగబడ్డారు. తిరుగంగా తిరుగంగా గి పువ్వు దొరికింది" (ఎల్లారెడ్డి, కర్రా (సంపా). 2010: పుట 31).

ఈ పండుగలో ప్రకృతిలో దొరికే ప్రతి పువ్వు ఆధారం. ఆ పువ్వుకోసం పడిన బాధలను, వాటిని తెచ్చే క్రమంలో పడే ఇబ్బందులను తెలపడమే కాకుండా ఆరోజు చేసే కార్యక్రమంతోపాటు ఇతరులకు పంచడానికి కొబ్బరిపొడి, నువ్వుల ముద్ద, బెల్లం మొదలైన ప్రత్యేకమైన తీపి పదార్థాలు: అందరు ఐకమత్యంతో జరుపుకునే బతుకమ్మ పండుగ విశిష్టతను వాస్తవిక దృక్పథంతో కనులముందు ఉంచే ప్రయత్నం చేశారు..

కాలువ మల్లయ్య రాసిన 'కల్లు మరిసి – గుళ్ళు మరిసి బళ్ళు సూడాలె' కథలో ఒక ఊళ్ళో జరిగిన బతుకమ్మ పండుగ విశిష్టతను, సంప్రదాయాలను, ఆచార వ్యవహారాలతో పాటు, విద్య యొక్క ప్రాధాన్యతను కథకుడు మల్లేషు మాటల్లో చెప్పించిన కథ. "బతుకమ్మ పండుగ మా తెలంగాణల తప్ప మొత్తం దేశంలనే ఎక్కలేదు. గీ పండుగంటిక్కడోలకు బాగ సంబురం. ఎంత గతిమాల్పోడైన బిడ్డెనింటికీ తీసుకపోతడు. అవ్వగారింటికి పోవుటానికి ఆడోల్లు ఎదురుచూసుకుంటుంటారు. తోడబుట్టిన అన్నో, తమ్ముడో తోలుకపోను రాంగనే మస్తు ఖుసీ ఇతరు. ఆడో పండుగ కవ్వగారింటికి పోవుటానికి సంబురపడుతుంటే మొగోల్లేమో. పెండ్లాన్నిసుండటానికి బాద పడ్డారు. గమ్మత్తేందంటే తన అత్తగారింటి కాన్నుంచి తోలుకరావాలనే మొగోడే పెండ్లాన్ని అల్లవ్వ గారింటికి పంపుటానికి అఖిలీఫయితదంటాడు. అయినా గాని గీ

పండుగకు పంపకతప్పది. ఎంతెల్లకున్నా అప్పు పప్పయిన జేసి అందరికి ముక్కెంగ ఆడోల్లకు కొత్త బట్టలు కొంటదు ఇంటెజమాని. ఎంత లేనాడిదయిన పండుగనాడు కొత్తసీర తప్పక కడది..

కొని రోజులు బొడ్డెమ్మ. అటెనుక ఎంగిలి పువ్వులేసి చిన్న బతుకమ్మాడుతరు. బతుకమ్మ పాటల్తోటి ఊరంత నిండిపోతది. ఏ వాడకు సూసినా ఉయ్యాల పాటలే. ఇద్దరక్క సెల్లెండ్ల పాట, సారంగధరుని పాట, వానదేవుని పాట గిట్ల ఆరొక్కపాట ఖుషీపడుకుంట ఒగలు ముందుగాలంటే మిగుతోల్లు ఎనుకందుకోని పాడుతరు. సిన్న బతుకమ్మలయినంక ఇగ దనుర రేపన్న ఎల్లుండన్న ఉంటదనంగ పెద్ద బతుకమ్మాడుతరు. ఇగ గానాడయితే ఆడోల్ల సంబురం, ఉరుకులాట, హడావిడి సూసుటానికి వీలుగాదు.

అంతకుముందు రొండ్రోజులు ముందుగాల్నే తంగెడుపువ్వు తెచ్చుకోని గంపలల్ల దాసుకుంటారు. పండుగనాడయితే పెద్ద నాత్తిరి లేత్తరు. పువ్వులు జమజేత్తరు. గుమ్మడిపూలు, కట్లపూలు, బంతిపూలు, గోరంట్లపూలు, గునుగుపూలు, పార్వతిపూలు గిట్ల ఎన్ని తీర్ల పువ్వులు. దొరుకుతె గన్ని తీర జమజేరు, ఒగల బతుకమ్మకన్న ఇంకొగల బతుకమ్మ పెద్దగుండన్నని సూత్తరు. రొండు మూడు గంటలు కూసుండి బతుకమ్మ పేరరు. మా ఊల్లె మా కర్నపయిన బతుకమ్మే అందరాటికన్న పెద్ద గుండేది. మాపటిలాక అన్ని పనులు ఇగ కొత్తనీరెలు కట్టుకుంటరాడోలు, ఆటుదిద్ది, ఇటుదిద్ది.. సింగారిచ్చుకుంటారు. రెడ్జోల్లు, బొమ్మండ్లు, కోమటోల్లు, బందవస్తున్నాలంత పట్టు పీతాంబురాలసొంటియి గట్టుకుంటారు. ఇగ బీదోల్లు వాయిల్సీరలో, ఊల్ట్ సీరెలో వేసిన నీరెలో కట్టుకుంటారు" (మల్లయ్య, కాలువ ; 1998; పుట: 88). ఈ విధంగా బతుకమ్మ పండుగను పేదా గొప్పా తేడా లేక వేడుకగా జరుపుకోవడం ఈ పండగ ప్రత్యేకత. ఎంత పెద్ద

బతకమ్మ పేరిస్తే అంతగొప్ప. నేడు ఊళ్ళో వచ్చిన మార్పుల వల్ల అంతగొప్పగా జరుపుకోవడం లేదని, ప్రజలు కల్లు తాగడం మరచిపోయి, ఇక గుళ్ళు మంచిగ చేయించడం మాని బడిని బాగుచేయిస్తే ఊరు బాగుపడ్తుందని మల్లేశు చెప్పిన సందేశాత్మక కథ.

ఇదే విధంగా పండుగ సందర్భాలలో ఊళ్ళలో ఉండే హడావిడిని కాలువ మల్లయ్య 'చెట్టు' కథలో ఉగాది సందర్భంలో ఆచరిస్తున్న విధానం, తెలిపే అంశాలను ఈ కథలో గమనించవచ్చు. హిందూ సంవత్సరంలోని మొదటిరోజును ఉగాది పండుగగా ఆచరిస్తాం. పండుగలలో ఇది మొదటిది. చైత్రశుద్ధ పాడ్యమి నాడు ఉగాది పండుగను జరుపుకుంటాం. "తెల్లారితే ఉగాది పండుగని తెలువదా? సాగువాటు కావాలె. తెల్లరెవరకు ఊరవతలి చేండ్లకు పోయి కొమ్మ గొట్టి రావాలె. తండ్రి లెండ్రి కొడుకులనుద్దేశించి గట్టిగానే అన్నాడు వీరశం. ఈసారి నిండు ముం..దురైంది. మంచి శకునమన్నట్టే. ఎవుసం బాగుంటది. సాగువాటైన మనిషి పొద్దుందాక నిద్దుర పోవద్దు అన్నాడు వీరశం" (మల్లయ్య, కాలువ, 2010 పుట: 193).

ఉగాది పండుగ సందర్భంలో చేయాల్సిన పనుల గురించి కొడుకులకు తండ్రి పాత్ర ద్వారా విశ్లేషించిన వీరేశం తీరును గమనించవచ్చు. ఈ పండుగ రోజు ప్రత్యేకం ఉగాది పచ్చది. ఉగాది పండగనాడు జరిగే శుభాశుభాలు ఆ సంవత్సరమంతా ఉంటాయన్న నమ్మకంతో రచయిత వీరేశం ద్వారా పలికిన వాక్యాలను బహిర్గత పరిచాడు. ఇంకా పండుగనాడు వచ్చే కళాకారులు మొదలైన ఎన్నో అంశాలను వాస్తవికతతో దృశ్యమానం చేశారు రచయిత.

### 2.2.7.2. ఆచారాలు మరియు జాతరలు :

ఈ ప్రాంతంలో జరిగే పెండ్లిలలో చేసే ఐరేని కుండల పూజ, వంట, కుండ, ప్రాచీన వ్యవసాయం, పెళ్ళినాడు. అందుగుకొమ్మ ఇంటిముందు నాటడం, పెళ్ళిపందిరి వేయడం, పెళ్ళయ్యాక బావమరుదులు అడ్డగించి కట్నం తీసుకోవడం, ఆడబిడ్డలు నూతన వధుప్రవేశ సమయంలో ఇద్దరి పేర్లు చెప్పించడం, పదహారు రోజుల పండుగ జరపడం ఇవన్నీ విషయ ఇక్కడి సంస్కృతికి చిహ్నాలు, పొలాల అమావాస్య రోజున ఎడ్లకు పూజచేయడం, చనిపోయిన వారి పేరుమీద దానాలు చేయడం, వనభోజనానికి పోవడం, బోనాలు, జంతుబలులు, శివసత్తులు, పండగలు, జాతరలు తెలంగాణ ప్రజల ఆచార వ్యవహారాల్ని ఇంకా ప్రజల మూఢనమ్మకాల్ని తెల్పుతాయి ఈ కథలు.

గుండెడప్పు కనుకయ్య రాసిన 'మహావీరులు' కథలో మాదిగల పెళ్ళిళ్ళలో ఎల్లమ్మకథ చెప్పడం, బోనాల తయారీ, వధూవరులను దేవతల బావివద్దకు తీసుకెళ్ళడం లాంటి విషయాలను వివరించిన కథ. పెళ్ళికి ముందు బోనం తింటే మంచి వీరత్వం వస్తుందని, ఏ శక్తి ఆ జంటను విడదీయదనే నమ్మకం వారిది. అయితే అగ్రవర్ణాలు ఈ తతంగాన్ని ప్రతిఘటించాలని చూస్తాయి. కానీ బైండ్ల వాళ్ళ తోడ్పాటుతో అగ్రవర్ణాల వారిని హడలెత్తించడం ఈ కథలో చక్కగా చూపించాడు.

"మాదిగల పెండ్లీలు, బైండ్లోడు చెయ్యటం ఆ ఊళ్లో ఆనవాయితీ. సగం మాదిగ గూడెం అతనెంట ఉన్నారు. వారి మధ్యలోంచి బైండ్లోడు నానా హంగామా చేస్తూ రాసపెల్లి కనకయ్య ఇంటికి వచ్చిండు. ఎల్లమ్మ ముందరేసున్న పట్నం తొక్కుతూ కాసేపు జోగినిలా దేవున్ని సెప్పిండు. రెండు నిమ్మకాయలు తీసి తన నడుముకున్న కత్తితో కోసి అటుఇటు పిండుతూ నాలుగు దిక్కులు

నాలుగు ఎక్కలేసిండు. గడగడమని మంత్రాలు చదువుతూ పెండ్లి పిల్లగాని దగ్గరకెల్లి పెండ్లి పిల్లగాన్ని నిలబెట్టి అగ్గితో జిష్టితీసి ఏవో కొన్ని మంత్రాలు చదివాడు. ఆగకుండా మంత్రాలు చదువుతుంటే బయట కొంత మంది సంతోషంగా ఈలలు కొడుతుండ్రు, తను అటు ఇటు పెద్ద పెద్ద జంగలు వేస్తుంటే గజ్జెలలాగు మోత, డప్పులమోత, అక్కడి జనాన్ని ఉత్సాహవంతుల్ని జేస్తుంది. బైండ్లోడు మంత్రాలు చదువుతుంటే ఒక పెద్దమనిషి బోనాన్ని ఎత్తుకున్నాడు. ఆ బోనం ఇంకా వేడిగా ఉన్నట్లుంది. పెద్దమనిషి నెత్తినిండా సుట్టపట్టు పెట్టుకుని బోనాన్ని కొనవేళ్లతో పట్టుకున్నాడు. ఎల్లమ్మ గుడి దగ్గరనించి ఉప్పుల మోతి, చప్పట్లు, ఈలల మధ్య, పరుగులెడుతున్న జనాల మధ్యనించి మహాజోరుగా, ఆహాకారాలు జేస్తూ బోనం బయలుదేరింది. ఊళ్లకెల్లి ఆ బోనం దేవతల బాయి దగ్గరకు బోవాలె. దేవతల బాయిలో రెండు రోజుల ముందే విగ్రహ ప్రతిష్ట చేసి వచ్చారు. ఆ బాయి మాన్యంభూముల్లో ఊరవతల పడమట ఉంది. డప్పులు వాయించుకుంట నాట్యంచేస్తూ ముందుకు వెళుతున్నారు. వారి తరువాత బైండ్లోడు ఏకధాటిగా మంత్రాలు చదువుతూ, అప్పుడప్పుడు కండ్లు పెద్దవి చేస్తూ, ముందుకు తోసుకుపోతున్నాడు. ఆ వెనువెంటనే వెనక్కి వచ్చి. బోనం చుట్టు తిరుగుతూ పిల్లగాని చేతిలో చేయి వేసి, మళ్లీ ముందుకు పోతున్నాడు. అతని వెనుక బోనం, బోనం వెనుక పెండ్లికొడుకు, ఆ తరువాత గూడెం ఊళ్లకు నడవసాగింది. బైండ్లోడు బోనానికి ఏ శక్తులు అడ్డంరాకుండా మంత్రాలు చదువుతూనే బాణాన్ని మాటిమాటికి ఎక్కుపెడుతున్నాడు. బాణం ఎక్కు పెట్టినప్పుడల్లా గూడెం ఆశ్చర్యంలో మునుగుతూ భయపడుతుంది" (కనకయ్య, గుండెడప్పు; 1998; పుట: 56). ఈ విధంగా మాదిగ కులంలో పెండ్లి జరిగే విషయంలో ఏ విధమైన సాంప్రదాయాన్ని ఆచరిస్తున్న వైనాన్ని చక్కగా చిత్రించాడు.

పంజాల జగన్నాథం రాసిన 'మైసయ్యగోస' కథలో పల్లెలో కొలువైన గ్రామదేవత సమ్మక్క జాతరను కళ్ళకు కట్టినట్లు చూపించిన కథ. మైసయ్య జాతరకు వెళ్ళి వస్తుండగా ప్రమాదానికి గురై. ఆసుపత్రికి వెళ్తాడు. ఇలా మైసయ్య కుటుంబం పడిన పాట్లను, జాతర సందర్భంగా అప్పోసప్పో చేసి విందులు జరుపుకునే తీరును తెలిపిన కథ.

ఈ జిల్లా నుండి వచ్చిన సాంస్కృతిక కళారూపాలు ముఖ్యంగా ఫ్యూడల్ దొరల పెత్తనాన్ని ఎదురించడం నుండి వచ్చాయి. ఇక్కడి పండుగలలో ప్రముఖంగా చెప్పుకోదగినవి బతకమ్మ, సంక్రాంతి పండగ. అందరూ ఈ పండుగను ఎంతో సంతోషంగా జరుపుకుంటారు. ఈ ప్రాంతంలో ఆచార వ్యవహారాలు కూడా ఎక్కువే. జాతరలు, బోనాలు ఇక్కడి ప్రత్యేకతలు.

### 2.2.8. ఇతరాలు :

#### 2.2.8.1. ఆరోగ్యం :

ఆరోగ్యమే మహాభాగ్యం (హెల్త్ ఈస్ వెల్త్) అన్నారు పెద్దలు. మనిషి శారీరకంగా, మానసికంగా సంతోషంగా జీవించడమే ఆరోగ్యంగా ఉన్నట్టు, అందులో ఏది లోపించినా అనారోగ్యానికి గురైనట్టు భావించాలి. ప్రజలు పూర్వ కాలంలో పూజలు ఎక్కువగా చేసేవారు. దేవుడిని ప్రార్థించేవారు. మన ఆచార వ్యవహారాలను, సాంప్రదాయాలను పాటించేవారు.

యోగ, సూర్య నమస్కారాలు ఆచరించేవారు. పూర్వకాలంలో మానవుడు చేసేటువంటి పనిలో ఎక్కువగా శారీరక శ్రమ అధికంగా ఉండేది. శరీరంలోని చెడు  చమట రూపంలో బయటకు వచ్చేది కాబట్టి అలా ఉన్నపుడు ఎటువంటి జబ్బులు మానవుని దరి చేరకపోయే . కానీ నేటి ఈ పాశ్చాత్య యుగంలో ఎక్కువగా శారీరక శ్రమ లేకుండా కదలకుండా పనిచేస్తున్నారు

కనుక మనిషి తను కావాలనే అనారోగ్యాలకు గురౌతున్నాడు. వివిధ సమయాల్లో సీజనల్ గా లభించే పండ్లు బత్తాయి, సీతాఫలం, దానిమ్మ, జామ, మామిడి మొదలగు పండ్లను తీసుకోవటం వల్ల మానసిక ఆందోళన, ఒత్తిడి, గుండెపోటు వంటి రకరకాల జబ్బులు దరిచేరకుండా ఆరోగ్యంగా ఉంటాము. పంజాల జగన్నాథం రాసిన 'మనసు మూల్గింది' కథలో అనారోగ్యానికి గురైనప్పుడు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో చెప్పడం జరుగుతుంది.

"డాక్టర్‌కు చూపించిన మా ఆవిడను, అన్ని పరీక్షలు చేసి మందులు రాసిండు. వాకింగ్, యోగా చేయమన్నాడు. ఆహార నియమాలు చెప్పిండు. అల్లనేరెడు పండ్లు, జామ, బొప్పాయి, పుచ్చపండు, నిమ్మ, బత్తాయి, ఉసిరి పండ్లను తినొచ్చన్నడు. పుల్కాలు రాత్రిపూట తినమన్నడు. ఆకుకూరలు ఎక్కువగా తీసుకోమన్నడు. సూచనలన్నీ శ్రద్ధగా విన్నది మా ఆవిడ." జగన్నాథం.పంజాల : 2013: పుట: 37). బి.పి, షుగర్ ఉన్న తన భార్యను డాక్టర్ దగ్గర చెకప్ కి తీసుకెల్లాక అన్ని పరీక్షలు చేసి ఆకుకూరలు, ఆయాకాలాల్లో వచ్చే పండ్లను తినడం, యోగ చేయడం లాంటివి చేయడం వలన ఆరోగ్యం కుదుటపడుతుందని డాక్టర్ చెప్పాడు.

**2.2.8.2. చదువు :**

'విద్యానామ నరస్య రూపమధికం....' అని భర్తృహరి చెప్పినట్లు విజ్ఞానాన్ని ఇచ్చి విలువను పెంచడమే విద్య ప్రత్యేకత. దీని వలన మన సంస్కృతిని తర్వాత తరాలకు అందించడం జరుగుతుంది.

చదవని వాడజ్ఞుండగు

చదివిన సదసద్వివేక చదురత కలుగున్

చదువగవలయును జనులకు

చదివించెద ర్యలొొద్ద చదువుము తండ్రి

అని భాగవతంలో చెప్పినట్లుగా చదువుకోని వాడు అజ్ఞానిగానే మిగిలిపోతాడు. చదువుకున్నవాడికి మంచి, చెడులను విశ్లేషించే శక్తి కలుగుతుంది. కనుక సమస్త జనులందరు చదువుకోవాలి అని పోతన తన భాగవతంలో హిరణ్యకశిపుని చేత పలికించిన మాటలు. మనిషికి వివేకాన్ని కలిగించేది ఒక్క చదువే అని నిక్కచ్చిగా చెప్పడం జరుగుతుంది. “విజ్ఞానాన్ని ఒక శాస్త్రీయ పద్ధతిలో (Scientific Method) నేర్పడానికి ఉపయోగపడే వ్యవస్థే పాఠశాల” (కృష్ణమూర్తి.వి : 2005:పుట: 1). ఒక మనిషిలోపల ఉన్న శక్తిని బయటకు తీసేది విద్య. అది శాస్త్రీయమైన పద్ధతిలో నేర్పించడానికి ఉపయోగపడేది పాఠశాల. గురువుల వలన ఒక శాస్త్రీయబద్ధమైన విద్యను నేర్చుకున్నప్పుడు విషయ విజ్ఞానం కలుగుతుందని పెద్దల నమ్మకం. ఈ చదువును వస్తువుగా స్వీకరించి ఈ జిల్లా కథకులైన బి.ఎస్.రాములు, కె.వి నరేందర్, కాలువ మల్లయ్య మొదలైన వారు కథలను రాయడం జరిగింది.

ప్రపంచీకరణలో భాగంగా ప్రభుత్వం సర్కారు బడులపై బాధ్యతలను మరచిపోయి ప్రైవేటీకరణకు ప్రాధాన్యతను ఇస్తూ పేదవారికి విద్యను దూరంచేస్తున్న ఇతివృత్తాన్ని తీసుకొని బి.ఎస్. రాములు ‘మార్పు’ కథను రాయడం జరిగింది. కాని ఈ కథలో రాజయ్య మాటలను చూస్తే ప్రభుత్వం మరిచినా కూడా మన చదువులు మనం చదివి ఐ.ఏ.ఎస్ అధికారులం కావచ్చుననే మాటలు నేటి విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తాయి. పీడిత కులాల్లో ఎదుగుతున్న వర్గాల గురించి

రచయితకు స్పష్టమైన పీడిత వర్గ దృక్పథం 'మార్పు' కథలో రాజయ్య పాత్రను అందుకు అనువైనదిగా ఎన్నుకున్నారు.

"గుడిసెలో గుడ్డి దీపం వెలుగులో చదువుకునే పేద విద్యార్థి ఎంసెట్ పరీక్షల్లో ముప్పయినల వేల రూపాయలు పెట్టి పట్టణాల్లో కోచింగ్ సెంటర్లలో చదువుకునే విద్యార్థులతో పోటీ పడుగలద ఇది అసలు పోటీయేనా?

ఎంసెట్కు కొడుకు ప్రిపేర్ కాలేదని కొడుకును కొట్టి, తండ్రి పడిన ఆవేదనను ' మార్పు కంటే సహజంగా కిటికీలోంచి ఆ ఇంటిని చూస్తున్నంత సహజంగా చిత్రీకరించారు.

"అప్పుడు ఇన్ని గడియారాలెక్కడివి? ఇంటి ముంగటున్న తుమ్మ చెట్టు నీడను మెంతయిందో తెలుసుకొని బడికి ఉరికెటోన్ని..... కొడుకును కొట్టాడన్న మాటేగాని కొడుకు క ఎక్కువ బాధ పడిపోతున్నాడు రాములు. గతమంతా గుర్తుకొచ్చి కన్నీళ్ళు పెట్టుకున్నాడు. ఆపుకోలే క వెక్కి వెక్కి ఏడుస్తున్నాడు.

నేనందుకున్న ఈ అభివృద్ధి నా కొడుక్కు అందకుండా రోడ్డున పడితే నాయీ అభివృద్ధి అడ్డం ఏమిటి... కష్టపడి జీవితంలో ఒక్కొక్క మెట్టూ ఎక్కుతూ వచ్చిన ఒక మధ్య తరగతి తండ్రి ఆవేద పాఠకుల్ని కదిలిస్తుంది. ఇది అశాస్త్రీయ విద్యావిధానం అనే వాళ్ళను అసలు నమ్మవద్దు, వాళ్ళు దొంగల వాళ్ళు బాగా చదువుకొని మిగతా వాళ్ళకు ఈ చదువు అక్కరలేదనిమెట్ట వేదాంతం చెప్తారు" అనే

రాములు వాదన,

కోచింగ్ సెంటర్లను పోషించే పోటీలు ధనవంతులకు ఉన్నత విద్యను అప్పగించే పోటీల

అనడంలో సందేహం లేదు. ఎంసెట్లో సీటు రాకపోయినా మునిగిపోయేది లేదు. డిగ్రీ చదువుకొని ఐ.ఏ.ఎస్. అధికారులు కావచ్చును" (రాములు, బి,ఎస్. ; 1998: 58, 64). అంటూ సాగిన కథలో చదువుకుంటే గొప్పవాడు కావచ్చనే రాజయ్య మాటలు తల్లిదండ్రులకు ఆదర్శం కావాలి.

స్వేచ్ఛాయుత సహజ విద్యా విధానం వలన ఉండే ఉపయోగాలను చాటి చెప్పిన కథ బి.ఎస్ రాములు రాసిన 'సదువు' కథ. చదువు వద్దని మొండికేసి తర్వాత కులవృత్తిని వదిలి స్వేచ్ఛగా జీవించాలని పరితపించిన పశువుల కాపరి అయిన బుడ్డగోచి గంగాధరి నుంచి అచల తత్వ గురువుగా ఎదిగిన వైనాన్ని చక్కగా చిత్రించాడు. "వర్షాకాలంలో బళ్లు తెరవడంతోనే లచ్చయ్యసారుకు ఆ స్కూలు నుండి మరో ఊరికి బదిలీ అయింది. లచ్చయ్య సారు వెళ్లిపోవడంతో గంగధరికి మళ్లీ స్కూలుకి కాలేదు. అది తెల్సిన లచ్చయ్యసారు గంగధరిని కొన్నాళ్లపాటు తన వెంట గాని, బుద్దును తీసుకెళ్లాడు. ఇంటికొచ్చాక తిరిగి మొండికేయడంతో కొన్నాళ్లు చూసి గంగధరిని వెంకట్రావు దొర వద్ద జీతానికి ఉంచాడు ఎల్లయ్య. కొన్ని గేదెలు, మేకలు కాయడం, ఇంటివద్ద చిన్న చిన్న పనులు చేయటం గంగధరి పని.......

"బ్రహ్మజ్ఞానం పొందినవారే బ్రాహ్మణులు అనే మాటేమిటి." ఎవరో శిష్యులు ప్రశ్నించారు.

అది తప్పు నాయనా! బ్రహ్మజ్ఞానం పొందినవాళ్లే శూద్రులు, చిల్లర జాతులు. ఈ ప్రకృతిలో లీనమయ్యే ఏ వృత్తి చేయని బ్రాహ్మణజాతికి బ్రహ్మజ్ఞానం, బ్రహ్మానందం లభించడం ఎలా సాధ్యం?

ఈ భేషజాలకు బ్రహ్మజ్ఞానం, బ్రహ్మానందం ఆమడదూరం ఉంటుంది. ఈ ఆధిక్యత, అహంకారం వదులుకున్న వారికే అది సాధ్యం. అదే బ్రహ్మజ్ఞానం. అదే ఈ మాయ నుండి విముక్తం కావటం. స్వార్థం, అసూయ, భవభావ బంధాలు, నేను గొప్ప, ఇది నాది, ఇది నాది కాదు అనే ఈ లోకంలో వీటన్నిటి మధ్య జీవిస్తూనే మానవులు ఈ మాయ నుండి బయటపడటమే అసలు నిర్వాణం. అదే అసలు సన్యాసం. అదే రాజయోగితత్వం. అదే బుద్ధుడు చెప్పిన జీవితం. ఏదీ నీది కానప్పుడు అన్నీ నీవే అవుతాయి అని చెప్పిన బుద్ధుని మాట గొప్పమాట. గంగధరి కోరుతున్నది విడిగా ఉండే ఆదర్శ ప్రపంచం. అది ఎప్పుడూ సాధ్యం కాదు. ఈ లోకంలో అన్నిటా ఉంటూనే లోక కళ్యాణం కోసం అన్ని పనులూ చేస్తూనే ఏదీ తనది కాదు అనే స్థితికి తన ఆత్మను, మనసును జయించడం గురించే మనం చెప్పవలసింది. ఈ భార్యాబిడ్డలు, ఈ ఆస్తిపాస్తులు, అధికారం, పేరు ప్రతిష్టలు, కులం, మతం ఈ దేహంతోపాటు నీ భావాలపై కూడా ఇది నాది అనే ఆస్తి హక్కులేని అభావ స్థితికి చేరుకోవడమే ఈ మాయ నుండి విముక్తి కావడం". ( రాములు. బి.ఎస్.: 2004; పుట: 63,70). అంటూ సాగిన ఈ కథ ప్రస్తుత విద్యా వ్యవస్థ గ్రామీణ ప్రజలకు అందుబాటులో సరిగ్గా లేకపోవడం వలన విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను తీసుకొని వాటితో ప్రారంభించి నక్సలైట్ సిద్ధాంతాలు, పోలీసుల అరాచకాలు గ్రామాలలో ఎదుర్కొనే ప్రతి అంశాన్ని తీసుకొని తాత్వికంగా చూపించడం జరిగింది. పశువులు కాసే గంగాధరి చివరకు అచలతత్వ గురువుగా మారి మరణించిన తీరును కళ్లకు కట్టినట్లుగా చిత్రికరించాడు.

కాలువ మల్లయ్య రాసిన 'మమతలు మరుగై' కథలో  పెద్ద పెద్ద చదువులు చదవడం వలన మమతలు కరువైపోతున్నాయని నేటి విద్యావ్యవస్థలో తమ మూలాలను మరచిపోయేలా చేస్తున్న

అంశాలు ఏమున్నాయి వాటిని తొలగించడం ఎలా ? విదేశి పరాయికరణలో పడి సంబంధాలను పట్టించుకోవడంలేదనే విషయాన్ని చర్చించిన కథ. "“డాక్టర్ కోర్సులో సీటు కోసం చదివిస్తున్నాను. ఇప్పుడు నెల్లూరులో ఉన్నాడు నీ మనవడు..

వీరయ్య ముఖం వివర్ణమైంది. మిన్ను విరిగి మీద పడ్డట్టు, జరుగకూడదనిదేదో జరుగుతున్నట్టు

ఎందుకు పంపిచావక్కడికి. ఆ చదువులేకుంటే బతుకరా...?" సూటిగా చూస్తూ అడిగాడు. వీరయ్య.

తండ్రి మాటలు వింతగా తోచాయి కిష్టయ్యకు. మనువడు పెద్ద చదువులు చదువుతానంటే సంతోషించాల్సిందిపోయి ఇలా ఎందుకంటున్నాడో కిష్టయ్యకర్థం కాలేదు. అట్లని వీరయ్య కొడుకు కుటుంబం అభివృద్ధిని కోరని వాడేంకాదు. తండ్రికేం సమాధానమివ్వాలో అతని అంతరంగమేమిటో......

ఎందుకు సంతోషం కాదు? కాని. కాని నాకు పట్టిన గతే నీకు పట్టకూడదని నా ఏడుపు. వ్యవసాయదారుడి కడుపులో పుట్టిన నీవు చదువుకొని, ఉద్యోగస్తుడవై మాకు దూరమయ్యావు. ఉద్యోగస్తుడివైన నీ కొడుకు మరింత బాగా చదివి నీకంటె పెద్దవాడై నీకు దూరమవుతాడేమోనని భయం."(మల్లయ్య, కాలువ : 1999 : పుట : 39). వీరయ్య పడిన బాధను తన కొడుకుకు చెప్పిన తీరును చాలా చక్కగా వర్ణించాడు. చదువుకొని ఉద్యోగం సంపాదించిన తర్వాత తల్లిదండ్రులను మరిపోతున్న వైనాన్ని చక్కగా వర్ణించాడు.

### 2.2.8.3. ప్రకృతి :

మనిషి మనుగడ, సంస్కృతి సాంప్రదాయాలన్ని ప్రకృతితో ముడిపడి ఉంటాయి. పండగలు, పేరంటాలు ఏ అవసరానికైనా మనం ప్రకృతి పైననే ఆధారపడి ఉంటాము. గిరిజన తెగలు అన్ని దాదాపుగా ఈ ప్రకృతిని నమ్ముకొనే తమ జీవనాన్ని సాగిస్తారు. ప్రజలకు సహాయకారిగా ఉండే ప్రకృతికి మానవుడు కృతజ్ఞత పూర్వకంగా ఉండక మారుతున్న అవసరాలకనుకూలంగా పర్యావరణాన్ని నాశనం చేస్తున్నాడు. ప్రకృతిలో ఉండే కొండలు, కోనలు, జంతువులు, నదులు మొదలైన వాటినన్నింటిని మానవుడు ఏదో రకంగా కలుషితం చేసి ప్రకృతి ప్రకోపానికి గురౌతున్నాడు. ప్రకృతిలో అందము ఉంటుంది, అపాయము ఉంటుంది, మనిషి జీవితం కూడా ప్రకితిలాగే ఉంటుందని చెప్పవచ్చు. ప్రకృతిలో ప్రతిదీ అందంగానే కనిపిస్తుంది. అందంగా ఉన్నదని స్వీకరిస్తే ఆనందన్నిస్తుంది. అదే అపాయం చేయాలని చూస్తే దాని ప్రకోపానికి తట్టుకోలేరు.

ప్రకృతిలో జరిగే మార్పుల వల్లనో, మానవ తప్పిదాల వల్లలో ప్రకృతి ప్రకోపిస్తుంది దానినే విపత్తులుగా పరిగనిస్తాము. వీటివల్ల ఆస్తినష్టం, ప్రాణ నష్టం ఎక్కువగా కలుగుతుంది. గ్లోబల్ వార్మింగ్ కూడా ప్రకృతి ప్రకోపానికి కారణంగా చెప్పవచ్చు. ఇది మానవాలికి ఏవిధమైన అపాయం కలుగుతుందో రేపటి రోజున కథలో ఎనుగంటి వేణుగోపాల్ చక్కగా వివరించారు. “ బీ రెడీ టు ఫేస్ ‘గ్లోబల్ వార్మింగ్...’ యజ్వ ఆ వాక్యాన్నింకా పూర్తి చేయనేలేదు.. గుండెలోకి ఏకంగా తోకచుక్కే రాలిపడ్డట్టు స్టన్నయ్యారంతా ! ఆ అందరికి  అభిముఖంగా ఆసీనుడైన యజ్ఞ లేచి నిలబడ్డాడు. నెమ్మదిగా కదిలి సైంటిస్టులకు ఎదురుగా వుంచబడిన ‘సోలార్ రోలింగ్ స్క్రీన్’ని టచ్ చేసాడు.... (తెరపై అక్షరాలిలా స్లోగా రోలింగ్ అవసాగాయి.) ‘కాంతి రూపంలో భూమిని తాకిన

సౌరశక్తి ఉష్ణశక్తి (వేడి) గా మారి తిరిగి పరావర్తనం చెందుతుంది. గాలిపొరల్లోని గ్రీన్ హౌస్ వాయువులు ఆ వేడి గ్రహించి... బంధిస్తాయి. దాంతో ఎర్త్ టెంపరేచర్ పెరుగుతుంది" (వేణుగోపాల్, ఎనుగంటి :2015; పుట: 16). మానవుడు చేసే తప్పిదాలకు ప్రకృతి భూకంపం, సునామీ, అగ్నిపర్వత విస్ఫోటనం, భూతాపం, ఆనకట్టలు తెగిపోవడం, గనుల్లో అగ్ని ప్రమాదాలు సంభవించడం మొదలైన వాటి రూపంలో తన ప్రతీకారాన్ని తీర్చుకుంటున్నట్టుగ తెలుస్తుంది. కరువు ఏర్పడటం అనేది సహజం అయినప్పటికీ అధిక జనాభా, పశువులను అధికంగా మేపడం, అడవుల నరికివేత, మృత్తికాక్షయం, భూగర్భ జలాలను అధికంగా వినియోగించడం, జీవ వైవిధ్యం కోల్పోవడంవల్ల కరువు సంభవిస్తుంది. ఇలా మనం ప్రకృతిని నాశనం చేస్తుంటే రేపటి రోజున మనం మన భావి తరాలకు ఏమి ఇవ్వలేని దయానీయ స్థితిలో ఉంటాము. ప్రకృతికి మానవునికి మధ్య అవినాభావ సంబంధాన్ని తెలుసుకొని జీవించినప్పుడే పుడమి పూసిన వెన్నెలలా జీవితం కూడా అందంగా ఉంటుంది.

జీవి మనుగడకు ఎంతో ముఖ్యమైన అడవులను మానవుడు తన స్వార్థం కోసం నాశనం చేస్తున్నాడు. 1970 సంవత్సరంలో భారతదేశమంతటా ప్రజలు చెట్లను నరకడాన్ని నిరశించారు. ఈ ఉద్యమాన్నే చిప్కో ఉద్యమం అని అన్నారు.

ఈ ఉద్యమంలో భాగంగా గ్రామీణ ప్రాంత ప్రజలు, చెట్లను కౌగలించుకొని వాటిని నరికి వేయకుండా కాపాడారు. ఇలాంటి సన్నివేశాన్నే సరిగ్గా కాలువ మల్లయ్య తన 'సృష్టికర్త ఆవేదన' కథలో చక్కగా చూపించారు. నేటి సమాజంలోని కొందరు తన స్వార్థపూరితమైన అవసరాల కోసం నిత్యం చెట్లను కొట్టడంలో నేర్పరులుగా కనిపిస్తారు. చెట్లను కొట్టి సమాజానికి చేటు చేయడమే

కనిపిస్తుంది. చింత చెట్టును పెట్టి నీళ్ళు పోసి పెద్ద చేసిన ముసలాయన బతికుండగానే నక్సలైట్ ఉద్యమం ఇచ్చిన స్ఫూర్తితో దొరతో ఆ చింత చెట్టులో వాటా కావాలని అతని మనవలు దొరతో చిన్న గొడవపడి మరీ ఆ చింత చెట్టును కొట్టెయ్యాలనే నిర్ణయానికొస్తారు. కాని ఆ ముసలాయన చెట్టును కొట్టెయ్యద్దని వేడుకున్న వైనంలో సుందరలాల్ బహుగుణ చేపట్టిన చిప్కో ఉద్యమం కనిపిస్తుంది. "మాకు దక్కని చెట్టు ఉండెందుకు? నరికెయ్యండ్రి. అన్నారు రాజూ, సురేష్? ముసలయ్య చేతులు పైకెత్తాడు. దొరలార – దాతలార – పెద్దలోకులార ఎవ్వల పట్టుమీదాళ్ళుండి చెట్టును నరుకుతానుడు మంచిగలేదు. నీడనెచ్చే చెట్టును, కాయనిచ్చే చెట్టును నరుక్కునెటోల్లు మనుషులేనా? ఈ చెట్టును నరకద్దు బాంచెను. అసలు నరకనియ్య. చెట్టును నరికింద్రంటె తల్లిన్నరికినట్టె.. దీన్ని నరుకద్దు. అరే రాజూ! సురేషా! నా మాటినుండ్రి బిడ్డ. ఆ చింతకాయ మనకు రాకున్న మంచిదే. చెట్టునుండయ్యండ్రి. పట్టువట్టకుర్రి. అంటూ రెండు దిక్కుల వాళ్ళనూ ప్రార్థిస్తున్నాడు ముసలయ్య చెట్టు దగ్గరకెళ్ళి దాన్ని పట్టుకొని కూర్చున్నాడు". (మల్లయ్య, కాలువ : 2010: పుట: 64).

పరిశుద్ధమైన గాలిని, నీడను, వర్షాన్ని మరియు అనేక వనరులను ఇచ్చేవి చెట్లే కనుక చెట్లను నరకవద్దు అనే నినాదంతో చిప్కో ఉద్యమం ప్రారంభం అయింది. ఆ ఉద్యమాన్ని ఆధారం చేసుకొని ఆ ముసలాయన చేసిన పోరాటం వృధా అయిపోయింది. ఆ చెట్టుతో ఆ ముసలయ్యకు ఉన్న బంధం విడదీయలేనిది. తన పదేళ్ళ వయసులో పెట్టిన ఆ చెట్టుకు ఎనిమిది దశాబ్దాల చరిత్ర ఉందని ఎంత చెప్పినా కూడ వినకుండా అతని మనమలు ఆ చెట్టును నరికేయడంతో ఆ ముసలాయన ఏడ్చి ఏడ్చి

స్పృహ తప్పిపడిపోతాడు. 90 ఏళ్ళ వయస్సులో కూడా ఆ ముసలాయన ప్రకృతి గురించి ఆలోచించడం గర్వించాల్సిన విషయం.

మరో కథ ప్రకృతితో ముడిపడి ఉన్న వర్షం వస్తే ఎన్ని వృత్తులు లాభపడతాయో వివరించిన కథ 'వాన రావాలె'. ఈ కథలో వృత్తులతో ప్రకృతి ముడిపడిన సంబంధాన్ని ఉటంకిస్తూ చెరగని ముద్రవేశాడు కాలువ మల్లయ్య. వర్షం రావడం వలన "చెరువు నిండితే బెస్తోల్లు చేపలు పట్టుకుంటారు. చెరువు కట్టకు ఈత చెట్లుంటే ఈత కల్లు. ఈత పండ్లమ్ముకొని కొందరు బతుకుతరు. చెరువు నీళ్లతో పంటలు పండుతయి. ఎంతోమందికి కూల్లు దొరకుతాయి" (మల్లయ్య, కాలువ. 2010 : 268). ఈ విధంగా ప్రకృతిలో భాగమైన ఉన్న వర్షం ప్రాధాన్యతను, ప్రకృతికి వృత్తులకు మధ్య అవినాభావ సంబంధాన్ని కళ్లకు కట్టినట్లుగా చక్కగా వివరించాడు.

### 2.2.8.4. బాల్యం మరియు బాల కార్మికులు :

'నేటి బాలలే రేపటి పౌరులు' అనే సామెత నానాటికి అంతరించిపోయేలా కనిపిస్తున్నమాట. మన దేశాన్ని ఒక వంతుగా పట్టి పీడిస్తున్న వ్యవస్థ బాల కార్మిక వ్యవస్థ. భారత రాజ్యాంగంలోని 24, 39 – ఇ, 39 – ఎఫ్, 45వ అధికరణలు. పదిహేను సంవత్సరాల లోపు పిల్లలు శ్రమ దోపిడీ నుంచి, ఆర్థిక పరమైన కార్యకలాపాలు, వివిధ వృత్తుల్లో పని చేయకుండా భారత రాజ్యాంగం పిల్లలకు రక్షణ కల్పిస్తోంది.

మన రాజ్యాంగంలోని చట్టం ప్రకారం ప్రభుత్వం కర్మాగారాలలో, తివాచీల తయారీ, భవన నిర్మాణం, ఇటుక బట్టీలు, పలకల తయారీ, క్వారీ గనులలో, సర్కస్‌లలో, హోటళ్ళలో మొదలైన పనులల్లో బాలకార్మిక వ్యవస్థను నిషేధించారు.

బాలలు వారి వయస్సుకు సంబంధం లేని పనులు చేయుటకు సాధారణంగా మొట్టమొదటి కారణం పేదరికం, జనాభా పెరుగుదల, నిత్యవసర సరుకుల ధరల పెంపు, తక్కువ జీతంతో పనిచేసేవారు, చట్టాలను అమలుపరచనందు వల్ల, తల్లితండ్రులు తమ పిల్లలను బడికి పంపుటకు ఇష్టపడకపోవడము, గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలు అతిపేదరికం వలన పిల్లలను పనికి పంపితే తమ ఆర్థికపరిస్థితి మెరుగవుతుందనే ఉద్దేశంతో పిల్లలను బాలకార్మికులుగా మారెందుకు కారణాలు. పిల్లలు పనికి వెళ్తేనే ఆ కుటుంబానికి జీవనాధారం ఏర్పడుతున్న సమాజంలో వారి పూట గడవడం కోసం పిల్లలు కార్మికుల్లాగా మారుతున్న వైనాన్ని ఈ జిల్లా కథకులు వర్ణించడం జరిగింది. బి.వి.ఎన్.స్వామి 'పరిగడుపు' పిల్లలు కార్మికులుగా దేని వల్ల ఎవరికోసం మారుతున్నారనే విషయాన్ని చర్చించారు. "లోకం తెలియకముందు తల్లి, తెలిసాక తండ్రి మరణాల వల్ల ఒంటరివాణ్ణయ్యాను. చేరదీసి తన కుచ్చిళ్ళలో దాచుకొని అవ్వే పెంచింది. అందుకోసం పాచిపని, మట్టిపని, రేగుపండ్ల అమ్మకం, ఒకటేమిటి అనేక పనులు చేసి నన్ను చదివించింది. పెద్ద చేసింది. కాని వృద్ధాప్యం అనతి కాలంలోనే అవ్వను దెబ్బ తీసింది. ఆ దెబ్బ ప్రభావం నా చదువు మీద పడింది. అయినా పని చేయడానికి అలవాటు పడ్డ శరీరం, పని చేయక తప్పని పరిస్థితులు అవ్వను పెరుగు అమ్మకానికి పురికొల్పాయి.... కొన్నాళ్ళకు అవ్వ వ్యాపారం దెబ్బ తిన్నది. ఆ ప్రభావం పనిలోకి నెట్టింది. ఫలితంగా హోటల్ లో వచ్చి చేరడం ఆ విధంగా పట్టుబడడం జరిగింది" (స్వామి, బి.వి.ఎన్ : 2004 : పుట: 25). ఆ పిల్లాడు తను బాల కార్మికుడిగా మారడానికి గల కారణాన్ని చెప్తూ తల్లిదండ్రులు మరణించడంతో అతని నాన్నమ్మ పెంచడం, ఆమెకు వయస్సు మీద పడటంతో పెరుగు వ్యాపారం దెబ్బతినడంతో చివరికి పూట గడవని

స్థితిలోకి రావడంతో ఆ పిల్లాడు హోటల్లో పని కుదరడం జరిగిందని చెప్పడం తెలపాడు. అంటే ఆ పిల్లాడిని బాలకార్మికుడిగా మార్చింది తన పేదరికమే.

తన తల్లిదండ్రులు చనిపోయాక తాతయ్య నడిపే టీ హోటల్లో పనిచేస్తాడు. లాఠీ దెబ్బలకు ఆత్మీయులు దూరమవడంతో ఆ పిల్లాడిలో కసి పెరిగి చివరకు దాదాపు 20 లక్షల విలువ చేసే డంపర్‌ను కాలబెట్టిన వైనాన్ని పి. చంద్ 'భూనిర్వాసితులు' కథలో చక్కగా చూపించాడు. రాజు తండ్రి రాజేశం గోదావరిఖని ఓపెన్ కాస్టు బొగ్గుగని ప్రాంతంలో వాళ్ళ భూములు పోతున్నాయని పోరాటం చేస్తే పోలీసుల లాఠిదెబ్బలకు చనిపోయాడు. మళ్ళీ కొన్నాళ్ళకు వాళ్ళ తాత మల్లయ్య కూడ అదే భూమి గురించి దొరను అడుగుతుంటే పోలీసులతో కొట్టించడం జరుగుతుంది. అది చూసిన రాజు కసితో బొగ్గుగని ప్రాంతంలో ఉన్న ట్రక్కును డిజిల్ పోసి తగలబెడతాడు. "మల్లయ్య ఈసారి మనవనికేసి దృష్టి సారించిండు. వాణ్ణి చూస్తుంటే మల్లయ్యకు మరోసారి గుండే తరుక్కుపోయింది. వానితోటి పిల్లలు రంగు రంగుల బట్టలు వేసుకొని బళ్ళల్లకు పోతుంటే వేడేమో పొద్దుమాపు చాకిరి చేసుకుంటు తన పొట్ట నింపేందుకు తాపత్రయపడుతున్నాడు...... తుపాకి మడమ ఏడుస్తూ అరుస్తున్న మల్లయ్య మూతిని తాకింది. ఒక్కసారిగా కుప్పకూలి పోయిండు. బుక్క నిండా ఎర్రటి నెత్తురు నేల తల్లి ఒడిని తాకింది. పోలిసు లాఠీలకు తాళలేక జనం తలోదిక్కు పరుగు పెట్టిండ్లు... డిజిల్ క్యాన్ అందుకొని ముందుకు కదిలిండు రాజు.."(చంద్.పి. 2000: పుట : 29) పేదరికంతో కుటుంబం అనేక సమస్యల్లో ఇరుక్కుంది. అదే సమయంలో ఆత్మీయులు దూరమవడంతో రాజు కార్మికునిగా మారి సమాజం మీద కసి పెరిగి దుష్ప్రవర్తనతో పెరిగాడు.

కే.వి. నరెందర్ రాసిన 'బురదలో జాబిల్లి' కథలో మైసిగాడు అన్నలకు (మావోయిస్టులకు) అన్నం ఇవ్వడానికి వెళ్ళి పోలీసుల చేతిలో మరణిస్తాడు. దళం మాత్రం అక్కడి నుండి తప్పించుకుంటుంది. కాని అన్యాయంగా పసిప్రాణం పోయిందని తెలిసి బాధ పడటం జరుగుతుంది. ఇక్కడ ఆ బాలుడు అలా మారడానికి గల కారణాలను వివరించిన కథ.

కాలువ మల్లయ్య రాసిన హింస రచన కథ జీవహింస చేయకూడదనే సందేశాన్నిచ్చే కథ. పెంపుడు జంతువైన కుందేలుపై గౌతంకు వల్లమాలిన ప్రేమ ఉంటుంది. ఓ రోజు ఊరి నుండి మామాయ్య వస్తే ఆ కుందేలుతో కూర చేస్తాననడంతో గౌతం మనస్సు చాలా బధ పడతాడు. "తనకు కుందేలంటే ప్రాణం... ప్రాణం కంటే ఎక్కువ కూడా... తన చెల్లెల్ని కూడా ఎక్కువసేపు ముట్టనివ్వడు..

మామయ్యొస్తే తన కుందేలును కోసి వండుతానంది అమ్మ... నాన్న సరేనన్నాడు. మామయ్యొస్తే తన కుందేలునే ఎందుక్కొయ్యాలి...? కోళ్ళు కోసుకొనీ, గొర్రెల్ని కోసుకోని... కానీ ఓ ప్రాణినే చంపి తినకపోతేనేం. కూరగాయలు, పప్పులు వండితే సరిపోదా...? అమ్మకు బుద్ధిలేదు. తనెంత మొత్తుకున్నా వినదు... మామయ్యొస్తే తన చెవుల పిల్లిని కోయించి వండుతుంది... అది తాను చూడగలడా..... చూసి భరించగలడా...? తన కుందేలు లేకుండా తాను బతుకగలడా...? అసలు మామయ్యే రాకుంటే తన కుందేలు బతికే వుంటుంది కదా...".( మల్లయ్య, కాలువ ; కాలువ మల్లయ్య కథలు; 1999 ; పుట: 25). తనకిష్టమైన తన కుందేలును ఎలాగైనా రక్షించుకోవాలని ఊరి చివర వదిలేస్తాడు. ఇంతలోనే ఓ కుక్క వచ్చి దాన్ని ఎత్తుకుపోవడంతో గౌతంకు లోకమంతా హింసగానే కనిపిస్తుంది. జీవహింస చేయకుండా కూరగాయలను

వండుకుతింటే జీవరాశులు సంతోషంగా ఉంటాయి కదా అనే సందేశాన్ని ఆ చిన్ని మనసుతో చెప్పించడం జరిగింది.

పెద్దింటి అశోక్ కుమార్ రాసిన 'ఆటకొాయిలి పోరడు' కథలో పన్నెండు సంవత్సరాల చంద్రం తండ్రి చనిపోయిన తరవాత కుటుంబ బారాన్ని తన భుజాలపైన వేసుకొని తల్లి, చెల్లెను పోశించడానికి సైకిల్‌పన డబుల్ రొట్టె అమ్ముతుంటాడు. వాడికి పోటీగా వచ్చే సలీంను అధిగమించడానికి తల్లిని ఒప్పించి కటిక చలిలో కూడా పొద్దున్నే లేచి ఎంతో కష్టపడతాడు.. కానీ ఊళ్ళోకి లూనాలు వచ్చి వాడి వ్యాపారాన్ని దెబ్బతీయడం కనిపిస్తుంది.

### 2.2.8.5. కార్మికులు :

గ్రామాల్లో భూస్వాముల దోపిడిని తట్టుకోలేక ఉన్న భూమిని వదులుకొని పొట్టచేతపట్టుకొని రైతులు, రైతు కూలీలు తమ బతుకుదెరువుకోసం ప్రత్యామ్నాయ వృత్తి చేద్దామని వలసగా వెళ్ళి బొగ్గుగనుల్లో, వివిధ పరిశ్రమల్లో కార్మికులుగా చేరడం జరుగుతుంది. ఈ ప్రత్యామ్నాయ వృత్తిలో యజమాని, కార్మికుడు ఇద్దరుంటారు. సాధారణంగా యజమాని లాభాపేక్షను ఆశిస్తాడు. దాని ద్వారా కార్మికుడు ఎంతో కొంత తను చేసేదానికంటే ఎక్కువ శ్రమపడాల్సి వస్తుంది. తన శక్తి అంతా ధారపోయాల్సి వస్తుంది. అలా పట్టణాలకు, విదేశాలకు వలస వెళ్ళిన కార్మికులు ప్రమాదపుటంచున పనిచేస్తూ సమస్యలను కొనితెచ్చుకుంటున్న తీరును ఈ జిల్లా కథకులు చాలా చక్కగా చిత్రించారు. ఈ జిల్లాలో ముఖ్యంగా మనకు కనిపించేవారు. గ్రామాల్లో తమ శ్రమదోపిడికి కారణమైన దొరలు ప్రత్యక్షంగా కనిపించేవారు, కానీ కార్మికులుగా మారిన తర్వాత వారి శ్రమదోపిడిని, తమ రక్తాన్ని, ఎముకల్ని పీల్చే శత్రువెవరో మాత్రం గుర్తించలేని పరిస్థితిని

ఎదుర్కోవడం కార్మికుల్లో కనిపిస్తుంది. సింగరేణి బొగ్గు కార్మికులు, కూలి కోసం విదేశాలకు వలస వెళ్ళిన కార్మికులు. వీరిని గురించి ప్రత్యేక కథ సంకలనాలు, సంపుటాలు వచ్చాయి. సింగరేణి బొగ్గు కార్మికుల గురించి రెండు కథా సంకలనాలు వచ్చాయి. 1. బొగ్గుపొరల్లో 2.కోల్ బెల్ట్ కథలు. ఈ కార్మికుల గురించి రాసి ఈ సంకలనాల్లో ముద్రితం కాని కథలు ఇంకా చాలానే ఉన్నాయి.

కాలువ మల్లయ్య రాసిన ప్రస్థానం, మళ్ళీ తల్లి ఒడిలోకి, అన్న కథలు కార్మికుల వెతలను చిత్రీకరించిన కథలు. పల్లెల్లో నుండి అనేక మంది కార్మికులుగా మారి కాలరీ వైపు రావడం, కాలరీలో ఏ సౌకర్యాలు. లేక నలిగిపోతున్న వైనాన్ని చిత్రిస్తూ రాసిన కథ "ప్రస్థానం". కాలువ మల్లయ్య రాసిన ఈ కథ సంభాషణల రూపంలో సాగింది. అనేక మంది ఇబ్బందుల్ని గమనించిన కిష్టయ్య అంతరంగ మధనం ఈ విధంగా సాగుతుంది.

“కిష్టయ్య మనసంతా కోళ్ళు దువ్విన పెంటలా ఉంది. ఏం ప్రయోజనమాసించి వేలాది పల్లెజనాలు గ్రామాలు వదిలి ఇలా వలస పోతున్నారు? పోనీ వాళ్ళక్కడైనా సుఖ పడుతున్నారా! పల్లెల్లో దుర్భర జీవితాలననుభవించిన వీళ్ళు, ఇలాంటి చోట్ల అంతకంటే దుర్భర జీవితాలనే గడుపుతున్నారు. అయినా ఊళ్ళకూళ్ళు ఖాళీ చేసి కాలనీల కెగబడుతునే ఉన్నారు అని అనుకున్నాడు.

వివిధ రకాలైన గజిబిజి ఆలోచనలతో కిష్టయ్య హృదయమంతా కళఫెళ కాగుతుంది. ప్రొద్దున్నే లేచి వదిన, అన్నా మందలించినా మాట్లాడకుండా ఛా గూడా తాగకుండా బయటకెళ్ళాడు. గోదావరిఖని పట్టణమంతా దుమ్ము తన్నుకుంటూ బొగ్గుల్లాగా కమిలిపోయిన ముఖాలను, బొక్క టోపీలు ధరించి మృత్యుకూపాల్లోకి పోతున్న కార్మికులను చూస్తూ తిరిగాడు.” (మల్లయ్య, కాలువ:

1999 : పుట: 96,97). ఈ విధంగా సాగిన ఈ కథలో గోదావరిఖని లాంటి చోట్లా కార్మికుల జీవితాలు ఏ విధంగా ఉన్నాయో చక్కగా వాస్తవికరిచాడు. పల్లెల్లో వ్యవసాయం చేయలేక కాలరీలకు మంచి జీవితం కోసం వస్తే ఉన్న ఆరోగ్యం పాడవడం వల్ల మనుషులు ఇబ్బందుల్లో పడుతరు. ఎంత చేసిన ఏమి మిగులుతలేదనే రంది ప్రతి ఒక్కరిలో కనబడుతుంది. ఈ విధంగా కాలరీ జీవితాన్ని, వాళ్ళ బ్రతుకులను, సంసారాల్ని చిత్రించిన కథ ప్రస్థానం.

నిత్యం కాలరీల్లో జరుగుతున్న ప్రమాదాల్లో చనిపోతున్న, చనిపోయిన వందలాది కుటుంబాల కన్నీటి కథలు అనేకం. బాయి పనిలో చనిపోయిన కార్మికుని ఇతివృత్తంగా చేసుకొని పి. చంద్ రాసిన కథ 'ప్రమాదం'. ఈ కథలో సింగరేణిలోని బాయిల వద్ద పని పరిస్థితుల గురించి బొగ్గు ఉత్పత్తుల గురించి, యాజమాన్యాల విధానాల గురించి స్పష్టంగా రచయిత చర్చించారు. కథ ప్రారంభంలోనే ప్రమాదం జరుగుతుంది. కథ ఎత్తుగడ రీత్యా, శిల్పరీత్యా ఈ విధానం బాగుంది.

"అయిదవ ఇంక్లయిన్లో పని చేస్తున్న మొదటి షిప్టు కార్మికులు మరో గంటలో పైకి ఎక్కుతారనగా నార్త్ గులాయిలో పదునాల్గవ డిప్ పద్దెనిమిదవ లెవల్ రైడ్ల రూఫ్ కూలిపోయి, ఆ స్థలంలో పనిచేస్తున్న కార్మికుల్లో ఇద్దరు పిల్లర్స్ అక్కడికక్కడే చనిపోగా, మరొకతను తీవ్రంగా గాయాలై హాస్పిటల్ పాలైనారు.." (చంద్,పి; 2004 ; పుట: 11).

ఈ విధంగా మొదలైన కథ, అంబులెన్స్, ఫస్టెయిడ్, మేనేజర్, యాజమాన్య స్పందనలను, కార్మికుల స్పందనలను, ఉత్పత్తికి సంబంధించిన విషయాలను అన్నింటిని చర్చిస్తూ సాగుతుంది. కథ కార్మికుని ప్రమాదం కనుక, ఎక్కువగా కార్మిక స్పందనల్ని, తోటి వారిపట్ల వారి నిబద్ధతను రచయిత చిత్రించారు. మేనేజిమెంటుకు ఉత్పత్తిమీద ఉన్న శ్రద్ధ కార్మికుల ప్రాణాలమీద

లేకపోవడం, దాని వల్ల కార్మికులు యాజమాన్యం విధానాలపై ఆందోళన చెందడం కథలో కనబడుతుంది. పై విషయాల పట్ల ఆయా వర్గాలు ఏ దృక్పథాన్ని కలిగి ఉన్నాయో రచయిత నిరూపించారు. చనిపోయిన కార్మికుని బంధువుల రోదన ముగింపులో చెప్పారు. ముగింపులోని ప్రశ్నలు పాఠకులను ఆలోచింపచేస్తాయి. వ్యవస్థను ప్రశ్నిస్తాయి.

పి.చంద్ రాసిన జడ్జి కథలో తమ భూమిలోని సంపద వల్ల రైతులు, కార్మికులు భూనిర్వాసితులవుతే, అరబ్బులు కోటీశ్వరులవుతున్నారు. బొగ్గుకోసం బ్లాస్ట్ చేయబడే కృత్రిమ భూకంపాల మధ్య ఎందరో అనారోగ్యం పాలవడమే గాక వారికి కరెంట్, నీరు, కూడు, గూడు కూడా కరువై ఈ నేపథ్యంలో ఒక ఊరంతా బలిచ్చే మేకలా 'జడ్జి' కి గురికావడం ఈ కథాంశం. ఓపెన్ కాస్ట్ బొగ్గుగని ప్రాంతపు పదేళ్ళ జీవిత చిత్రణను ఒక ఉపాధ్యాయుని అనుభవాల రూపంలో వివరించిన కథ.

ఈ జిల్లాలో బొగ్గు పరిశ్రమ కంటే బీడి పరిశ్రమ పెద్దదిగా కనిపిస్తుంది. ఈ బీడి పరిశ్రమ ప్రతిగ్రామంలో దాదాపుగా నడవడం కనిపిస్తుంది. బీడి పరిశ్రమలో స్త్రీ కార్మికులు కనీస జీతం, బోనసు, సెలవు లాంటి హక్కుల కోసమే గాక లైంగిక దోపిడికి వ్యతిరేకంగా కూడా పోరాటం చేయక తప్పని పరిస్థితుల్లో సంఘటిత శక్తిగా రూపొందిన క్రమాన్ని చిత్రిస్తూ కొన్ని కథలొచ్చాయి. బీడి కార్మికుల పోరాటంలోనే స్త్రీ విముక్తి ఉంటుందని ఈ కథలు ప్రత్యక్షంగా తెలియచేసాయి. బి.ఎస్. రాములు రాసిన 'పోరు కథలో ఇదే ఇతివృత్తాన్ని ప్రవేశపెట్టడం కనిపిస్తుంది.

పెద్దింటి అశోక్ కుమార్ రాసిన 'వలస బతుకులు' అనే కథా సంపుటంలో "బిడ్డా.... ముత్తెమూ.... నా ముత్తెమసుంటి కొడుకు నువ్వు. వత్తన్న వత్తన్న బిడ్డ లగ్గం పెట్టుకోండ్రి అంటివి

బిడ్డ లగ్గం పెట్టుకున్నంక పత్రిక పంపుద్రి అత్తనంటివి. పుస్తెగట్టె యాల్లదాక ఎదురుచూస్తిమి. నువ్వు రాలేదని అందరి గుండెలు చెరువులయ్యె. నీ బిడ్డయితే ఏడుసుకుంట కూసుండె. ఇంటి ముంగట పుట్టెడుమంది ఉంటె నువ్వొక్కనివి కానరాని దేశంల ఉంటివి. ఎందుకురాలేదో అని మేమంత బాధపడవడిమి" (అశోక్ కుమార్, పెద్దింటి. 2004: 26), "ఎడారి మంటలు' అనే కథలో కూలి కోసం విదేశాలకు వెళ్ళి అక్కడ వారు అనుభవిస్తున్న బాధలను, సమస్యలను గురించి వీటిలో రాయడం జరిగింది.నేరెళ్ల శ్రీనివాస్ గౌడ్ రాసిన 'పెద్దక్క' కథ, కటుకోజ్వల మనోహరాచారి 'కన్నీటి కార్ఖానా' కథలు వలస బతుకుల జీవితం గురించి రాయడం జరిగింది. కె.వి నరేందర్, ఎనుగంటి వేణుగోపాల్, బెజ్జారపు వినోద్ కుమార్ లాంటి కథకులు గల్ఫ్ కార్మికుల గురించి కథలు రాయడం జరిగింది.

### 2.2.8.6. గిరిజనులు :

భారతదేశంలో ఎన్నో రకాల మతాలు, కులాలు, జాతుల వారు నివసిస్తున్నారు. వారిలో గిరిజన జాతి కూడా ఒకటి. వీరు ఈ దేశ మొదటి ఆదివాసీలుగా కనిపిస్తున్నారు. కొండ ప్రాంతాల్లో, అడవి ప్రాంతాల్లో గడుపుతూ  ఎలాంటి కల్మషం లేని మనుషులుగా, నిర్మలమైన మనస్సు కలిగిన వారిగా వీరి  జీవనాన్ని  కొనసాగిస్తున్నారు.  ఆధునిక నాగరికతకు దూరంగా ఉంటూ వారి ఆచార వ్యవహారాలకు, సంప్రదాయాలకు సంబంధించిన అంశాలకు ఎంతో విలువను ఇస్తారు. కానీ బ్రిటీష్ వారు 1920 సంవత్సరంలో తీసుకొచ్చిన అడవి చట్టాల వలన ఈ గిరిజనులు దోపిడికి గురయ్యారు.

"బతుకుతెరువుకై మైదాన ప్రాంతాల నుండి వచ్చిన షావుకార్లు గిరిజనుల అమాయకత్వం, ఆ విద్యలను ఆసరా చేసుకుని నిరాఘాటంగా దోపిడీ కొనసాగించారు. షావుకార్లకు తోడు ఫారెస్టు అధికారుల్లో గిరిజన కోఆపరేటివ్ కార్పొరేషన్, రాష్ట్ర ఫారెస్టు డెవలప్మెంట్ కార్పోరేషన్, రాష్ట్ర ప్రభుత్వ అటవీశాఖ గిరిజనుల్ని నిరంతరం చట్టబద్ధంగా అధికార దౌర్జన్యంతో దోచుకుంటూ ఉంటారు. నిర్ణయించిన దానికన్నా తక్కువ కూలీకి పని చేయించుకోవడం, అటవీ ఉత్పత్తుల్ని తమదగ్గరే అమ్మాలనడం, సరైన ధర ఇవ్వకుండా నిర్బంధించడం లాంటి పనులతో ఈ రెండు కార్పొరేషన్లు గిరిజనుల శ్రమశక్తినీ అటవీ ఉత్పత్తుల్ని దోచుకుంటున్నాయి. వీటివల్ల అడవిబిడ్డల ఆర్థిక పరిస్థితి అధ్వాన్నమైంది. ఈ నేపథ్యంలోంచే తెలంగాణలో గిరిజనోద్యమాలు ప్రారంభమయ్యాయి."(విద్యాదేవి, ఆకునూరి; 2012 పుట: 125). కరీంనగర్ జిల్లా వచ్చిన రైతాంగ పోరాట స్ఫూర్తితో ఈ గిరిజనులు ఒక్కటయ్యారు. ఈ గిరిజనలు నిత్యజీవితంలో ఎదుర్కొంటున్న దోపిడిలు, ప్రభుత్వాలు వారిని పట్టించుకోని వైనాన్ని, మొదలైన గిరిజన సంబంధ అంశాలను ఇతివృత్తంగా తీసుకొని సాహు, పి. చంద్, అల్లం రాజయ్య, బి.ఎస్. రాములు, గుండెడప్పు కనకయ్య మొదలైన ఈ జిల్లా కథకులు కథలను రాయడం జరిగింది.

గుండెడప్పు కనకయ్య రాసిన 'కొం(వి)డాకులు' కథలో ఒక గిరిజన యువతి రెండుసార్లు విడాకులు తీసుకోవాల్సిన పరిస్థితి, స్త్రీలు ఒంటరిగా అసంతృప్తితో గడిపే దయానియ పరిస్థితులు, ఆ పరిస్థితి రావడానికి గల కారణాలను, అడవులలో మగవారు మాయమైపోవడం లాంటి విషయాలను ప్రస్థావించడం జరిగింది. భర్త చనిపోయిన తనపైన ఏ విధంగా ఇబ్బందులకు గురౌతుందో తెలిపిన వైనాన్ని కళ్లకు కట్టినట్లు చిత్రించాడు.

"తను ఇక విధవరాలుగానే జీవితాంతం గడపాలని ఆలోచిస్తూ ఉంది. ఏ మొగోని మొకం చూడకుండా దొంగ దొంగ తనంగా తిరుగుతూ ఎలా బతకడమో? ఇంత పెద్ద అడవిలో ఒంటరిగా పోయి, ఏ పని చేసి బ్రతుకాలో ఏమో? అట్లా బతుకుదామన్నా ఎక్కడ ఏ మొగోడు కన్నేస్తాడో?. అనుకోకుండా తన దృష్టే ఏ మొగోని మీదనన్నా పడితే ఎట్లా? ఎవరి దృష్టి ఎవరి మీద పడ్డా గుల్లయ్యేది నేనే. కదా!.... బయట గాలి రివ్వున మోత మోగుతున్నది. దుమ్ము దూలి లేసి ఎగసి పడుతంది. ఆ గాలి కొట్టే కొట్టుడికి కరుణ కూసున్న ఎలవారం గుడిసె కూడా ఊగుతున్నది. గుడిసె లేసి కొట్టుక పోతదా ఏందీ! అనిపిస్తుంది ఆమెకు.

పెళ్లికాకముందే తన మేనమామ ఓసారి అడవిలో ఒంటరిగా దొరికిచ్చుకొని కౌగిలినిండా పట్టుకొని ఊపిరాడకుండా జేసినప్పుడు సింగరాజన్న జూసి బెదిరిస్తే తను ఆ సింగరాజన్న కాళ్ళు మొక్కిన సంగతి మరిచిపోలే. కాళ్లు మొక్కినందుకు సింగరాజన్న ఎవరితో చెప్పక ఆమెను ఇప్పటి దాకా కాపాడిండు. కాని తన మీద కన్నేసిండు. ఆ విషయం తలుచుకున్నప్పుడల్లా ఒళ్లంతా పాములు జెర్రులు పాకినట్లు, తనను తన గూడెమంతా బల్లాలతో పొడిచి పొడిచి, చంపి కొండదేవరకు బలిచ్చినట్లు భయంతో దద్దరిల్లిపోయేది. భర్త ఉన్నప్పుడు ఆయన సంకలో జేరి ఒళ్లు దాచుకునేది. ఇప్పుడు వాళ్లిద్దరూ కండ్లు గప్పిన కామంతో రుసరుసలాడుతూ అదనుకోసం ఎదురు చూస్తున్నారు. ఎప్పుడు బయటకెల్లుతదా? అని ఒకడు, ఆమె రగతాన్ని నంజుకు తిందామని ఇంకొకడు విలవిలలాడుతూ ఆ గుడిసె సుట్టే తిరుగుతున్నారు. వీళ్లిద్దరి భారీనించి కరుణ తప్పించుకోలేక ఇరుకున పడి అడెకత్తెరలో పోకచెక్కలా తయారైంది."( కనకయ్య, గుండెడప్పు; 1998;పుట: 27).

ఈ విధంగా సాగిన ఈ కథలో స్త్రీలు తన భర్త చనిపోవడంతో ఏ విధమైన అశాంతికి, అన్యాయానికి గురౌతున్నారో చక్కగా చూపించాడు.

బి.ఎస్.రాములు రాసిన అడవిలో వెన్నెల కథలో విప్లవం అడవిలో వెన్నెలలా వ్యాపించింది. గిరిజన జీవితాల్లోని చీకటి కోణాల్లోకి తొంగి చూసి, దాన్ని పారదోలడానికి అడవిలోకి వచ్చిన పోరకల పార్టీ వెన్నెలయి ప్రసరించింది. ఈ కథ గిరిజన సంస్కృతిని కళ్ళకు కట్టినట్లు చూపెడుతూ పోరాటం చేయందే గిరిజన జీవితం మారదనే అనివార్య పరిస్థితికి దారితీసిన అనేక సంఘటనల్ని చూపింది. ఆదిలాబాద్, మహారాష్ట్ర సరిహద్దుల్లో నివసించే అడవిపుత్రులపై జరిగే సంపద దోపిడీ, దౌర్జన్యాలను చిత్రిస్తూ చివరకు నిరాశ, నిస్పృహలతో గడిపే వారి జీవితాల్లోకి అన్నలరాక వెన్నెల కిరణంలా – ప్రసరించిందంటూ కొసమెరుపునిచ్చిన కథ. మన్యం ప్రాంతంలోని గిరిజనుల జీవిత సంఘర్షణను, పోలీసుల చిత్రహింసలకు గురైన తీరును, అన్నల ధైర్యంతో వారికి తిరగబడి పోలీసులను కట్టేసి చితకబాది బుద్ధి చెప్పిన రీతిని చక్కగా చూపుతూ గిరిజనులు సాయుధ పోరాటానికి సిద్ధపడాల్సిన అవసరాన్ని చాటిన తీరు బాగుంది.

### 2.2.8.7. దళితులు :

"సాంఘిక దోపిడికీ, అణచివేతకు గురౌతున్న వారు, అస్పృశ్యులుగా పరిగణింపబడుతున్నవారు, నీచవృత్తులుగా భావింపబడుతున్న వృత్తులు చేస్తున్నవారు, శారీరక శ్రమపై ఆధారపడి బతుకులు గడుపుతూ సమాజ సంపదను పెంచుతున్నవారు. దళితులు." (సత్యనారాయణ, ఎస్వీ. 1997: 01). దీని ప్రకారం ఉత్పత్తి కులాల వారు, సమాజంలో ఆర్థికంగా అణగారిపోయి పేదలుగా బ్రతుకుతున్నవారు, సమాజంలో ఇతరులచేత శ్రమదోపిడికి, హింసలకు,

అణచివేతకు గురవుతున్న వారు దళితులు. సంపదలను సృష్టించే వారి చేతుల్లో ఆస్తులు, అధికారాలు లేకపోవడం ఒక భాగమైతే అందులోని కొందరు అంటరానివాళ్ళుగా, వివక్షకు గురికావడం మరో భాగంగా కనిపిస్తుంది. దళితులనబడే వారికి గుడిలోకి ప్రవేశం లేకపోవడం దారణంగా కనిపించే అంశాలు. భూస్వామ్య వ్యవస్థ బలంగా ఉన్న తెలంగాణలో దళితులు అణచివేయబడ్డారు. దళిత, దళితేతర రచయితలు దళితుల అనుభవాలను పరిస్థితులను, జీవన స్థితిగతులను వర్ణిస్తూ కథలు రాసారు. బి.యస్. రాములు రాసిన 'దక్షయజ్ఞం', కాలువ మల్లయ్య రాసిన 'కిటుకు' 'ఎంగిలిచేత్తో', 'అగ్నిగుండం', 'నా తెలంగాణ', 'హరిజనులే కాని హరిదగ్గరికి పోవద్దాల్లు', గుండెడప్పు కనకయ్య రాసిన 'మేమిట్లుండం', 'కాపులూరి భద్రయ్య', 'అక్షరాల బంగారయ్య', జింబో రాసిన 'చెప్పులు', జూకంటి జగన్నాథం రాసిన 'కళేబరం', బి. దామోదర రావు రాసిన 'గొర్లు', 'ఎట్ట', 'ఊరిబాయి', ఆడెపు లక్ష్మీపతి రాసిన 'రాబందులు', పెద్దింటి అశోక్ ఉమార్ 'కొత్తజీతగాడు', కలకోట కిషన్‌రావు 'పేదవాడి కన్ను', కథల్లో దళితుల సమస్యలను కళ్లకు కట్టినట్లు చిత్రీకరించినారు.

కాలువ మల్లయ్య రాసిన 'కిటుకు' కథలో దొర దగ్గర పాలేరు పని చేసే బుచ్చయ్య తన కొడుకును మంచిగ చదివించాలనుకుంటాడు. అదే విషయాన్ని గురించి దొరను సలహా అడుగుతాడు. ఆ సమయంలో ఆ దొర బుచ్చయ్యతో "కూలి వెధవలు కూడా చదువుకుంటే ఇక మా పనులెవరు చేయాలి? వీన్నీ ఆ ఆలోచన నుండి విరమింపజేయాలి తనలో తాను అనుకున్నాడు. వారి బుచ్చిగా!.. నీకెవలీ మాటలు చెప్పింది. చదువుకొని రాజ్జాలేలుతాడ్రా నీ కొడుకు అన్నాడు.

సర్కారోల్లు పైసలిత్తరంట గద దొర మాదిగ, మన్నెపోల్లకు గవ్వీటితో సదువుకోరాదా? అన్నాడు బుచ్చయ్య.

దొర బుచ్చయ్య మాటలకు బిగ్గరగా నవ్వి 'గా పైసల్తోనేమయితదనిరా, అవ్వి గూడా అందరికిత్తరనుకుంటున్నవా? పది మందిల ఒకలిద్దరికి దొరుకుతాయి. అవ్వేం మొదలైతయి. చదువనుకుంటే మాటలనుకుంటున్నవా? కయికిలో గంబలో చేసుకుంటే ఎసొంటి బట్టలయినా, కట్టుకోవచ్చు. బడికి పోయే పిల్లగాండ్లకు మంచి మంచి అంగిలాగులు పట్టియ్యన్నాయె. బట్టలు మంచిగ లేకుంటె ఇజ్జదీత్తరు. మల్ల పుస్తకాలకు పైసలు గావన్నాయె. బడికి పొయ్యేటోడు ఇంట్ల పని ఇనడు. చేతికొచ్చిన పోరన్ని బడికి తోలితే నీకెట్ల ఎల్లుతదిర? అన్నాడు." (మల్లయ్య, కాలువ: 1999; పుట: 202).

ఈ విధంగా దళితులు చదువుకుంటే తెలివిమీరుతరని, తమను ప్రశ్నిస్తరని, తమకు పని చేయడానికి ఎవరు దొరకరని, అన్నిటికంటే ఎక్కువ ఆర్థికంగా స్థిరపడుతారనే ఆలోచనలతో అగ్ర వర్ణాలవారు, అనాటి దళితుని చదువుకు విఘ్నం కలిగించేవారు. దానికి భిన్నంగా బుచ్చయ్య లాంటి వారు, దొరల మాట వినక, తమ కొడుకులను చదివించుకోవడంతో కథ ముగుస్తుంది. కొడుకు ఉద్యోగం చేయడం వల్ల ఆర్థికంగా మెరుగు పడడం జరిగింది. దాని వల్ల తన హోదా మారడం, సౌఖ్యాలు కలగడం బుచ్చయ్యను ఆలోచింప చేస్తాయి.

బి. దామోదర్ రావు రాసిన "గొర్లు" అనే కథలో దళితుడైన నర్సింలు రిజర్వేజన్ కింద ఎన్నికై మంత్రి పదవిని పొందుతాడు. మంత్రి పదవి పొందే వరకు అగ్ర కులాల దొరల ఆశీస్సులు అతనికి లభిస్తాయి. దొరల చెప్పు చేతల్లో బందీ అయి తన కోసం పనిచేసిన తన కులం వాళ్ళను

పట్టించుకోకపోవడం కనబడుతుంది. తన కులం వాణ్ణి చంపేసిన కూడా చూడనట్టు ఉంటాడు. తిరిగి ఎన్నికల్లో నిలబడి తప్పుడు వాగ్దానాలు చేసి, గెలవడం ఈ కథలో ఉంది. క్రింది కులాల నుండి వచ్చిన వాళ్ళు, పై కులం వారితో ములాఖత్ కావడం కథ ద్వారా విదితమవుతుంది. అంటే పై కులం వాళ్లు అన్నీ కొన్నట్లే మనుషులను కొంటారనే విషయం ఈ కథ ద్వారా తేటతెల్లమవుతుంది.

తనే రాసిన "ఎట్టి" కథ కూడా పరమ దయనీయమైన దళితుని గాథ. ఆర్థికంగా శక్తిమంతుడైన దొర, తన బిడ్డ పెండ్లికి ఉచితంగా నాలుగు ఈత చాపలు ఇవ్వమని పోచయ్య అనే దళితున్ని అడుగుతాడు. నాలుగు చాపలు అమ్మి తన కొడుకు జ్వరంకు మందులు తెచ్చుకోవాలనుకొని, చాపలు లెవ్వని సుంకరోనితో పోచయ్య చెబుతాడు. దాంతో దొర పోచయ్యను పిలిపించి, తన్ని, చాపలు గుంజుకొని ఊరొదిలి పొమ్మంటాడు. దొర అల్లుడిని ఊర్లోకి తీసుకొని రావడం, పోచయ్య చనిపోయిన తన కొడుకు శవాన్ని భుజాన వేసుకొని ఊరొదిలి వెళ్ళి పోవడం ఒకేసారి జరగడం, పల్లెల్లో దళితులపై దొరల దౌర్జన్యం ఏ విధంగా సాగుతుందో ఈ కథలో స్పష్టంగా కళ్లకు కట్టినట్లుగా చిత్రికరించడం జరిగింది.

రాబందులు కథలో "డప్పు చప్పుడులో ఏదో తేడా కనిపించింది. మునుపటి శ్రావ్యతలేదు వాద్యమాపి అప్పుడు చూసాడు దాని తోలు మధ్యగా పగిలిపోయి ఉన్నది... పది గజాల దూరాన రంగ నిర్జీవంగా శరీరం తూట్లుగా కనిపిస్తున్నది. ఎఱ్ఱటిమాంసం అగుపడుతున్నది బయటికి. దాన్ని ఎవడో – కాదు మాదిగ జగ్గడు కత్తితో కోస్తున్నాడు. కొంచెం కొంచెంగా ఎద్దు కుళ్ళినట్లే కొద్దిగా దుర్వాసన వేస్తుంది." (లక్ష్మీపతి, ఆడెపు. 1997: 110) ఈ విధంగా దళితుల జీవన విధానాన్ని మరియు దళితుల స్థితిగతులను తెలిపాడు.

కాలువ మల్లయ్య 'హరి జనులే కాని హరి దగ్గెరికి పోవద్దాల్లు' కథలో గుళ్ళో ఉన్న దేవుడి దగ్గరికెళ్లి కోరికలున్న దళితులలు వాటిని తీర్చుకునే వీల్లేదని తేల్చి చెప్పిన కథ.

“నేనేలెడుతున్నప్పటికెల్లి సూత్తన్న. మాదిగ మన్నెపోల్లను దేవునిగుల్లెకు రానియ్యకపొదురు. ఆల్లుగూడ గులెకు పోతననక పొదురు. నేను బడికి పోతున్నప్పటికెల్లి వాళ్ళను హరిజనులను పిలుసుడింటున్న. హరంటే విష్ణుమూర్తిని అందరికంటే పెద్దదేవుడని మా తెలుగువారు చెప్పంగిన్న. అంటే హరిజనులంటే దేవుని మనుసులని సముజ్జేసుకున్న. మరి దేవుని మనుషులనే దేవునిగుళ్ళకెందుకు పోనియ్యకపోదురో నాకరుతం గాపావు. నాతోని సదువుకునే హరిజనుల పిల్లగండ్లు గాని, పెద్దోల్లు గాని దేవున్ని దూరంకెల్లి సూసి మొక్కెటోల్లు, గిది నాకు సానబాధనిపిచ్చేది. గా దేవుడు సాన మహిమలు గల్లోడేనాయె తన మనుషులనేందుకు తనదగ్గరికి తీసుకోడో నాకు సముజే గాకపాయ్యేది......

ఊరోల్లంత సంబురంగ బతుకమ్మాడుకుంటుంటే మాదిగోల్లు గది గూడ ఆడకపోదురు. ఆల్లు పువ్వులు తెంపుకచ్చి మందికిచ్చెటోల్లు. బతుకమ్మ పండుగనాడు సత్తుముద్దలు గిట్ట అడుక్కోని తినెటోల్లు. మాలోల్లు అందరిలెక్క ఎన్మిదినాలు బతుకమ్మాడకుండ ఒక దసురనాడే ఆడెటోల్లు. బతుకమ్మ పండుగంటె అందరు సంబురంగాడుకునేటిదేనాయె.”(మల్లయ్య, కాలువ ; 1998; పుట: 76). హరిజనులకు గుళ్ళోకి ప్రవేశం లేకపోవడం, ఊళ్లో బతుకమ్మ ఆడనీయకుండా చిన్నచూపు చూడటం, అంటరానితనం పాటించడం దేవుని దర్శించుకునే అర్హత లేదా? దేవుని దృష్టిలో అందరూ ఒకటే అనేదానికి అర్థం. ఇదా? అన్పించేలా ప్రజలను చైతన్యవంతులను చేసే విధంగా కథను రాయడం జరిగింది.

### 2.2.8.8. వికలాంగులు :

ఈ సమాజంలో వికలాంగులంటే చాలామందికి చిన్నచూపు ఉంటుంది. కొంతమంది కన్పించగానే వారికీ ఓ మనసుంటుందని గుర్తించక గేలి చేస్తుంటారు. అటువంటి మాటలు వారి మనసునెంత గాయాపరుస్తాయో అవి వారిలో ఆత్మన్యూనతభావాన్ని, తీరని వేదనను కలిగించి ఆత్మహత్యలకు దారితీస్తాయి. వికలాంగులను బాధలకు గురిచేసిన సన్నివేశాలు ఈ జిల్లా కథకుల కథల్లో కనిపిస్తాయి.

కె.వి. నరేందర్ రాసిన మూగవోయిన నైటింగెల్ కథలో అవిటివాళ్ళు కూడా మనుషులేనని వాళ్ళను మంచి మనసుతో ఆదరించాలే కానీ ఎద్దేవా చేస్తే కలిగే తీవ్ర పరిణామాలను చిత్రించిన కథ. కళాశాల వార్షికోత్సవంలో సుప్రియ పాడిన నీకేలా ఇంత నిరాశా... నీ కన్నులలో కన్నీరేల... నీతో కలిసి నీడగనడిచే తోడుగ నేనున్నాను" పాటకు ఆకర్షితుడైన సతీష్ ఆమె పాటల్లాగే మనసు అనుకుని అమితంగా ఆరాధిస్తాడు. అతను కుంటివాడు కనుక కాలేజీ స్టూడెంట్స్ 'టింకు' అనే ముద్దు పేరుతో పిలుస్తుంటారు. సతీష్ అజ్ఞాతంగా ఉంటూ సుప్రియకు లేఖలు వ్రాసి పాటలు పాడమని ప్రోత్సహిస్తుంటాడు. ఓ రోజు స్నేహితులతో వెళ్తూ సతీశ్ను చూసి 'కుంటి కులాసం ఇంటికి మోసం' అంటూ వెక్కిరిస్తుంది. దాంతో తీవ్ర మనస్తాపానికి గురైన సతీష్ ఆత్మహత్యకు పాల్పడతాడు. ఇప్పుడు నిజంగానే ఆ నైటింగ్ గేల్ మూగవోయింది అంటూ ముగిసిన కథ.

కె.వి. నరేందర్ మరో కథ అయిన ముత్యమంతా పలుకు లో అంగవికలురైన పిల్లల్లో కూడా మనోధైర్యం, ఆత్మవిశ్వాసం తోడైతే ఎటువంటి విజయాన్ని అయినా సాధించగలరని నిరూపించిన చక్కటి కథ. నత్తిగా మాట్లాడే రాజేశ్ ను తండ్రి నిర్దాక్షిణ్యంగా కొట్టడం తల్లిని బాధకు గురిచేస్తుంది.

బళ్ళో కూడా ఎన్నో అవమానాలు ఎదుర్కోవలసి వస్తుంది. అయినా రాజేశ్ పట్టుదల, ఆత్మవిశ్వాసాలతో నత్తిని జయిస్తాడు. ఇలాంటి వారికి ప్రోత్సాహాన్ని అందించడం మన కర్తవ్యంగా సందేశమిచ్చిన కథ.

వికలాంగులైన వారిని చిన్నచూపు చూడకూడదని వారు కూడా పట్టుదల, ఆత్మవిశ్వాసం కలిగి ఎటువంటి పనినైన చేయడానికి ప్రయత్నిస్తారని, వారిని ప్రోత్సహించాలని కథకులు చక్కగా కళ్లకు కట్టినట్లుగా చూపించారు.

### 2.2.8.9. స్త్రీల సంబంధ కథలు :

'యత్ర నార్యస్తు పూజ్యంతే రమంతే తత్ర దేవత',

'కార్యేసు దాసి, కరణేషు మంత్రి, శయనేషు రంభ,

భోజ్యేషు మాత, క్షమయా ధరిత్రి' అంటూ స్త్రీ ని దేవతగా పూజించడం కనిపిస్తున్నప్పటికి నేటి ఈ పెట్టుబడిదారి వ్యవస్థలో స్త్రీ ఒక విలాస వస్తువులా చూడటం కనిపిస్తుంది.

సమాజంలో సగభాగం స్త్రీలు. వీరు కులాలకు, మతాలకు అతీతంగా ఒక ప్రత్యేక వర్గంగా అణచివేతకు గురౌతున్నారు. తమ ఆధిపత్యాన్ని నిలబెట్టుకోవడం కొరకు ఇతరులపై సాగించే దౌర్జన్యాన్ని హింసగా చెప్పినట్లే, స్త్రీ పైన ఆధిపత్యాన్ని చెలాయించడం కొరకు పురుషులు వారిపై అనేక రకాలుగా హింసలకు ఒడిగడుతున్నారు. ఈ విషయాన్ని గుర్తించి కొందరు 'స్త్రీ వాదం'ను లేవనెత్తారు. వారికంటూ కొన్ని ప్రత్యేక హక్కులు, స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలు కావాలని పోరాడుతున్నారు. ఆచార వ్యవహారాలలో, వివాహ వ్యవస్థలలో, కట్టుబాట్లలో చూస్తే పురుషుడు స్త్రీపై ఆధిపత్యాన్ని చెలాయిస్తూనే ఉన్నాడు. సమాజంలో స్త్రీకి ఎప్పుడూ సరైన న్యాయం లభించలేదు.

గతంలో, సతీసహగమనానికీ, కన్యాశుల్కానికీ, స్త్రీ జాతే నేడు వరకట్నాలకు బలౌతుంది. అలాంటి స్త్రీ జాతిని కదిలిస్తే కన్నీళ్ళే కనిపిస్తాయి.

ఇల్లాలి బాధ్యతను సమాజానికి చాటిచెప్పేలా తెలియజేసిన కథ బి.ఎస్. రాములు రాసిన 'వైరుధ్యాలు' కథ. భూమయ్య ఉద్యమ కార్యకర్త తన భార్య సుశీలను కూడా ఉద్యమంలోకి రమ్మంటాడు. అందుకామె అడవుల్లోకి వెళ్ళడమే ఉద్యమం కాదని జనంలో ఉంటూనే, వారిని ఉద్యమంవైపు వెళ్ళేలా చైతన్యపరుస్తానంటుంది. అంతేగాక ఇద్దరము బయట తిరిగితే పిల్లల బాధ్యత ఎట్లా అని ప్రశ్నించడం ఇల్లాలిగా ఆమెతీరు మరియు ఉద్యమం పట్ల ఆమె అభిప్రాయాన్ని చక్కగా చూపించాడు.

"మన కష్టాలు కడతేరాలని మొదలెట్టినం. పోయినయా.... ఏం మాట్లాడవేమే, కష్టాలు ఏక్వ అయినయా! తక్వ అయినయా? ఎక్వనే అయినై..... ఎట్లనే?.

పోలీసులచ్చిరి, సర్కారు దిగింది. నౌకర్లు దీసిను. మరి మన పల్లెల్ల దొరల జులుం పోవాలన్నారు. ఏమైందే?

అక్కడ గిట్లనేజేసిరి.

"గిట్ల ఎవలు ఏదడిగినా సర్కారు ఏంజేతందే? కోర్టులు, జైల్లు, రిట్రెంచిమెంటులు, మన సమస్యలు తగ్గినయా?"

గందుకే ఏది పట్టిచ్చుకోవద్దు యిగ. పురుగు, బూసిదిని పుట్టలుందాం. గట్లయితే సమస్యలు ఎక్కడ పరిష్కారమైతయే? నువ్వు గూడా నాయెంట రాయే అని చెప్పుదామని గివన్ని చెప్తే నువ్వు నన్ను గూడ వద్దనవట్టివేందే? నాకు సాతగాదు. ఈ పసిపోరగాన్లను యిడ్సిపెట్టి ఎటనివస్తరు? ఎట్లని

వస్తరు? అయినా నువ్వేటుపోతే అటు నేనెందుకు రావాలె అసలు.... నీతోటి సంసారం చెయ్యకపోతే ఎవలతోటన్న అనిపియ్యి. సన్నాసుల తీర్గ తిరుగుదామంటే కుదురుతదా ? లగ్గం జేసుకున్నది గిందుకేనా?

అగ్గట్లంటమ్మే? పతియే ప్రత్యక్షదైవంగాదే! నీ మొగని తోని నువ్వుండవాయే?..... వాల్లు నౌకరిమీద పోతన్రు. ఇదే మన్న నౌకరా? ఉన్న నౌకరి ఊడగొట్టుకునుడయిపోయే....... ఛా. గా పిచ్చకుంట్ల నౌకరసుంటే దానికోసమైతే ఎంబడి వస్తనంటవ్? కని యిది అంతకు గొప్పదే?

నేను రాను, నీ గొప్పతనం వీదగ్గర్నే వుంచుకో..." (రాములు, బి.ఎస్ ; 1998 ; పుట: 70). అంటూ సాగిన ఈ కథలో పిల్లల భవిష్యత్తే ముఖ్యమని స్త్రీ ధర్మాన్ని తెలిపిన కథ.

చైతన్య ప్రకాశ్ రాసిన 'రేణ' కథ పోరుబాటలో భర్త వీరయ్యను కోల్పోయిన లక్ష్మి, కూతురు రేణను కష్టపడి పెంచుకుంటుంది. ఉపాధ్యాయ వృత్తినొదిలి ఉద్యమంలో చేరిన రాజనర్సయ్య వీరయ్యకు స్ఫూర్తి, భార్య ప్రోత్సాహం కూడా అందుకు తోడవుతుంది. వీరయ్య మరణం తర్వాత రాజనర్సయ్య ప్రభుత్వానికి లొంగిపోతాడు. ప్రభుత్వం కల్పించిన సౌకర్యాలతో సుఖంగా జీవిస్తుంటాడు. కట్టెలమ్ముకునే క్రమంలో లక్ష్మి, రేణలు అతనింటికెళ్తారు. వీరిపై రాజనర్సయ్య జాలిపడగా పార్టీనుండి వచ్చి పతనమైన మీరంటేనే మాకుజాలి అంటుంది లక్ష్మి. మేం బతికుండి చావును నేర్చుకుంటే మీరు చచ్చినట్టే బతుకుతున్నారు అంటుంది రేణ. వాళ్ళ మాటలు చెంపదెబ్బలు కొట్టినట్లన్పిస్తాయతనికి. చివరికిద్దరూ వీరయ్య పోరుబాటలోకి వెళ్ళాలనే చక్కని నిర్ణయంతో కథ సమాప్తం అవుతుంది. స్త్రీ ఎదుటివానిలో ఏ విధమైన చైతన్యాన్ని తీసుకొచ్చిందో తెలిపిన కథ.

ఆడెపు లక్ష్మీపతి రాసిన వ్యభిచారం ఒక స్త్రీ వాద కథ గా కనిపిస్తుంది. ఈ కథలో అనేక మంది పెళ్ళికొడుకుల ముందు పెళ్ళి చూపుల తతంగంలో తలవంచుకుని కూర్చునే అనేక మంది కాబోయే పెళ్ళి కూతుళ్ళు అనుభవించే అతనికి నేను నచ్చుతానో లేనో అనే భయంకరమైన ఉత్కంఠనూ, పెళ్ళికొడుకును భర్తగా ఊహించేస్తూ పెళ్ళికూతురు కనే కలలనూ ఈ రచయిత వినూత్నమైన పద్ధతిలో చిత్రించాడు. తనకు కాబోయే జీవిత భాగస్వామి ఇతడేననుకున్నప్పుడు ఆ పెళ్ళికూతురు అతన్ని గురించి అనేక కలలు కనడం, అతనితో లైంగిక సంపర్కాన్ని కూడా ఊహించుకోవడం మానసిక వ్యభిచారం కాదా అని ఈ కథలోని నాయిక అడుగుతుంది. ఇకముందర పెళ్ళి చూపులకు నేను కూర్చోనని, ఈ మానసిక వ్యభిచారాన్ని చెయ్యలేననీ అమ్మాయి వాళ్ళ నాన్నతో స్పష్టంగా చెప్పేస్తుంది.

ఆ అమ్మాయికి అంత ధైర్యం ఎలా వచ్చింది అంటే సావిత్రి అనే ఆమె స్నేహితురాలు ఆమెకు ఇలా చెప్పింది: “వాడుకలో అర్ధాంగిగా వ్యవహరించబడుతున్నప్పటికీ స్త్రీ మగవాడి సరసన అధమస్థాయిలో ఉంది. నస్త్రీ స్వాతంత్ర్య మర్హతి’ అని శాసించడంలోనూ, దేవుడు ఆదాము పక్కటెముక నుండి అవ్వను సృజియించెను. అని ప్రవచించడంలోనూ స్త్రీలు మీ సేద్యపు భూములు యదేచ్ఛగా దున్నుకోండి. అనవసరమనుకున్నప్పుడు ఒక్క మాటతో పరిత్యజించండి అని వాక్రుచ్చడంలోనూ, పురుషాధిక్య భావజాలానికి దైవిక న్యాయ ప్రతిపత్తి ఇచ్చే కుటిల పన్నాగం దాగి వుంద”.(లక్ష్మీపతి, ఆడెపు ; 1997; పుట: 21).

ఇలా చెప్పిన సావిత్రి, స్త్రీగా తాను తన స్వతంత్ర ప్రతిపత్తి కాపాడుకోవడం కోసం ఈ పురుషాధిక్య సమాజంలో ఎంత పోరాటం చేసిందో, చివరకు ఆ పోరాటంలో భాగంగానే ఆమె ఒక

దశలో కాల్‌గర్ల్‌గా కూడా ఎలా మారిందో వివరిస్తుంది. పెళ్ళి చూపుల్ని ఒక కొత్త కోణంలో అది ఒక మానసిక వ్యభిచారమేనని చూపించిన కథ.

### ౨.౨.౮.౧౦. వృద్ధులు :

“మన పూర్వీకులు మానవ జీవితాన్ని నాలుగు దశలుగా విభజించారు. అవి బాల్య దశ, యఔవన దశ, కౌమార దశ, వార్ధక్య దశలు. తల్లిదండ్రుల సంరక్షణలో అమాయకంగా ఆనందంగా గడిచిపోతుంది బాల్యం. యౌవనంలో కొత్త కొత్త కోరికలు చిగురిస్తుంటాయి. మధురానుభూతులూ మరచిపోలేని అనుభవాలూ కలుగుతుంటాయి. ఆ తర్వాతి దశలో మనిషి సమదృక్పథాన్ని అలవర్చుకోవడానికి ప్రయత్నిస్తాడు. జయాపజయాల్ని సుఖదుఃఖాల్ని సమంగా చూసుకుంటూ జీవితాన్ని సాగిస్తాడు. ఇక ఆఖరి దశ వార్ధక్య దశ. చాలామంది విషయంలో ఇది గడ్డుగానే పరిణమిస్తుంది... ఈ దశనే Ritired Life అంటాం.” ( వృద్ధాప్య శాస్త్రం: తెలుగు అకాడమీ: 1998 : పుట : 45,46).

వార్ధక్యం, జర, ముదిమి, ముసలితనం అనే పదాలు వార్ధక్యానికి పర్యాయపదాలుగా వాడుతున్నారు. మానవ జీవితంలో ఆఖరిదశనే వార్ధక్యం. దీనిని వానప్రస్థ దశగా పురాణాలు వర్ణించడం జరిగింది. 60 సంవత్సరాలు దాటిన వారిని వృద్ధులుగా భావిస్తారు. వీరిని గౌరవంగా సీనియర్ సిటిజెన్స్ అని పిలుస్తారు.

పూర్వం మన కుటుంబ వ్యవస్థలో వృద్ధులకు ప్రత్యేక స్థానాన్ని కల్పించేవారు. వారు మనవలు, మనవరాళ్లకు కథలు చెబుతూ సలహాలిస్తూ ప్రేమానురాగాలను చూపిస్తూ తన ఆఖరి జీవితాన్ని గడిపేవారు. కాని నేటి పరిస్థితులు దానికి భిన్నంగా జరుగుతుంది. మన దేశంలోకి

పాశ్చాత్య వ్యామోహంలో భాగంగా వృద్ధాశ్రమాలుఎప్పుడైతే వచ్చాయో అప్పటి నుండి వృద్ధులు అనేక సమస్యలను ఎదుర్కోవడం జరుగుతుంది. ఇలాంటి వృద్ధుల సమస్యలను ఈ జిల్లా కథకులైన కె.వి నరెందర్, బెజ్జారపు వినోద్ కుమార్, కాలువ మల్లయ్య, బి.ఎస్. రాములు, ఎనుగంటి వేణుగోపాల్ మొదలైన కథకులు తమ కథల్లో నిక్షిప్తం చేసారు.

బెజ్జారపు వినోద్ కుమార్ రాసిన 'ఐదో ఆశ్రమం' కథలో "ఓల్డ్ ఏజ్ హోమ్ సంస్కృతి మెల్లమెల్లగా మనలోకీ పాకుతుంది. అన్నాను బృందా మేడంతో...

ఉమ్మడి కుటుంబాల్లో వృద్ధులకే ఎక్కువ ప్రాధాన్యం ఉండేది. పిల్లలకు ఎదురయ్యే సమస్యల విషయంలో వాళ్లు కౌన్సిలింగ్ సెంటర్స్‌గా ఉపయోగపడేవారు అన్నాడు సాగర్. కానీ ఉమ్మడి కుటుంబాలు ఏర్పడ్డాక కుటుంబ సభ్యుల మధ్య మొహమాటాలకు తావులేని గాఢమైన అనుబంధాలు ఏర్పడ్డాయి కదా." (వినోద్ కుమార్, బెజ్జారపు; 2003 : పుట: 46).

ఆధునిక జీవనం అన్ని సంబంధాలను తెంపేస్తుంది. మనిషికి మనిషికి మధ్య ఉన్న ప్రేమానురాగాలను దెబ్బతీస్తుంది. బంధుత్వాలను పట్టించుకోని నీచమైన స్థితి ఏర్పడింది. కె.వి. నరెందర్ రాసిన నానమ్మ కథలో కొడుకులు అమ్మను బ్రతికించుకుంటున్నది పెన్సన్ డబ్బులకోసమే అని, తనను వృద్ధాశ్రమంలో వేయాలని తన డైరీలో రాసుకున్న వైనాన్ని గమనించినట్లైతే మనకు జన్మనిచ్చిన తల్లిదండ్రులను ఎంత నీచమైన స్థితిలోకి దిగజారుస్తున్నమో అర్థం అవుతుంది. "నన్ను వీళ్ళు బ్రతికించుకుంటున్నది కేవలం నా పెన్సన్ డబ్బుల కోసమేనన్న నిజం వాళ్లమాటల్లో ఈ రోజు తెలిసాక నాకు చచ్చిపోవాలన్పిస్తుంది... అంతా కలిసి వృద్ధుల శరణాలయం హోమ్ ఏజ్డ్ హాస్టల్‌లో వేస్తామంటె వద్దని దుఃఖంతో చేతులెత్తి ప్రార్థించాను."(నరె<దర్,కె.వి : 1999: పుట: 73).

మారుతున్న సమాజంలో మానవ సంబంధాలలో చాలా మార్పులు వస్తున్నాయి. అ మార్పులతో వృద్ధులను పట్టించుకోవడమే మానేసి వారిని తమ అవసరాల కోసమే ఉపయోగించుకుంటున్నారు.

కాలువ మల్లయ్య రాసిన 'బక్క గొర్రెకు బ్యారం బెట్టెర కొచ్చాల మల్లయ్య' కథలో ముసలితనం చాలా మందికి శాపంగా మారుతుంది, కొంతమందికి వరంగా మారుతుంది. శరీరంలో సత్తువ చావక ముందే చనిపోవాలి కాని మంచాన పడి కొడుకులకు బారంగా మారి మాత్రం చచ్చిపోకుడదు అనే సూచనలు సమాజానికి ఇవ్వడం కనిపిస్తుంది. "ఓదన్నా! ఇక నాకు సాతగాకుంటయితంది. నేం జంపాయించిందయితే అందరు దీసుకున్నరు. కుక్కిల వడితె ఎవ్వలు నా మొకం సూసెటట్టు కనవడుతలేదు. ఒక్కదు గంజినీళ్లు పోసె అందాజ కనవడతలేదు. లోకమే గట్ల పాడైంది తియ్యి. మంచాలవడి వాన్తోని వీన్తోని సేయించుకుంట గునిపెండ్లు పడుడుకంటె సాతనయినప్పుడు సచ్చిపెయిందే నయ్యం..." (మల్లయ్య, కాలువ: 1998 ; పుట: 114). వృద్ధాప్యం అనేది శాపంగా మారకముందే చనిపోవాలి తప్పా కొడుకులు కోడళ్లతో సేవలు చేయించుకొని మాటలు పడటం కన్నా చావడమే మేలని భావించే వృద్ధులెక్కువగా సమాజంలో కనిపిస్తారు.

ఎనుగంటి వేణుగోపాల్ రాసిన 'అమ్మ ఆవేదన' కథలో తండ్రి అనారోగ్యంగా ఉన్నప్పుడు కూడా కొడుకులు రానటువంటి పరిస్థితి కనిపిస్తుంది.

"హలో! ఎవరూ... నరేషా?

అవునమ్మా! అంతా కులాసా

నాన్నగారి ఆరోగ్యం రోజురోజుకీ క్షీణిస్తోంది బాబూ.

వయసు పైబడుతోంద్ది. డెబ్బయి ఏళ్లు వచ్చాయి కదమ్మా అనారోగ్యం సహజం.

ఆయన మనకి దక్కేలా లేదు బాబూ!

ఒక్కసారి మిమ్మల్ని చూడాలంటున్నాడ్రా... తక్షణం బయల్దేరి రావూ!

అమ్మో! ఈ రోజా> కుదరదమ్మా! నాకు రెండు మూడు ఏజెన్సీలున్నాయని తెలుసుకదా. కంపెనీ ఆఫర్ మీద ఈ సాయంత్రమే సింగపూర్‌కి బయల్దేరుతున్నాను. అందుకు నే రెడీ అవ్వాలి. వారం రోజుల టూర్.. వెళ్లొచ్చాక వస్తాలే!... ఫోను పెట్టేసిన చప్పుడు."( వేణుగోపాల్, ఎనుగంటి : 2007; పుట : 35). తండ్రి చివరి క్షణాల్లో చనిపోయే అవకాశం ఉందని అమ్మ చెప్పిన కూడా రాకుండా సింగపూర్ టూర్ కోసం వెళ్లడం జరుగుతుంది. తండ్రి చనిపోయిన తర్వాత వచ్చిన కొడుకులతో ఆ తల్లి ఆవేదనతో మీ నాన్నగారి కర్మకాండలు చేసే అర్హత లేదు అని చెప్పడంలో ఆ ముసలి తల్లి మానసికంగా బాధపడిందో అర్థం అవుతుంది.

బి.ఎస్.రాములు రాసిన తులసి కథలో నేటి రోజుల్లో వృద్ధుల పరిస్థితి అధ్వాన్నంగా ఉందని, అందులో ఆస్తిపాస్తులు లేనివారికి ఆదరణ కరువైందని, రక్త సంబంధం అని కూడా చూడకుండా కొడుకులు, కోడళ్ళు ఆఖరుకు వారి పిల్లలు కూడా పని మనుషులుగా చూస్తారని ఈ కథ ప్రత్యక్షంగా నిరూపించింది. కొడుకులకన్నా కూతుళ్ళుంటేనే నయం అన్పించే కథ. కొడుకులుండి కూడా పరాయింట స్వంత మనిషిలా చూడబడే ఓ తల్లి దీనగాథ.

ఈ విధంగా ఈ జిల్లా కథకులు తమ కథల్లో సామాజిక దుఃఖం, హింస, కుటుంబ హింస, రాజ్య హింస, అత్తల హింస, సీనియర్లు యువతరాలను పెట్టే హింస, గిరిజనులను కాంట్రాక్టర్లు, పోలీసులు పెట్టే హింస, రైతులను పోలీసులు పెట్టే బాధలు, భూమిపై ఆశలు, గ్రామ రాజకీయాలు

పేదలను, నిజాయితీ పరులను పెట్టే హింస, నిరుద్యోగం యువకులను పెట్టే హింస, పేదరికం అనేదే ఒక హింసగా కొనసాగే తీరు కరీంనగర్ జిల్లా కథా రచయితల కథల్లో అంతర్లీనంగా కొనసాగడం చూడవచ్చు.

జీవితంలో బహుముఖాలుగా కొనసాగుతున్న దుఃఖాన్ని, అసంతృప్తిని, అమానవీయ సంబంధాలను మానవీయ సమాజ పరిణామాలు మొదలుకొని చిత్రించడంలోను మరియు సమకాలీన సామాజిక చరిత్రను, సంస్కృతిని, ఆర్థిక స్థితిగతులను కాలానికనుగుణంగా అక్షర బద్ధం చేసే విధంగా కథలు రాయడంలో ఈ జిల్లా రచయితల కృషి మరవలేనిది.

# అధ్యాయం - ३

# కరీంనగర్ జిల్లా కథాసాహిత్యం –శిల్ప వైవిధ్యం

# అధ్యాయం - 3

# కరీంనగర్ జిల్లా కథాసాహిత్యం – శిల్ప వైవిధ్యం

## 3.1. శిల్ప పరిచయం :

రచయిత మెదడులో సమస్య నిలిచిన క్షణం నుండే కథ రూపు దిద్దుకోవడం మొదలౌతుంది. తర్వాత అది బాహ్యంలోకి వచ్చేసరికి కథగా మిగులుతుంది. కథలో ప్రధానంగా మనకు కనిపించేవి రెండు మాత్రమే 1. వస్తువు 2. శిల్పం. కథ సమాజంలో ఏ చిన్న మార్పునైనా వస్తువు రికార్డు చేస్తుంది. సమాజంలో జీవన విధానం మార్పుకు గురౌతున్నప్పుడు కథలో తీసుకునే వస్తువులో గణనీయమైన మార్పులు వస్తాయి. ఇటువంటి మార్పులను పాఠకులకు అనువైన శిల్పాలు అంత తొందరగా రూపొందవు. అందువల్ల శిల్పరీతులు పరిమితంగానే ఉంటాయి. ఈ శిల్పం అనే పదానికి 'నైపుణ్యం, కౌశలం, ప్రతిభ' అనే అర్థాలున్నాయి. "వస్తు శిల్పాలు రచనలో చాలా సన్నిహితంగా కలిసిపోవడం ఉన్నత విలువగల సాహిత్య లక్షణం. నిరిష్టవస్తువు, నిర్ధిష్ట శిల్పంలోనే వ్యక్తమవుతుందన్నంత సహజంగా, దృఢంగా మంచి రచనలో వస్తు శిల్పాలు కలిసి పోతాయి." (శివశంకర్, పాపినేని : 1996 : పుట: 91).

"ఒక రచయిత (కళాకారుడు) తన పనిలో కళాకౌశలాలను వినియోగించే రీతి, సామర్థ్యం, ఒక నిర్దిష్ట రంగంలో వినియోగించే ప్రత్యేకీకృత పద్ధతులు, ప్రక్రియా విధానాల సమాహారం అంతా స్పష్టమౌతుంది. సంగ్రహంగా చెప్పాలంటే ఏ పనిలోనైనా కళానైపుణ్యాన్ని చూపే పద్ధతినే

శిల్పమనవచ్చు." (దక్షిణామూర్తి, పోరంకి. : 1988; పుట : 396). అని పోరంకి దక్షిణామూర్తి శిల్పాన్ని నిర్వచించారు.

'కథకుడైనవాడు, రచయితైనవాడు మన సమాజం ఆరోగ్యవంతంగా ఉండాలనే ఆలోచనతో వ్రాయాలి' అని దాశరథి రంగాచార్యులు అన్నట్లు సమాజంలో కనిపించే రుగ్మతలను తొలగించడానికి తన రచన ఎంతగానో ఉపయోగపడాలి, వాటి ప్రభావం పాఠక లోకంపై ఉండాలి అని చెప్పారు. వాస్తవిక ఇతివృత్తాన్ని కథగా మలచి, నేర్పుగా అందించడంలో రచయిత శిల్పం మనకు కనిపిస్తుంది.

వస్తువును చిత్రించడానికి రచయిత అనుసరించిన విధానాన్ని రూపం లేదా శిల్పం అంటారు. వస్తు నిర్మాణమే శిల్పంగా చెప్పవచ్చు. "కథాకథనం, పాత్రలు, సంభాషణలు, వర్ణణలు, సంఘటనలు, సన్నివేశాలు, శీర్షికలు, భాషాశైలి, ముగింపు ముఖ్యమైనవి. వీటన్నింటితో కూడిన కథను రచయిత తన నైపుణ్యంతో సమర్థవంతంగా ప్రదర్శించే నేర్పునే శిల్పంగా భావించవచ్చు" (విద్యాదేవి, ఆకునూరి: 2012. 260). కథపై అవగాహనను పాఠకునికి అందించడం రచయిత విధి. శిల్పం వ్యూహాత్మకమైనది. కథా వస్తువును కథగా రూపుదిద్ది కథా లక్ష్యాన్ని సాధించేది శిల్పం. కథా గమనానికి వెనకగల సాంఘిక, ఆర్థిక, రాజకీయ, తాత్విక, నైతిక జీవితనేపథ్యం, భౌగోళిక పరిసరాల వాతావరణం వీటిని తన లక్ష్యానికి అనుగుణంగా మల్చడం ద్వారా కథలోని సందేశం పాఠకునికి అనుభూతి గాఢతతో అర్థం కావాలి. అలా పాఠకుని అవగాహనను బట్టి ఇది ఏ రకమైన శిల్పమో గుర్తించవచ్చు.

శిల్పం అంటే రాతితో చెక్కిన బొమ్మగా ప్రాచుర్యంలో ఉన్నప్పటికి ఆ రాయిని శిల్పి తన నైపుణ్యాన్ని చూపుతూ, ఎంతో జాగ్రత్తగా తొలుసా . అప్పుడే ఆ రాయి అందమైన శిల్పంగా మనకు దర్శనమిస్తుంది. అట్లాగే కథల్లో కూడా కథకుడు తన నైపుణ్యాన్ని ప్రదర్శించి ఆ కథను అందంగా మలచడంలో చాలా వ్యయప్రయాసాలకు గురౌతూనే తన చతురతను ప్రదర్శించి, దాన్ని మలచడంలో శ్రద్ధ కనబరచి పాఠకలోకానికి వదిలివేస్తాడు. ముఖ్యంగా కథకుడు తాను చెప్పదలచుకున్న విషయాన్ని ఒక ప్రత్యేక పద్ధతిలో చెప్పడాన్నే శిల్పం అంటారు. అలాంటి శిల్పం కథల్లో కనిపించిన భాగాలను ఈ కింది విధంగా పరిశీలించాను.

## 3.2. శిల్ప వైవిధ్యం:

కథకుడు కథను చెప్పే విధానాన్ని శిల్పం అంటారు. కథనం అనేది రచయిత సృజనకు సంబంధించిన విషయం. కథ బయట ఉన్న వాస్తవ ప్రపంచాన్ని కథలోని కల్పిత ప్రపంచంగా మార్చడానికి కథన పద్ధతులు పనికొస్తాయి.

ఎత్తుగడ, మలుపులు, ఆద్యంతాలు, ఉత్తమపురుష కథనం, వాస్తవిక కథనం, సంఘటనలు, సన్నివేశాలు, సంభాషణలు, జ్ఞాపకాలు, లేఖారచన కథనం, డైరీకథనం, ఊహాకల్పన కథనం, అంతరార్థ కథనం, చైతన్యస్రవంతి కథనం, మ్యాజిక్ రియలిజం కథనం, క్యాసెట్ కథనం ఇలా మొదలైన కథన పద్ధతులు కనిపిస్తాయి. కరీంనగర్ జిల్లాలోని కథకుల కథల్లో కనిపించే శిల్పాన్ని పై పద్ధతులకు అన్వయించాను.

### 3.2.1. ఎత్తుగడ:

కథకు 'ఎత్తుగడ' అనేది మకుటంలాంటిది. కథకు మొదలు అనేది ఎంత ముఖ్యమంటే ఆంగ్లంలో 'First Impression is the Best Impression' అనే సామెత చెప్పినట్లు కథ మొదలు చదవగానే పాఠకుడు ఉత్సుకతతో చదివే విధంగా ఉండాలి. 'చదరంగంలో మొదటి ఎత్తు ఎంత ముఖ్యమో కథకి కూడా ఎత్తుగడ అంతే ముఖ్యం'. కథను రాసే కథకుడు అనవసరమైన వర్ణనలకి పోకుండా కథలో ఉన్న సన్నివేశాన్ని తీసుకొని పాఠకుడు మెచ్చే విధంగా రంజుకతతో ప్రారంభించాలి.

కథ మొదలు పెట్టడానికి చాలా మార్గాలున్నాయి. సంభాషణతో గాని, ఒక సామెతతో గాని, కథలోని ఒక కీలకాంశంతో గాని, కీలక పాత్రచిత్రణతో గాని మొదలైన వాటిని తీసుకొని కథను ప్రారంభించాలి. అలా ప్రారంభించిన వాక్యాలు ఏవైతే ఉన్నాయో అవి పాఠకుని మనస్సులో ప్రశ్నలు వేసుకునేలా ఉండాలి. కథకుడు కథ ఎత్తుగడను ఎంత జాగ్రత్తతో ప్రారంభిస్తే కథ మొత్తం చక్కగా సాగుతుంది. ఈ జిల్లా కథకులు కూడా కథను ఎత్తుకునే ఎత్తుగడ విషయంలో జాగ్రత్తను/ జాగురుకతను పాటిస్తూ ముందువరసలో కనిపిస్తారు.

కె.వి. నరేందర్ రాసిన 'నడిపోదు' కథలో ఎత్తుకున్న ఎత్తుగడ పాఠకుని మనస్సులో ప్రశ్నలు మెదులుతూ అసలేమైంది ? అనే ఉత్సుకతతో కథ మొత్తాన్ని చదివించగలిగేలా రాసారు.

"... అమ్మ చావు బతుకుల్లో వుంది... చింటుగాడు అమెరికాలో ఉన్నాడు. ఫోన్లో ఇప్పుడే రాలేనంత బిజీ అంటాడు... ఎలా? ఏం చేయాలి? పోనీ... పెద్దన్నయ్యకి కరీంనగర్‌కి కబురంపుతే..." (నరేందర్. కె.వి; 2002; పుట: 23) అంటూ కథను ప్రారంభిస్తాడు. పాఠకుడు

మొదటి వాక్యాలు చదవగానే ఎందుకు? ఎలా? ఏం జరిగింది? అనే ప్రశ్నలు వేసుకొని కథ చదవడం ప్రారంభిస్తాడు.

ఎత్తుగడ అనేది ఎంత క్లుప్తంగా ఉంటే తర్వాత జరగబోయే కథపై పాఠకుడికి చదవాలనే ఉత్సాహం రెట్టింపవుతుంది. పై కథలో ఎత్తుగడ క్లుప్తంగా ఉండటం వలన పాఠకుడు ప్రశ్నలేసుకొని మరీ రెట్టింపైన ఉత్సాహంతో కథను చదువుతాడు. ఒక్కొక్క కథకుడు ఒక్కో రకమైన ఎత్తుగడతో మొదలెడతాడు.

జూకంటి జగన్నాథం రాసిన 'నారుమడి' కథలో పిల్లలు పాడుకునే పాటతో ప్రారంభిస్తాడు.

"కొంగ కొంగ గోరెయ్యే !

దేవుని గుళ్ళో పైసేస్తా !!

పిల్లలు ఆకాశంలో ఎగిరిపోతున్న కొంగల బారును చూస్తూ రెండు చేతులను పిడికిలిగా ముడిచి చైనులా తిప్పుతూ పాట పాడుతున్నారు." (జగన్నాథం జూకంటి : 2004; పుట: 57 ) అని కథ మొదలెడతాడు. ఈ ఎత్తుగడ మనకు సాధారణ ఎత్తుగడలా కనిపిస్తున్నప్పటికి ఆలోచింపజేసేలా ఉంది. ఊళ్ళో తనకు ఉన్నదాంతోనే సంబరపడిపోయి ఆనందంగా జీవించే మనుషులు, వ్యవసాయం చేసే రైతుల పని తీరును ఆలోచింపజేస్తాయి. పొలంలో నారుమడి దున్నేటప్పుడు కొంగలు అన్ని ఒక్కసారిగా పైకి ఎగరడం, ఆ నాగలి కొంచెం ముందుకు వెళ్ళగానే మళ్ళీ నాగలి వెనుక వచ్చి వాలి చిన్న చిన్న పురుగులను తినడం అనే విషయాలు పై ఎత్తుగడలో ఆలోచనను రేకెత్తించే విధంగా కనిపిస్తున్నాయి.

కొక్కుల భాస్కర్ రాసిన 'తెగిన పోగు' కథలో ఎత్తుగడ రెండు కాలాలను గుర్తుకు తెస్తుంది. తన చిన్నప్పుడు ఏ విధంగా ఉంది? నేడు ఏ విధంగా ఉంది? అనే విషయాల్ని గుర్తుకు తెచ్చేలా మొదలుపెట్టాడు.

"గప్పుడు మా ఊల్లె కరెంటు లేదు. గ్యాస్ నూనె దీపాలు పెట్టుకొని మస్కుల పాట పాడుకుంటు, టిక్కుం – టిక్కుం అనుకుంటు మొగ్గం సప్పుడు ఇనిపిత్తుంటే ఎంతో మంచిగనిపిచ్చేది. అవ్వ కండెలు సుట్టుడు, పడుగువోసుడు, నాయిన్న అచ్చు అతుకుడు, ఎండగొట్టంగ సందిల హుష్ అనుకుంటు సరికట్టి నాయిన్న గంజివెడ్తుంటె నాకు ఎంతో గమ్మత్తనిపించేది." ( రాములు. బి.ఎస్ (సంపా) ; 2003; పుట :11). ఈ కథ ప్రారంభం చదవగానే 'వెనకటి జీవితం' గుర్తుకొస్తుంది. ఆ రోజుల్లో వృత్తులు కరెంటు లేకున్నా సజావుగా సాగేవి. నేడు సాంకేతిక విజ్ఞానం పెరగడం వలన వృత్తులు తెగిన దారంలా తయారయ్యాయనే సంకేతాన్నివ్వడం కనిపిస్తుంది. కుటుంబంలోని వారందరూ ఆ వృత్తిలో నిమగ్నమై జీవనాన్ని వెళ్లదీసుకునేవారు. కానీ నేడు అలా జరగడం లేదనే విషయాన్ని కథకుడు సూచిస్తున్నాడు.

అలాగే మంగారి రాజేందర్ (జింబో) రాసిన 'సర్వేజన సుఖినోభవంతు' కథలో పోలీస్ స్టేషన్ గురించి చెప్తూ ఒక వర్ణనతో ప్రారంభించాడు. "చైనా గోడలా కాంపౌండ్ వాల్ యుద్ధ దేరాల ముందు పహారా కాస్తున్న సైనికుడిలా సెంట్రీ. కన్ను తెరచి ఆకాశాన్ని చూస్తున్న వైర్‌లెస్ సెట్టు. నోరు తెరిచిన తిమింగలంలా" (జింబో (రాజేంధర్ మంగారి); 2006; పుట : 19). అని వర్ణిస్తాడు. అలా వర్ణన పాఠకునికి ఆకర్షణీయంగా ఉండటంతో కథను ఆసక్తిగా చదువుతాడు.

### 3.2.2. సంభాషణలు :

కథలో కథకుడు పాత్రల మధ్య సంభాషణలను నిర్మించడం వలన ఆ కథ వన్నెలను అద్దుకుంటుంది. దానితో పాత్ర స్వభావాలు కూడా తెలుస్తాయి. పాత్రల మధ్య ఉన్న సంభాషణ పాఠకున్ని ఆలోచింపజేసేలా ఉంటుంది. అంతేకాకుండా ఆ ప్రాంత భాష కూడా పాఠకునికి తెలుస్తుంది. కథలో పాత్రలను ప్రవేశపెట్టడంలో నాటకీయత కనిపిస్తుంది. పి. చంద్ రాసిన 'బొగ్గు దొంగ' కథలో ముసల్దానికి, సుబ్బారావుకు మధ్య జరిగిన సంభాషణల వలన ఆలోచన రేకెత్తే విధానం కనిపిస్తుంది.

"సరే గాని ఎనక ముందు ఎవరు లేరా అంటూ అడిగిండు
ఒక మనవడున్నాడు
ఒక్క మనవడే అంటున్నావు.
కొడుకు కోడలు సచ్చిపోయిండ్లు
సచ్చిపోయిండ్లా?
అవునయ్యా
ఎట్లా.....
ముసల్దాని మసకబారిన గాజు కళ్లలో కాస్త తడి.... గాఢంగా నిట్టూర్చింది. అదంతా
ఎందుకిప్పుడు
చెప్పు పర్వాలేదు..
కొడుకును చంపేసిండ్లు.
చంపేసిండ్లా.....! సుబ్బారావు ముఖంలో ఆసక్తి.
అవునయ్యా
ఎట్లా ?..... ఎవరు..?

తెల్వదు.

తెల్వదా..? (చంద్. పి ; 2004 ; పుట: 06).

ఇలా సంభాషణను కొనసాగిస్తాడు. ఈ సంభాషణల ద్వారా బొగ్గుబావులు రావడంతో భూములన్ని పోయాయి. దాని కోసం ఆఫీసుల చుట్టు తిరిగి అధికారులకు ఎదురు తిరగడంతో ముసలమ్మ కొడుకును చంపేసినట్లు తెలుస్తుంది. ఇక్కడ భూమి కోసం చేసిన పోరాటపటిమను చూపించాడు.

అలాగే అందె వెంకటరాజము రాసిన 'గోండుల విలక్షణ సంస్కృతి' కథలో తెలంగాణ ప్రాంతంలో కనిపించే గిరిజనులలో ఎక్కువగా గోండులు, కోయలు, లంబాడీలు కనిపిస్తారు. వారి సంస్కృతి గురించి ఇద్దరి సంభాషణ రూపంలో నాటకాన్ని తలపిస్తున్నట్లుగా రాసాడు.

"పెద్దమనిషి : నాయక్ ! గూడెంలో గుడిసెలెన్ని ? ఎంతమంది ఉంటారు.. ?

నాయక్ : అరవై గుడిసెల దాకా ఉన్నయి. దాంట్లె పదిగల గూనిండ్లు ఉన్నయి. మున్నూరు మంది దాక ఉంటరు.

పెద్దమనిషి : మీ వృత్తి కసిపి వ్యవసాయమేనా ? ఇంకేమైనా చేస్తరా...?

నాయక్ : ఎక్వ ఎవుసమే. కొందరు అడవిల కట్టెలు కొట్టి బస్తీల్ల అమ్ముతరు. కొంతమంది కుందేళ్ళు, అడవి పందులు, ఏదులు, నెమిళ్ళ యాటలతో బతుకుతరు.

పెద్దమనిషి : మీ దేవుని పేరేమి...?

నాయక్ : జల్‌దేవ్.

పెద్దమనిషి : జల్లిదేవర అని విన్నాము.

నాయక్ : గదే గదే.

పెద్దమనిషి : మీ దేవునికి పూజలు, గూడెంలో పెండ్లి పేరంటాలు ఎవరు చేస్తారు... ?

నాయక్ : మాకు బామనయ్యలు రారు. మా జాతిలోనే పూజలు, లగ్గాలు చేసే ఆయాన ఉంటడు." ( వేంకట్రాజము. అందె ; 2006; పుట : 77).

ఈ విధంగా గోండుల జాతి వారిని ఇంటర్వ్యూ చేస్తున్నట్లుగా చేస్తూ సంభాషణను ముందుకు నడిపించాడు.

బి.ఎస్. రాములు రాసిన 'పాలు' కథలో తల్లీ కొడుకుల మధ్య సంభాషణను గమనించినట్లైతే

"నువ్వు ఈ యేడన్న బడికోవాలె బాంచెన్

నీ యవ్వ! నేను పోను పో

సదువుకుంటే మంచి నౌకరి దొరుకుతుంది ర!

నాకేమద్దు నౌకరి... తమ్ముమ్నెత్తుకుంట, ఆడిత్త...

నా పాసిపని కోసం నువ్వు సదువు బందు పెద్తె ఎట్లర...?

మరి పోతగని నాకు రోజు గిలాసెదు పాలు పొత్తవ..?

పాలెక్కడియి బాంచెన్?

పంతులింట్ల మూడు బర్లున్నాయి. నువ్వే పిండుతవు గదనె !

నాకు రోజు గిలాసెదు పాలు పొయ్యి బడికి పొత !

అబ్బో ! అవి మనయిగాదు బిడ్డ! గట్లనద్దు కండ్లు పోతయి.

మరి పంతులు కొడుక్కు రోజు చెంబెదుపాలు నువ్వే

తాగిపిత్తవు గదనే

మరి అవి... ఆల్ల బర్లె గద కొడుక.

పంతులు బర్లు మన వాకిట్ల కట్టేసుకోవాలె మనకు సగం పాలు ఆల్లకు సగం పాలు...

పంతులింటికి నువ్వు వోవద్దు. తీర్గ నేను గూడ పాలు దాక్కుంట మంచిగ బడికోత." (రాములు. బి.ఎస్.; 2004 ; పుట : 11). అని పిల్లాడు అమాయకంగా అంటాడు. వాడి కోరిక తీరదని వాడికి తెలియదు. ఈ విధంగా సంభాషణ రూపంలో ఈ జిల్లా కథకులు సంభాషణ శిల్పాన్ని ఒడిసిపట్టడం కనిపిస్తుంది.

### 3.2.3. సంఘటన శిల్పం :

"కథలో ఆకర్షక కేంద్రాలుగా భాషించేవి. సంఘటనలు, వీటిని సహజంగా, సమర్థంగా, రోచకంగా కూర్చడం, ప్రభావోస్ఫోరకంగా నిర్వహించడంగొప్ప శిల్పం" (దక్షిణామూర్తి, పోరంకి : కథానిక స్వరూప స్వభావాలు; 1988; పుట: 406). కథలో కనిపించే సంఘటన పాఠకున్ని ఆకర్షించే విధంగా ఉండాలి. ప్రతి సంఘటన కొత్తగ ఉండాలి. ఒకదాని నుండి మరొకటి ఏర్పడుతూ పాఠకుని మనస్సుకు హత్తుకునేలా ఉండాలి. కథలోని మూలాలను అన్వేషిస్తూ కథ కొనసాగేందుకు బీజం వెయ్యడం కథకుడి ప్రత్యేకత. ఇలాగే ఈ జిల్లా కథకులు సంఘటనలను తమ కథల్లో చక్కగా చిత్రించడం జరిగింది.

నేరెళ్ల శ్రీనివాస్ గౌడ్ రాసిన 'మంత్రి' కథలో మంత్రి ఊరి సర్పంచ్ సూర్యాన్ని పిలిచి జాతీయ రహదారిని ఆనుకొని ఉన్న భూములను రైతుల దగ్గర నుండి ఎలాగైనా లాక్కోవాలి అక్కడ ఇండస్ట్రీకి ఇవ్వాలి అని వాళ్ళకు తగిన పైసలు ఇద్దాం అంటూ ఒక సంఘటనను తీసుకొని కథకుడు చాలా చక్కగా చిత్రికరించాడు.

"గోడలకు వేలాడుతున్న ప్రముఖుల ఫోటోలు తప్ప గదిలో వారిద్దరు మాత్రమే ఉన్నారు.

సూర్యం అన్నాడు మంత్రి.

అన్నా....! చెప్పు అన్నాడు సూర్యం.

ఆఁ.... ఏం లేదు సూర్యం.... మీ ఊరికి పడమటి వైపు జాతీయ రహదారిని ఆనుకొని ఉన్న భూములెవరివి.....? అడిగినాడు మంత్రి.

అన్నా.... ఆ భూములన్ని మా ఊరి రైతులయే చెప్పినాడు సూర్యం.

ఆ భూమి ఎన్ని ఎకరాలు ఉంటది....?

వెయ్యి ఎకురాలు ఉంటది. చెప్పినాడు సూర్యం.

ఆఁ ... ఏం లేదు సూర్యం ఒక ప్రైవేటు కంపనివారు ఆ భూమి ఇండస్ట్రీకి ఇయ్యాలి అన్నాడు మంత్రి.

అన్నా...! భూమి పోతే రైతుల జీవనాధారం పోతుంది అన్నాడు సూర్యం."

(శ్రీనివాస్ గౌడ్, నేరెళ్ళ : సర్పంచ్; 2010; పుట: 11) రైతుల జీవనాధారమైన ఆ భూమిని ప్రైవేట్ ఇండస్ట్రీకి ఇచ్చి లాభపడదామనే ఆశతో మంత్రి చూడటం మనకు కనిపిస్తుంది. సర్పంచ్ ఎంత చెప్పినా కూడా వినకుండా రైతులను ఇబ్బందులకు గురిచేసి భూములను లాక్కొని ఇండస్ట్రీకి అప్పజెప్పే సంఘటనను చక్కగా కళ్ళకు కట్టినట్లు చూపించాడు.

అల్లం రాజయ్య రాసిన 'కుంపటి' కథలో ప్రజలు ఒక సమూహంగా ఉన్న సంఘటనను తీసుకొని దొర వాళ్ళను దూరం చేసే తీరును ఈ కథలో వర్ణించాడు. 'దొర అట్లా కాలుస్తవుంటే చూస్తావేమయ్య అరెస్టు చేయక గా బట్టలు నాకియ్యి, తుపాకీ నా సేతికియ్యి ఆన్ని ఏసేత్తా' అని ఒక

స్త్రీ అక్కడ ఉన్న ఎస్.ఐని నిలదీస్తుంది. అయినా కూడా ఆ దొరను పోలీసులు ఏం చేయకుండా అతనింట్లోనే క్యాంపును పెట్టడం జరిగింది. ఈ చిన్న సంఘటనను తన కథలో చక్కగా వర్ణించాడు.

### 3.2.4. ఆద్యంతాలు :

కథలోని ఆద్యంతాలు ఆకర్షణీయంగా ఉంటే పాఠకుడు కథను మళ్ళీ మళ్ళీ చదివి దానిలోని వస్తువును గురించే ఆలోచన సాగిస్తాడు. కాలువ మల్లయ్య రాసిన 'ముగ్గురు మిత్రులు' కథలో ఆద్యంతాలను చక్కగా చూపించాడు.

"భారతదేశానికే భూపోరాటాల వారసత్వాన్నందించిన తెలంగాణ గడ్డలో అదో గ్రామం. రజాకారు భూపోరాటల విరమణ జరిగి పాతికేళ్లయింది. ఈ పాతికేళ్లూ ఆ గ్రామం అవ్వ బాంచెన్, అయ్య బాంచెన్ సంస్కృతిలోనే బతికింది" (మల్లయ్య, కాలువ : మా కథలు; 1998; పుట: 221). అంటూ మొదలైన కథ ఆలోచనాత్మకమైన రీతిలో నడుస్తుందనే భావన కలుగుతుంది. ఆ ప్రారంభ సన్నివేశం చదవగానే పాఠకుడు ఆ గ్రామం గురించి తెలుసుకోవాలి, అసలేం జరిగింది అనే ఉత్సుకతతో చదవడం మొదలుపెడతాడు.

ఇదే కథలోని ముగింపును చదువుతుంటే అనేక ప్రశ్నలు మెదులుతుంటాయి. "తెలంగాణ గ్రామాల్లో హింస, ప్రతిహింస, రాజ్యహింస పేరు మీద ప్రతిరోజూ నర్సింగులో, రాజయ్యలో, బ్రహ్మంలో ప్రాణాలు కోల్పోతూనే వున్నారు. ప్రభుత్వం ఆ సమస్యను శాంతి భద్రతల సమస్యగా తప్ప చూడటానికి సిద్ధంగా లేదు... ఎవర్నెవరు చంపుతున్నారో, ఎందుకు చంపుతున్నారో అనే ప్రశ్నలను ప్రశ్నలుగానే మిగులుస్తూ తెలంగాణ నేల రక్తసిక్తమవుతూనే వుంది..." (మల్లయ్య, కాలువ; మాకథలు; 1998; పుట : 229). ఇలా జరగడానికి కారకులెవరు..? ఎందుకు

చనిపోతున్నారు..? ఎవరు చంపుతున్నారు...? అనే ప్రశ్నలను పాఠకులకే విడిచిపెట్టడం అనేది కథకుని ముగింపుకు నిదర్శనంగా కనిపిస్తుంది. పాతికేళ్ళ తెలంగాణ సామాజిక జీవన స్థితిగతులను వాస్తవీకరించడం ఈ కథలో కనిపించిన ఆద్యంతాలు.

### 3.2.5. జ్ఞాపకాలు:

గతంలోని జ్ఞాపకాలను గుర్తు చేస్తూ కథలను రాయడంలో ఈ జిల్లా కథకులకు వెన్నతో పెట్టిన విద్య. కథకులు వర్తమానంలో ఉంటూ గతంలోని మధురమైన జ్ఞాపకాలను నెమరేసుకుంటూ కథల్లో చూపించడం కనిపిస్తుంది. 'గతకాలము మేలు వచ్చు కాలము కంటెన్' అనే నన్నయ చెప్పిన సామెతలాగా జ్ఞాపకాలు విషాదంగానో, ఆనందబరితంగానో ఏదో ఒక రూపంగా కథలో లీనమైపోయి ఉంటాయి.

రేగులపాటి కిషన్‌రావు రాసిన 'ఓదార్పునిచ్చిన మనిషి' కథలో గ్లోబలైజేషన్, లిబరలైజేషన్ సాఫ్‌వేర్ బూమ్ పరిణామాల్లో మారుతున్న మధ్యతరగతి స్వభావాలు, పెరుగుతున్న స్వార్థాలను ఈ కథలో చూపించాడు. ఈ కథ జగన్నాథం చనిపోవడానికి సిద్ధపడటంతో ప్రారంభమౌతుంది. గతంలోని జ్ఞాపకాలను చూపిస్తూ కథ నడుస్తుంది. మళ్ళీ అడవిలో పిల్లాడు కనిపించడంతో వర్తమానంలోకి వస్తుంది. ఇలా వర్తమానంలో కథను ప్రారంభించి గతంలోకి తీసుకెళ్ళడం మళ్ళీ వర్తమానంలోకి తీసుకొచ్చే సంఘటనను చక్కగా చిత్రీకరించాడు.

"అరవై ఏడు సంవత్సరాల జగన్నాథం మనస్సు అల్లకల్లోలంగా ఉంది... కొన్నాళ్ళ నుండి ఆయనకు బతుకు మీద విరక్తి ఏర్పడింది. అయినవాళ్ళే కానివాళ్లయినప్పుడు తన శరీరాన్ని,

ప్రాణాన్ని మట్టిలో గాలిలో కలిపెయ్యడమే మేలనుకున్నాడు. ఇల్లును తనచుట్టూ వ్యాపించి ఉన్న జనారణ్యాన్ని వదిలేసి అడవిలోకి వచ్చాడు. ప్రాణత్యాగం చేయడమెలా?.... ఆలోచిస్తున్నాడు.

భార్య చనిపోయాక కూడా అతడు కొదురుపాకలోనే ఉంటూ, వ్యవసాయం చేయించుకుంటూ సమయానికి వండుకతింటూ అప్పుడప్పుడు కరీంనగర్‌లో ఉద్యోగం చేస్తున్న కొడుకు వద్దకు వచ్చిపోయేవాడు....” (రాములు,బి,ఎస్ (సంపా); కరీంనగర్ జిల్లా కథలు, మూడవ సంపుటి ; 2011; పుట: 135). జీవితంలో ఆస్తిపాస్తులు ఇచ్చేవరకు కొడుకు, కోడలు బాగానే చూసుకున్నారు. ఎప్పుడైతే ఆస్తులు ఇచ్చాడో ఆ తర్వాత కోడలు అతడు తిన్నది, తిననిది ఆ రోజు నుండి పట్టించుకోవడమే మానేసింది. ప్రేమ లేని జీవితంలో నేను ఎందుకు బ్రతకడం అని అడవిలోకి వెళ్ళి చావడానికి సిద్దపడ్డాడు.

పంజాల జగన్నాథం రాసిన ‘సజీవ కళేబరం’ కథలో కూడా గతం జ్ఞాపకాలను గుర్తుకు తెచ్చుకోవడం కనిపిస్తుంది. “ఫోను మోగింది. పేపర్ చదువుతున్న నేను రిసీవర్ ఎత్తాను. మాటలు స్పష్టంగా వినబడ్డం లేదు. ఇంతలో కట్. సెకన్ల గ్యాప్‌తో మళ్లీ రింగయింది. ఎత్తాను ఆందోళన కల్గించే సమాచారం. ఏమి పాలు పోవడం లేదు. మనసు గతంలోకి వెళ్లుతుంది.

మహారాజులా బతికిన లక్ష్మయ్య మామ పరిస్థితి ఎట్లా మారిపోయింది. మామ పేదరికం నుంచి పుట్టినవాడు. కష్టాలను, కన్నీళ్ళని చవిచూసిన వాడు. తను ఎంతో శ్రమించి సంసారాన్ని వృద్ధి చేసాడు. పిల్లల్నీ చదివించాడు. స్థిరాస్తుల్ని సంపాదించాడు... అన్నీ కళ్ళల్లో లీలగా కదలసాగాయి.” (ఎల్లారెడ్డి, కర్ర (సంపా); మన తెలంగాణ : 2006 : పుట: 62). ఈ విధంగా

కథలోని ప్రధాన పాత్ర గతం జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూనే కథను కథకుడు ముందుకు నడిపించాడు.

### 3.2.6. వాస్తవిక కథనం :

వాస్తవిక కథనం ఒక రచనా పద్దతి మాత్రమే కాదు. ఒక భావజాలం కూడా. వాస్తవిక కథనం వాస్తవికతావాదం మీద ఆధారపడి ఉంటుంది. వాస్తవికతావాదం మీద ఆదారపడ్డ కథనంలో మితిమీరిన అలంకారికతకూ, నైరూప్యతకూ, అసంభావ్యతకూ, కాకతాళీయతకూ స్థానం ఉండదు. సమాజంలో జరుగుతున్న వాస్తవ సంఘటనను తీసుకొని ఎలాంటి కల్పనలకు పోకుండా సాగే కథనం. ఈ జిల్లా నుండి వచ్చిన కథల్లో ఎక్కువ కథలు వాస్తవికతను ప్రదర్శిస్తాయి. ఎక్కువగా తన ప్రాంత జన జీవన స్థితిగతులను వివరించడం జరిగింది.

బొగ్గుగని కార్మికులు ప్రమాదాలకు గురైనప్పుడు సరైన వైద్యం అందక ఎలా విలవిల్లాడుతున్నారో జరిగిన సంఘటనను వాస్తవికంగా తుమ్మేటి రఘోత్తంరెడ్డి 'బొగ్గు పొరల్లో' కథలో వివరించాడు. 'ఒకటో నంబర్ బొగ్గు రాయిమీద రాక్షసి గొంతుతో సైరన్ కూసింది' కార్మికులు పనికి బయల్దెరాలన్న సమయాన్ని తెలుపుతుంది. ప్రమాదాలకు లోనైన కార్మికులకు ఆసుపత్రి ఉన్నా సరైన వైద్యం దొరకదని కష్టపడి దినదిన గండంగా భూమి కడుపులో చొరబడి నల్ల బంగారాన్ని బయటకు తీసినా కోట్లకొద్ది లాభాలు సంపాదించిపెట్టినా కార్మికులకు లేని ఆదరణ, వైద్య సదుపాయం పై అధికారులకు మాత్రం సకాలంలో అందుతాయాని ప్రత్యక్షంగా చూపిన కథ.

పంజాల జగన్నాథం 'తీర్థం', 'మైసయ్య గోస' కథల్లో సమ్మక్క సారలమ్మ జాతరను కళ్ళకు కట్టినట్లు చూపిన తీరు అద్భుతంగా కన్పిస్తుంది. ఆయా ప్రాంతాల్లో మనము కథతో పాటు సంచరించిన అనుభూతిని కల్గిస్తుంది.

తుమ్మేటి రఘోత్తమరెడ్డి రాసిన 'ఉరి' కథలో కూడా వాస్తవాలను సమాజానికి తెలియజేసాడు. రామచంద్రం ఉరి వేసుకోవడం అనే నేపథ్యంలో ఈ కథ నడుస్తుంది. శవాన్ని చూడటానికి వచ్చిన రామచంద్రం స్నేహితుడు జ్ఞాపకాలను గుర్తుకు తెచ్చుకొని కథను ముందుకు నడిపిస్తాడు.

"ఎట్లా జరిగిందో నీకు తెలుసా?'

'ఏంటిది'

'రామచంద్రం నిజంగా ఉరి బెట్టుకున్నడంటావా?'

'మరి'

'అరె బయి సంపేసిండ్లు... ఉరి బెట్టిండ్లు' జలాల్ చుట్టూ చూసాడు.

'సంపినంకనా ?' నారాయణ అదో విధమైన గోంతుతో

'ఔ... నిన్న రాత్రిల ఇంట్ల కిరికిరి జర్గిందట. పెండ్లాం ఇద్దరు కొడుకులు ఉద్యోగం నుంచి దిగిపొమ్మని కూసున్నరంట. రామసెంద్రంకు కోపం వచ్చి దిగిపోతె పెద్ద భార్య కొడుకులల్ల ఒకనికే ఉద్యోగం ఇస్తనన్నడట. ఇక చూస్కో అందరు రామసెంద్రం మీదికురికిండ్లట. వాడు ఆ సిన్న గుండగాడు లేడూ, వాడు ఉరికచ్చి రాంసెంద్రం రోం బొచ్చెల తన్నిండట గోడకు కూసున్న రామసెంద్రం అట్లనే పానమిడిసిండట" (రఘోత్తమరెడ్డి, తుమ్మేటి.; తుమ్మేటి రఘోత్తమరెడ్డి కథలు ; 2018; పుట: 177). ఇలా కథను నడిపిస్తాడు. ఆ సంభాషణతో మనకు ఇప్పుడే మన కళ్ళముందరే ఈ దారుణం జరిగిందనే ఆలోచన మనకు స్ఫురించేలా తన శిల్ప నైపుణ్యంతో కథను

నడిపిస్తాడు. ఇలా వాస్తవ సంఘటనను నాడి పట్టుకోవడంలో దిట్టగా కనిపిస్తారు ఈ జిల్లా కథకులు. కరీంనగర్ జిల్లా కథకులు అనేకమంది ఇక్కడి బాహ్య పరిస్థితులను, భౌతిక జీవితాన్ని పట్టించుకున్నారు. ఆధ్యాత్మిక జీవితానికి కాని, మానసిక విశ్లేషణకు కాని అధిక ప్రాధాన్యతను ఇవ్వలేదు. ఈ విషయం ఇక్కడి నుండి వెలువడ్డ కథా సాహిత్యాన్ని పరిశీలిస్తే తెలుస్తుంది. అల్లం రాజయ్య మొదలుకొని ఈనాటి వర్తమాన కథకుల వరకు ఈ వాస్తవ విషయాలను వెల్లడించే ధోరణి ఈ విధంగా సాగింది.

### 3.2.7. ఉత్తమపురుష కథనం :

కథను నడిపించడంలో ఉత్తమపురుష కథనం ఒకటి. రచయిత 'నేను' అంటూ కథను మొదలు పెడతాడు. కథకుడు తన కథలో ఒక పాత్రగా ఉండాలనుకుంటాడు. అలా ప్రధాన పాత్రగా ఉండి కథ చెప్పడంలో విషయాన్ని కళ్లకు కట్టినట్లుగా చూపిస్తాడు. జరుగుతున్నదంతా నిజం అనే భావనను పాఠకునికి కలింగింపజేస్తాడు కథకుడు. ఈ కథనంలో ఈ జిల్లా కథకులైన బి.ఎస్ రాములు, ఆడెపు లక్ష్మీపతి, జూకంటి జగన్నాథం, పెద్దింటి అశోక్ కుమార్, నేరెళ్ల శ్రీనివాస్ గౌడ్ మొదలైన కథకులు కథలను రాయడం జరిగింది.

ఆడెపు లక్ష్మీపతి రాసిన 'అనులోమం', 'విశిష్ట గురుత్వం' కథలు ఈ కథనంలో రాయడం జరిగింది. "సాయంకాలం ఆరు గంటలకే చీకట్లు కమ్ముకుంటున్నాయి. దానికితోడు కరెంటు పోయి కాలనీ అంతా అంధకారంలో మునిగి ఉంది. మా ఇంటి ముందు స్కూటర్ ఆపి హారన్ మోగించాను... బాక్స్‌లోంచి ఫైల్లు తీసాను... చేతి నిండుగా ఫైళ్ల కట్ట జారిపోకుండా జాగ్రత్తగా పట్టుకొని చీకట్లో తడుముకుంటూ ఇవతలికి వచ్చాను... వనజా! పిలిచాను. తలుపు తట్టకముందే

తెరుచుకుంది. లోనికి అడుగు పెడుతూ ఫైళ్లు ఉన్న చేయిని ముందుకు చాపాను." (లక్ష్మీపతి, ఆడెపు; నాలుగు దృశ్యాలు; 1997: పుట: 171). పై కథలో కథకుడే ప్రధాన పాత్రగా ఉండి కథను ముందుకు నడిపించడం కనిపిస్తుంది.

బి.ఎస్. రాములు రాసిన 'దక్షయజ్ఞం' కథలో "నేనే సార్ పెంటయ్యను అవును, అలియాస్ ప్రవీణ్. నిజమే సార్.

నా బతుకంతా పొగ చూరింది. ఈ బతుకులో యిక నిప్పురాదు ఈ శరీరం బూడిద కాదు. నా బతుకు గుడిసె మొత్తం పొగ చూరిపోయింది. (రాములు, బి.ఎస్ : స్మృతి: 1998 ; పుట: 75). అంటూ కథకుడు ఉత్తమ పురుష కథనంలో కథను కొనసాగించాడు.

### 3.2.8. ప్రథమపురుష కథనం :

ఈ కథనాన్ని 'సర్వసాక్షి దృష్టికోణం' అని పిలుస్తారు. దీనిలో కథకుడు సమాజంలో జరిగే సంఘటనలకు, సన్నివేశాలకు సాక్షిగా ఉంటూ ప్రతిచోటా తానే ఉన్నట్లుగా ఊహించుకొని సర్వనామాలను ఉపయోగిస్తూ కథను నడిపిస్తాడు. పాత్రల మనసులో లేదా బయట ఉన్న పరిస్థితులను రచయిత తానే చూపించడం కనిపిస్తుంది.

అందె వెంకటరాజము రాసిన 'పిసినిగొట్టు భూస్వామి' కథలోని ఇతివృత్తం మొత్తం కూడా ప్రథమ పురుష కథనంలో జరుగుతుంది. "ఒక పెద్ద ఊరిలో అతడొక 500 ఎకరాల భూమికి స్వామి అసల్‌దార్ పోలీస్ పటేలు. అతనికి తన ఊరిలోనే కాక మరి రెండూళ్లలో భూములున్నవి. ఆ భూములు తన తండ్రి తాతల నుండి వారసత్వంగా సంక్రమించినవే. నాటి భూస్వామ్య వ్యవస్థలో అందరివలెనే అతడూ దొరతనం సాగించినా కొందరు దొరల వలె ప్రజాసేవకుడూ, దుర్మార్గుడూ

అన్న చెడ్డపేరు తెచ్చుకోలేదు." (వెంకటరాజము, అందె ; విచిత్రగాథలు ; 2006; పుట: 135). అంటూ సాగిన ఈ కథలో ప్రధాన పాత్ర ఎదురుగా లేకుండా, ఎక్కడో ఉన్న వ్యక్తి గురించి సర్వనామాన్ని ఉపయోగిస్తూ కథకుడు కథను ముందుకు నడిపించడం జరిగింది.

### 3.2.9. లేఖా రచన కథనం :

పాత్రలు తమ ఆలోచనలు, అనుభూతులను పంచుకోవడానికి వీలైన అద్భుత శిల్పవిన్యాసమే ఈ లేఖారచన కథనం. ఈ శిల్పం అనేది చాలా ప్రసిద్ధికెక్కిన పాతపద్ధతి. సాహిత్యంలో లేఖలు అనేక రకాలుగా కనిపిస్తాయి. రంగనాయకమ్మ, చలం లాంటి పేరుగాంచిన రచయితలు ఎందరో మనకు లేఖాసాహిత్యాన్ని అందించారు. లేఖా కథనంలో రచయిత అదృశ్యంగా ఉంటూ పాత్రలు పరస్పరం ఉత్తరాలతో కథ నడిపిస్తాడు. ఈ కథన పద్ధతిలో పాత్రలు తక్కువగా ఉంటాయి. పాత్రలు తమ భావాలను తామే స్వయంగా ఆవిష్కరించుకుంటాయి. కాబట్టి వాటి మనసులోతుల్లోని భావాలకు ఆవిష్కరణ జరిగే అవకాశం ఉంది.

కరీంనగర్ జిల్లానుండి వచ్చిన కథకుల్లో యశోదారెడ్డి కథలు, బి.ఎస్. రాములు కథ అక్కా చెల్లెళ్ళ మధ్య లేఖా రూపంలో కొనసాగినవి. యశోదారెడ్డి రాసిన మోనా, పెద్దమర్రి కథల్లోని లేఖలు అమెరికాలో ఉన్న అక్కకు రాసినవి. ధర్మశాల, పెద్దమర్రి కథలు ఊరి విశేషాలను తెలుపుతాయి. బి.ఎస్ రాములు అక్కాచెల్లెళ్ళ కథలో దోపిడీ లేని నూతన వ్యవస్థ కోసం పోరాడుదాం రమ్మంటూ ఓ చెల్లె అక్కకు లేఖ రాసి చైతన్యావసరాన్ని సూచించింది. ఇంకా వలస జీవితం గురించి రాసిన పెద్దింటి అశోక్ కుమార్ వలస కథల్లో ఈ లేఖా కథనం కనిపిస్తుంది.

ఈ ప్రాంతం నుండి విదేశాలకు పని నిమిత్తం వలస వెళ్ళడం మనకు ఎక్కువగా కనిపిస్తుంది. అలా వలస వెళ్ళిన తన కుటుంబ సభ్యులు వాళ్ళ యోగక్షేమాల గురించి లేఖలు రాయడం కనిపిస్తుంది. పెద్దింటి అశోక్ కుమార్ రాసిన 'వలస బతుకులు' కథ లేఖాకథనంలో సాగుతుంది.

"పూజ్యులైన భర్త గార్కి...

నమస్కరించి మీ భార్య చంద్రకళ రాయునది. ఇక్కడ అంతా క్షేమం. నువ్వు క్షేమమని తలుస్తాము. బిడ్డ లగ్గం అయిపోయింది. వత్తవత్తనని రాకపోతివి. పందిట్ల అది అలిగి కూసుండే. నువ్వు రానని చెబితె లగ్గమే పెట్టుకోకపోదుము. ఎత్తుకోలు మొత్తుకోలు అన్నట్టయింది బతుకు. మనిషికొకమాట అనవట్టిరి. ఆడిపిల్ల లగ్గమాయె! మొగడచ్చేదాక ఆగితేందని కొందరనవట్టిరి. దీని ఉరుకులాటనే చెప్పరాదు. మొగనికి ఎరుకనో లేదో అని కొందరనవట్టిరి. అన్ని ముచ్చట్లు నీకు రాయనేవడితి. నువ్వు మంచిగుంటదంటేనే పిల్లగాని కాయం జేస్తి. వత్తనంటెనే లగ్గం మోగిత్తి యాల్లకు బరువు నానెత్తిమీద పెట్టి నీ అంతల నువ్వు వుంటివి...

నేనే ఇక్కడ ఎల్లదియ్యలేక సత్తున్న..

నీకు మామీద దయుంటే పైసలు పంపు. అప్పులు గడుత. నాకు పెండ్లాంలేదు పిల్లలు లేరనుకుంటే ఊకుండు..

ఇట్లు,

మీ భార్య చంద్రకళ" (అశోక్‌కుమార్, పెద్దింటి; వలస బతుకులు: 2004; పుట: 27). అని మస్కట్ వెళ్ళిన తన భర్తకు భార్య రాసిన

ఉత్తరంలో ఇక్కడి సాధకబాధకాలను వివరించడం కనిపిస్తుంది. అలాగే అదే కథలో మస్కట్‌లో ఉన్న ముత్యంకు తన స్నేహితుడైన మల్లయ్య రాసిన ఉత్తరం కూడా ఉంది. విజిటింగ్ వీసా మీద మస్కట్ వస్తున్న ఏర్‌పోర్ట్ కు రమ్మని ముత్యంకు రాయడం కనిపిస్తుంది.

"ప్రియమైన మిత్రుడు ముత్యంకు...

నమస్కరించి రాయునది.

మేము క్షేమం. నీవు క్షేమమని తలుస్తాను ఇక్కడ కరువు పడింది. పంటలు లేవు. పని లేదు. ఎన్ని రోజులని కూసుండి తింటాం. బతకడం కష్టంగా ఉంది. అందుకే మస్కట్ రావాలని నిర్ణయించుకున్నాను... దయచేసి ఏర్‌పోర్ట్ వద్దకు రాగలవు. వచ్చేముందు మీ ఇంటిలో కలిసి వస్తాను... తప్పకుండా ఏర్‌పోర్ట్‌కు రాగలవు.

కృతజ్ఞతలతో

నీ మిత్రుడు

సలిమెడ మల్లయ్య".

(అశోక్‌కుమార్, పెద్దింటి ; వలస బతుకులు: 2004: పుట: 31). ఈ విధంగా కథకుడు లేఖాకథనంలో కథను నడిపించి ఇక్కడి బాధలు, ఇబ్బందులు, యోగక్షేమాలను మొదలైన అన్ని విషయాలను విదేశాల్లో ఉన్న వారితో పంచుకోవడం ఈ జిల్లాలో ఎక్కువగా కనిపిస్తుంది.

అదే విధంగా కె.వి. నరేందర్ రాసిన 'అమ్మ రాసిన ఉత్తరం' కథ కూడా ఈ లేఖా కథన పద్ధతిలోనే కనిపిస్తుంది.

"చిరంజీవులు వసంత్ (హైదరాబాద్)కి, రాజన్(ఖమ్మం)కి, మోహన్(సిరిసిల్లా)కి, జాహ్నవి (వరంగల్)కి....

మీ అమ్మ దీవించి వ్రాయునది.

మీ నాలుగు ఉత్తరాలు అందాయి. కోడళ్లు, మనవలు, మనవరాల్లు క్షేమమని తలుస్తాను. భగవంతుని దయవల్ల నాన్నగారి ఆరోగ్యం మామూలుగానే వుంది.

మే 10న అందరం వస్తున్నామని... ఆ రోజు 'మదర్స్‌డే' కాబట్టి... అంతా కల్సి నాకు పండుగ చేస్తామని రాసారు. మీ ఉత్సాహం చూసాక సంతోషమేసినా అవెంతోసేపు నిలువలేదు.

ఎందుకో తెల్సా...?

ఏడాదిలో ఒకరోజు తల్లికోసం కేటాయించడమేమిట్రా ?" (నరెందర్, కె.వి; అమ్మ; 1999: పుట: 50). ఈ విధంగా పాశ్చాత్య సంప్రదాయం ఎప్పుడైతే మన దేశంలోకి అడుగిడినవో అప్పుడే మానవ సంబంధాలన్ని మంటగలిసాయనే విషయాన్ని కథకుడు ఈ కథలో లేఖ రూపంలో చెప్పడం జరిగింది.

### 3.2.10. డైరీకథనం:

కథకుడు తాను చెప్పదలచుకున్న విషయాన్ని తనకు అనువైన పద్ధతుల్లో రాయడం కనిపిస్తుంది. అలా రాసిన పద్ధతుల్లో డైరీకథన పద్ధతి కూడా ఒకటి. సాధారణంగా విద్యావంతులైన వారు తమ దినచర్యను డైరీ రూపంలో రాసుకుంటారు. తేదీల వారిగా డైరీ రాయడం అనేది క్రమశిక్షణ మరియు కష్టంతో కూడుకున్నది. దీనిలోని పాత్రలు తమ ఆలోచనలను, అనుభూతులను పంచుకోవడానికి సరైన శిల్ప విన్యాసమే ఈ డైరీకథనం.

ఈ కథలలో తేదీల వారిగా పాత్రల మనస్తత్వ చిత్రణ, అంతరంగం, మానవ సంబంధాల తీరు వ్యక్తపరిచే అవకాశముంటుంది. కె. వి. నరెందర్ డైరీల రూపంలో రాసిన కథలు ఒకే మాదిరిగా కనిపిస్తాయి. కాకపోతే ఒక డైరీ మరణించిన నానమ్మ కష్టాలను తెలిపితే మరో డైరీ తాతయ్య అంతరంగ ఘోషను వివరించింది. ఈ రెండు కథల్లోను మనవడి బాధను వ్యక్తం చేసిన తీరు హృద్యంగా అన్పిస్తుంది. ఆ కథలే నానమ్మ, అమ్మ డైరీలోంచి, నాన్న డైరీ కథలు.

'నానమ్మ' కథలో

"మే, ఇరవై నాలుగు.

గొంతెండి పోతుందని మొత్తుకున్నా ఎవరూ గుటికెడు ఐసునీళ్ళు కూడా పోయలేదు.

ఆ వాక్యం చదివి నా గుండె కవాతాలు ఫెటిల్మని చిట్లిపోయాయి. అప్రయత్నంగానే మరో పేజీ తీసాను.

జూలై, పదహారు.

నన్ను వీళ్ళు బతికించుకున్నది కేవలం నా పెన్సన్ డబ్బుల కోసమేనన్న నిజం వాళ్ల మాటల్లో ఈ రోజు తెలిసాక నాకు చచ్చిపోవాలన్పిస్తోంది. ఎక్కడో నా హృదయంతరాలల్లో భీకర కంఫనాలు పాకి పోతున్నాయి. అతి కష్టంగా రాసినట్టున్నాయి ఆ అక్షరాలు.

సెప్టెంబర్, ఏడు.

అంతా కలిసి వృద్ధుల శరణాలయం హోమ్ ఏజ్డ్ హాస్టల్‌లో వేస్తామంటే వద్దని దుఃఖంతో చేతులెత్తి ప్రార్థించాను దయ కలిగి కరుణించారు.

సెప్టెంబర్, పదకొండు.

మలమూత్రాలు మంచంలోనే చేసుకుంటున్నానని అన్నం పెట్టడం తగ్గించారు.” (నరెందర్, కె.వి.: అమ్మ: 1999; పుట: 73). అంటూ సాగిన ఈ డైరీ కథనంలో అమ్మ పైన కొడుకులు, కోడళ్లు చేసిన నిందలు వారు పెట్టిన బాధలు తను రాసుకున్న డైరీలోని కొన్ని వాక్యాలను మనవడు చదివి చలించిపోయాడు.

అదే విధంగా కె.వి నరెందర్ రాసిన ‘అమ్మ డైరీలోంచి కథలో కూడా

“మాతృదేవోభవ అంటే తెలుసా..?

పుట్టేముందు నెత్తురు పంచి....

గిట్టే ముందు ఆస్తులు పంచి....

పెంపకానికి .... పంపకానికి....

మధ్యన నలిగే వ్యధార్థ దేవతలం.! !” (నరేందర్, కె.వి: అమ్మ : 1999; పుట: 66). అంటూ సాగిన ఈ కథలో అమ్మ యొక్క గొప్పతనాన్ని చెప్తూ ఎన్ని అడ్డంకులొచ్చినా తన పిల్లల కోసం ముందుండి పోరాడే స్త్రీ అని చెప్పడం కనిపిస్తుంది. దీనిలో అమ్మ రాసుకున్న డైరీలోని కొన్ని వాక్యాలను తీసుకొని కథను నడిపించడం కనిపిస్తుంది.

మారిపోతున్న మానవ సంబంధాలకు, వాటి ఆర్థిక ప్రాతిపదికలకూ అద్దంపట్టే కథ ‘నాన్న డైరీ’ కథ. తండ్రి బ్రతికున్నప్పుడు నిరాదరణకు గురిచేసి చనిపోయాక తమ హోదాలను ప్రదర్శించుకోవడం కోసం ఆర్భాటంగా ఫంక్షన్లు చేసే తీరును ఈ కథ మన కళ్లముందుంచుతుంది.

“షెల్ఫ్‌లో తాతయ్య పుస్తకాలు... అపురూపంగా తడిమాను వాటిని. ఓ పుస్తకం కింద పడింది.

అది తాతయ్య డైరీ, దుమ్ము పట్టి ఉంది.

అప్రయత్నంగా ఎక్కడో మధ్య పేజీ తెరిచాను.

ఆగస్టు... పదమూడు...

అయిదోది సదువంగా 'అయ్యా'ని పిలిస్తివి.

ఏడోది సదువంగా 'బాపు' అంటివి.

పదోది పట్టాకా 'నాన్నా' అనంటివి.

కాలేజీ బోయాక 'డాడీ' అంటూ...

పెండ్లామొచ్చాక 'గాడిదీ' అంటివి.

గ్యానమెరుగని సదువులెందుకురో కొడుకా...

కట్టె కాలాక ఆరిపోతావ్‌రో.... (చిన్నోడ్ని హాస్పిటల్‌కి తీసుకెళ్లరా అంటే చావరా గాడిదా అని తిట్టాడు)." (నరేందర్, కె,వి; నాన్న: 2002; పుట: 96). అంటూ సాగిన ఈ డైరీ కథనంలో తన తాత డైరీని చదివి క్షీణిస్తున్న మానవ సంబంధాలను చూసి చలించిన మనవడు బాధపడిన వృత్తాంతాన్ని చక్కగా చూపించాడు.

### 3.2.11. నాటకీయత:

కథకుడు కథను నడిపే పద్ధతుల్లో నాటకీయత ఒక రకమైన పద్ధతి. దీనిలో కథకుడు ప్రత్యక్షంగా కనిపించడు. తెరవెనుక ఉండి నడిపిస్తుంటాడు. కథ జరిగేటప్పుడు మాత్రం సమాజంలో తనకు కనిపిస్తున్న సంఘటనలు, సన్నివేశాలను కథలో నిక్షిప్తం చేసి పాఠకునికి అందించడంలో సిద్ధహస్తుడిలా కనిపిస్తాడు.

ఆడెపు లక్ష్మీపతి రాసిన 'ముసల్దాని ముల్లె' కథ ఈ నాటకీయ కోణంలో రాయడం జరిగింది. ఈ కథ మొత్తం ఆర్.టి.సి. బస్సులో జరుగుతుంది. బస్సును ఒక మినీ ప్రపంచంలా చూపించడం, ఈ బస్సులో ప్రయాణం చేస్తున్న వారిని సమాజంలోని వివిధ వర్గాల ప్రజల మనస్తత్వాల్ని, జీవన దృక్కోణాల్ని చిత్రించడం జరిగింది. కథాంతా పూర్తి సంభాషణల రూపంలోనే సాగుతుంది. తెలంగాణ మాండలికంలో నడుస్తుంది. ప్రయాణికులకు పేరు పెట్టకుండా దేశ రాజకీయ, ఆర్థిక, సాంఘిక పరిస్థితులుగా భావించడం కనిపిస్తుంది.

"...వో అన్నలారా... ఎక్కడున్నారో... మీరు మెరుపోలె రాబడితిరి, పోబడితిరి... మా గోసలు గిట్లనే ఉండె... సాబాసుపల్లి.... సంకెపల్లి.... నాంపల్లి... శాంతీనగర్... వేములవాడ... అగ్రహారం... సిరిసిల్ల... జప్పున ఎక్కుండ్రి– ఆల్యం జెయ్యక... ఇక బస్సు కదుల్తది....

గీ ముసురు కగ్గి తలుగ.. ఎంత కట్టమచ్చె... కోతకచ్చిన పొలాలు, పొట్టమీదున్న నారు మునిగిపోయె... అంతటా బురద ఇసుక మేటయేసిపాయె... ఇగ ఈ యేడు ఏం తింటం? బువ్వ దొర్కుతదా...?

...రైట్... రైట్.. జోరేసుకొండయ్యా.. గట్టిగ.. తాకతులేనట్టు... గేర్ల పడింది.... మళ్లాపిందు డ్రైవరు.... ఏమైంది... ఖాదర్ భయ్యా... రైట్

ఎవతో ముసల్ది... పగ్లీబుడ్డి.. అడ్డమచ్చింది... బస్సెక్కుతదట.." (లక్ష్మీపతి, ఆడెపు ; నాలుగు దృశ్యాలు ; 1997: పుట: 60). ఈ కథలో పాత్రలను సమాజంలోని పరిస్థితులకు ప్రతీకలుగా తీసుకోవడం, బయట వర్షం పడి అంతా బురదమయం అయినట్లే బస్సులోని వాళ్ల మాటలు కూడా వర్షానికి రోడ్లు, వంతెనలు కొట్టుకుపోవడం సామాజంలో అవినీతి వరద వలన జరుగుతున్నట్లుగా

అనే సూచనలివ్వడం కనిపిస్తుంది. ఊరిడిచి పోయినవాళ్లు, వాస్తు చెప్పి నాలుగు పైసలు సంపాదించే పంతులు, చిన్న పిల్లలు, చేపలు అమ్ముకునే వాళ్లు మొదలైన వాళ్లు ఆ బస్సులో ప్రయాణించడం, ఆ బస్సును పల్లెకు ప్రతిరూపంగా మలచడంలోని నాటకీయతను కళ్లకు కట్టినట్లుగా కథకుడు చూపించాడు.

## 3.2.12. మ్యాజిక్ రియలిజం (మాంత్రిక వాస్తవికత) :

కథను ముందుకు నడిపించే పద్ధతుల్లో మ్యాజిక్ రియలిజం ఒకటి. దీనిని మాంత్రిక వాస్తవికత అని కూడా అంటారు. దీని గురించి చెప్తూ కొందరు "Mingling of the mundane with the fantastic గా భావిస్తే– మరికొందరు Mixture of Quotidiam and fantastic both in the content and technique అని భావించారు.

ఈ తరహా రచనల్లో A magic realistic narrator creates the illusion of unreality facing the escape from the natural – and tells an action that even if appears as explainable, it comes across as strange – In strange narrations, the writer presenting some thing as real, the reality becomes magical." ( శ్రీరామమూర్తి, కోడూరి ; తెలుగు కథ నాడూ, నేడూ: 2005; పుట: 150).

ఈ కథన పద్ధతిలో వస్తువు వాస్తవికంగా కనిపిస్తున్నప్పటికి కథ అవాస్తవంగా అద్భుతరసంగా ఉంటుంది. దీనిలో ఆద్యాంతాలు వర్తులాకారంలో సాగుతుంది. గతం, వర్తమానం ఈ కథనంలో ఒకటిగా కలిసిపోతాయి. ఉత్ప్రేక్షంగా, అద్భుతరసం ప్రధానంగా సాగుతుంది.

దయ్యాలు, భూతాలు, ప్రేతాత్మలు కూడా మానవుల వ్యవహారాల్లో జోక్యం చేసుకొని కథను ముందుకు నడిపిస్తాయి.

బెజారపు వినోద్ కుమార్ రాసిన 'నిత్యగాయాల నది' కథ మ్యాజిక్ రియలిజంలో నడుస్తుంది. తెలంగాణను ఒక తల్లిగా చేసి ప్రతీకాత్మకంగా చెప్పడం పాఠకులను ఆకట్టుకుంటుంది. తెలంగాణ సంస్కృతి, చదువులు, భాష, చరిత్ర మొదలైనవన్నీ వివక్షకు గురౌతూ అస్థిత్వాన్ని కోల్పోయిన విధానాన్ని చూపించాడు. రైల్వేప్లాట్‌ఫాం పై కూర్చున్న తల్లి మాటలు, ఒక్కోసారి చేష్టలు కూడా చాలా అవాస్తవంగా అనిపిస్తాయి. కాని అవాస్తవం వెనుక గల వాస్తవాన్ని చూపించడం ఈ కథన పద్ధతిలో భాగంగా కనిపిస్తుంది.

కథకుడు ప్రతిరోజు సాయంత్రం పెద్దపల్లి రైల్వేస్టేషన్లోని బెంచీ పైన కూర్చుండి ఓ రోజు తన దగ్గరకొచ్చి మీరెవరో తెలుసుకోవచ్చా? అని అడిగినప్పుడు "పది తలలున్న మనిషిన్నేను. రావణున్ని కాదు. రావణుడు నా ముఖాల్లో ఒక ముఖం మాత్రమే. అడవులకు నెత్తురు పులిమిన సమ్మక్క సారలమ్మను. చారెడు భూమి కోసం పోరు సలిపి గెలిచిన చాకలి ఐలమ్మను. సాంస్కృతిక శిలాజాలోంచి దేవుళ్లను వడగట్టిన కోశాంబిని. అలాగని ఎథీస్ట్ ను కాదు. వేదాల్ని ఆరాధించే దాశరథి రంగాచార్యను. జోడేఘాట్‌లో నిద్రిస్తున్న కొమురం భీంను. తెగిన అవయవాల్ని తిరిగి అతికించుకున్న శంబూకుడ్ని. పెదబొంకూరులో బయటపడిన కుండపెంకును. మరీ నన్ను రాతియుగం మనిషనుకునేవు. నేను చిప్స్ స్పందనల కంప్యూటర్‌ని.... అయితే మిత్రమా! నా ఆధార ముఖం మాత్రం నాకే తెలియదు. అది వట్టి బ్లాంక్ ముఖం. అలాగని ప్రతి దృశ్యాన్ని ప్రతిబింబించే ప్లెయిన్ అద్దం కాదు. అది వట్టి బ్లాంక్... అంతే". (నవీన్, వాసిరెడ్డి ; కథ 2002 : పుట: 60). ఈ

విధంగా సాగిన కథలో ముసలావిడలా కనిపిస్తున్న ఆమెను తెలంగాణ తల్లికి ప్రతీకగా, తను చెప్పిన ప్రతీక పాత్రలన్నీ చైతన్యమూర్తులుగా కనిపించడం అవాస్తవంగా చూపించినప్పటికి వాస్తవ విషయాన్ని దృశ్యమానం చేసాడు.

### 3.2.13. చైతన్య స్రవంతి కథనం:

చంచలంగా సంచరించే 'మనస్సంచారాన్ని' చిత్రించడానికి కథకులు ఈ చైతన్యస్రవంతి కథనాన్ని ఎన్నుకోవడం జరుగుతుంది. మనిషి ఏదైనా ఒక విషయాన్ని గురించి వ్యక్తపరచడంలో కలిగిన అంతర్మథనాన్ని సంఘర్షణగా చెప్పడమే చైతన్య స్రవంతి. ఇది ఏకోన్ముఖం కావచ్చు లేదా అనేక ముఖాల్లో కనిపించవచ్చు. కరీంనగర్ జిల్లాలోని కథకుల్లో ఆడెపు లక్ష్మీపతి, అల్లం రాజయ్య, తుమ్మేటి కథల్లో ఈ శిల్పం కనిపిస్తుంది.

ఆడెపు లక్ష్మీపతి రాసిన 'జీవన్మృతుడు' కథలో ఒక ప్యాక్టరీలో ఇంజనీరుగా పనిచేస్తున్న మధ్యతరగతి మానవుడి మస్తిష్కాన్ని రచయిత ఆవిష్కరిస్తాడు. కథంతా ఇంజనీరు ఆలోచనల్లోనే సాగుతుంది. పేద కుటుంబంలోంచి వచ్చిన ఈ ఇంజనీర్ చిన్న ఉద్యోగిగా ప్రారంభమై క్రమక్రమంగా పదోన్నతి పొందుతూ పెద్ద ఉద్యోగిగా ఎలా మారాడో, పదోన్నతి పొందుతున్న కొద్దీ అతని భార్య రుక్మిణి ఉన్నత వర్గంలో చేరిపోయి ఈ ఇంజనీర్ గతాన్ని ఇంకా పేదవాళ్ళుగానే ఉన్న అతని తల్లినీ, తమ్ముణ్ని ఎలా ఎద్దేవా చేస్తూ ఈ ఇంజనీర్‌ను గాయపరుస్తుందో, అటు తల్లినీ ఆదుకోలేక, ఇటు భార్యను నియంత్రించలేక ఆ ఇంజనీర్ ఎంతటి మానసిక క్షోభకు గురయ్యాడో, నేరం చేస్తున్నానన్న మనస్తత్వానికి గురై తనను తానే అసహ్యించుకుంటూ తానొక జీవన్మృతుడిగా

భావించుకునే స్థితికి అతడెలా దిగజారిపోయాడో ఈ కథ చిత్రించింది. లక్ష్మీపతి రాసిన మరో కథ కూడా తిర్యగ్రేఖ కథ కూడా చైతన్యస్రవంతి కథనంలో నడుస్తుంది.

"ఘటనల పరంపర ... పోయిన అక్టోబరు పదిహేనున ఇంటర్వ్యూ. జనవరి ఐదున ఉద్యోగ ఖరారు, ఉత్తర్వు చేతిలో పడ్డం, ఎనిమిదో తేది మెడికల్ టెస్టు, ముప్పయి ఒకటిన ఫ్లైట్... ఇవ్వాల్టి నుండి మూడోరోజున ఈ దేశం నుండి ఎగిరిపోతున్నావ్. ఒత్తిడి, టెన్సన్... డాక్టరంటాడు. హైపర్ టెన్సనని. దారాపుత్రులను వదిలి అరేబియా ఎడారిలోకి పయనం... దేశ బహిష్కార శిక్ష... సంవత్సర కాలం ప్రవాసంలో గడపాలి... డాయాస్టోలిక్ పీడనం వందకన్నా కిందికి దిగిరానంటోంది. రాత్రుల్లో మెలకువలు.... రెస్టిల్, బీటబ్లాకర్లతో అదుపు... వాకింగ్ దివ్యంగా పనిచేస్తుంది.. కుచ్ ఖో కర్ పానహై... కుఛ్ పాకర్ ఖోనాహై... జిందగీ కా మతలబ్ హై ఆనా ఔర్ జానా హై... బి.పి గురించి బొంబాయిలో డాక్టర్ చెప్పాడు. అక్కడికి వెళ్లాక, అంతకు ముందు తెలీదు. దానికి మరో టెస్టు ఉంటుందిట. అన్నీ నియంత్రించుకోవాలి. ఇప్పటి వరకూ బొంబాయి పర్యటనలకు పదివేల రూపాయల ఖర్చయింది. ఇంకా ఏజంటు ముడుపులకు, దారి ఖర్చులకు కలిపి కనీసం ముప్పయి ఐదువేలు... ఫికర్ మత్‌కరో, అరె... బుద్దూ ఖజానా అందుకోబోతూ బేజరు ఎందుకవుతవు బే." ( లక్ష్మీపతి, ఆడెపు : నాలుగు దృశ్యాలు; 1997 ; పుట: 153).

ఇక్కడ తను ఇంజినీరుగా పనిచేస్తున్న పరిశ్రమ నష్టాలకు గురై మూసివేయబడుతున్న సమయంలో అభద్రత భావం ఏర్పడి సౌదీ అరేబియాలో ఇంజినీరుగా ఉద్యోగం సంపాదించుకొని వెళ్లిపోయే సమయంలో తన తల్లిని ICU లో చేర్పించారని తమ్ముడు రాసిన ఉత్తరాన్ని చూసి కూడ తల్లిని చూడటానికి వెళ్లకపోవడం, ఆ తర్వాత తన తల్లిని కోల్పోవడంతో నేరపూరిత భావన

ఏర్పడుతుంది. తన మస్తిష్కంలో జరిగే అనేక ఆలోచనలకు సమాధానం చెప్పుకోలేక జీవచ్ఛవంలా తయారైన దృశ్యాన్ని చూపించాడు. మార్కెట్ ఎకానమి మనుషుల్ని వినియోగదారులుగా, వినిమయ సరుకులుగా మార్చి జీవితాలను చిన్నాభిన్నం చేసిన విధానాన్ని నిరూపించిన కథ జీవన్మృతుడు. ఈ కథలో తన వృత్తికి సంబంధించిన పారిభాషిక పదాలు ఎక్కువగా కనిపించడం జరిగింది.

అదేవిధంగా తుమ్మేటి రఘోత్తమరెడ్డి రాసిన 'జాడ' కథను చైతన్యస్రవంతిలో నడిపించడం కనిపిస్తుంది. ఇంట్లో బయట పరస్పర విలువల మధ్య జరుగుతున్న గొడవ సుజాత వ్యక్తిత్వాన్ని కాంతివంతం చేస్తుంది. తమ్ముడికీ, భర్తకీ మధ్య తలెత్తిన గొడవ తన మస్తిష్కంలో వొడవని ముచ్చటలా తయారైనట్లు చిత్రించాడు.

"సంసారమన్నాక సవాలక్ష గొడవలనుకుంటూ సర్దుకుపోవడానికి తన సవాలక్ష ప్రయత్నాలు– తిరిగి తిరిగి మళ్లీ మొదటికచ్చే సమస్యలు.... గొడవలు, అసంతృప్తులు ముదిరిపోయి ఇద్దరి మధ్య దూరం పెరగసాగింది.... ఈ నరక సదృశ్యమైన కనిపించని యుద్ధాల మధ్య పిల్లల లేత ముఖాలు – పిల్లలు దిక్కులేని వారైపోతారని తను తన జీవితానికి ముగింపు పాడలేదు.

పదేపదే వెంటాడే ప్రశ్నలు సుజాతను పీల్చి పిప్పి చేశాయి. ఈ మొత్తం కుప్పకూలిన జీవితంలో తానెక్కడ తట్టుకొని పోయిందో...? ఆ రోజు మంచంలో దుఃఖంలో సుజాత కొట్టి పోసుకున్నది. మళ్లీ ఆలోచనలు తమ్ముని మీదికి పోయాయి. హఠాత్తుగా ఆకాశం గుడగుడలాడింది. తళుక్కున మెరిసే మెరుపుల సమారోహాలు. సుజాత రోడ్డు మీద నిలబడి చుట్టూ చూసింది. ఇది కలా? నిజమా? తనెక్కడున్నది? ఎటు పోతున్నది? తన చుట్టు చీకటి ఎందుకు కమ్ముకున్నది? ఆకాశం ఎందుకు గుడగుడలాడుతోంది ? అని ఆలోచనల పరంపర" (రఘోత్తమరెడ్డి, తుమ్మేటి;

తుమ్మేటి రఘోత్తమరెడ్డి కథలు ; 2018; పుట: 277). తనకి, భర్తకి, తమ్ముడికి జరిగిన గొడవలతో సతమతమై చివరకు ప్రాణాలను వదిలేయడానికి సిద్ధమైన సుజాత పిల్లల బాగోగులు ఏమైపోతాయోననే ఆలోచనతో వెనకడుగేసిన సుజాత కథ 'జాడ'. తన జాడను తానే వెతుక్కునే పనిలో నిమగ్నమైన ఇతివృత్తాన్ని చాలా చక్కగా చిత్రికరించాడు. ఈ కథన పద్ధతి గురించి బుచ్చిబాబు 'క్షణికమైన అనుభవాన్ని మొత్తం జీవితానుభవంతో ముడివేసి ఆ రెండింటి మధ్యన ఉన్న భేదాన్ని విభజన చేయకుండా ఉన్నది ఉన్నట్లు ప్రదర్శించే ప్రయత్నమే చైతన్యస్రవంతి' అని అంటాడు. పాత్ర ఆలోచనకూ, ప్రవర్తనకూ మధ్య ఉన్న సంబంధాన్ని చిత్రించడం దీనిలోని గొప్పతనం.

### 3.2.14. క్యాసెట్ కథనం :

కథకుని ఆలోచనను బట్టి, వస్తువును బట్టి కథానిర్మాణం జరుగుతుంది. ఈ కథా నిర్మాణ పద్ధతుల్లో కనిపించే వాటిలో క్యాసెట్ కథన పద్దతి ఒకటి. ఈ క్యాసెట్ కథన పద్ధతిలోని వస్తువు వాస్తవికతను ప్రదర్శించడానికి వీలుంది. కరీంనగర్ జిల్లా నుండి ఎక్కువగా విదేశాలకు కార్మికులుగా వలస పోతుంటారు. చరవాణీలు (Mobiles) అందుబాటులోకి రాని కాలంలో ఉత్తరాలు, క్యాసెట్లు మాత్రమే సమాచారాన్ని చేరవేసేవిగా ఉన్నాయి. విదేశాలలో ఉన్న వారి పూర్తి క్షేమ సమాచారాలు తెలుసుకోవాలంటే అక్కడినుండి ఎవరైన వచ్చేటప్పుడు వారితో టేపు రికార్డర్లో క్యాసెట్లో రికార్డ్ చేసిన మాటల క్యాసెట్ ను పంపిస్తే ఇక్కడున్నవారు అది విని బాగున్నారని సంతోషించేవారు. దీని ద్వారా కుటుంబీకులతో ప్రత్యక్షంగా మాట్లాడిన అనుభూతిని పొందేవారు.

ఈ విధమైన వస్తువును దగ్గరగా చూసిన జూకంటి జగన్నాథం రాసిన 'యాతన' కథ క్యాసెట్ కథనంలో ప్రదర్శించాడు.

ఉబ్రియా దేశానికి వెళ్లిన 'నర్సయ్య' తన కుటుంబీకులతో మాట్లాడలేని పరిస్థితి. ఇంటి దగ్గరి నుండి వచ్చిన క్యాసెట్‌ను వినడానికి పూనుకున్నాడు. "ఇప్పుడు తప్పితే క్యాసెట్టు వినడానికి, మళ్లీ నింపడానికి సమయం దొరకదు. కష్టం తెల్లారి వచ్చే యెదువాతోని ఊరికి పంపియ్యవచ్చు. వచ్చిన ఎనిమిది నెలల నుంచి అటు నుండి ఇటు ఉత్తరం ముక్క లేదు. అక్కడ వాళ్ల మంచి, చెడ్డా తనకు తెలువదు. ఇక్కడ చావు దుఃఖం వాళ్ళకు ఎరుకలేదు.

టేపు రికార్డర్ ఆన్ చేశాడు. బ్యాటరీ పనిచేస్తోంది. మళ్ళీ బంద్ చేశాడు... అన్నీటినీ పక్కకు అందుబాటులో పెట్టుకున్నాడు. ప్రస్తుతం టేప్ రికార్డరే తల్లీదండ్రీ, పెండ్లాం, పిల్లలూ, చుట్టుపక్కాలు, దైవము అనుకొని ఆన్ చేశాడు. ఎదురుగా ఏకాగ్రతతో కూర్చున్నాడు, మొదలైంది.

"కొడుకా..... కొడుకా, ఆరీ నర్సయ్యా"

నేను మీ నాయినను మల్లయ్యను

బండలింగంపల్లి నుంచి మాట్లాడుతున్న.

నర్సయ్యా!.... నర్సీ!...... కొడుకా!

ఎట్లున్నావ్ బిడ్డా మంచిగున్నవా

మేమిక్కడ అందరం బాగానే ఉన్నం

ఇనత్తుందారా........

ఇంటికి పెద్ద కొడుకువు నువ్వు బిడ్డా / దేశంగాని దేశం పోతివి... (జగన్నాథం, జూకంటి; వైపని; 2004; పుట: 85).

ఇలా మొదలైన క్యాసెట్‌లో కొడుకు గురించి తల్లిదండ్రుల బెంగ, తమ బాగోగులు తెలపడం, భార్యా పిల్లల మంచి చెడులు చెప్పడం, పనిచేసే వద్ద బాగుండమని హితబోధ చేయడం క్యాసెట్లో కనబడతాయి. ఇది విన్న నర్సయ్య తన మంచి చెడులు అన్నింటిని వివరించి చెప్పడం, తన వారందరితో సంభాషిస్తున్నట్లుగా నడవడం ఈ కథన పద్ధతిలోని యాతన కథలో కనిపిస్తుంది.

### 3.2.15. మలుపులు :

రచయిత కథను తన కల్పనా చాతుర్యంతో మలుపులు తిప్పి పాఠకులను రంజింపజేస్తాడు. ఆడెపు లక్ష్మీపతి రాసిన మలుపు కథలో మలుపులను తిప్పుతూ కథను ముందుకు నడిపిస్తాడు. భర్త చనిపోయి ఒక కూతురు ఉన్న సునీతను, భార్య చనిపోయి ఇద్దరు పిల్లలకు తండ్రిగా ఉన్న శ్రీకాంత్ పెళ్ళి చేసుకుంటాడు. పెళ్ళి చేసుకునే ముందు ఒక షరతు పెడతాడు. సునీత తన మొదటి భర్త వల్ల కలిగిన కూతురిని వాళ్ల పుట్టింట్లోనే వదిలేయమని, ఆమె కూతురికి తండ్రిగా ఉండను అని నిక్కచ్చిగా చెప్తాడు. ఆ విషయం సునితకు నచ్చదు. కానీ తప్పనిపరిస్థితుల్లో ఒప్పుకుంటుంది. అయితే కొన్ని రోజులకే తన నిర్ణయం ఎంత క్రూరమైనదో తెలుసుకొని తిరిగి సునిత పాపను స్వీకరించి ఆమెకు మంచి భవిష్యత్తును ఇవ్వడం ఒక మలుపుగా కథకుడు చూపించాడు.

“నన్ను క్షమించమని నిస్సంకోచంగా అడుగుతున్నాను సునీతా! నీ అనురాగమంతా నా బిడ్డల మీదనే వర్షించాలన్న స్వార్థ చింతనతో వ్యవహరించాను. తల్లికి బిడ్డను దూరం చేసి ప్రకృతి విరుద్ధంగా వ్యవహరించాను. అలాగే ఒక విషయం అర్థం చేసుకుంటావని విశ్వసిస్తున్నాను. ఈ

కొద్దిరోజులకే శ్వేత ఇంతగా తల్లడిల్లుతుంటే – ఎప్పుడో తల్లిని శాశ్వతంగా కోల్పోయిన ఈ ఇద్దరు చిన్నారులు మాతృప్రేమ కొరకు ఎంతగా అలమటిస్తున్నారో ఆలోచించగలవా? వీళ్ళు సూర్యరశ్మి సోకని మొక్కల్లాగా పడి ఉన్నారు. .... ముగ్గురు పిల్లల్ని తన బాహువుల్లో బంధించి అక్కున చేర్చుకుంది." (లక్ష్మీపతి, ఆడెపు : నాలుగు దృశ్యాలు ; 1997; పుట: 31)

ఈ విధంగా సాగిన కథలో అనేక మలుపులను తిప్పుతూ కథకుడు 'మలుపు' కథను ముందుకు నడిపించాడు.

### 3.2.16. స్వగతం :

రచయిత తనలో తాను మాట్లాడుకున్నట్లు, కథలో ఓ పాత్రగానీ, రచయితే తనలో మాట్లాడుకున్నట్లు గానీ కథను చెప్పినట్లైతే దానిని స్వగతం అంటారు. ఇది కథకుని వాస్తవ రూపాన్ని బయటపెడుతుంది. మనోభావాలకు ప్రతిరూపంగా కనిపిస్తుంది.

కాలువ మల్లయ్య రాసిన 'దొంగోడొచ్చిండు' కథలో తన ఊరిని గురించి ఎన్నో మంచి ఆలోచనలతో బయల్దేరిన రామనుజంకు తను అనుకున్నదానికి వ్యతిరేకంగా జరిగిన తీరును తన స్వగతంలోనే వివరించాడు. "పల్లెటూళ్ళు మన భాగ్య సీమలురా... తనలో తానే పాడుకున్నడు. పల్లెకు పోదాం.... పారు చూద్దాం... అల్లరి చేద్దాం.... చలో చలో... పల్లెకెళుతూ ఆనంద పరవశుడవుతూ పార్వతిని చూడటానికి దేవదాసు ఎంత తహతహలాడాడో, పల్లెను చూడటానికంతకంటెక్కువ తహతహలాడుతున్నాడు రామానుజం.... అదుగో, ఆ చెరువులోనే ఈత కొట్టాను. ఇవతల గట్టు నుండి అవతల గట్టుకు ఈదుతూ వెళ్ళాను. నీళ్లలో స్నేహితులతో కోడి పుంజులాట ఆడాను. అదుగదుగో, ఆ గుట్టలెన్నోసార్లు ఎక్కాను. సీతాఫలాలు తెంపుకొని తిన్నాను.

తంగేడు పూలు తెంపుకొచ్చాను. అదుగదుగో అదే మా బడి. ఆ బళ్లోనే పదవ తరగతి వరకు చదివాను. తనకు జన్మనిచ్చిన నేల, బాల్యంలో తిరిగిన ప్రదేశాలు కనబడుతుంటే తనలో తాను ఆనందిస్తున్నాడు." (మల్లయ్య, కాలువ : మా కథలు: 1998; పుట : 51). ఈ విధంగా సాగిన ఈ కథలో తనలో తానే స్వగతాన్ని చెప్పుకుంటూ ఆనందపడటం కనిపిస్తుంది.

చొప్పకట్ల చంద్రమౌళి రాసిన భయం కథలో మూర్తి అనే పాత్ర ద్వారా స్వగతం చెప్పుకునే రీతిలో ముందుకు నడిపించాడు. తెలంగాణ ప్రాంతంలో ఏర్పడిన అల్లర్లతో తనకు ప్రాణభయం ఉందని భయపడి పోలీసుస్టేషన్‌కి వెళితే అక్కడ రక్షించాల్సిన పోలీసులే అతన్ని భయపడేలా చేసే ఇతివృత్తాన్ని మూర్తి తన మాటల్లోనే చెప్పడం కనిపిస్తుంది.

ఈ జిల్లాలోని కథ ఉద్యమ స్ఫూర్తితో వచ్చినప్పటికి, అనేక వస్తువులను స్పృశించింది. కథ శిల్ప రీతులన్నింటిలోనూ ఇక్కడి కథకులు కథలను రాసారు. వారు ప్రజల కష్ట సుఖాలను కథావస్తువుగా స్వీకరించి వారు పడిన బాధలను, వెతలను ఈ శిల్పరీతుల ద్వారా వ్యక్తం చేసారు.

# అధ్యాయం- 4

# కరీంనగర్ జిల్లా కథాసాహిత్యం –శీర్షిక వైవిధ్యం

# అధ్యాయం - 4

# కథా సాహిత్యం శీర్షిక వైవిధ్యం

## 4.1. శీర్షిక పరిచయం :

శీర్షిక అనగా 'పేరు', దీనినే ఆంగ్లంలో 'Title' అని పిలవడం జరుగుతుంది. "సుందరమైన విగ్రహానికి నొసటి తిలకం లాగే చక్కటి కథకు మరింత చక్కదనం చేకూర్చేది పేరు." (దక్షిణామూర్తి, పోరంకి; కథానిక స్వరూప స్వభావాలు ; 1980: పుట: 413). స్త్రీలకు నొసటన బొట్టును ధరిస్తే ఎంత అందంగా కనిపిస్తారో కథకు కూడా శీర్షిక ఆకర్షణీయంగా కనిపిస్తే పాఠకుడు ఉత్సుకతతో చదవడం మొదలుపెడతాడు. శీర్షికను చూడగానే అందరి దృష్టిని ఆకర్షిస్తుంది. అందుకే కథకు శీర్షిక చాలా ముఖ్యమైనది. శీర్షిక అనేది ఎంత భిన్నంగా ఉంటే అంతా మంచిగా ఆకర్షితమౌతుంది.

"కథార్థాన్ని సూచన చేయడంగాని కథలోని ప్రముఖ విషయాన్ని ఎత్తిచూపటం గాని పూర్వపు శీర్షికలకు ప్రధాన లక్షణంగా ఉండేది. తర్వాత ఈ లక్షణాల కన్నా ఆకర్షకత పాఠకుని మనసుకు గాలం వేయుట ముఖ్యమైన గుణాలయినాయి. (సుబ్బారావు, వావిలాల; చలంగారి కథానిక సాహిత్యం – అనుశీలనము. పుట: 245) కొన్ని కథలకు పెట్టిన శీర్షికలు ఎప్పుడూ మర్చిపోలేనంత గొప్పగా ఉంటాయి. కొన్ని శీర్షికలు తూతూమంత్రంగా చదివి మర్చిపోయేలా ఉంటాయి.

"అక్షరాల కూర్పులో కానీ అర్థంలో కానీ ఏదో ఒక అందం కోసం పెట్టే పేర్లు కథానిక సాహిత్యంలో అసంఖ్యాకంగా ఉన్నాయి. అయితే వీటిలో కృతకత్వం తొంగి చూసినప్పుడు, నిరలంకృతమైన సాదా శీర్షికలే మేలనిపించే సందర్భాలు రాకపోవు. మొత్తం మీద ఏ కథకు ఏ పేరు పెట్టినప్పటికీ అది వస్తువుతో కానీ, పాత్రతో కానీ, ఒకానొక జీవిత సత్యంతో కానీ సంబంధించి ఉండటం చాలా సమంజసమైన విషయం". (దక్షిణామూర్తి; పోరంకి, కథానిక స్వరూప

స్వభావాలు; 1980; పుట: 413) సాధారణంగా కథకు పెట్టే పేరు (శీర్షిక) కథలోని ఏదో ఒక సంఘటనతోనో, సన్నివేశంతోనో, పాత్ర తోనో సంబంధాన్ని కలిగి ఉంటుంది.

ఈ జిల్లా నుండి వచ్చిన కథల్లో శీర్షిక వైవిధ్యాన్ని గమనించినట్లైతే ఈ క్రింది విభాగాలుగా విభజించవచ్చు

i. వస్తు గతమైన శీర్షిక
ii. పాత్ర గతమైన శీర్షిక
iii. భావగతమైన శీర్షిక
iv. సంఘటనా పరమైన శీర్షిక

## 4.2. వస్తు గతమైన శీర్షిక :

కథలోని వస్తువును ఆధారంగా చేసుకొని కథకు శీర్షికను ఖరారు చేయడం వస్తుగతమైన శీర్షికగా చెప్పబడుతుంది. ఈ శీర్షికలు చూడగానే పాఠకునికి కథలో దేని గురించి చెప్పదలుచుకున్నమో ఆ విషయం తెలుస్తుంది. శీర్షికల్లో ప్రధానమైనది కథా వస్తువే.

### 4.2.1. అమ్మ:

అమ్మ అనే పదానికి అర్థాన్ని చెప్పడం సాధ్యం కాని విషయం. అమ్మ రుణం తీర్చుకోలేనిది. అలాంటి అమ్మను వస్తువుగా స్వీకరించి అమ్మ గురించిన కథలను ఈ జిల్లా కథకులు తమ కథలకు శీర్షికలను నిర్ణయించడం జరిగింది.

కె వి నరేందర్ అమ్మ అనే ఒకే కాన్సెప్టుతో కథా సంపుటిని వెలువరించారు. దీనిలోని కథలు శీర్షికలను గమనించినట్లయితే వస్తువు మొత్తం అమ్మ చుట్టూనే తిరుగుతుంది. 'అమ్మ' కథలో భార్య స్వార్థపరత్వం, తల్లి అమాయకత్వాన్ని, 'అమ్మని పంచుకుందాం' కథలో కొడుకులు తల్లిని ఒక ఓటు బ్యాంకుగా చూసిన తల్లి మాత్రం కొడుకులను సమానంగా చూసిన వృత్తాంతాన్ని, 'అమ్మ రాసిన

ఉత్తరం' కథలో మదర్స్ డే ను జరపడానికి వచ్చే తమ పిల్లలకు గుణపాఠం చెప్పడం కోసం తల్లి తన బిడ్డలకు ఉత్తరాన్ని రాసిన ఇతివృత్తాన్ని చెప్పడం కనిపిస్తుంది. 'అమ్మ డైరీ లోంచి' అనే మరో కథలో అమ్మ పడిన బాధలు, సమస్యలను, సంతోషాలను తను డైరీ రూపంలో రాసుకున్న వైనాన్ని చిత్రికరించాడు. మదర్ 2000 కథ కూడా కె వి నరేందర్ రాసినది.

అందే వెంకట్రాజం 'మృత్యువును పిలిచినతల్లి' కథ, ఎనుగంటి వేణుగోపాల్ 'అమ్మానాన్న' పేరుతో కథా సంపుటిని వెలువరించారు. దానిలో 'అమ్మనై కరిగిపోతా, అమ్మ ఆవేదన, నాకు అమ్మ నీకు మమ్మీ, అమ్మ నేర్పిన పాట, అమ్మ నిర్ణయం, అమ్మనై లాలిస్తా' అనే కథలు ఉన్నాయి. బి.ఎస్.రాములు తల్లిసాలు పిల్లదు, పెరిక రాజు మా అమ్మ, కూతురు రాంరెడ్డి అమ్మ కథ, కాలువ మల్లయ్య 'అమ్మ మీద సొమ్ములు, మళ్లీ తల్లి ఒడిలోకి, నేలతల్లి కథలు'. పెద్దింటి అశోక్ కుమార్ కన్నతల్లి మొదలైనవి ఈ జిల్లా కథకులు అమ్మ కథ శీర్షికతో కథలను రాయడం జరిగింది.

### 4.2.2. నాన్న :

నాన్న తన పిల్లలకు ధైర్యం, తల్లి తర్వాత పిల్లల మంచిచెడులు చూసేది తండ్రి. అలాంటి తండ్రిని వస్తువుగా స్వీకరించి ఈ జిల్లా కథకులు కథలను రాశారు. కె వి నరేందర్ నాన్న పేరుతో ఒక కథా సంపుటిని వెలువరించారు. దీనిలో 14 కథలు ఉన్నాయి.ఈ కథలన్నీ నాన్నను ఇతివృత్తం గా చేసుకొని రాసినవే. నాన్న డైరీ, డాడీ డాడీ, నాన్నని పంచుకుందాం, నాన్న గది, నాన్న తప్పిపోయారు కథలు కనిపిస్తున్న కె వి నరేందర్ కథలు. పి.చంద్ 'ఓ తండ్రి కథ', పెద్దింటి అశోక్ కుమార్ 'నాయిన్న' కథ మొదలైన కథకులు నాన్న శీర్షికతో కథలను రాయడం జరిగింది

### 4.2.3. బంధుత్వ సంబంధ శీర్షికలు :

ఈ జిల్లాలోని ప్రజలు బంధుత్వాన్ని కలుపుకొని ఆప్యాయంగా పలకరించుకోవడం మనకు కనిపిస్తున్నది కుటుంబీకులు కావచ్చు ఇతర బంధుత్వాల శీర్షికలతో ఈ జిల్లా కథకులు కథలను రాయడం జరిగింది

కాలువ మల్లయ్య 'అమ్మమ్మ', రాజేందర్ జింబో 'తాతత్ర' కథ, సంకేపల్లి నాగేంద్ర శర్మ 'ఆంటీ, అక్క పిలుపు కథలు', ఎనుగంటి వేణుగోపాల్ 'కన్న కొడుకు' కథ, నేరెళ్ల శ్రీనివాస్ గౌడ్ 'అక్క' కథ, కె వి నరేందర్ 'కొడుకు నేర్పిన పాఠం', 'నానమ్మ', బి.ఎస్.రాములు రాసిన 'నానమ్మ' కథ, ఇంటి అల్లుడు', 'ఇల్లాలు' కథలు, కూతురు రాంరెడ్డి 'గుడుంబోని కొడుకు', ముదిగంటి పాపిరెడ్డి 'ఒక అక్క కథ', మొదలైన కథలు బంధుత్వం శీర్షికలతో వెలువడినవి.

### 4.2.4. పెండ్లి సంబంధ శీర్షికలు :

మానవుని జీవిత భాగంలో పెండ్లి అనేది ఒక భాగం.

కేవి నరేందర్ పెండ్లి అనే సింగిల్ కాన్సెప్టుతో నాతిచరామి కథాసంపుటి వెలువరించాడు ఈ సంపుటిలోని కథలు అయినప్పటికీ పెండ్లి సంబంధం శీర్షికలను పెట్టకుండా కథలను రాశాడు

ఈ సంపుటిలో 'నాతిచరామి' అనే కథ లేకపోయినా సంపుటి శీర్షికకు పెళ్లి సంబంధం శీర్షికను తగిలించడంతో ఆకర్షణకు లోనై పాఠకుల్ని చదివించే విధంగా కనిపిస్తుంది

రేగులపాటి కిషన్ రావు 'రచయిత భార్య', సంకేపల్లి నాగేంద్ర శర్మ ఎంగేజ్మెంట్, రేగులపాటి విజయలక్ష్మి తిరగబడిన భార్య, కాలువ మల్లయ్య దొర గారి భార్య, అందె వెంకట్రాజం పెళ్లి సంబరం, భార్య రాక్షస చేష్టలు, పాముల వాండ్ల పెండ్లికి విచిత్ర వర దక్షిణ, పసివాని మూడోపెళ్లి, బి.ఎస్.రాములు ఇల్లాలు, కాలువ మల్లయ్య బాల ముత్తయిదువలింకా ఉన్నారు, ఊరి ముత్తైదువ మిద్దె భూమక్క, గుండె డప్పు కనకయ్య మనువు గాడి పెండ్లి.

### 4.2.5. వృత్తి సంబంధ కథ శీర్షికలు :

కథలో స్త్రీ జీవిత చిత్రణ, దళిత, మైనారిటీ మరియు ప్రాంతీయతతో పాటు వృత్తుల జీవనాన్ని కూడా చిత్రించడం జరిగింది. వృత్తుల నేటి జీవన స్థితి, సామాజిక విషయాలను కథల్లో చూపించడం వాటితో పాటు ఆ కథలకు వృత్తులకు సంబంధించిన శీర్షికలను పెట్టడం కనిపిస్తుంది.

వ్యవసాయం – కాలువ మల్లయ్య భూమి గాయం, నేలతల్లి, బెజ్జారపు వినోద్ కుమార్ మట్టి జీవితాలు, పెనగంటి వేణుగోపాల్ బీడు భూమి, కూతురు రాంరెడ్డి భూమి, నేరెళ్ల శ్రీనివాస్ గౌడ్ అన్నదాత, ముంబై రైతు, జూకంటి జగన్నాథం నారుమడి.

గౌడ్– కల్లు మండువ నేరెళ్ల శ్రీనివాస్ గౌడ్

కటిక– కటికొల్లు కె వి నరేందర్

మంగలి– క్షౌరశాల నేరెళ్ల శ్రీనివాస్ గౌడ్

సాకలి– సాకలి లింగవ కాలువ మల్లయ్య

కుమ్మరి – ఐరేని కుండలు మలయశ్రీ ఇత్తడి కుండలు నేరెళ్ల శ్రీనివాస్ గౌడ్ కాగు బొత్తా పెద్దింటి అశోక్ కుమార్

ఇవే కాకుండా డా.సి జిల్లా కథకులు ఈ కథలోని వస్తువును తీసుకుని శీర్షికను నిర్ణయించడం జరిగింది.

### 4.2.6. చదువు సంబంధ శీర్షికలు :

బి.ఎస్.రాములు బడి, చదువు కథలు, పెద్దింటి అశోక్ కుమార్ అనగనగా ఒక పేదబడి కథ, గుండెడప్పు కనకయ్య అక్షరాల బంగారయ్య, అందె వెంకటరాజము 'ప్రాథమిక ఉపాధ్యాయునికి సాష్టాంగ నమస్కారం చేసిన జిల్లా విద్యాధికార', 'అధ్యాపకుల ద్వంద్వ యుద్ధం', 'గడుసరి విద్యార్థి', 'బడిపంతుళ్ల విచిత్ర శిక్షలు', 'ఉపాధ్యాయుల ట్రైనింగ్‌లో అభ్యసన పాఠాల వింతలు'', 'పరమ దుర్మార్గుడైన విద్యార్థి,' 'అంగడి బడి', 'పూజ్య గురువును అవమానించిన ఫలం', రేగులపాటి విజయలక్ష్మి సర్కార్ బడి, కాలువ మల్లయ్య అక్షరాస్యత కథలు

### 4.2.7. విప్లవ సంబంధ శీర్షికలు :

తెలంగాణ ప్రాంతం సీమాంధ్రుల పాలనలో చాలా వెనుకబడింది ఇక్కడి ప్రజలకు వెనుకబాటుతనం వలస ఆంధ్రులకు వరమైంది ఇక్కడి భూమి జాగల అక్కడే సిరి సంపదలు మారాయి వనరులపై పట్టు బిగించిన చేయి ఈ ప్రాంతం పాలకుల్ని సైతం ధృతరాష్ట్రుడు గా మార్చింది ఆకలి నీ అందుకోవడం ని నేర్పుతుంది అందులో లో లో భాగంగానే ఇక్కడ అ పోరాటాలు విలసిల్లాయి ఎల్లారెడ్డి కర్ర తెలంగాణ చౌక్ 2011 కుంట 05 వలస ఆంధ్రుల పాలన ఒకవైపు తెలంగాణ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తుంటే ఇక్కడి దొరల పాలన ప్రజలను మరింత అనగా తొక్కడం చేసింది ఆ సమయంలోనే పోరాటం మొదలైంది ఈ పోరాటాలను వస్తావుగా స్వీకరించి వివిధ పోరాటం కథ శీర్షికలతో కథలను రాయడం జరిగింది

యుద్ధం పేరుతో కె వి నరేందర్ కథా సంపుటిని రాశారు దొర గారి గడి భస్మాసుర హస్తం కాలువ మల్లయ్య పి చందు రాసిన నీళ్ల కోసం భూ నిర్వాసితులు జూన్ తెలంగాణ తల్లి ఆడెపు లక్ష్మీపతి రాసిన బంద్ కదా పంజాబ్ పంజాల జగన్నాథం చేదు జ్ఞాపకం కూతురు రామ్ రెడ్డి ఇ పోరుబాట పెద్దింటి అశోక్ కుమార్ రేపు మాపు అను ఒక విడాకుల కథ రక్తం మరకలు ఉన్న 100 నోట్లు కాలువ మల్లయ్య దొర గారి గారి భస్మాసుర హస్తం యుద్ధభూమి కె వి నరేందర్ దొర మల్లచ్చిందు

### 4.3. పాత్ర గతమైన శీర్షికలు :

కథలు ప్రధాన పాత్రగా ఉన్న పేరునే శీర్షికగా పెట్టడం కూడా కథకుల కథల్లో కనిపిస్తుంది పాత్ర శీర్షిక చూడగానే ఈ కథలో ఈ పాత్ర ప్రధానంగా ఉంటుందని ఆలోచనతో చదవడం ప్రారంభిస్తారు ఈ పాత్ర ప్రత్యేకత ఏంటి దీనిని శీర్షికగా ఎందుకు పెట్టడం జరిగిందని కుతూహలం పాఠకుని మదిలో కలుగుతుంది కథను చదివితేనే పాత్ర విశేషం గురించి పాఠకునికి తెలుస్తుంది అలాంటి పాత గతమైన శీర్షికలు ఈ జిల్లా కథకుల కథలు కం పెట్టడం జరిగింది

భూమదుపెద్దింటి అశోక్ కుమార్ రాజయ్య మజిలీ జూకంటి జగన్నాథం దొరుంచుకున్న దేవక్క బర్రె షఫీ బుక్ స్టాల్ కె వి నరేందర్ కాటమయ్య నేరెళ్ల శ్రీనివాస్ గౌడ్ మన రాజయ్య కూతురు రామ్ రెడ్డి సాకలోళ్ళ లింగవ్వ ద్రౌపది మడేలయ్య మనసు మస్కట్ మల్లయ్య కాలువ మల్లయ్య ముసల్దాని ముల్లె ఆడెపు లక్ష్మీపతి మాతంగి దాసు అక్షరాల బంగారయ్య గుండె దప్పు కనకయ్య దున్నపోతుల మల్లయ్య పటేల్ పశువుల గాల్చేటివీర మల్లయ్య కుర్రోడు అలుప సంతోషి నాగయ్య మిద్దె భూమక్క కాలువ మల్లయ్య రాజవ్వ కొడుకు నల్లాల లక్ష్మీరాజం గాజుల ఎల్లయ్య సుబ్రహ్మణ్యం దవాఖాన సర్కస్ మోహన్ రెడ్డి హోటల్ జింబో చంద్రకళ అమీనా రేణా చైతన్య ప్రకాష్ ఉమా దేవి కథ రేగులపాటి కిషన్ రావు సుజాత

## 4.4. భావ గతమైన శీర్షికలు :

కథ చదివిన తర్వాత కలిగే అనుభూతినో లేక భావాన్నో తీసుకొని ఆ కథకు పేరు పెట్టడం భావపరమైన శీర్షికలు. కథలకి పెట్టే పేరు ముందుగానే దానిలోని వస్తువు పాఠకునికి వివరించకుండా ఆ విధంగా అని కథ శీర్షికకు, కథా వస్తువుకి సంబంధం లేకుండా ఉండకూడదు. కథ శీర్షికను చూడగానే అర్థమైనా కాకపోయినా ఆ కథ చదివేలా ప్రోత్సహించే విధంగా ఉండాలి. అలా ఆ కథ చదివినప్పుడు దానిలోని భావాన్ని అర్థం చేసుకుంటే ఆ శీర్షిక కూడా అర్థమవుతుంది. కొన్ని కథల శీర్షికలు చాలా పెద్దగా ఉంటాయి అవి కథలోని భావాన్ని సులభంగా అర్థం చేసుకునే విధంగా పెట్టడం జరుగుతుంది కానీ కొన్ని కథల శీర్షికలు చిన్నగా ఉన్నప్పటికీ దానిలోని భావాన్ని అర్థం చేసుకోవచ్చు ఈ విధమైన భావాంతర్గత, భావ బాహ్య శీర్షికలు ఈ జిల్లా కథకుల కథలకు కనిపిస్తాయి

ఈ జిల్లా నుండి వలసలు ఎక్కువగా వెళుతుంటారు కనుక వలస ఆధారంగా చేసుకునే శీర్షికలను పెట్టడం కనిపిస్తుంది వలస బతుకులు అనే శీర్షికతో ఒక కథా సంపుటిని పెద్దింటి అశోక్ కుమార్ వెలువరించారు దీనిలోనే ప్రత్యేకత కూడా అ విదేశాలకు వలస కూలీలుగా వెళ్ళిన వారి దీనావస్థను ఒక్కో వస్తువును తీసుకొని కథలను రాశాడు కన్నతల్లి వలస బతుకులు నాయనా

బంగారు వడ్డీ మొదలైన కథలు లు వలస ను తెలుపుతున్నాయి వలస పక్షి కథ కూడా అదే కోవలోకి వస్తుంది.

## 4.5. సంఘటన పరమైన శీర్షికలు:

స్వభావ సంబంధమైన శీర్షిక; అందె వెంకటరాజము పిసినిగొట్టు భూస్వామి.

## 4.6. ఇతర భాషా సంబంధ శీర్షికలు :

ఈ జిల్లా కథకులు ఇతర భాష సంబంధమైన శీర్షికలు కూడా తమ కథలకు నిర్ణయించడం జరిగింది. బ్రిటీష్ ప్రభుత్వ పాలనా ప్రభావం కరీంనగర్ జిల్లాపై అంతగా లేకున్నా అంతర్జాతీయ భాషగా గుర్తింపు పొందిన ఆంగ్ల పదాలతో ఇక్కడి కథకులు తమ కథలకు ఆంగ్ల భాష శీర్షికలను ఇచ్చారు.

సంకేపల్లి నాగేంద్ర శర్మ – ఎంగేజ్మెంట్, ఆంటీ, రిసెప్షన్, హౌస్ వైఫ్, ప్రమోషన్, వాకింగ్ ట్రబుల్స్, జబర్దస్తి.

రేగులపాటి విజయలక్ష్మి – ఫంక్షన్

బి.ఎస్ రాములు – రియల్ ఎస్టేట్,

ఎనుగంటి వేణుగోపాల్ – సీక్రెట్, ట్రిక్, ఐడియా, వెయిట్ అండ్ సీ, ఏ దునియా దేకో జరా, హై 'టెక్కు' అమ్మాయి.

జింబో — సర్కస్ మోహన్

బి.వి.ఎన్. స్వామి — చావు ప్యాకేజి.

గుండె డప్పు కనకయ్య – బయోగ్రఫీ కు చివరి లేఖ

బెజ్జారపు వినోద్ కుమార్ – అటాచ్మెంట్, నో మెషిన్ డే

పెద్దింటి అశోక్ కుమార్ – కంగ్రాట్స్

కె వి నరేందర్ – మదర్ 2000, ఏ బి సి డి, సూపర్ కిడ్, సిటీ, విలేజ్, షఫీ బుక్ స్టాల్, చిన్ని ఆర్ట్స్, డెలివ,రీ డాడీ డాడీ, మ్యాచ్ ఫిక్సింగ్, డియర్ ఫా, వై 3 కె, వీకెండ్,

### 4.7. విచిత్ర శీర్షికలు :

పెద్దింటి అశోక్ కుమార్ జిద్దు, ఆట కోయిల పోరడు,తండ్లాట, ఇనుప ముక్కు కాకులు., పి.చంద్ జెడ్తి.

ఈ విధంగా ఈ జిల్లా కథకులు తమ కథలకు నిర్ణయించుకున్న కథా శీర్షికలు ప్రత్యేకంగా కనిపిస్తాయి. పరాయి పాలనా ప్రభావం, పరభాషల ప్రభావం ఈ కథాశీర్షికల్లో చూడవచ్చు. అంతే కాకుండా మానవ సంబంధాలకు విలువనివ్వడంతో పాటు ఆ బంధుత్వాలను శీర్శికలుగా నిర్ణయించారు. పాత్రాగతమైన శీర్షికలు, భావ గతమైన శీర్షికలు చాలానే కనిపిస్తునాయి.

# అధ్యాయం -5

# కరీంనగర్ జిల్లా కథాసాహిత్యం –సమకాలీన అంశాల ప్రభావం

# అధ్యాయం – 5

# కరీంనగర్ జిల్లా కథాసాహిత్యం – సమకాలీన అంశాల ప్రభావం

## 5.1. సమకాలీన అంశాలు :

ఒక దశ నుంచి మరోదశకు పరిణామం చెందే క్రమాన్ని తెలుసుకోవడం, అర్థం చేసుకోవడం, మరోమలుపు తీసుకోవడం కోసం విశ్లేషణలు అవసరం. జీవితంలోనైన, సమాజంలోనైనా, సాహిత్యంలోనైనా ఇది ఉపయోగకరమైన అంశం. కాలం నిత్యం చలనశీలమైనది కావున సాహిత్యం కూడా దానికనుకూలంగా మారుతూ వచ్చింది. సాహిత్యంలో 1991 నుండి 2010 మధ్య కాలానికి ప్రత్యేక స్థానం ఏర్పరచుకుంది. ఈ ద్వి దశాబ్ది కాలంలో వచ్చినంత కథాసాహిత్యం మరే కాలంలో వెలువడలేదని చెప్పవచ్చు. 1990 నాటికి జాతీయంగా, అంతర్జాతీయంగా వచ్చిన మార్పులు తర్వాతి 20 సంవత్సరాల కాలాన్ని ఎంతో ముందుకు నడిపించేలా చేసాయి. ఈ ఇరవై సంవత్సరాల కాలంలో సమాజంలో వచ్చిన సమకాలీన అంశాలను గమనించినట్లైతే కింది విధంగా కనిపిస్తాయి.

- ❖ ప్రపంచీకరణ ప్రారంభం. LPG గా పేరొందిన గ్లోబలైజేషన్ సమాజ జీవనంలోకి, వ్యక్తి జీవితంలోకి వచ్చింది. అన్ని రంగాలపై తన ప్రభావాన్ని చూపింది.
- ❖ గ్రామ జీవనంపైన రాజకీయాల ప్రభావం ఎక్కువైంది.
- ❖ రైతుల బాధలు, వ్యవసాయం లాటరిగా మారింది. అప్పుల ఊబిలోకి రైతు చేరిపోవడంతో ఆత్మహత్యలు పెరిగాయి.
- ❖ వలసలు ఎక్కువగా పెరిగాయి.
- ❖ ప్రపంచీకరణ నష్టాలను మిగిల్చింది. వస్తు వ్యామోహం పెరిగిపోయింది. నిరుద్యోగం విపరీతంగా పెరిగింది.
- ❖ చిన్న చిన్న పరిశ్రమలు మూతపడ్డాయి.

- ❖ డబ్బు వ్యామోహం పెరిగి స్త్రీ పురుష సంబంధాలలో చాలా మార్పులు వచ్చాయి.
- ❖ బాల కార్మిక వ్యవస్థ పెరిగింది.
- ❖ దళిత, స్త్రీ వాదాలు ఉద్భవించాయి.
- ❖ 1991 నాటి ఆర్థిక విధానాలు సమాజంలోని మానవ జీవితంపై తీవ్రమైన ప్రభావం చూపాయి.
- ❖ సాంకేతికాభివృద్ధి పెరిగిపోయింది. దానితో లాభ నష్టాలు సమానంగా బేరీజు వేయవచ్చు.
- ❖ ఉద్యమాలు జరిగిన సందర్భాలు.

ఇవే కాకుండా ఇంకా చాలా రకాలైన అంశాలు ఈ జిల్లా కథాసాహిత్యంపై ప్రభావాన్ని చూపాయి.

## 5.2. ప్రపంచీకరణ :

మానవుని మనుగడ కాల క్రమంలో అనేక మార్పులకు లోనవుతుంది. నేటి మానవుడు విశ్వమంతా తన ఉనికిని చాటుకుంటున్నాడు. వివిధ కాలాల్లో పరిస్థితులకు అనుగుణంగా తన జీవనశైలిని మార్చుకుంటున్నాడు. ఈ పరిణామ క్రమంలో ఆధునిక దీన్నే మానవుని జీవితంపై తనదైన ముద్రను వేసినటువంటిది. ప్రస్తుతం అత్యంత చర్చనీయమైన అంశం 'ప్రపంచీకరణ' దీనినే 'గ్లోబలైజేషన్(Globalization)' అని ఆంగ్లంలో పిలుస్తున్నారు. నేడు స్వేచ్ఛా వాణిజ్య విధానాన్ని ప్రపంచీకరణగా పేర్కొంటున్నారు.

18వ శతాబ్దంలో వచ్చిన పారిశ్రామిక విప్లవం ప్రపంచీకరణకు దారి తీసింది. యూరప్ దేశాలలో సహజ వనరులు సాంకేతిక పరిజ్ఞానం మిగతా ప్రపంచ దేశాలకంటే ఎక్కువ. తత్ఫలితంగా యూరప్ దేశాలు వలసలను స్థాపించాయి. ఈ వలసలు బలపడడానికి 18వ శతాబ్దంలో పారిశ్రామిక విప్లవం మరొక ముఖ్య కారణం. పారిశ్రామిక విప్లవం రావడంతో ప్రపంచ దేశాల్లో రాజకీయ, సామాజిక, సాంస్కృతికంగా ముఖ్యంగా ఆర్థిక పరమైన విషయాలలో గణనీయమైన మార్పులు చోటుచేసుకున్నాయి.

రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో పలు మార్పులు చోటు చేసుకున్నాయి. మారిన ప్రపంచ ఆర్థిక వ్యవస్థను పునర్నిర్మాణం చేయవలసిన అవసరం ఏర్పడింది. ఈ ఆర్థిక వ్యవస్థను చక్కదిద్దడానికి ప్రపంచ బ్యాంకు, అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థలు ఏర్పడ్డాయి. ప్రస్తుతం ప్రపంచీకరణ విధానాలు అమలు పరచడంలో ఆ రెండు ప్రముఖ పాత్ర పోషిస్తున్నాయి.

దేశాల మధ్య వాణిజ్య అవరోధాలను తొలగించడానికి 1947లో గాట్ (జనరల్ అగ్రిమెంట్ ఆన్ టారిఫ్స్ అండ్ ట్రేడ్) అనే అంతర్జాతీయ సంస్థ ఏర్పడింది. దీనికి ముందు 1940 నుండి అంతర్జాతీయ వాణిజ్య సంస్థ (ఇంటర్నేషనల్ ట్రేడ్ ఆర్గనైజేషన్ – ఐ.టి.ఓ) ఏర్పడింది. ఇది ఐక్యరాజ్యసమితి రక్షణ కింద ఉండేది. అంతర్జాతీయ వాణిజ్యం, ఉద్యోగ నియమాలు, వ్యాపార లావాదేవీలు వంటి అంశాలు దీని పరిధిలోకి వచ్చేవి. అయితే అమెరికా వ్యాపార వర్గాలు ఒత్తిడి తీసుకురావడంతో అమెరికా సేనెట్ అంతర్జాతీయ వాణిజ్య సంస్థను రద్దు చేయించగలిగింది. దాని స్థానంలో గాట్ ఏర్పడటానికి దోహదం చేసింది. ఈ గాట్ పదకొండు విడతల చర్చల ఫలితంగా గాట్ స్థానంలో 1995 జనవరి1న (డబ్ల్యు.టి.ఓ.) ఏర్పడింది. దీనిలో మొదట 126 దేశాలు సభ్యత్వం తీసుకున్నాయి. నేడు డబ్ల్యు.టి.ఓ. కిందనే 99% అంతర్జాతీయ వాణిజ్యం

1980వ సంవత్సరం నాటికి అమెరికాలో ఆర్థిక మాంద్యం, నిరుద్యోగం ప్రబలిపోయింది. ప్రజల జీవన ప్రమాణాలు చితికిపోయాయి. దాని ఆర్థిక వ్యవస్థ సంక్షోభంలో పడింది. అయినప్పటికీ అమెరికా అప్పటికే గాట్ సంస్థ సభ్యుల్లో మిక్కిలి బలీయమైన దేశంగానే కాక ఇతర సభ్యదేశాలకు నాయకత్వం వహించే విధంగా తయారైంది. ఆ ఆర్థిక సంక్షోభం నాటికే అమెరికా శాస్త్ర, సాంకేతిక రంగం, వ్యవసాయరంగం మరియు సేవారంగాలలో బలీయంగా ఉండేది. వీటి ద్వారా ఆర్థిక సంక్షోభం నుండి బయటపడడానికి 1982లో జరిగిన గాట్ ఒప్పందం చర్చలకు కావల్సిన అజెండాలో చేర్పించడానికి అమెరికా అనేక సూచనలు చేసింది. ఆ సూచనలన్నీ తనకనుకూలమైనటువంటివే. మొదట అనేక దేశాలు అమెరికా సూచించిన అంశాలను వ్యతిరేకించినప్పటికీ తరువాతి కాలంలో అమెరికాకు ఆ దేశాలకు తలవంచక తప్పలేదు. 1982లో అమెరికా సూచించిన అంశాల్ని అజెండాలో చేర్పించడానికి అమోదం తెలిపాయి.

"ప్రపంచీకరణ అనేది గత పది సంవత్సరాలుగా లాటిన్ అమెరికా దేశాల్లో అమలు జరుగుతున్న రాజకీయ ప్రక్రియ" (శ్రీనివాస్, కె. 2002 : పుట :47). ఈ అంశాలపై 1986వ సంవత్సరం నుండి డంకెల్ ప్రతిపాదనపై చర్చలు జరిగాయి. 1994 సంవత్సరానికి చర్చలు ఫలించాయి. 1994 డిసెంబర్ లో దాదాపు 120 దేశాలు డంకెల్ ప్రతిపాదనల ఒప్పందాలపైన సంతకాలు చేశాయి. 1995 జనవరి 1న నుంచి గాట్ స్థానంలో డబ్ల్యూ.టి.ఓ. ఏర్పడంతో ఉదారవాద ఆర్థిక సంస్కరణలు అమలులోకి.. రావడంతో వివిధ దేశాల మధ్య స్వేచ్ఛా వాణిజ్య విధానం తలెత్తింది. దానిని నేడు అందరు ప్రపంచీకరణగా పేర్కొంటున్నారు.

"ప్రపంచీకరణ చరిత్రలో ఆహార సేకరణ దశ తాలూకు వలస ప్రస్థానాలు ప్రారంభమైనప్పటి నుండి గ్లోబలైజేషన్ చరిత్ర ప్రారంభమైంది. బౌద్ధం ఆహార సేకరణ దశ నుండి స్థిర జీవితానికి పౌర సమాజాన్ని తీర్చిదిద్దడంలో మహోన్నత పాత్రను నిర్వహించింది. ఈ క్రమంలో 'బహుజన హితాయి బహుజన సుఖాయ' దృక్పథంతో ప్రపంచంలోనే మొట్టమొదటి సారిగా వసుధైక కుటుంబ భావనతో 'గ్లోబలైజేషన్'ను బౌద్ధం సిద్ధాంతీకరించింది. బుద్ధం శరణం గచ్ఛామి, సంఘం శరణం గచ్ఛామి, ధర్మం శరణం గచ్ఛామి అనేవి గ్లోబలైజేషన్ మూలసూత్రాలు. వీటితోపాటుగా క్రీస్తు క్రైస్తవం, మహమ్మద్ ప్రవక్త ఇస్లాం కూడా ప్రపంచీకరణగానే పేర్కొన్నారు" (రాములు, బి.యస్. 2008 : 21). ప్రపంచీకరణ అంటే విశ్వవ్యాప్తీకరణగా పేర్కొంటున్నారు.

### 5.2.1. ప్రపంచీకరణ నిర్వచనాలు :

ప్రపంచీకరణ అనే పదం ప్రాచీన నిఘంటువులలో లేదు. ఆధునిక కాలంలో 1990 తర్వాత వచ్చిన నిఘంటువులలో ఈ పదం కనిపిస్తుంది. నిఘంటువులలో 'GLOBAL' అనే పదానికి తెలుగులో 'అంతర్జాతీయత, గోళకార, భౌగోళిక ప్రపంచ వ్యాప్తం' అనే అర్థాలున్నాయి. 'GLOBALIZATION' అనే పదానికి 'గ్లోబలీకరణ, ప్రపంచీకరణ, భౌమీకరణ, భౌగోళికరణ, విశ్వకరణ, విశ్వవ్యాప్తీకరణ' అనే అర్థాలున్నాయి. 'గ్లోబలైజేషన్' అనే ఆంగ్ల పదాన్ని అనేక మంది పలు విధాలుగా నిర్వచించారు.

"తమ ప్రయోజనాలకు అనుగుణంగా వర్ధమాన దేశాల ఆర్థిక, రాజకీయ విధానాన్ని రూపొందించడానికి సంపన్న దేశాలు అనుసరిస్తున్న వ్యూహమే గ్లోబలైజేషన్".(గుడిపాటి.: 2002; పుట: 2).

"ఉత్పత్తి కారకాలకు ప్రపంచవ్యాప్తంగా సంపూర్ణమైన గమనశీలతను ఏర్పరచడమే ప్రపంచీకరణ" (సాయిబాబ, పి.సి.: 2000; పుట : 57).

"ప్రపంచంలోని అన్ని మార్కెట్లనూ గ్లోబల్ మార్కెట్ అనుసంధానం చేస్తుంది. అన్ని సంస్కృతుల్ని గ్లోబల్ సంస్కృతిగా అనుసంధానం చేయడం జరుగుతుంది. అనుసంధానం గ్లోబలైజేషన్‌లో ప్రధానమైన ఫీచర్"(శ్రీనివాస్, కె.: 2002 ; 47). అని నిర్వచించారు. ఈ నిర్వచనాలను గమనిమ్చినట్లైతే ప్రపంచీకరణ ఆర్థికపరమైన, వాణిజ్యపరమైన విధానాలతో పాటు రాజకీయ, సామాజిక, సాంస్కృతిక అంశాలను కూడా ప్రపంచీకరణ ప్రభావితం చేసింది.

### 5.2.2. కథల్లో ప్రపంచీకరణ :

ప్రపంచీకరణ వలన లాభాల కన్నా నష్టాలే ఎక్కువగా కనిపిస్తున్నాయి. ఉన్నత వర్గాల జీవన ప్రమాణాలు పెరిగాయి. పేదవారు మరింత పేదవారుగా మారారు. సాంకేతిక విజ్ఞానం పేరుతో గ్రామాల్లోని ప్రజల పరిస్థితి దయనీయంగా మారింది. వృత్తుల విషయానికొస్తే సాంకేతికతతో వీటికి విధ్వంసం ఏర్పడింది. చిన్న చిన్న పరిశ్రమలు మూతపడ్డాయి. ఈ రంగం ఆ రంగం అని కాకుండా ప్రతి రంగంలో కూడా ఈ ప్రపంచీకరణ ప్రవేశించి ప్రజలను చిన్నాభిన్నం చేసింది.

ప్రపంచీకరణ ప్రభావం 2000 తర్వాత ప్రజాజీవితంలోకి మరింత ఎక్కువగా ప్రవేశించడానికి ప్రధానమైన గుర్తు భారీగా పెరిగిపోయిన అన్ని అవసరాలకు యంత్రాలు, సెల్‌ఫోన్ వాడకం. ఇది సమాజంలో మానవ సంబంధాల మధ్య పైకి కనిపించకుండానే విపరీతమైన అలజడికి కారణమయిందనే విషయాన్ని ఈ జిల్లా కథకుల కథల్లో గమనించవచ్చు.

కాలువ మల్లయ్య రాసిన 'ఎంగిలి చేత్తో' కథను గమనించినట్లైతే ప్రపంచీకరణ వలన ఊళ్ళోకి యంత్రాలు ప్రవేశించి ప్రజలను ఏ విధమైన ఇబ్బంధులకు గురిచేసిందో తెలుపుతున్న కథ.

వరి కల్లం ఊడిస్తే వచ్చిన వరిధాన్యంతొ బతికే దుబ్బమ్మ జీవితం కనిపిస్తుంది. అది క్రమంగా హార్వెస్టర్ లాంటి యంత్రాలు రావడంతో వరి కల్లం వేయడం తగ్గిపోయింది దానితో దుబ్బమ్మ జీవితం దుర్భరమైంది.

ఈ ప్రపంచీకరణ వృత్తులను చేసుకొని బ్రతికే వారి జీవితాల్లోకి పోయి వారి జీవితాలను చిన్నాభిన్నం చేసాయి. ప్రపంచీకరణ వృత్తులను ఏ విధంగా కష్టాల్లోకి నెట్టిందో ఆ వైనాన్ని ఈ జిల్లా కథకులు తమ కథల్లో చక్కగా చిత్రికరించారు.

పరిశ్రమలు పెరిగిపోయి అక్కడి నుండి వెలువడే కలుషిత వాయువులు, జలాలు ఇక్కడి భూగర్భ జలాల్లోకి చేరేలా చేస్తున్నారు. దాని ద్వారా మనకు నీటి కాలుష్యం, వాతావరణ కాలుష్యం ఏర్పడి అనేక రోగాలు వస్తున్నాయి. వాణిజ్య పంటలతో తిండిగింజలను, కార్పోరేటు వ్యవసాయంతో స్వంత భూములపై హక్కులను పోగోట్టుకుంటున్న రైతుల గోసను కల్తీ మందులను ఉపయోగించి అవి పనిచెయ్యకపోవడంతో ఆత్మహత్య చేసుకున్న రైతు జీవిత నేపథ్యాన్ని ఇతివృత్తంగా తీసుకొని జూకంటి జగన్నాథం 'రాజయ్య మజిలి' కథను రాసారు. ఈ కథలో ఆ సంవత్సరం తనకున్న రెండు ఎకరాలతోపాటు భూమి ప్రక్కనున్న నాలుగు ఎకరాలు కౌలుకు తీసుకుని పత్తి పంట వేశాడు. మంచిగానే మొలచింది. పెరిగి పెద్దదై మొగ్గకు వచ్చి కాయలు పట్టింది అంతే! అద్దె పురుగు చేనంతా పట్టింది. పూవులు కాయలు తెల్లారసరికే రాలిపోతున్నాయి. వర్ధన్నపేటకు పోయి ఎరువులు పురుగుల మందులు తెచ్చి మూడు నాలుగు సార్లు వేశాడు. పురుగు చావాలనీ కొట్టాడు. వేసిన ఎరువుకు పత్తి నిట్ట నిలువునా పెరిగింది. కానీ పురుగు చేనంతా రోజురోజుకూ ఎక్కువ సాగింది. "పత్తి చేనుకు 'లగోడి' పదిహేను వేల వరకూ అయ్యింది. మొదటిసారి అటుపెట్టి ఇటుపెట్టి పత్తి ఏరితే ఆరు ఎకరాలకు కలిపి నూట ఇరవై క్వింటాళ్ళు రావల్నుకుంటే పదమూడు క్వింటాళ్ళు అయ్యాయి. ధర పద్దెనిమిది వందలు క్వింటాలుకు పలికింది. అమ్మిన పత్తిని బాకీ కిందికి సేటు జమ కట్టమన్నాడు. శనగలు. బుక్కి చెర్ల చేతులు కడుకున్నట్లయింది. అరవై వేలదాకా అప్పు అయ్యి కూచుంది.. సంక్రాంతి తర్వాత పత్తిమీద ఆశతో బిడ్డ పెండ్లి పెట్టుకుంటే పంట నోట్లే మన్నుకొట్టింది. మూడు చొప్పున మిత్తితోపాటు అప్పు తీర్చడం బతికివుంటే తీర్చడం వల్ల కాదు. కళ్ళలో నీళ్ళూ

తిరుగగా మిగిలిన అరలీటరు మోనోక్రోటపాస్ మందును తీసుకుని మొండి ధైర్యంతో ముందుకు నడిచాడు" (జగన్నాథం, జూకంటి. 2004 : పుట : 81). ఈ విధంగా పంటలువేస్తే కల్తీ మందులతో ఉపయోగం లేక, మద్దతు ధర రాక, చేసిన అప్పులు తీరక ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి వచ్చింది. ఇదే విధంగా కాలువ మల్లయ్య 'నేలతల్లి', నేరేళ్ళ శ్రీనివాస్ గౌడ్ 'అన్నదాత, చెరువు' మొదలైన కథల్లో ఈ ప్రపంచీకరణ ద్వారా నష్టపోయిన రైతుల బాధలను చక్కగా కళ్లకు కట్టినట్లుగా చూపించారు.

ఆర్థిక సంస్కరణలు కూడా చేనేత వారికి ఇంకా నష్టం కలగజేశాయి. నూలు, రంగుల ధరలు అమాంతంగా పెరిగిపోయాయి. చేనేత పనివారికి నూలు సేకరించడం. కూడా కష్టమైపోయింది. ఎగుమతులు పెరగడం వలన నూలు కండె ధరలు ఆకాశం మందటం చేత, మాస్టర్ వీవర్లు ఉత్పత్తిని నిలిపివేయుటలో చేనేత కార్మికులు ఆత్మహత్యలు చేసుకోవటం మొదలుపెట్టారు. ధరలు తగ్గించటం బదులు అందరికీ మగ్గాలిస్తామన్న ప్రభుత్వ విధానం నిష్ఫలం అయింది.

ప్రపంచీకరణ వలన వస్త్రాలకు, సౌందర్య దృక్పథానికి అర్థమే మారిపోయింది. ఫ్యాషన్లు, మోడలింగ్ ఇలాంటి వన్నీ సాంప్రదాయక దుస్తుల పట్ల విముఖత కలిగించి, వ్యామోహం పెంచుతూ ఉండడం కూడ, విదేశీ వస్త్రాలకు గిరాకి రావటానికి కారణమవుతుంది. ఈ అంశాలను తీసుకొని మలయశ్రీ 'ఎవరో వస్తారనీ' అనే కథలో "మన చేనేత బట్టలు అందమైనవే.. నాణ్యమైనవే అయితే అంతకు నాణ్యమైనవి మన్నికకలవి చౌకగా లభించే మిల్లు వస్త్రాలతో ఈ మిడిమేలపు కాలం వచ్చె. చేనేత పరిశ్రమకు ప్రమాదం తెచ్చె" (మలయశ్రీ. 2006 : పుట : 116). ఈ విధంగా ప్రపంచీకరణ ప్రభావంతో కొట్టుమిట్టాడుతున్న దశలో ప్రభుత్వం ఆదుకోకపోగా, చేనేత పనివారిని తమపై ఆధారపడవద్దని చెప్పడం వ్యాపారమంతా కార్పోరేట్ సంస్థలకు అప్పజెప్పడమే అవుతుంది.

ప్రపంచీకరణ ప్రభావంతో కాంట్రాక్ట్ వ్యవస్థ వచ్చి చెరువులను గుత్తకు తీసుకుని మత్స్యకారులు పెంచుకునే చేపలపై ఆధిపత్యం ఎలా చెలాయిస్తుందో తెలిపే కథ కాలువ మల్లయ్య రాసిన 'పేగుమాడుతున్న వాసన' కథలో "బెస్త కొమురయ్య బాగ సంబరపడుతున్నదు పట్నం

నుంచి మోటర్లు ఏసుకొని మనుషులత్తరు వాళ్ళు చక్కగా చెరువు దగ్గరికే పోతరు. అగ్గోసకు గుత్తపట్టి చేపల్ని లారీళ్లల్ల తీసుకోపోయి పట్నం అమ్ముకుంటారు. కష్టం మనోల్లది లాభాలు వాళ్లవి... ఇది వరకు మనూల్లే చేపలమ్ముకున్నట్టు కాదు. అమ్మెటోల్లపని వోతది. మనూరి చెరువు చేపలు మనూరోల్లకే దొరుకుడు కష్టమైతది.." (మల్లయ్య, కాలువ. 2010 : పుట: 279). ఈ కథలో ప్రపంచీకరణ ప్రభావం వల్ల మన ఊరి చేపలే మనకు కాకుండా పోయే స్థితిని వివరించాడు.

వస్తువ్యామోహంలో తమ నుంచి తాము తప్పిపోయిన మనుషులు వ్యథార్థజీవితానికి చక్కటి చిత్రణ ఇది. 2000 సంవత్సరానికి ముందున్న స్థితి ఇది. కానీ ఆ తర్వాత విదేశీవస్తువులు ముంచెత్తిన వైనంతో జీవితం మరింత దుర్భరమైంది. ఆ రోజుల్లో నగరం నుంచి తిరిగి పల్లెకు పోవాలనుకున్నారు. కానీ పల్లెలు కూడా మార్కెట్ ముట్టడికి లోనయ్యాయి. 2000కి ముందే పల్లెల్లో రైతులు వ్యవసాయాలు చేయలేని పరిస్థితులు నెలకొనడం, ఉపాధి కరువై కూలీలు తల్లడిల్లడం మొదలైన పరిణామాల్ని పెద్దింటి అశోక్ కుమార్ 'కీలుబొమ్మలు' కథ తెలుపుతుంది. బి.ఎస్.రాములు రాసిన 'వేపచెట్టు' కథ గ్లోబలైజేషన్ పరిణామాల ప్రభావాల్ని శక్తిమంతంగా చర్చించింది.

ఈ విధంగా ఇంకా చాలా కథల్లో ప్రపంచీకరణ వలన ఇబ్బందులు ఎదుర్కొన్న వైనాన్ని చక్కగా చిత్రించారు.

## 5.3. గ్రామ జీవనం పై రాజకీయాల ప్రభావం :

గ్రామజీవనంపై రాజకీయాలు ఏవిధమైన ప్రభావాన్ని చూపాయో ఈ జిల్లా కథకుల కథల్లో చూడ్వచ్చు. తెలంగాణ గ్రామీణ వ్యవస్థలో జరుగుతున్న మార్పులు, చేజారుతున్న అధికారాలు, తారుమారవుతున్న పరిస్థితులను, స్వరం మార్చుకుంటున్న యువతరం తీరును, పార్టీలు మారుతున్న వైనాన్ని కాలువ మల్లయ్య 'దొరగారి గడి' కథలో వాస్తవీకరించాడు.

సర్పంచ్‌గా పోటీ చేసి చివరకు తల్లిదండ్రులను ఓటు కోసం పంచుకునే వైనాన్ని కె. వి నరెందర్ 'అమ్మని పంచుకుందాం' కథలో చక్కగా చూపించారు. అన్నదమ్ములిద్దరు సర్పంచ్

పదవికోసం పోటీ పడతారు. అమ్మని పంచుకుందాం అప్పుడు అమ్మ ఎటువైపు ఉంటె అటువైపే ఓటెస్తది అని గొడవపడటం కనిపిస్తుంది. కానీ ఓటింగ్ రోజు నా గుర్తుకు ఓటెయ్యమని పెద్దకొడుకంటె నా గుర్తుకు ఓటెయ్యమని చిన్న కొడుకు అంటాడు. చివరకు అమ్మకి కొడుకులిద్దరు సమానమే కావున కొడులిద్దరి గుర్తుల మీద ఓటెసి అమ్మ సంతృప్తి పడుతుంది కాని ఆ ఓటు చెల్లకుండా పోయినప్పటికి నా జీవిత కాలంలో ఇప్పుడే నిజమైన ఓటు వేసానని ఆనందపడటం కనిపిస్తుంది. దీనితో గ్రామాల్లోకి రాజకీయాలు వచ్చి కుటుంబల్లో చిచ్చును రేపుతున్న వైనాన్ని ఈ కథలో గమనించవచ్చు. ఈ కథలే కాకుండా ఇంకా చాలా కథల్లో గ్రామీణ ప్రజల్లో రాజకీయం తీవ్రమైన దుమారాన్ని రేపిన విధానాన్ని చక్కగ చూపించారు.

### 5.4. దళిత వాదం :

చుండూరు, కారంచేడు, నీరుకొండ మొదలైన ప్రదేశాల్లో, గతంలో జరిగిన కొన్ని దారుణాలు అగ్రవర్ణ దౌష్ట్యాన్నీ దళితులపట్ల వైమనస్యాన్నీ బట్టబయలు చేశాయి. ఈ సంఘటనల తీవ్రత నుంచీ దళితవాదం పెల్లుబికింది. సాహిత్యప్రక్రియల్లో – ప్రత్యేకించి కవిత్వంలో, కథానికల్లో – దళిత అస్తిత్వ చైతన్యం ఒక స్థిరమైన రూపం దిద్దుకుంది. మాలమాదిగల బడుగు జీవుల శ్రమ కారణంగానే సమాజంలోని అగ్రవర్ణాల సంపదైశ్వర్యాలూ, ఆనందారోగ్యాలూ, అధికార పదవీ వైభోగాలూ– అభివృద్ధి అవుతున్నాయనే స్పృహ ప్రస్ఫుటం కావటం మొదలైంది.

తెలంగాణాలో భూస్వామ్య వ్యవస్థ పటిష్టమైన కులం పునాదులపై బలంగా ఉంది. సాంఘిక అసమానతలు కట్టుబాట్లుగా చలామణిలో ఉన్నాయి. అసమానతల బాహ్యారూపంగా అంటరాని తనంగా ఆచరణలో కనబడుతుంది. ఇట్టి సాంఘిక దురాచారాలకు బలియైన మనుష్యుల జీవితం అతి దుర్భరం. ఇటువంటి మనుషుల జీవితాలను, వారి యాతనను చిత్రిస్తూ అనేక కథలు వచ్చాయి.

ఆడెపు లక్ష్మిపతి రాసిన 'రాబందులు' కథ దళితుల జీవనాన్ని, దుర్భర దారిద్ర్యాన్ని చిత్రించింది. జగ్గడు అనే మాదిగ వాడు, తన డప్పుకు ఉపయోగపడుతుందని, రామయ్య

అపురూపంగా పెంచుకున్న అనే చనిపోయిన ఎద్దు చర్మాన్ని కోసుకోవడం చూసిన రామయ్య జగ్గణి చితకబాదడంఈ కథయొక్క ఇతివృత్తం. సెంటిమెంట్ ఫీలయిన రామయ్య వల్ల, రంగ అనే ఎద్దు మాంసం రాబందుల పాలయింది తప్ప, జగ్గని ఆకలి తీరడానికి ఉపయోగపడక పోవడం ఈ కథలోని కొస మెరుపు. ఆ విషయమే ఈ విధంగా చెప్పబడింది.

మైదానంలో చచ్చిన ఎద్దు రామయ్య గారి రంగ అనవసరంగా అవతల పారేయబడి, వ్యర్థంగా కుళ్ళి కంపు కొడుతూ ఏ మానవుడికి ఉపయోగపడకుండా ఆ ప్రదేశమంతా కంపు వ్యాపింపజేస్తూ ఉంది.

అది, ఆ దిక్కుమాలిన పనికి మాలిన పక్షులకు రాబందులకు ప్రీతియైన ఆహారమై ఆకలి తీరుస్తున్నది.

“చెప్పులు కుట్టే వృత్తికి తావు లేకుండా పోయింది. సామాను మూల పడింది. తోలు లేకపోవడంవల్ల. ఇప్పుడు చమడా దొరికితే చెప్పులు కుట్టి, బస్తీలో అమ్మితే కాస్తో కూస్తో దొరక్కపోదూ ఇప్పుడు చర్మం ఎక్కడ దొరుకుతుంది.

జగ్గడి మనశ్శాంతి కోసం చేసే ఒకే ఒక కాలక్షేపపు పని. ఆదమరిచి దప్పు వాయించడం. బాధలు మర్చిపోవడానికి ఆనందం, మనశ్శాంతికోసం దప్పును వాయిస్తూ తన్మయుడై పోతాడు. ఈ లోకాన్ని మరచిపోతాడు. "టక టకా" అదే పనిగా వాయిస్తున్నాడు. ఆ వాయించడంలో ఒక లయ ఉంది. ఆ లయ, ఆ వాయించడంలో "ఎల్లమ్మ దేవత" – వాళ్ళ కులదైవాన్ని ఉద్దేశించిన ప్రార్థన ఉంటుంది. ఏ బాధ అయినా ఏ ఉపద్రవం అయినా “ఎల్లమ్మ దేవతను” కొలవడం, దప్పు వాయించడం వాడి తాతల నుండి వస్తున్న ఆచారం.”(లక్ష్మిపతి, ఆడెపు: 1997 ; పుట :108). ఈ విధంగా ఈ జిల్లా ప్రాంతంలో దళితుల పరిస్థితిని చక్కగా చూపించాడు.

బి.ఎస్.రాములు జాతిపోరాటాల ఇతివృత్తంతో ‘మార్పు’ కథను రాశారు. ఒక దళితుణ్ణి మరో దళితుడు దోపిడి చేసే పరిస్థితిని చెప్పింది ‘నమామి కథ’, ‘బతుకు భయం’. తాగుడుకు బానిసైన దళితుడు తన వారిలో కొంత మార్పుకు ప్రయత్నిస్తాడు.

ఈ కథలే కాకుండా ఈ జిల్లా నుండి వచ్చిన కాలువ మల్లయ్య రాసిన 'మస్కాట్ మలయ్య' కథ, జూకంటి జగన్నాథం 'కళేబరం' కథ, గుండెడప్పు కనకయ్య 'మేమిట్లుండం', 'అక్షరాల బంగారయ్య', 'చెప్పిచ్చుకొడుతాం', 'యక్సగానం', 'మాతంగిదాసు', 'తెలుసుకోర మాదిగ తేటగా, 'మహావీరులు' మొదలైన కథలు కూడా దళిత వాదం నేపథ్యంలోనే ఉద్భవించాయి.

## 5.5. స్త్రీ వాదం :

మహిళ జీవితాల్లోని వేదననూ, పీడననూ చిత్రిస్తూ, స్త్రీ అస్తిత్వ వేదనకూ, చైతన్యానికీ రూపకల్పన చేస్తూ 1991 నుండి చాలానే కథలొచ్చాయి. పురుషాధిక్యతను నిరసిస్తూ అణచివేతపై తిరస్కారం చూపిస్తూ, స్త్రీ స్వేచ్ఛనూ, స్త్రీ వ్యక్తిత్వాన్నీ ఉన్నతీకరిస్తూ ఈ జిల్లా కథకులు కథలను రాసారు. స్త్రీ శ్రమకి గుర్తింపుని, విలువను ఇవ్వాలాని కోరుతూ తమ ఉనికిని చాటిచెప్పేలా కథలను రాసారు.

ఆడెపు లక్ష్మీపతి రాసిన 'విధ్వంసదృశ్యం' కథలో నిత్యావసరవస్తువుల దగ్గర్నించి సామాన్యులకు అందుబాటులో లేని ధరలతో ఉండి, తీరని ఆశలతో అతలాకుతలమవుతున్న అంతరంగంతో ఉండే ఒక ఇల్లాలి మానసికస్థితి 'విధ్వంసదృశ్యం' కథలో ఉంది. తన చుట్టూ ఉన్న ఆడవాళ్లు తీరిన కోరికలతో తళతళలాడుతూ ఉండడం ఎలా సాధ్యమా? అని ఆలోచిస్తుండగా ఇద్దరు పిల్లలున్న ఆ తల్లికి ఘరానాగా శరీరాన్ని అమ్ముకోవచ్చని పరిచయస్తురాలయిన స్త్రీ చేసిన బోధ అస్తిమితాన్ని కలిగిస్తుంది. రాబోతున్న కాలంలోని విధ్వంసాన్ని ముందే పసిగట్టడం ఈ కథలో కనిపిస్తుంది.

కాలువ మల్లయ్య రాసిన 'మాతృమూర్తి' కథలో శుద్ధ శ్రోత్రియ బ్రాహ్మణ కుటుంబంలో పుట్టిన వసంతకు తండ్రి భూషణరావు ఆడపిల్లకు పెద్దగా చదువు అవసరం లేదని పదోతరగతి పూర్తి కాగానే పెళ్ళి చేయగా ప్రమాదంలో భర్త చనిపోతాడు. అన్న స్నేహితుడైన గోపి మాయమాటలు నమ్మి గర్భవతి అవుతుంది. మాతృమూర్తి కావాలనే బలీయమైన కోరికను తీర్చుకోకుండానే తండ్రి కఠినమైన మాటలను తట్టుకోలేక తనువు చాలించడంతో ముగిసిన విషాదగాథ. తనే రాసిన

'చింధొర్సాని' కథలో దొర కూతురు సుజాత వయో: క్రమంలో ప్రవర్తనా మార్పుల్ని తెల్పిన కథ. దొరల ఇళ్ళలో భార్యలు, కూతుళ్ళు, కోడళ్ళు వారిళ్ళలో పనిచేసే వారికన్నా హీనంగా మానసిక బానిసత్వాన్ని భరిస్తూ గడిపే తీరును ప్రత్యక్షంగా చిత్రించిన కథ. 'పాపం దొర్సాని' కథ కూడా సునందాదేవి దయనీయస్థితికి అద్దం పట్టినది..

బెజ్జారపు రవీందర్ రాసిన 'నిత్యగాయాలనది' ఎన్నదగిన కథ. తెలంగాణ ప్రాంతాన్ని స్త్రీగా పోల్చి, ఆమె నిత్యగాయాలతో ప్రవహిస్తూ ఉందని ప్రతీకాత్మకంగా చెప్పారు. చరిత్రలో తగిన గుర్తింపు లేకుండా పోయిన వీరులయిన తన బిడ్డల కోసం ఆమె పడే వేదనే ఇందులోని కథ. రవీందర్ మరోకథ 'పోరుతల్లి' ఎకరం పొలం కోసం ఊరి భూస్వామితో పోరాడి గెలిచిన లచ్చవ్వను ఝాన్సీలక్ష్మీబాయితో పోల్చుకుని గర్వించిన పసివాడు ఇందులో ప్రధానపాత్ర.

ఈ విధంగా ఈ జిల్లా నుంది వచ్చిన వివిధ కథల్లో స్త్రీ వాదానికి సంబంధిమ్చిన కథలు కనిపిస్తున్నాయి.

## 5.6. వలస :

దేశంలో 1991 నుండి అమలవుతున్న ఆర్థిక సంస్కరణల వల్ల, ప్రజా జీవితంలో అనేక మార్పులు చోటు చేసుకున్నాయి. సంస్కరణల ప్రభావం వల్ల తీవ్రమైన అంతరాలు ఏర్పడ్డాయి. వృత్తులు కోల్పోయి మనుషులు, పుట్టిన చోట బతక లేక బతకలేక బతుకు దెరువుకోసం వెళ్ళాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. ఈ పరిస్థితులు కుటుంబాల్లో తెచ్చిన అలజడులు అనేకం. మానవ సంబంధాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ప్రపంచీకరణ మూలంగా పారిశ్రామిక ప్రగతి, సాంకేతిక ప్రగతి అభివృద్ధిలో పోటీ పడ్డాయి. వాటి ఫలితాలు మాత్రం పేద ప్రజలకు అందలేదు. అందకపోవడమే కాక నష్టపోవడం జరిగింది. బొగ్గు తవ్వకం ప్రారంభించడం వల్ల ఆ ప్రాంత పల్లెలు అన్నీ ఖాళీ అయ్యాయి. వారి జీవనోపాధి, సంస్కృతి మట్టికొట్టుక పోయాయి. వారికి అందాల్సిన ప్రతిఫలం అందలేదు. ఈ విధంగా సమాజం అనేక ఆటుపోట్లకు గురి అయింది. ఇటువంటి ప్రతిఫలనాలను, ప్రతికూలాలను కథ పట్టించుకుంది.

గ్లోబలైజేషన్ ప్రభావంతో వృత్తులు నాశనమవడం ఒకటి. ఆ వృత్తులను ఆశ్రయించుకొని బతుకుతున్న ప్రజలు అనాథలైనారు. వారి జీవితం గాడి తప్పింది. వారు పనిలేక దరిద్రులయ్యారు. ఆకలికి అలమటించారు. చివరకు పని వెతుక్కుంటూ, ఉన్న ఊరుకు, కన్నవారికి దూరంగా వెళ్ళి బతకాల్సి వచ్చింది. దాంతో దేశంలో అనేక వలసలు ప్రారంభమయ్యాయి. అటువంటి వలసలను దృష్టిలో పెట్టుకొని చేనేత కార్మికుల జీవిత నేపథ్యంలో జూకంటి జగన్నాథం రాసిన కథ 'వలస'.

చైతన్యప్రకాశ్ రాసిన బతుకురేవు కథ, పి. చంద్ రాసిన 'భూ నిర్వాసితులు', పెద్దింటి అశోక్ కుమార్ రాసిన 'కాగుబొత్త' కథ మొదలైన కథకులు తమ కథల్లో వలసను ఇతివృత్తంగా చాలా చక్కగా చూపించారు.

### 5.7. ప్రాంతీయ వాదం :

తెలంగాణ ప్రాంతీయ స్పృహతో ఈ జిల్లా నుండి చాలానే కథలొచ్చాయి. తెలంగాణ విప్లవోద్యమ నేపథ్యంలో గ్రామీణప్రాంతాల్లోని పరిస్థితులు, బతుకు వెతలు అంతకుముందు కథల్లో చక్కగా వ్యక్తమయ్యాయి. గ్రామీణ జీవిత వాస్తవాలు కథల్లో కనిపిస్తాయి. గ్రామాల్లో వస్తున్న మార్పుల్ని, సమస్యలను అల్లం రాజయ్య, తుమ్మేటి రఘోత్తమరెడ్డి, పి. చంద్, ఆడెపు లక్ష్మీపతి, కాలువ మల్లయ్య, బి.ఎస్. రాములు, కె.వి.నరెందర్, బెజ్జారపు వినోద్ కుమార్, బెజ్జారపు రవీందర్, పెద్దింటి అశోక్ కుమార్, బి.వి.ఎన్. స్వామి మొదలైన కథకుల కథల్లో ప్రాంతీయ చైతన్యం బలంగా కనిపిస్తుంది.

ప్రత్యేక రాష్ట్రం తెలంగాణ ప్రజల చిరకాల వాంఛ. భారతదేశ చరిత్రలో తెలంగాణ సాధన పోరాటానికి ప్రత్యేకత ఉంది. నాలుగు దశాబ్దాల పైబడి సాగుతున్న ఈ పోరాటంలో ఎందరో తమ ప్రాణాలను సైతం పనంగా పెట్టారు. తెలంగాణ ప్రాంతానికి సమైక్యాంధ్రలో జరిగిన అన్యాయాలను ఈ జిల్లా కథకులు తమ కథల్లో చక్కగ కళ్లకు కట్టినట్లుగా చూపించారు.

తెలంగాణ తల్లిని 'నిత్య గాయాల నది'గా పేర్కొంటూ బెజ్జారపు రవీందర్ కథ రాశాడు. ఇందులో తెలంగాణ ప్రజల పట్ల ప్రదర్శితమవుతున్న వివక్ష ప్రశ్నించబడింది. తెలంగాణ, కోస్తా రెండు విడిపోవాలనీ, ఏండ్లుగా జరుగుతున్న అణచివేతను భార్యపై భర్త చూపే ఆధిపత్యంగా నిరూపిస్తూ విడాకులు కావాలని ఒక స్త్రీ మూర్తి చేసే ప్రయత్నం పెద్దింటి అశోక్ కుమార్ 'రేపు మాపు అను ఒక విడాకులకథ'లో కనిపిస్తుంది.

తెలంగాణ ఉద్యమంలో చోటు చేసుకుంటున్న ఆత్మహత్యలను విశ్లేషిస్తూ అవి ఉద్యమంలో జరుగకూడని సంఘటనలని పి.చంద్ తన కథలో హితబోధ చేసాడు భార్య భర్తల సంబందంతో పోలుస్తూ ఉద్యమ విశేషాల్ని, పోకడల్ని చిత్రిక పడతూ బివిఎన్ స్వామి రాసిన 'వర్తమాన చిత్రపటం' అనే కథ సాగుతుంది. తెలంగాణలోని సమస్త విషయాల్ని ఇతివృత్తంగా చేసుకొని కథలు చాలా వచ్చాయి. అవన్నీ ప్రత్యేక తెలంగాణ ఆకాంక్షకు అద్దం పడుతున్నాయి.

రాజేందర్ (జింబో) రాసిన 'మా వేములవాడ కథలు' సంపుటిలోని కథలన్ని కూడా వేములవాడ ప్రాంతపు సామాన్య ప్రజల జీవితపు వెలుగు నీడలను, ఇతర విశేషాలను చక్కగా తెలుపుతుంది.

ఈ అంశాలే కాకుండా ఇంకా గిరిజన జీవితచిత్రణ, పర్యావరణ విధ్వంసం, హైటెక్ విన్యాసాలు మొదలైన ఈ జిల్లా కథకుల కథల్లో చూపించిన అంశాలు.

# అధ్యాయం-6

# కరీంనగర్ జిల్లా కథాసాహిత్యం – భాషాంశాలు

# అధ్యాయం – 6

# కరీంనగర్ జిల్లా కథా సాహిత్యం – భాషాంశాలు

## 6.1. భాష :

'భాష్యతి ఇతి భాష', 'భాష వ్యక్తాయాం వాచి' అని ప్రాచీన భాష శాస్త్రజ్ఞులు అన్నట్లు మనిషి తన భావాన్ని వ్యక్తీకరించేది భాష. బహుముఖ ప్రవాహినిలా ఉంటుంది. భాషలో మనం ఉపయోగించే ధ్వనులు, పదాలు, వాక్యాలు విభిన్నంగా వాడటం వలన కొత్తకొత్త భావాలను వ్యక్తం చేయగలుగుతాం. అలా ఈ జిల్లా నుంచి వచ్చిన కథల్లో వివిధ రకాల భాషకు సంబంధించిన అంశాలు కనిపిస్తున్నాయి.

### 6.1.1. జాతీయాలు:

వ్యక్తి "నిత్య వ్యవహారంలో ఒక భావాన్ని కొత్తపదాలతో లేక పదాల కలయికతో విశిష్టంగా వ్యక్తం చేస్తాడు. అదే తరువాత భాషలో నిలదొక్కుకొని ప్రజల్లో వ్యాపిస్తుంది. జాతీయాలు పుట్టుకకు మూలం ఇదే."(విజయలక్ష్మి, మూలె (నిర్మాత) 1999: ii) అసలు జాతీయానికి చమత్కారం, నుడికారం, నుడిగట్టు, పలుకుబడి, అనే పర్యాయ పదాలున్నాయి. ఆంగ్లంలోనైతే Idiom అంటారు. ఈ జిల్లా కథల్లో కనిపించిన జాతీయాలను పరిశీలిస్తే,

**తల్లడమల్లడం** : "కొడుకు గురించిన దుఃఖం మనమని గురించిన హాస్యం–లాస్యం– కొంగుతో కళ్లను వత్తుకోవడం– కళ్లతో అందరిని చూసుకోవడం– తల్లడ– మల్లడ– మల్లడ తల్లడం." (జగన్నాథం, జూకంటి; 2004; పుట: 69).

**పొయ్యి మీద బియ్యం:** "పొయ్యి మీద బియ్యంలా కల్లెపెల్లె ఉడకడం– పొంగడం–కుంగడం అపాదమస్తకం వణుకు...." (జగన్నాథం, జూకంటి; 2004; పుట: 69).

**అపాదమస్తకం** : "పొయ్యి మీద బియ్యంలా కల్లెపెల్లె ఉడకడం– పొంగడం–కుంగడం అపాదమస్తకం వణుకు.... హరిహరాదులు ఎదురు నిలిచిన జనుకులేదు – రాదు." (జగన్నాథం, జూకంటి; 2004; పుట: 69).

**తలకిందులు** : "తలకిందులు గెఉపు–ఓటమి, ఓటమి – గెలుపు– అజేయం – అమరణం–జననం – విత్తడం– హత్తుకోవడం–ఎత్తుకోవడం–జతకట్టడం– జనడం– పెంచడం – ఖననం– పంచడం– అహం– రహం– ఇహం దుఃఖం – వదిలి వెళ్లారు." (జగన్నాథం, జూకంటి; 2004; పుట: 69).

**దుఃఖిత ముఖాలు** : "సెగలు – దహనం – దృశ్యం– వెంటాడు ముడుతలు పడ్డ దుఃఖిత ముఖాలు." (జగన్నాథం, జూకంటి; 2004; పుట: 69).

**దిక్కుమొక్కు** : అయ్యయ్యో... హెల్ప్! హెల్ప్! ... గో టు హెల్ ! దేవుడెరుగు – ముందు దిక్కుమొక్కు లేని చావు. (జగన్నాథం, జూకంటి; 2004; పుట: 71).

**అగ్గిమీదగుగ్గిలం** : అగ్గిమీద గుగ్గిలం పడగానే గుప్పుగుప్పున లేచి పొగ గుడిసె నిండింది. (అశోక్ కుమార్, పెద్దింటి ; 2002; పుట: 39).

**ఆవురావురం** : సందెడు ఎండిన గడ్డిని ఎడ్ల ముందు వేస్తూ వాటి వైపు జాలిగా చూసాడు రాములు. అవి ఆవురావురంటూ ఎండుగడ్డిని అందుకున్నాయి. (అశోక్ కుమార్, పెద్దింటి ; 2002; పుట: 83).

**నెత్తిన పిడుగు వడ్డట్టు** : నెత్తిన పిడుగు వడ్డట్టు అప్పుడే పద్మ ఉత్తరం అందింది. పంట అమ్మి ఉంటారని, వారం రోజుల్లో తాము వస్తున్నామని, డబ్బు రడీ చేయమని దాని సారాంశం. (అశోక్ కుమార్, పెద్దింటి ; 2002; పుట: 83).

**బిత్తరపోవు** : "సహనే కల్పించుకొని ఏమిటే అలా బిత్తరపోతున్నావు? అంది. ఆ ఏమిలేదంది సుశీల." (పాపిరెడ్డి, ముదిగంటి : 2000: పుట: 16).

**ఎగిరేదీపాలు:** "గాలిలో ఎగిరే దీపాలు. దాని నెప్పుడూ చూడలేదా మాస్టారు? మేము చాలాసార్లు చూసాము." (వెంకటరాజము, అందె : 2006: పుట: 115).

**పిసినిగొట్టు :** "తన కుటుంబ పోషణ విషయంలోను చాలా పొదుపుగా – కాదు కాదు పిసినిగొట్టుగా వ్యవహరించేవాడు." (వెంకటరాజము, అందె : 2006: పుట: 135).

ఇవే కాకుండా ఇంకా కథల్లో జాతీయాలు కనిపిస్తాయి.

## 6.1.2. ధ్వన్యనుకరణలు :

ఆంగ్లంలో ధ్వన్యనుకరణను Onomatopoeic అని అంటారు. కవల పిల్లల్లాంటి వీటిని పద విన్యాసాలు లేదా జోడి పదాలు అని కూడ పిలుస్తారు. ఈ పదాలు విచిత్రంగా ఉంటాయి. "ఇవి సాధారణంగా జంతువులు, పక్షుల అరుపులకూ, ప్రకృతిలోని చెట్టూ చేను, నీరునిప్పూ, గాలి మొదలైన వాటి కదలికలకూ సంబంధించినవిగా గుర్తించవచ్చు."(ఉషాదేవి, వి. 2001: 01). ఈ ధ్వన్యనుకరణలు చాలావరకు ఆమ్రేడితాలుగా ఉంటాయి. తెలంగాణ మాండలీకంలో మాత్రమే విన్పించే ఈ 'ఐలాపురం (ఎడ్ల) జోడి' లాంటి పదాలు అర్థవంతంగా ఉంటాయి. ముఖ్యంగా ఈ జోడి పదాలు ఒక్క పదంగానే అనిపిస్తాయి. ఈ జోడి పదాల్లో మొదటి పదానికి రెండవ పదం బలాన్ని చేకూరుస్తుంది. వీటిని భావంలోని గాఢత్వానికి తెలుపడానికి వాడతారు.

**బరబర :** రాజవ్వ మోకాళ్లతో అంబాడుతూ దేకుతున్న బర బర శబ్దాలు స్పష్టంగా విన్పిస్తున్నాయి. (జగన్నాథం, జూకంటి; 2004: పుట; 27).

**టకటక** : వెంకటి నడుస్తున కర్రల చప్పుడు టక టక ఆగి ఆగి వినవస్తోంది. (జగన్నాథం, జూకంటి; 2004: పుట; 27).

**సుల్కుసుల్కు :** సర్కారు తుమ్మముల్లు కాల్లో గుచ్చుకున్నప్పుడు సుల్కు సుల్కుమని పొడిచే బాధ వాళ్ల గుండెలను తొలుస్తుంది. (జగన్నాథం, జూకంటి; 2004: పుట; 27).

**గుట్టగుట్ట :** పిల్లగాడు నిద్రపోయి జామునేపైనా పాలు గుట్టగుట్ట తాగుతూనే ఉన్నాడు. (జగన్నాథం, జూకంటి; 2004: పుట; 11).

**గడగడ :** గోళెంల నీళ్లు తీసుకొని రెండు పురిసెలన్ని నోట్లో పోసి గడగడాని పుక్కిలించివూంచింది. (జగన్నాథం, జూకంటి; 2004: పుట; 11).

**జుయ్యిజుయ్యి:** భూమయ్య సర్వల పాలు పిండుతున్న శబ్దం జుయ్యి జుయ్యి మని వినిపిస్తూనే ఉంది. (జగన్నాథం, జూకంటి; 2004: పుట; 11).

**తొక్కితొక్కి :** తను పొద్దుపొద్దంతా తొక్కి తొక్కి కడుపుల గంజి నోట్లోకి రాంగ ఓ చీర నేసేవాడు. (జగన్నాథం, జూకంటి; 2004: పుట; 03).

**ఖణేల్‌ఖణేల్ & దగ్గిదగ్గి :** గట్టిగా ఓ దమ్ము లాగి ముక్కులోంచి పొగ వదిలాడు. గుండెలు నిండిన పొగ కు ఉక్కిరిబిక్కిరై ఖణేల్ ఖణేల్ మని దగ్గి దగ్గి దూరంగా కాండ్రించి ఉమ్మాడు. (జగన్నాథం, జూకంటి; 2004: పుట; 02).

**కుసకుస :** అంతవరకు జ్వరం వచ్చిన చిన్నపిల్ల దిక్కు పడుకున్న భూలక్ష్మి సంటిపిల్లగాడు కుసకుస మనేసరికి ఇటుపక్కకు తిరిగింది. (జగన్నాథం, జూకంటి; 2004: పుట; 09).

**దబ్బదబ్బ :** భూలక్ష్మి జొరట్ల దబ్బదబ్బ పండ్లు తోమి మొకం కడిగి కొంగుతోని తుడుసుకుంట లోపలికి వచ్చింది. (జగన్నాథం, జూకంటి; 2004: పుట; 12).

**సర్రసర్ర** : ఊళ్ళ జనం కూరగాయల ముల్లెలతోనో, పాలగంపలతోనో గుంపులుగుంపులుగా ముచ్చట్లు పెట్టుకుంటూ సర్రసర్ర నడుస్తున్నారు. (జగన్నాథం, జూకంటి; 2004: పుట; 13).

**తడలుతడలు**: మల్లయ్య కట్టమీంచి నీళ్ల దిక్కుచూసాడు. తడలుతడలు వచ్చి కట్టను నీళ్లు కొట్టుకుంటున్నాయి. (జగన్నాథం, జూకంటి; 2004: పుట; 41).

**కుతకుత** : పైకి చదునుగా పచ్చగా కనిపించే నేళ పొరలకింద లావా కుతకుతలాడుతుంది. (జగన్నాథం, జూకంటి; 2004: పుట; 48).

**ఎగిరెగిరి** : అశోక్ ఎగిరెగిరి పడ్డాడు. గుడ్లురిమిండు. (జగన్నాథం, జూకంటి; 2004: పుట; 53).

**టిక్‌టిక్** : గోడమీద క్వాడ్జ్ గడియారం కుంటి నడక టిక్ టాక్.... టిక్ వాక్... టిక్ టిక్... టిక్ లబ్... డబ్లబ్... లబ్ డబ్... గుండె కదులుతుంది. (జగన్నాథం, జూకంటి; 2004: పుట; 53).

**సర్‌సర్ & జర్‌జర్** : సర్ సర్ అటూ ఇటూ మొత్తానికి రంపపుకోత – జర్ జర్ చక్క శరీరంపై దుగోడ తారాట పెడుతున్న చెమట. (జగన్నాథం, జూకంటి; 2004: పుట; 68).

**ఏడ్సిఏడ్సి & వెక్కి వెక్కి** : ఏడ్వు– ఏడ్సి ఏడ్సి ఛత్వారం తెచ్చుకో, అన్నీ కొనితెచ్చుకొన్నాక దుఃఖించు, వెక్కి వెక్కి రోధించు. (జగన్నాథం, జూకంటి; 2004: పుట; 70).

**గప్పగప్ప** : మొగోల్లు చద్దర్లు కప్పుకొని బీడీ తాగే అలవాటున్న వాళ్లు గప్ప గప్ప పొగను ఊదుకుంటూ రేగట్ల భూమి పీటి మీది వైపు వెళుతున్నారు. (జగన్నాథం, జూకంటి; 2004: పుట; 75), గప్ప గప్ప గుటుక, కల్లు వాసన వస్తుంది. (జగన్నాథం, జూకంటి; 2004: పుట; 127).

**గుప్పగుప్పన** : అగ్గిమీద గుగ్గీలం పడగానే గుపుగుప్పన లేచిన పొగ గుడిసె నిండింది. (అశోక్ కుమార్, పెద్దింటి.; 2002: పుట; 39).

**దపదప & పటపట** : తండ్రి చనిపోయిన తరువాత తన పెండ్లి చేసినప్పటి నుంచీ ఇప్పటిదాకా దపదపాలుగా చెప్పుకుంటూ కండ్ల నుంచీ నీళ్ళు పటపట వదుతుంది. (జగన్నాథం, జూకంటి; 2004: పుట; 77).

**రయ్యిరయ్యి** : రయ్యి రయ్యిన కార్లు రానే వచ్చాయి. వచ్చి ఇంటి ముందు ఆగాయి. (జగన్నాథం, జూకంటి; 2004: పుట; 81).

**కుమిలికుమిలి** : ఈ గందరగోళాన్ని చూసి కుటుంబం అందరూ గొంతెత్తకుండానే కుమిలికుమిలి ఏడ్చారు. (జగన్నాథం, జూకంటి; 2004: పుట; 81).

**గణగణ** : చుట్టూ కాపు గొర్రెల, పొట్టేళ్ళ విదిలింపుకు మెడలోని గంటలు గణగణమని ఆగిఆగి మోగుతున్నాయి. (జగన్నాథం, జూకంటి; 2004: పుట; 83).

**చిటచిట** : వానాకాలం మొదటి ఎండాకాలం చివరి దినాలు ఎండ చిటచిట కడిగిన గంగాళం తీరుగా వున్న ఆకాశాన్ని ఎటు చూస్తే అటు నీలం రంగుతో ఎవరో నింపినట్టుంది. (జగన్నాథం, జూకంటి; 2004: పుట; 102).

**జెప్పజెప్ప** : వాళ్లిద్దరు అడవిలకెళ్లి జెప్పజెప్ప నడుసుకుంట ఊళ్లెకచ్చిండ్రు. (అశోక్ కుమార్, పెద్దింటి.; 2002: పుట; 69).

ఈ విధంగా ధ్వన్యనుకరణ శబ్దాలు ఈ జిల్లా కథకుల కథల్లో చాలా కనిపిస్తాయి.

## 6.1.3. మాండలికం :

"మాండలికం (Dialect) : భాషా వైవిధ్యం ఇద్దరు వ్యక్తుల మధ్యకాక రెండు సమూహాల మధ్య వున్నప్పుడు దాన్ని మాండలికంగా పేర్కొనవచ్చు. వైయక్తిక వాగ్భేదాల సమస్తరూపాల్ని Dialect లేదా మాండలికం అంటారు."(కుమారి నీరజ, పి: 2014 ; పుట: 01). ఒక

ప్రాంతంలో వాడుకలో ఉన్న భాష కాకుండా వర్గాన్ని బట్టి, వృత్తిని బట్టి, చదువు సంస్కారాన్ని బట్టి మాట్లాడే భాషలో ఉన్న భేదాలను మాండలికాలు అంటారు. ఇద్దరు వ్యక్తులు ఒకే భాషలో మాట్లాడుకుంటున్నప్పుడు ఒకరు మాట్లాడే భాష మరొకరికి అర్థం కాని సమయంలో వారిద్దరు వేరువేరు మాండలికంలో మాట్లాడుతున్నారని అర్థం చేసుకోవచ్చు.

**ఇమానంగ** : ప్రమాణం చేసి. "నేను ఇమానంగ సెప్పుతున్న". (మల్లయ్య, కాలువ ; 1998 ; పుట :17).

**అవ్వల్దర్జగ** : మంచిగా. "అన్నిట్ని గురించి అవ్వల్దర్జగ సెప్పుత" (మల్లయ్య, కాలువ ; 1998 ; పుట :17).

**తెల్లగోలుగ** : స్పష్టంగా. " తెలుగోల్లందరికి తెల్లగోలుగ తెలుసెటట్టు సెప్పుత" (మల్లయ్య, కాలువ ; 1998 ; పుట :17).

**సందెల** : చేతిలో పట్టేంత. "ముందటి అర్రల బియ్యంకన్నా అపురూపంగా దాచిన మూలకున్న రెండు సందెల గడ్డి అంటుకోని పొయ్యితోని తండ్లాడుతున్న భార్య..." (జగన్నాథం, జూకంటి; 2004: పుట; 41).

**సముజయితన్నయా** : అర్థం అవుతున్నాయా. "సిలుకయ్య కా మాటలుసముజయితున్నయో లేదో" (మల్లయ్య, కాలువ ; 1998 ; పుట :21).

**కారెడ్డం** : మృగ్యం. "నీ కారెడ్డం మాటకేంది" (మల్లయ్య, కాలువ ; 1998 ; పుట :23).

**బోలుగడెం** : వెండి కడియం. "కుడిసేతికి బోలుగడెం పోంచి నడుముకు మొలపట్ట." (మల్లయ్య, కాలువ ; 1998 ; పుట :25).

**బట్టురాత** : పాడురాత. "కాని నాది బట్టురాత". (మల్లయ్య, కాలువ ; 1998 ; పుట :26).

**బడగాసిండు** : అమ్మేసిండు. "ఒక్కొక్కటమ్ముకొని అన్ని ఒడగాసిండు". (మల్లయ్య, కాలువ ; 1998 ; పుట :26).

**పేర్నాలవట్టిరి** : అవహేళన. "మీదిమీదికురిపిచ్చిరి గొల్లోడని పేర్నాలవట్టిరి" (మల్లయ్య, కాలువ ; 1998 ; పుట :27).

**కార్జమసొంటి** : కాలేయం. "కార్జమసొంటి పొలంల ఉసికెమేటలు పెట్టినయి" (మల్లయ్య, కాలువ ; 1998 ; పుట :27).

**అంపులకాడ** : బావిదగ్గరుండే నీళ్లకుండలు. "నేను లేచి అంపులకాడ కాల్లు గడుక్కోని లోపలికి పెయిన" (మల్లయ్య, కాలువ ; 1998 ; పుట : 27).

**పెద్దిరుకాలెందుకు** : గొప్పలు ఎందుకు. "ఆల్లదాల్లు సూసుకోరా? గీ పెద్దిరుకాలెందుకు రామక్క." (మల్లయ్య, కాలువ ; 1998 ; పుట :29).

**పోగులేత్తె** : భాగాలు చేస్తే. "వాట్ని కోసి పోగులేత్తె" (మల్లయ్య, కాలువ ; 1998 ; పుట : 31).

**సోదిచ్చుకోని** : ప్రయత్నం చేసి. "అయినా సొటులు సోదిచ్చుకోని వాట్ని సూతురు మా ఊరోల్లు" (మల్లయ్య, కాలువ ; 1998 ; పుట : 31).

**కాల్లి** : స్పృహ. "అయినా గని నేను కాల్లి దప్పిన్నా" (మల్లయ్య, కాలువ ; 1998 ; పుట : 32).

**దసల్రైక** : పట్టు జాకెట్టు. "అయ్యో! ముసల్దానికి దసల్రైకని గియ్యాల్ల గిట్లు మాట్లాడవడ్తివేంది" (మల్లయ్య, కాలువ ; 1998 ; పుట : 35).

**దవ్వదవ్వ** : వేగంగా. "నేను దవ్వదవ్వ ఇంటికి పొయ్యి....." (మల్లయ్య, కాలువ ; 1998 ; పుట : 41).

**కంటం** : స్వరం. "అయినె కంటం మైలు కంటెక్కో దూరమే ఇనచ్చేది" (మల్లయ్య, కాలువ ; 1998 ; పుట : 41).

**సవ్వశేరెట్టు** : పావుశేరు. (ప్రస్తుతం 350 గ్రాములు). "నీ కాళ్ళకున్న సవ్వాశేరెత్తు కడాలు నేం జేయించినయి గావా? (మల్లయ్య, కాలువ ; 1998 ; పుట : 44).

**తురిమిపడుడు** : సంతృప్తి చెందడం. "ఉన్నదాంతోని తురితిపడుడు నేర్సుకోవాలె" (మల్లయ్య, కాలువ ; 1998 ; పుట : 45).

**గొంగడి** : ఒక రకమైన దుప్పటి. "నెత్తిమీదున్న రుమాల్ల మీదికెల్లి సెరో గొంగడి కోలాట్లమేసుకున్నరు. (మల్లయ్య, కాలువ ; 1998 ; పుట : 46).

**పచ్చులోలె** : పక్షులవలె. "సదువయిపోయి నౌకరచ్చినంక రెక్కలచ్చిన పచ్చులోలె సెంగోబిల్లంటండ్రు" (మల్లయ్య, కాలువ ; 1998 ; పుట : 47).

**మా మ్యాలం**: మాగుంపు. "మా మ్యాల మోల్లమంతెక్కడోల్లమక్కడ చిందరవందరయినం." (మల్లయ్య, కాలువ ; 1998 ; పుట : 51).

**సాయిమాండ్లు** : వంటగదులు. "ఓనాడు సాయిమాండ్ల కూసోని..." (మల్లయ్య, కాలువ ; 1998 ; పుట : 52).

**జమాన్ల** : వెనకటి కాలంల. "మీ నాయిన్న జమాన్ల ఎట్ల బతికిండ్రు" (మల్లయ్య, కాలువ ; 1998 ; పుట : 53).

**పరుక** : మార్పు. " ఊల్లెకు కాల్లెవ్వలో అచ్చినంక కొంచెమంత పరుకచ్చిందే!" (మల్లయ్య, కాలువ ; 1998 ; పుట : 57).

**ఇరాము** : విశ్రాంతి. "ఊల్లె లగ్గాలు గిట్టయితె ఆమెకు ఇరామే ఉండది." (మల్లయ్య, కాలువ ; 1998 ; పుట : 65).

**మనున్నంతదాక** : ప్రాణం ఉన్నంత వరకు. "నా మనున్నంతదాక గా బూమి గట్లనే ఉండాలె". (మల్లయ్య, కాలువ ; 1998 ; పుట : 70).

**సకులముంది** : సమస్తం ఉంది. "దేవుని కీర్తనలు పాడెటప్పుడు గూడ గీ పలపచ్చమెందుకో నాకు తెలువకపోవు" (మల్లయ్య, కాలువ ; 1998 ; పుట : 71).

**పలపచ్చ** : పక్షపాతం. "దేవుని కీర్తనలు పాడెటప్పుడు గూడ గీ పలపచ్చమెందుకో నాకు తెలువకపోవు." (మల్లయ్య, కాలువ ; 1998 ; పుట : 76).

**ఇలవర్స** : పద్ధతి. "మా నాయిన్ననోపారడిగితె గిదెనుకట్నుంచత్నున్న ఇలవర్సేనాయే." (మల్లయ్య, కాలువ ; 1998 ; పుట : 77).

**అప్పకండెడు**: చాలా ఎక్కువ. "అబ్బో యీనే సంపాయిచ్చి పెట్టిండట అప్పకండెడు." (మల్లయ్య, కాలువ ; 1998 ; పుట : 82).

**తఖిలీపు** : కష్టం. "మొగోడే పెండ్లాన్ని ఆల్లవ్వ గారింటికి పంపటానికి తఖిలీఫయితదంటడు." (మల్లయ్య, కాలువ ; 1998 ; పుట : 88).

**జవుడాలు** : గొడవలు. "చిన్న చిన్నాటికి జవుడాలు పెట్టుకుందుం". (మల్లయ్య, కాలువ ; 1998 ; పుట : 106).

**ఆటకోయిల** : పసితనంల. "దానికాటకోయిల తనమన్న తీరకమునుపే నేనెనిమిదో తరగతిలుండంగనే దానికి లగ్గం జేత్తనన్నరు." (మల్లయ్య, కాలువ ; 1998 ; పుట : 106).

**ఇకమతులోడు** : ఉపాయాలున్నవాడు. "అయినె బాగ ఇకమతులోడు". (మల్లయ్య, కాలువ ; 1998 ; పుట : 112).

**కైతుకాల మాటలు** : హాస్యపు మాటలు. "కైతుకాల మాటలు బలె మాట్లాడ్తడు." (మల్లయ్య, కాలువ ; 1998 ; పుట : 112).

**ఆయుటిపూని** : తొలకరి వర్షాలు పడే సమయం. "ఇక ఆయుటిపూని సినుకు పడ్డదంటే మచ్చయ్యకు పండుగే." (మల్లయ్య, కాలువ ; 1998 ; పుట : 113).

**పరాకతుగా** : హాయిగా, సంతోషంగా. "పరాకతుగా తాగుతడు ముసలోడయినా ఇంకా సంపాయిత్తనే ఉన్నడు మచ్చయ్య." (మల్లయ్య, కాలువ ; 1998 ; పుట : 114).

**జెట్టక్క** : జేష్ఠ్య దేవత, దరిద్ర దేవత. "నీ ఏడ్పు పాడుగాను, ఎప్పటికి మీద జెట్టక్క కూసున్నట్టే మాట్లాడ్తవ్". (మల్లయ్య, కాలువ ; 1998 ; పుట : 116).

**పంచితం** : మూత్రం. "సార్లను చూసినా, ఛప్రాసిని చూసినా పిల్లలకు పంచితం రాలుతుండె.". (అశోక్ కుమార్, పెద్దింటి. ; 2009: పుట: 88).

**గునుస్తూ** : గులగడం, మూలగడం. "లత గునుస్తూనే నిద్ర లేచి వాకిలి ఊడ్వడానికి మూలకున్న చీపురు కోసం నడిచింది". (జగన్నాథం, జూకంటి; 2004: పుట; 13).

**చెక్కుడు సంచి** ; బొడ్లె సంచి. "మందుల చిట్టీని చెక్కుడుసంచిలో పెట్టుకొని భూలక్ష్మి రొండికి చెక్కుకుంది". (జగన్నాథం, జూకంటి; 2004: పుట; 12).

**దూగడం** : వేగం. "నడక దూగడం లేదు". (జగన్నాథం, జూకంటి; 2004: పుట; 13).

ఈ జిల్లా కథకులు చాలా వరకు కథలు తెలంగాణ మాండలికంలో రాసారు. వాటిల్లో ఇంకా చాలా రకాలా మాండలిక పదాలు కనిపిస్తాయి.

### 6.1.4. సామెతలు :

సామెత అనే మాట "సామ్యత నుంచి వచ్చింది. వీటి ముఖ్యగుణాలలో సామ్యతను చెప్పడం కూడా ఒకటి." (సుందరం, ఆర్వీ ఎస్. 2004: పుట : 172) అల్పాక్షరాలలో అనల్పార్థ రచన కనిపించడం సామెతల్లో కనిపిస్తుంది.ప దునైన భావాల్ని పదునైన మాటల్లో సంక్షిప్తంగా చెప్పడం

సామెత లక్షణం. జానపదుల జీవితంలోని అనుభవాలు జానపదగేయాల్లో, కథలలో విజ్ఞానంలో, ఆచారాల్లో, కళలల్లో ప్రకటితమవుతాయి. అలాగే జానపదులు నిత్యం వాడుకునే సామేతలలో ఎంతో జీవితలోతులే దర్శనమిస్తాయి. అలాంటి సామెతలు ఈ జిల్లా నుంచి వచ్చిన కథల్లో కనిపిస్తాయి.

**"ఉలువలికినోడు ఊకుండక పత్తి అలికి పని పెట్టిండట"** : (అశోక్ కుమార్, పెద్దింటి: 2009: పుట; 04).

**"అడిగినట్టు ఇస్తే కడిగినట్టు పోతయట"** : (అశోక్ కుమార్, పెద్దింటి: 2009: పుట; 07).

**"అయ్యవోతే అమాసాగుతదా"** : (అశోక్ కుమార్, పెద్దింటి: 2009: పుట; 09).

**"ఊదు గాలది పీరిలెవ్వది"** : (అశోక్ కుమార్, పెద్దింటి: 2009: పుట; 17).

**పాము మందు పాముకుంటది, తేలు మందు తేలుకుంటది"** : (అశోక్ కుమార్, పెద్దింటి: 2009: పుట; 39).

**"లంగకు పది తొవ్వలు"** : (అశోక్ కుమార్, పెద్దింటి: 2009: పుట; 79).

**"కొండ నాలికకు మందేత్తే ఉన్న నాలిక ఊడిపోయే"** : (అశోక్ కుమార్, పెద్దింటి: 2009: పుట; 89).

**"సూడండ్రోయి సుతారం"** : (అశోక్ కుమార్, పెద్దింటి: 2009: పుట; 136).

**"కూసుండి తింటే గుట్టలు కూడా ఆగయి"** : (అశోక్ కుమార్, పెద్దింటి: 2002 : పుట; 02).

**"ప్రీతితోని పిచ్చకుంట్లోన్ని చేసుకుంటే సచ్చేదాక సాపలల్ల వెట్టిండట"** : (అశోక్ కుమార్, పెద్దింటి: 2002 : పుట; 03).

**"ఉనుక మీది రోకలి లెక్క ఆడుతున్నడు"** : (అశోక్ కుమార్, పెద్దింటి: 2002 : పుట; 10).

**"సద్ది దిన్న రేవు తలువాలెనట"** : (అశోక్ కుమార్, పెద్దింటి: 2002 : పుట; 18).

**"సదువుకున్నోని కంటే సాకలోడు నయమంటారు"** : (అశోక్ కుమార్, పెద్దింటి: 2002 : పుట; 25).

**"ఆరాలు దప్పితే గోరాలునాయి... గోరాలు తప్పితే ఆరాలునాయి"** : (అశోక్ కుమార్, పెద్దింటి: 2002 : పుట; 40).

**"కండ్లచ్చినప్పడు ఎవ్వడు లేడుగానీ పండ్లచ్చినప్పడు అందరు మొగోల్లమంటారు"** : (అశోక్ కుమార్, పెద్దింటి: 2002 : పుట; 58).

**"ఎవల బుక్క వాళ్లకు వస్తే మన బుక్క మనకు మిగులుతది"** : (అశోక్ కుమార్, పెద్దింటి: 2002 : పుట; 77).

**"చెప్పంగ విననోన్ని చెడంగా చూడాలె"** : (అశోక్ కుమార్, పెద్దింటి: 2002 : పుట; 78).

**"అంశిన దాని మీద అయ్యరోడు చెయ్యేసిండట"** : (అశోక్ కుమార్, పెద్దింటి: 2002 : పుట; 128).

**"ధర్మానికి దండుగు లేదట, ఎట్టికి సుఖం లేదట"** : (అశోక్ కుమార్, పెద్దింటి: 2002 : పుట; 130).

**"ముసలితనానికి కుసుమ గుడాలు"** : (జగన్నాథం, జూకంటి: 2004 : పుట; 14).

**"మందమీద తోడేలు పడ్డట్టయింది"** : (మల్లయ్య, కాలువ: 1998 : పుట: 121).

**"యారాలు చిన్నది కని పాలు చిన్నదా"** : (మల్లయ్య, కాలువ: 1998 : పుట: 82).

**"పొట్ట తిప్పలకు జెర్రిపోతులాట"** : (మల్లయ్య, కాలువ: 1998 : పుట: 51).

**"ఎంటికలున్న కొప్పు ఎటు ముడ్సినా అందమంటరు"** : (మల్లయ్య, కాలువ: 1998 : పుట: 71).

**"పిల్లినైన గని అర్రలేసి కొడుతుంటె ఓపారి మర్లవడ్తది"** : (మల్లయ్య, కాలువ: 1998 : పుట: 87).

**"పాసుపండ్లోడు సంపాయిత్తె బంగారిపండ్లోడు ఖర్చు జేసినట్టు"** : (మల్లయ్య, కాలువ: 1998 : పుట: 114).

ఈ విధంగా కథల్లో సందర్భానుకూలంగా సామెతలను ఉపయోగిస్తూ కథను ముందుకు నడిపించడంలో ఈ జిల్లా కథకులు సిద్ధహస్తులుగా కనిపిస్తారు.

# ముగింపు

# ముగింపు

సాహితీ, సాంస్కృతిక, సామాజిక, విప్లవోద్యమాలలో తనదైన ముద్రను వర్తమాన చరిత్ర పటంపై చిత్రించుకున్న జీవగడ్డ కరీంనగర్ జిల్లా. అలాంటి కరీంనగర్ జిల్లా కవులకు నిలయమని కరీంనగర్ జిల్లా సాహిత్య ప్రస్థానాన్ని గమనిస్తే తెలుస్తుంది. కరీంనగర్ జిల్లాకు 2000 సంవత్సరాల చరిత్ర ఉంది. శాతవాహనులు కోటిలింగాలను రాజధానిగా చేసుకొని పాలన సాగించినప్పుడు హాలుడు ప్రాకృతంలో తన చుట్టూర ఉన్న కథలను తీసుకొని ఒక కుప్పగా పోసి 'గాథాసప్తశతి'ని ఒక సంకలనంగా కూర్చాడు. క్రీ.శ 946 సంవత్సరంలో జినవల్లభుడు తెలుగులో రాసిన మొదటి కందపద్యం కూడా ఈ జిల్లాలోనే లభ్యమైంది. ఆ తర్వాత కాకతీయుల యుగం వరకు కన్నడ, సంస్కృత భాషలలో శాసన సాహిత్యం వచ్చింది. ఆ తర్వాత తెలుగులో సాహిత్యం వెలువడింది. ఇలా కరీంనగర్ జిల్లా సాహిత్యం ప్రాకృత, కన్నడ, సంస్కృత, తెలుగు భాషలలో విరాజిల్లుతుంది.

కరీంనగర్ జిల్లా నుండి వెలువడిన మొదటి కథ "ఆత్మఘోష" దీనిని జి.రాములు గారు 1945లో రాయడం జరిగింది. కరీంనగర్ జిల్లా నుండి మొదట్లో వెలువడిన కథలన్ని ఆ జిల్లా నుండి వచ్చిన ఆయా పత్రికలలో ప్రచురితమయ్యాయి. 1945 నుండి కథలు వెలువడుతున్నప్పటికి 1980 తర్వాతనే ఎక్కువ కథా సాహిత్యం వెలువడిందని చెప్పవచ్చు. అల్లం రాజయ్య, కాలువ మల్లయ్య, సాహు, హర్షవర్ధన్, బి.ఎస్.రాములు, వడ్డెపల్లి కృష్ణ, పెద్దింటి అశోక్ కుమార్, జూకంటి జగన్నాథం, తుమ్మేటి రఘోత్తమరెడ్డి మొదలైన సుమారు 120 మందికి పైగా కథకులు కరీంనగర్ జిల్లాలో ఉన్నారు.

కాలం నిత్యం చలనశీలమైనది కనుకనే నేడు నిన్నగా, రేపు నేడుగా మారుతున్నాయి. కాలంతో పాటు సమాజం, సమాజంతో పాటు సాహిత్యం మార్పుకు లోనౌతూ ఉంటాయి. సమాజ ప్రతిబింబమే సాహిత్యం కాబట్టి కాలానుగుణంగా సమకాలీన సాహిత్యమనేది వెలువడుతుంది. అలాగే కరీంనగర్ జిల్లా కథా సాహిత్యం కూడా సమకాలీన విషయాలను చర్చించింది. ప్రజలలో చైతన్యాన్ని తీసుకురావడం, ప్రజానీకపు భావోద్వేగాలను వ్యక్తీకరించే దిశగా ఈ కథా సాహిత్యం

సాగిందని చెప్పవచ్చు. సామాజిక రంగాలలో ప్రజలు ఎదుర్కోంటున్న సమస్యలను గురించి, దేశ, రాష్ట్ర, స్థానిక రాజకీయ అవగాహన కొరకు అల్లం రాజయ్య, తుమ్మేటి రఘోత్తమరెడ్డి మొదలైన వారు కథలను రాయడం జరిగింది. వర్గ సంఘర్షణను పటిష్టంగా చిత్రీకరిస్తూ శ్రామికవర్గ నియంతృత్వ సాధనకు పీడితవర్గం వైపు నిలబడి ఆదివాసీలలో చైతన్యాన్ని తీసుకు రావడం కొరకు "రక్త పింజర" లాంటి కథలను 'సాహు' రాయడం జరిగింది. హితబోధ కథలు, ఉద్యమ నేపథ్యంలో వచ్చిన కథలు, సిరిసిల్లా ఉరిచావుల గుర్చిన, ప్రపంచీకరణ నేపథ్యంలో వచ్చిన కథలు ఇలా అనేకం ఉన్నాయి.

కరీంనగర్ జిల్లాలో కథ, నవల, గేయం, ఖండకావ్యం, కవిత్వం మొదలైన ప్రక్రియల్లో సాహిత్యం వెలువడింది. అలాగే కథాసాహిత్యం కూడా విస్తృతంగా కనిపిస్తుంది. అంతటి కథా సాహిత్యాన్ని ఒకేసారి పరిశోధించడం కష్టమైనపని కనుక కేవలం 1991 నుండి 2010 వరకు వివిధ పత్రికలు, కరపత్రాలు, సంపుటాలు, సంకలనాలలో వచ్చిన కథలను మాత్రమే నా పరిశోధనాంశ పరిధిగా నిర్ణయించాను.

పరిశోధనాంశానికి సంబంధించి 1991 నుండి 2010 వరకు పెద్దింటి అశోక్ కుమార్, మల్లారెడ్డి, బి.ఎస్. రాములు, కె.వి.నరెందర్, నేరెల్ల శ్రీనివాస్ గౌడ్, కూతురు రాంరెడ్డి, నలిమెల భాస్కర్ లాంటి మొదలైన కథకులు సుమారు 120 మందికి పైగా రాసిన కథా సాహిత్యం సంపుటాలలో, సంకలనాలలో అలాగే పత్రికల్లో ముద్రితమైన కథా సాహిత్యం చాలా ఉంది.

మొదటి అధ్యాయం – కరీంనగర్ జిల్లా కథా సాహిత్యం : ఆవిర్భావ వికాస దశలు

రెండవ అధ్యాయం – కరీంనగర్ జిల్లా కథా సాహిత్యం : వస్తు వైవిధ్యం

మూడవ అధ్యాయం – కరీంనగర్ జిల్లా కథా సాహిత్యం : శిల్ప వైవిధ్యం

నాల్గవ అధ్యాయం – కరీంనగర్ జిల్లా కథా సాహిత్యం : శీర్షిక వైవిధ్యం

ఐదవ అధ్యాయం – కరీంనగర్ జిల్లా కథా సాహిత్యం : సమకాలీన అంశాల ప్రభావం

ఆరవ అధ్యాయం — కరీంనగర్ జిల్లా కథా సాహిత్యం : భాషాంశాలు

మొదటి అధ్యాయమైన "కరీంనగర్ జిల్లా కథాసాహిత్యం – ఆవిర్భావ వికాసాలు" లో ఉమ్మడి కరీంనగర్ జిల్లాను పరిచయం చేస్తూ, కథాసాహిత్యం ఈ జిల్లాలో ఎప్పుడు ఆవిర్భవించిందో వివరించాను. దానితోపాటు ఈ జిల్లాలో ఉన్న కథకులను మూడు తరాలుగా 1945 నుండి 1980 వరకు మొదటి తరంగా, 1981 నుండి 1990 వరకు రెండవ తరంగా, 1991 నుండి 2010 వరకు మూడవ తరంగా విభజించాను. ఈ మూడు తరాలలో వచ్చిన కథా సాహిత్యాన్ని కథకుల వారిగా ఏ ఏ సంవత్సరంలో ఏ కథను రాసారో వివరించాను. మొదటి, రెండవ తరాల వరకు సంవత్సరాల వారీగా కథలను ఇవ్వడం జరుగింది. ఇక మూడవ తరంలో మాత్రం మొదట కథకుని పేరు ఇస్తూ వారు ఏ ఏ సంవత్సరంలో ఏ ఏ కథను రాసారో ఇచ్చాను.

రెండవ అధ్యాయమైన "కరీంనగర్ జిల్లా కథాసాహిత్యం – వస్తువు" లో ఈ జిల్లా నుండి వచ్చిన కథా సాహిత్యంలో తీసుకోబడిన వస్తువును వర్గీకరించాను. చారిత్రక కథలు, సామాజిక కథలు, రాజకీయ సంబంధమైన కథలు, ఆర్థిక సంబంధ కథలు, వృత్తి జీవన సంబంధ కథలు, ఉద్యమ సంబంధ కథలు, దళిత, గిరిజన సంబంధమన కథలు, సంస్కృతి, స్త్రీ సంబంధమైన కథలుగా వర్గికరణ చేసాను. సామాజిక సంబంధమైన కథల్లో మానవ సంబంధమైన కథల్లో తల్లి, తండ్రి, భార్య, భర్త, నానమ్మ, కొడుకు, సోదరలు మొదలైన బంధుత్వ కథలను వివరించాను. వృత్తి జీవన సంబంధ కథల్లో కులవృత్తుల కథల గురించి చర్చించాను. ఉద్యమ సంబంధమైన కథల్లో తెలంగాణ ఉద్యమం, కార్మికోద్యమం, రైతాంగ పోరాటాల గురించి విశ్లేషించాను. ఆరోగ్యం, చదువు, ప్రకృతి, బాల్యం మరియు బాల కార్మికులు, కార్మికులు, గిరిజనులు, దళితులు, వికలాంగులు, స్త్రీల సంబంధ కథలు, వృద్ధులు మొదలైన వస్తువును గురించి చర్చించాను.

మూడవ అధ్యాయమైన "కరీంనగర్ జిల్లా కథా సాహిత్యం శిల్ప వైవిధ్యం" అనే ఈ అధ్యాయంలో కథా సాహిత్యం లో శిల్పాన్ని పరిచయం చేస్తూ శిల్పరీతులైన ఎత్తుగడ, సంభాషణలు, సంఘటన శిల్పం, ఆద్యంతాలు, జ్ఞాపకాలు, వాస్తవిక కథనం, ఉత్తమ పురుష కథనం, ప్రథమ పురుష కథనం, లేఖారచన కథనం, డైరీ కథనం, నాటకీయత, మ్యాజిక్ రియలిజం (మాంత్రిక

వాస్తవికత), చైతన్యస్రవంతి కథనం, క్యాసెట్ కథనం, మలుపులు వాటిని ఈ జిల్లా కథలకు అనుసంధానం చేసాను.

నాల్గవ అధ్యాయమైన " కరీంనగర్ జిల్లా కథాసాహిత్యం – శీర్షిక వైవిధ్యం" అనే ఈ అధ్యాయంలో కథలకు శీర్షికలను నిర్ణయించే రీతులను చెప్తూ వాటిల్లో కనిపించే వస్తుగతమైన శీర్షికలు, భావ గతమైన శీర్షికలు, పాత్రాగతమైన శీషికలుగా విభజించి ఏ ఏ కథకుడు తన కథకు పెట్టిన శీర్షికలను చెప్పడం జరిగింది.

ఐదవ అధ్యాయమైన "కరీంనగర్ జిల్లా కథాసాహిత్యం – సమకాలీన అంశాల ప్రభావం" అనే ఈ అధ్యాయంలో 1991 నుండి 2010 వరకు సమాజం అనేక మార్పులకు లోనయింది. అలా సమాజంలో ప్రపంచీకరణ, తెలంగాణ ఉద్యమం లాంటి అంశాలు ముఖ్యంగా ఈ జిల్లా కథా సాహిత్యంపైన చూపిన ప్రభావాన్ని ఈ అధ్యాయంలో చర్చించాను.

ఆరవ అధ్యాయమైన " కరీంనగర్ జిల్లా కథా సాహిత్యం – భాషాంశాలు" అనే ఈ అధ్యాయంలో మాండలిక పదాలను గుర్తించి వాటిని ఏ సందర్భంలో వాడారో వాటిని అర్థాలతో వివరించడం జరిగింది. ఇంకా సామెతలు, జాతీయాలు, ధ్వన్యనుకరణలు మొదలైన అంశాలను చర్చించాను.

వీటితో పాటు అనుబంధంలో కథకులందరిని సిద్ధాంత వ్యాసం ద్వారా పరిచయం చేయాలనుకొని అనుబంధంలో అనుబంధంలో చేర్చాను. ఈ జిల్లాలో నా దృష్టికి వచ్చిన 115 మంది కథకుల వివరాలు సంక్షిప్తంగా పరిచయం చేసాను.

ఈ పరిశోధన చేయడం ద్వారా ఆధునిక తెలుగు కథాసాహిత్యంలో అనేక రకాల వస్తువును వైవిధ్యాన్ని పరిచయం చేయడంతో పాటు ఏ విధమైన శిల్పరీతులను వస్తువుకు అనుసంధానం చేసి చర్చించడం జరిగింది. ఈ జిల్లా కథా సాహిత్యంపై భావి పరిశోధకులు వివిధ కోణాల్లో పరిశోధన జరగాల్సిన అవసరం ఉంది.

# ఉపయుక్త గ్రంథసూచి

# : ఉపయుక్త గ్రంథసూచి :

1. అనంతాచార్య, కె.ఎస్, (సంపా.). 2014. “పంచపాల (కరీంనగర్ కథలు): కరీంనగర్, సాహితీ గౌతమి ప్రచురణలు.

2. అనంతాచార్య, కె.ఎస్. (సంపా.). 2016. “కుదురు (కరీంనగర్ కథలు): కరీంనగర్, సాహితీ గౌతమి ప్రచురణలు.

3. అశోక్ కుమార్, పెద్దింటి. 2009. “భూమదు”: హైదరాబాద్, విశాలాంధ్ర పబ్లికేషన్స్.

4. అశోక్ కుమార్, పెద్దింటి. 2002. “ఊటబాయి”: సిరిసిల్లా, నయనం ప్రచురణలు.

5. అశోక్ కుమార్, పెద్దింటి. 2004. “వలస బతుకులు”: హైదరాబాద్, విశాల సాహిత్య అకాడమీ ప్రచురణ.

6. అశోక్ కుమార్, పెద్దింటి. 2005. “మా ఊరి బాగోతం”: సిరిసిల్లా, నయనం ప్రచురణలు.

7. అశోక్ కుమార్, పెద్దింటి. 2007. “మాయిముంత”: హైదరాబాద్, తెలంగాణ సాహితి.

8. అశోక్ కుమార్, పెద్దింటి. 2010. “పోరు గడ్డ”: హైదరాబాద్, కర్షక్ ఆర్ట్ ప్రింటర్స్.

9. అశోక్ కుమార్, పెద్దింటి. 2015. “జుమ్మేకి రాత్ మే”: హైదరాబాద్, నవచేతన పబ్లిషింగ్.

10. ఎల్లారెడ్డి, కర్రా (సంపా.). 2009. “2008 తెలంగాణ కథ”: హనుమకొండ, తెలంగాణ సాహితి పబ్లికేషన్స్.

11. ఎల్లారెడ్డి, కర్రా (సంపా.). 2010. “2009 తెలంగాణ కథ”: హనుమకొండ, తెలంగాణ సాహితి పబ్లికేషన్స్.

12. ఎల్లారెడ్డి, కర్రా (సంపా.). 2011. “2010 తెలంగాణ కథ”: హనుమకొండ, తెలంగాణ సాహితి పబ్లికేషన్స్.

13. ఎల్లారెడ్డి, కర్రా (సంపా.). 2011. “తెలంగాణ చౌక్”: హనుమకొండ, తెలంగాణ సాహితి పబ్లికేషన్స్.

14. కనకయ్య, గుండెడప్పు. 1998. “మేమిట్లుండం”: హైదరాబాద్, సాయి గ్రాఫిక్స్.

15. కనకయ్య, గుండెడప్పు(సంపా.). 1999. “ఎదురుచూపులు”: హైదరాబాద్, సాయి గ్రాఫిక్స్.
16. కాత్యాయినీ, విద్మహే (సంపా.). 2015. “తెలుగు కథానిక (1980– 2010) పరిశీలన”: హైదరాబాద్, రైతునేస్తం ప్రెస్.
17. కిషన్‌రావు, రేగులపాటి. 2008. “కథక చక్రవర్తి”: కరీంనగర్, ప్రగతి ప్రింటర్స్.
18. కిషన్‌రావు, రేగులపాటి. 2013. “ఈ తరం పెళ్ళి కూతురు”: కరీంనగర్, కవితా ప్రచురణలు.
19. గోపి, ఎన్ (సంపా.). 1999. “తెలుగు కథ 1996”: హైదరాబాద్, సాయికృప అఫ్‌సెట్ ప్రింటర్స్.
20. గోపి, ఎన్ (సంపా.). 1999. “తెలుగు కథ 1997”: హైదరాబాద్, చరిత గ్రాఫిక్స్.
21. గోపి, ఎన్ (సంపా). 2000. “తెలుగు కథ 1998”: హైదరాబాద్, శ్రీ దత్తసాయి గ్రాఫిక్స్.
22. గోపి, ఎన్ (సంపా.), 2000. “తెలుగు కథ 1999”: హైదరాబాద్, చరిత గ్రాఫిక్స్.
23. గోపి, ఎన్ (సంపా.),2001. “తెలుగు కథ 2000”: హైదరాబాద్, ప్లానో గ్రాఫర్స్.
24. గౌరీశంకర్, జూలూరి (సంపా). 2010. “వలస కథలు”: హైదరాబాద్, కర్షక్ ఆర్ట్ ప్రింటర్స్.
25. గౌరీశంకర్, జూలూరి (సంపా.). 2010. “భారతీయ కథలు (నలిమెలభాస్కర్)”: హైదరాబాద్, కర్షక్ ఆర్ట్ ప్రింటర్స్.
26. చంద్, పి. 2004. “జులుం”: కరీంనగర్, తెలంగాణ రచయితల వేదిక.
27. రాములు, బి,ఎస్. 2000. “భూ నిర్వాసితులు – పి.చంద్ కథలు”: కరీంనగర్, విశాల సాహిత్య అకాడమి.
28. చంద్రశేఖర్, బూర్ల. 2018. “తెలుగు సినిమా పాట ప్రబోధాత్మకత”: హైదరాబాద్, కర్షక్ ఆర్ట్ ప్రింటర్స్.
29. చైతన్యప్రకాశ్. 2015. (రెండవముద్రణ), “రేణ”: సిరిసిల్లా, పత్తిపాక గ్రాఫిక్స్.
30. జగన్నాథం, జూకంటి. 2004. “వైపని”: సిరిసిల్లా, నయనం ప్రచురణలు.

31. జగన్నాథం, పంజాల. 2013. “అనివార్యం”: కరీంనగర్, పంజాల పబ్లికేషన్స్.
32. జయదీర్, తిరుమలరావు. (సంపా.). 2009. “ఇప్పపూలు”: ఖమ్మం, ప్రతిభా ప్రచురణలు.
33. జింబో. 2000. “రూల్ ఆఫ్ లా (లావొక్కింతయు లేని కథలు)”: హిమాయత్ నగర్, నవ్య ప్రింటర్స్.
34. జింబో. 2004. “జింబో కథలు”: హైదరాబాద్, అక్షర క్రియేటర్స్.
35. నరెందర్, కె.వి. 2000. “కాలుతున్న పూలతోట”: కరీంనగర్, కళా నిలయం.
36. నరెందర్, కె.వి. 1999. “అమ్మ”: జగిత్యాల, జయశ్రీ గ్రాఫిక్స్.
37. నరెందర్,కె.వి. 1998. “యుద్ధం”: జగిత్యాల, జయశ్రీ గ్రాఫిక్స్.
38. నరెందర్, కె.వి. 2002. “నాన్నా”: జగిత్యాల, పల్లవి గ్రఫిక్స్.
39. నరెందర్, కె.వి. 2003. “4 కథా నాటికలు”: జగిత్యాల, పల్లవి గ్రఫిక్స్.
40. నరెందర్, కె.వి. 2003. “నాతిచెరామి”, జగిత్యాల, పల్లవి గ్రఫిక్స్.
41. నరెందర్, కె.వి. 2005. “ఊరు”: జగిత్యాల, పల్లవి గ్రఫిక్స్.
42. నరెందర్, కె.వి. 2007. “సిటీ”: జగిత్యాల, పల్లవి గ్రఫిక్స్.
43. నరెందర్, కె.వి. 2011, విభిన్న కథలు, జగిత్యాల, పల్లవి గ్రఫిక్స్.
44. నరెందర్, కె.వి. 2014. “పోరు”: జగిత్యాల, పల్లవి గ్రఫిక్స్.
45. నవీన్, వాసిరెడ్డి(సంక.). 1995. “కథ 1994”: సికంద్రాబాద్, కథా సాహితి ప్రచురణ.
46. నవీన్, వాసిరెడ్డి(సంక.). 2003. “కథ 2002”: హైదరాబాద్, కథా సాహితి ప్రచురణ.
47. నవీన్, వాసిరెడ్డి(సంక.). 2007. “కథ 2006”: హైదరాబాద్, కథా సాహితి ప్రచురణ.
48. నవీన్, వాసిరెడ్డి(సంక). 2008. “తెలంగాణ విముక్తి పోరాట కథలు”: హైదరాబాద్, చరిత ఇంప్రెషన్స్.
49. నాగేంద్ర శర్మ, సంకేపల్లి. 2014. “బతుకుదెరువు”: కరీంనగర్, శరత్ సాహితీ కళాస్రవంతి.
50. నాగేంద్రశర్మ, సంకేపల్లి. 2007. “నాగేంద్రశర్మ కథలు”: కరీంనగర్. శరత్ కళాస్రవంతి.
51. పాపిరెడ్డి, ముదుగంటి. 2000. “వీడని బంధాలు”: కరీంనగర్, నవ్యసాహిత్యపరిషత్.

52. పార్థసారథి, ముక్తవరం(సంపా.). 2015. "అల్లంరాజయ్య కథాస్రవంతి": హైదరాబాద్, విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్.

53. పెంటయ్య, వీరగోని. 2014. " ఊరవిస్కెల పోరు": కరీంనగర్, సాహితీ సోపతి,

54. ప్రభాకర్, ఎ.కె. 2013. "సమకాలీనం": హైదరాబాద్, స్పృహ సాహితీ సంస్థ.

55. ప్రభాకర్, వేముల. 2013. "తియ్యని వేప": హైదరాబాద్, పార్థసారథి ఆర్ట్ ప్రింటర్స్.

56. మనోహరాచారి, కటుకోజ్వల. 2013. "నవ్వుతున్న నేలతల్లి": కోరుట్ల, శ్రీ సరస్వతి ఆఫ్‌సెట్.

57. మలయశ్రీ. 2006. "ఐరేనికుండలు": కరీంనగర్, నవ్యసాహిత్య పరిషత్.

58. మల్లయ్య, కాలువ. 1993. "రాజుకోడి ( ఆధునిక భేతాల కథలు)": కరీంనగర్, ప్రగతి ప్రింటింగ్ ప్రెస్.

59. మల్లయ్య, కాలువ. 1998. "అవ్వతోడు గిది తెలంగాణ": హైదరాబాద్, దేవులపల్లి పబ్లికేషన్స్.

60. మల్లయ్య, కాలువ. 1998. "మా కథలు": హైదరాబాద్, శ్రీ కళాంజలీ గ్రాఫిక్స్.

61. మల్లయ్య, కాలువ. 1999. "కాలువ మల్లయ్య కథలు": కరీంనగర్, తెలుగు వచనం ప్రచురణ.

62. మల్లయ్య, కాలువ. 2010. "నేలతల్లి": హైదరాబాద్, శ్రీ వేదగిరి కమ్యూనికేషన్స్.

63. రవి, తెలకపల్లి (సంక.). 2004. "కథా ప్రస్థానం(2002-2004)": హైదరాబాద్, ప్రజాశక్తి డైలీ ప్రింటింగ్ హౌస్.

64. రాంబాబు, వేదగిరి (సంక.). 2000. "కథానికా లక్ష్యము – లక్షణాలు": హైదరాబాద్, వేంకటరమణ ముద్రణాలయం.

65. రాంబాబు, వేదగిరి(సంక.). 2010. "తెలుగు కథానికకు వందేళ్ళు": హైదరాబాద్. వేదగరి కమ్యునికేషన్స్.

66. రాంరెడ్డి, కూతురు. 2010. "జారుడు బండలు": హైదరాబాద్, సూర్య ప్రచురణలు.

67. రాజయ్య, అల్లం. 2011. "సృష్టి కర్తలు". హైదరాబాద్, పర్‌స్పెక్టివ్స్ ప్రచురణలు.

68. రాజేందర్ 'జింబో'. 2009. "మా వేములవాడ కథలు": హైదరాబాద్, ఎమెస్కో పబ్లికేషన్స్.
69. రాములు, బి.ఎస్. 1998. "కథా సాహిత్య అలంకార శాస్త్రం": హైదరాబాద్, సుపర్ణ పబ్లికేషన్స్.
70. రాములు, బి.ఎస్. (సంపా.). 1999. "ఆధునిక కథా సరిత్సాగరం కరీంనగర్ జిల్లా కథలు (మొదటి సంపుటి)": జగిత్యాల, విశాల సాహిత్య అకాడమీ ప్రచురణ.
71. రాములు, బి.ఎస్. (సంపా.). 2003. "ఆధునిక కథా సరిత్సాగరం కరీంనగర్ జిల్లా కథలు (రెండవ సంపుటి)". జగిత్యాల, విశాల సాహిత్య అకాడమీ ప్రచురణ.
72. రాములు, బి.ఎస్. (సంపా.). 2011. "ఆధునిక కథా సరిత్సాగరం కరీంనగర్ జిల్లా కథలు (మూడవ సంపుటి)": హైదరాబాద్, విశాల సాహిత్య అకాడమీ ప్రచురణ.
73. రాములు, బి.ఎస్. (సంపా.). 2013. "ఆధునిక కథా సరిత్సాగరం కరీంనగర్ జిల్లా కథలు (నాల్గవ సంపుటి)": హైదరాబాద్, విశాల సాహిత్య అకాడమీ ప్రచురణ.
74. రాములు, బి.ఎస్. 2004. "పాలు": హైదరాబాద్, విశాల సాహిత్య అకాడమీ ప్రచురణ.
75. రాములు, బి.ఎస్. 2005. "బతుకు పయనం": హైదరాబాద్, కర్షక్ ఆర్ట్ ప్రింటర్స్.
76. రాములు, బి.ఎస్. 2013. "కాలం తెచ్చిన మార్పు": హైదరాబాద్, విశాల సాహిత్య అకాడమీ ప్రచురణ.
77. రాములు, బి.ఎస్. 2013. "గెలుచుకున్న జీవితం": హైదరాబాద్, విశాల సాహిత్య అకాడమీ ప్రచురణ.
78. రాములు, బి.ఎస్. 2015. "అడవిలో వెన్నెల": హైదరాబాద్, విశాల సాహిత్య అకాడమీ ప్రచురణ.
79. రాములు, బి.ఎస్. 2015. "బీసీ కథలు (2000-2010) సాహిత్య విశ్లేషణ": హైదరాబాద్, విశాల సాహిత్య అకాడమీ ప్రచురణ.
80. రాములు, బి.ఎస్. 1998. "స్మృతి": హైదరాబాద్, సుపర్ణ పబ్లికేషన్స్.
81. రాసాని, వి. ఆర్(సంక.). 2010. "కథా వార్షిక 2009": తిరుపతి, శ్రీ సాయి ప్రింటర్స్.

82. రాసాని, వి.ఆర్ (సంక.). 2009. "కథావార్షిక 2008": తిరుపతి, మధురాంతకం రాజారాం సాహిత్య సంస్థ.
83. రాసాని, వి.ఆర్ (సంక.). 2010. "కథావార్షిక 2009": తిరుపతి, మధురాంతకం రాజారాం సాహిత్య సంస్థ.
84. లక్ష్మీపతి, ఆడెపు. 1997. "నాలుగు దృశ్యాలు": గోదావరిఖని, ఆదిత్య పబ్లికేషన్స్.
85. లక్ష్మీనారాయణ, పెనుగొండ (సంక.). 2015. "(కథా స్రవంతి) అల్లం రాజయ్య కథలు": గుంటూరు, అభ్యుదయ రచయితల సంఘం ప్రచురణ.
86. విజయలక్ష్మి, రేగులపాటి. 2008. "పరిష్కారం": కరీంనగర్, ప్రగతి ప్రింటర్స్.
87. విజయలక్ష్మి, రేగులపాటి. 2012. "అంతరించిన ఆదర్శాలు": కరీంనగర్, కవితా ప్రచురణలు.
88. విజయలక్ష్మి, రేగులపాటి. 2014. "పరిమళించిన మానవత్వం": కరీంనగర్, రేల గ్రాఫిక్స్.
89. విద్యాదేవి, ఆకునూరు. 2012. "ఉత్తర తెలంగాణ మూడు దశాబ్దాల కథ (1970 – 2000): హనుమకొండ, దీప్తి ప్రచురణలు.
90. వినోద్ కుమార్, బెజ్జారపు. 2003. "గవ్వలమూట": పెద్దపల్లి, సహస్ర పబ్లికేషన్స్.
91. విరసం. 2003. "కదిలేకథ (2000 – 2002)": విజయవాడ, నాగేంద్ర ప్రెస్.
92. విహారి. 2014. "నవ్య కథాశిల్పి బి.ఎస్.రాములు కథా విశ్లేషణ": హైదరాబాద్, విశాల సాహిత్య అకాడమి.
93. వెంకటసుబ్బయ్య, వల్లంపాటి, 1995, "కథా శిల్పం" , హైదరాబాద్, ట్విన్ సిటీస్ ఆఫ్‌సెట్ ప్రింటర్స్.
94. వెంకటేశ్వర్లు, పంతంగి (సంపా.). 2011. "తెలంగాణ తెలుగు కథ": హనుమకొండ, దీప్తి ప్రింటర్స్.
95. వేంకటరాజము, అందె. 2006. "విచిత్ర గాథలు": హైదరాబాద్, ఓం సాయి గ్రాఫిక్స్.
96. వేణుగోపాల్, ఎనుగంటి. 2013. "నా మినీ కథలు": జగిత్యాల, అంజలి గ్రాఫిక్స్.
97. వేణుగోపాల్, ఎనుగంటి. 2007. "అమ్మానాన్న": జగిత్యాల, భరత్ గ్రాఫిక్స్.

98. అశోక్ కుమార్, కె.పి. 2008. "కథావలోకనం": హైదరాబాద్, విప్ల కంప్యూటర్ సర్వీసెస్.

99. వేణుగోపాల్, ఎనుగంటి. 2014. "ఎనుగంటి కాలం కథలు": జగిత్యాల, అంజలి గ్రాఫిక్స్.

100. వేణుగోపాల్, ఎనుగంటి. 2015. "బుజ్జిగాడి బెంగ": జగిత్యాల, అంజలి గ్రాఫిక్స్.

101. వేణుగోపాల్, ఎన్. 2006. "తుమ్మేటీ రఘోత్తమరెడ్డి కథలు": హైదరాబాద్, చరిత ఇంప్రెషన్స్.

102. వేణుగోపాల్, ఎనుగంటి. 2011. "నాలుగు పుటలు": జగిత్యాల, అంజలి పబ్లికేషన్స్.

103. శ్యామల, గర్శకుర్తి. 2013. "స్నేహ పరిమళాలు": సిరిసిల్లా, గర్శకుర్తి పబ్లికేషన్స్.

104. శివప్రసాద్, వల్లూరి (సంపా.). 2016. "కథానిక పాఠాలు": హైదరాబాద్, అభ్యుదయ రచయితల సంఘం.

105. శ్రీధర్, వెల్దండి (సంపా.). 2015. "తెలుగు కథ – ప్రాంతీయ అస్తిత్వం": హైదరాబాద్, విజయలక్ష్మి గ్రాఫిక్స్.

106. శ్రీనివాస్ గౌడ్, నేరెల్ల. 2006. "పేదోళ్ళ బతుకులు": జగిత్యాల, పల్లవి గ్రాఫిక్స్.

107. శ్రీనివాస్ గౌడ్, నేరెల్ల.2009. "మా బతుకులు" జగిత్యాల, పల్లవి గ్రాఫిక్స్.

108. శ్రీనివాస్ గౌడ్, నేరెల్ల. 2011. "సర్పంచ్": జగిత్యాల, పల్లవి గ్రాఫిక్స్.

109. సదాశివ్, కర్రె. 2007. "బి.ఎస్.రాములు కథలు ఒక పరిశీలన": హైదరాబాద్, అంకుష్ గ్రాఫిక్స్.

110. సుజాతారెడ్డి, ముదిగంటి. 2005. "వ్యాపార మృగం": హైదరాబాద్, చరిత ఇంప్రెషన్స్.

111. సుజాతారెడ్డి, ముదిగంటి. 2010. "విసుర్రాయి": హనుమకొండ, తెలంగాణ సాహితీ పబ్లికేషన్స్.

112. సేనాధిపతి, దాస్యం. 2013. "పరిష్కారం": కరీంనగర్, శారద ప్రింటర్స్,

113. స్వామి, బి.వి.ఎన్. 2004. "నెలపొడుపు": కరీంనగర్, కౌశిక్ ప్రచురణలు.

114. స్వామి, బి.వి.ఎన్. 2008, "అందుబాటు": కరీంనగర్, సమైక్య సాహితీ ప్రచురణ.

115. స్వామి, బి.వి.ఎన్. 2011. "రాత్రి పగలు... ఒకమెలకువ": హైదరాబాద్, ఆకృతి ఆఫ్‌సెట్ ప్రింటర్స్.

116. స్వామి, బి.వి.ఎన్. 2013. "కథా తెలంగాణం (వ్యాసాలు)": హైదరాబాద్, అడుగుజాడలు పబ్లికేషన్స్.

117. హేమలత, పుట్ల. 2016. "అనేక ఆకాశాలు (స్త్రీల కథలు)": హైదరాబాద్, ప్రరవే ప్రచురణలు.

**పత్రికలు**

118. ఎల్లారెడ్డి, కర్రా (సంపా.). 2007 (జనవరి–మార్చి), "మనతెలంగాణ": హైదరాబాద్, ఆకృతి ఆఫ్‌సెట్ ప్రింటర్స్.

119. ఎల్లారెడ్డి, కర్రా (సంపా.). 2006 (జులై – సెప్టెంబర్), "మనతెలంగాణ": హైదరాబాద్, ఆకృతి ఆఫ్‌సెట్ ప్రింటర్స్.

120. ఎల్లారెడ్డి, కర్రా (సంపా.). 2009 (జనవరి–మార్చి), "మనతెలంగాణ": హైదరాబాద్, ఆకృతి ఆఫ్‌సెట్ ప్రింటర్స్.

**అకారాది గ్రంథాలు**

1. రమణయ్య, జె. 2003. "కరీంనగర్ జిల్లా చరిత్ర – సంస్కృతి": జగిత్యాల, జైశెట్టి వారి ప్రచురణలు.
2. మలయశ్రీ. 1997. "కరీంనగర్ జిల్లా సాహిత్య చరిత్ర": కరీంనగర్, సత్యార్థి పబ్లికేషన్స్.
3. ఆదినారాయణ, సి. 2013 "కాలువ మల్లయ్య కథలు – వస్తు రూప అధ్యయనం": అముద్రిత పిహెచ్.డి. సిద్ధాంత వ్యాసం, శ్రీకృష్ణ దేవరాయ విశ్వవిద్యాలయం.
4. శ్రీనివాసరెడ్డి. 2003. "కాలువ మల్లయ్య కథలు–ఒక అధ్యయనం": అముద్రిత ఎం.ఫిల్ సిద్ధాంత వ్యాసం, కేంద్రీయ విశ్వవిద్యాలయం.
5. వీరస్వామి, జె. 2004. "కాలువ మల్లయ్య కథలు–ఒక పరిశీలన": అముద్రిత పిహెచ్.డి. సిద్ధాంత వ్యాసం, తెలుగు విశ్వవిద్యాలయం.
6. నిర్మలాకుమారి. 2010. "బి.ఎస్.రాములు కథలు సామాజిక పరిణామాలు": అముద్రిత ఎం.ఫిల్ సిద్ధాంత వ్యాసం, ఉస్మానియా విశ్వవిద్యాలయం.

7. శ్రీధర్, వెల్దండి. (సంపా.). 2015. "తెలుగు కథ – ప్రాంతీయాస్తిత్వం": హైదరాబాద్, విజయలక్ష్మి గ్రాఫిక్స్.
8. సదాశివ్, కర్రె. 2007. "బి. ఎస్. రాములు కథలు ఒక పరిశీలన": హైదరాబాద్, అంకుశ్ గ్రాఫిక్స్.
9. విహారి. 2014. "నవ్య కథాశిల్పి బి.ఎస్.రాములు కథా విశ్లేషణ": హైదరాబాద్, విశాల సాహిత్య అకాడమి.
10. వెంకట సుబ్బయ్య, వల్లంపాటి. 1995. *"కథా శిల్పం":* ట్విన్ సిటీస్ ఆఫ్‌సెట్ ప్రింటర్స్: హైదరాబాద్
11. వెంకటేశ్వర్లు, పంతంగి. 2011. "తెలంగాణ తెలుగు కథ": దీప్తి ప్రింటర్స్, హనుమకొండ.
12. విద్యాదేవి, ఆకునూరు. 2012. *"ఉత్తర తెలంగాణ మూడు దశాబ్దాల కథ (1970 – 2000).":* హనుమకొండ, దీప్తి ప్రచురణలు.
13. రవి, తెలకపల్లి (సంక.). 2004. "కథా ప్రస్థానం (*2002-2004)":* హైదరాబాద్, ప్రజాశక్తి ప్రింటింగ్ హౌస్.
14. రాంబాబు, వేదగిరి (సంక.). 2000. "కథానికా లక్ష్యము, లక్షణాలు": హైదరాబాద్, వేంకటరమణ ముద్రణాలయం.
15. జగిత్యాల జంగల్ మహాల్ : 2012 ; విప్లవోద్యమ చారిత్రక రచనలు – . చరిత ఇంప్రెసెసివ్.
16. జగిత్యాల జంగల్ మహాల్ : 2012 ; విప్లవోద్యమ చారిత్రక రచనలు – . చరిత ఇంప్రెసెసివ్.

# అనుబంధం

# కథకులవివరాలు

# అనుబంధం – 1

## కరీంనగర్ జిల్లా కథకుల పరిచయం

ఈ సిద్ధాంత వ్యాస రచన కోసం అనేక కథలను చదివాను. కథలను సేకరించే విషయంలో చాలా కృషి చేసే ప్రయత్నం చేసాను. అలా కరీంనగర్ జిల్లా మొత్తం తిరగాల్సి వచ్చింది. ఈ జిల్లా నుండి వచ్చిన కథకులను కలిసాను. కథకులందరిని సిద్ధాంత వ్యాసం ద్వారా పరిచయం చేయాలనుకొని అనుబంధంలో చేర్చాను. ఇందులో ఈ జిల్లాలో నా దృష్టికి వచ్చిన 115 మంది కథకుల వివరాలు సంక్షిప్తంగా పరిచయం చేసాను.

కథలను సేకరించే విషయంలో చాలా శ్రమించాల్సి వచ్చింది. మొదటి తరం, రెండవ తరం కథకుల్లో కొంతమంది కథకులు మరణించడం వలన వారి కథలను నా దృష్టికి వచ్చినంత మేరకు పరిచయం చేసాను. మిగిలిన వారి కథల వివరాలను సంవత్సరాల ప్రకారం మొదటి అధ్యాయంలో పరిచయం చేస్తూ ఇక్కడ వారి వివరాలను కొంతవరకు ఇచ్చాను. వారి వద్ద పూర్తిగా కథలు లేకపోవడం దురదృష్టకరం. కథలు వారి దగ్గర లేకపోవడానికి అనేక కారణాలను చెప్పారు. అయినా కూడా వెనకడుగేయకుండా వివిధ గ్రంథాలయాలను సందర్శించి అక్కడ లభించిన కథా సంకలనాలు, కథా సంపుటాలు, వివిధ పత్రికల్లో వెతికితే లభించిన కథల వివరాలు పొందుపరచాను. ఇందులో లబ్ధప్రతిష్టులైన కథకులతో పాటు మరుగున పడిన కథకులు మరియు యువ కథకుల వివరాలు కూడా చేర్చాను.

నా దృష్టికి రాని కథకులు కూడా ఒక పదిమంది కథకుల వరకు ఉండవచ్చు. వారి వివరాలను కూడా సేకరించాల్సి ఉంది.

1. **అకిరెడ్డి శ్రీనివాసరావు** : రామగుండం మండలంలోని మల్యాలపల్లి గ్రామానికి చెందిన వారు. ఇతను రాసిన కథ నిరసన. ఈ కథ నల్లకలువలు కథా సంకలనంలో

ప్రచురితమైంది. ఇతను తక్కువ కథలు రాసినప్పటికి దొరల దాష్టీకాన్ని ప్రశ్నించి తన వంతు కర్తవ్యాన్ని నిర్వర్తించాడు.

2. **అల్లాడి శ్రీనివాస్ :** కథలపూర్ మండలంలోని  భూషణరావు పేట గ్రామానికి చెందినవారు. ప్రస్తుతం వైద్య ఆరోగ్యశాఖలో హెల్త్ ఎడ్యుకేటర్ గా పనిచేస్తున్నారు. ఎడారిపూలు కథాసంపుటిని వెలువరించారు. ఈ సమ్పుటిలో పదహారు కథలున్నాయి. దానిలో మూడు కథలు వ్యవసాయ కూలీలకు సంబంధించినవి, ఆరు కథలు ఉద్యోగస్థుల వెతలను తెలిపేవి,  రెండు కథలు మహిళ సంబంధమైనవి, మిగిలిన కథలు గల్ఫ్ బాధితులు విదేశాలలో పడుతున్న బాధలను గురించి రాసాడు.

3. **అల్లం వీరయ్య:** మంథని పట్టణంలోని ఎన్.ఎస్. నగర్ ప్రాంతానికి చెందినావారు. ఉపాధ్యాయుడిగా పనిచేసాడు. ఎర్రజెండ ఎర్రజెండ ఎన్నియ్యలో అనే పాటతో సాహితీలోకానికి పరిచయమయ్యారు. పాటల రచయితగా, మంచి కథకుడిగా గుర్తింపు తెచ్చుకున్న వ్యక్తిగా ప్రసిద్దికెక్కినవాడు. పిలగాని ఏడుపు, ధీరుడు, భయం, వాసన, రెండు మరణాలు, కుందేలు తాబేలు మొదలైన మొత్తం పన్నెండు కథలను రాసారు.

4. **అన్నవరం దేవేందర్ :** హుస్నాబాద్ మండలంలోని పోతారం గ్రామానికి చెందినవాడు. ప్రస్తుతం కరీంనగర్ పట్టణంలో నివసిస్తున్నాడు. కథకుడిగా కన్న కవిగా సాహితీలోకానికి ఎక్కువగా పరిచయమున్న వ్యక్తి అన్నవరం దేవేందర్. జైలుబడి, చింతచచ్చినా, నేమ్ ప్లేట్ అనే కథలను రాసారు.

5. **అల్లం రాజయ్య** : మంథని మండలంలోని గాజులపల్లె గ్రామానికి చెందినవాడు. తెలంగాణా రైతు కూలీల పోరాట ఉద్యమాన్ని వస్తువుగా చేసుకొని అనేక కథలను రాసాడు. ఈయన రాసిన మొదటి కథ ఎదురుతిరిగితే కథ. మహదేవుని కల, మనిషి లోపలి విధ్వంసం, గురువులు, మధ్యవర్తులు, నీల, కమల, ప్రత్యర్థులు, అతడు, కార్మిక కథలు మొదలైన కథలెన్నింటినో రాసాడు. ప్రస్థుతం మంచిర్యాలలో నివిసిస్తున్నారు.

6. **అల్లం వంశీ** : మంథని మండల కేంద్రానికి చెందిన వీరు మొలకలు కథా సంపుటితో కథాలోకానికి పరిచయమయ్యారు.

7. **ఎం.వి. తిరుపతయ్య :** ధర్మారం మండల కేంద్రానికి చెందిన వీరు అడవి బాపిరాజు రచననలపై పరిశోధన చేసి డాక్టరేట్ పట్టాను అందుకున్నారు. వృత్తిరీత్యా అధ్యాపకుడైనప్పటికి సాహిత్యానికి తనవంతు సేవ చేసారు. న్యాయం కథను రాసారు. ఈ కథను రాసినందుకు ఎమర్జెన్సీ సమయంలో ఇరవై ఆరు రోజులపాటు జైలు జీవితాన్ని గడిపాడు.

8. **కందుకూరి అరుణాచారి :** వీరు సిరిసిల్ల పట్టణ ప్రాంతానికి చెందిన వారు. బాలల కథలను రాసారు.

9. **అందె వెంకటరాజము :** కోరుట్ల పట్టణానికి చెందినవాడు. విచిత్రగాథలు పేరుతో డెబ్బై రెండు కథలను రాసాడు.

10. **ఆడెపు లక్ష్మీపతి :** కరీంనగర్ పట్టణానికి చెందిన వీరు ప్రస్తుతం హైదరాబాద్ లో నివసిస్తున్నారు. నాలుగు దృశ్యాలు పేరుతో కథా సంపుటిని వెలువరించాడు.

11. **ఉమ్మెత్తల వెంకటరెడ్డి :** కరీంనగర్ పట్టణానికి చెందిన వీరు ఉద్యమ స్ఫూర్తితో పరువు, ఆకలి, ఆహుతి, పోచమ్మ కథలను రాసారు.

12. **ఉలి (ఉప్పు లింగయ్య) :** కరీంనగర్ పట్టణంలోని మంకమ్మతోట ప్రాంతానికి చెందిన వీరు దోపిడి, పరీక్ష, రాబందు, పాము, రాతి తేమ మొదలైన ఇరవై కథల వరకు రాసారు.

13. **ఎం. విజయ మోహన్ రెడ్డి :** గంగాధర మండలంలోని గర్సెకుర్తి గ్రామానికి చెందిన వీరు వైద్యవృత్తిని కొనసాగిస్తూ సాహిత్యాభిమానిగా దొరకని భాగ్యం కథను రాసారు.

14. **ఎం. శరత్ కుమార్** : కరీంనగర్ పట్టణానికి చెందిన వీరు రేపటి ఉదయం అనే కథతో కథాలోకానికి పరిచయం అయ్యారు. పకడ్బందీ కథ కూడా రాసారు.

15. **ఎస్. హర్షవర్ధన్ :** కరీంనగర్ మండలంలోని రేకూర్తి గ్రామానికి చెందిన వీరు ప్రభాతం అనే కథా సంపుటిని వెలువరించారు.

16. **ఎనుగంటి వేణుగోపాల్ :** జగిత్యాల పట్టణంలోని క్రిష్ణానగర్ ప్రాంతానికి చెందిన వీరు అమ్మానాన్న, బుజ్జిగాడి కథలు, హాస్యకథలు, నవరసాలకు సంబంధించిన అనేక కథలను రాసారు.

17. **ఎన్నం సత్యం :** సిరిసిల్లా పట్టణంలోని సర్దార్ నగర్ ప్రాంతానికి చెందిన వీరు తోడేలు కథ, చిత్తుబొత్తు కథలను రాసారు.

18. **ఏ.ఆంజనేయ ప్రసాద్ :** సిరిసిల్లా పట్టణంలోని భావనారుషి నగర్ ప్రాంతానికి చెందిన వీరు బాల కథాసాహిత్యంలో పేరొందినవారు. తనదాక వస్తే అనే చిన్న పిల్లల కథలను రాసారు.

19. **కలకోట కిషన్ రావు :** సైదాపూర్ మండలంలోని గొడిశాల గ్రామానికి చెందిన వీరు పేదవాడి కన్ను అనే దళిత కథను రాసారు.

20. **కటుకోజ్వల మనోహరాచారి :** కోరుట్ల పట్టణ ప్రాంటానికి చెందిన వీరు సమస్యాపూరణం, వర్షంలో వనకన్య మొదలైన కథలను రాసారు మరియు నేటికి రాస్తున్నారు.

21. **కల్వకుంట రామకృష్ణ :** మెట్‌పల్లి పట్టణ ప్రాంతానికి చెందిన వీరు పేగుబంధం, దుఃఖభాగిని, బ్యాంకు దోపిడి లాంటి మరెన్నో కథలను రాసారు.

22. **కనుకుంట్ల వేంకటేశ్వర్లు :** గోదావరిఖని లోని శాంతినగర్ ప్రాంతానికి చెందిన వీరు నమ్మకం కథను రాసారు.

23. **కాలువ మల్లయ్య :** జూలపల్లి మండలంలోని తేలుకుంట గ్రామానికి చెందిన వీరు సుమారు ఎనిమిది వందలకు పైగా కథలను రాసారు. తెలంగాణ జీవితాన్ని, భాషను తన కథల్లో చక్కగా చిత్రించాడు. ప్రస్తుతం కరీంనగర్ పట్టణంలో ఉంటున్నారు.

24. **కూతురు రాంరెడ్డి :** కరీంనగర్ పట్టణానికి చెందిన వీరు ప్రస్తుతం హైదరాబాద్ లో నివసిస్తున్నారు. కొతచివుళ్ళు అనే కథాసంపుటితో కథాలోకానికి పరిచయమయ్యారు.

25. **కె.వి.నరేందర్ :** జగిత్యాల పట్టణ ప్రాంతానికి చెందిన వీరు అనేక కథలను రాసారు. వీరు సింగిల్ కాన్సెప్ట్ తో కథలను రాయడం వీరి ప్రత్యేకత. అమ్మ, నాన్న, నాతిచెరామి మొదలైన సింగిల్ కాన్సెప్ట్ తో కథా సంపుటాలను వెలువరించారు.

26. **కె.చుక్కారెడ్డి :** కరీంనగర్ పట్టణ ప్రాంతానికి చెందిన వీరు అనూహ్యం, నిప్పులాంటి నిజం, మొదలైన పదిహేను కథల వరకు రాసారు. నవత వార పత్రికను నడిపారు.

27. **కొక్కుల భాస్కర్ :** సిరిసిల్లా మండల ప్రాంతానికి చెందిన వీరు పద్మపీఠం పత్రికను నడిపిస్తున్నారు. తెగినపోగు కథతో కథాలోకానికి పరిచయమయ్యారు.

**28. కొక్కుల పద్మావతి :** జగిత్యాల పట్టణ ప్రాంతానికి చెందిన వీరు వివిధ భాషల్లో అనువాదం చేస్తున్నారు. పాలమీగడ, ప్రశంస కథలను రాసారు.

**29. కొలిపాక శోభారాణి :** సిరిసిల్ల పట్టణ ప్రాంతానికి చెందిన వీరు ఎక్కువగా కవయిత్రిగా పేరుగాంచారు. అనేక ఆకాశాలు – స్త్రీల కథా సంకలనంలో వీరి కథ క్రీ(నీ)డ కథ ప్రచురితమయింది.

**30. గండ్ర లక్ష్మణరావు :** గొల్లపల్లి మండలంలోని పెగడపల్లి గ్రామానికి చెంద్దిన వీరు ప్రస్తుతం కరీంనగర్ పట్టణ కేంద్రంలో నివసిస్తున్నారు. వేయి పడగలు నవలపై పరిశోధన చేసి డాక్టరేట్ పట్టాను అందుకున్నారు. పద్యగేయ రచయితగా పేరొందిన వీరు భారతం అనే కథను రాసారు.

**31. గట్టు నారాయణ :** మంథని పట్టణప్రాంతానికి చెందిన వీరు సేతువు, సముద్రము అనే కథలతో కథాలోకానికి పరిచయమయ్యారు. వృత్తి రిత్యా వ్యాపారి అయినప్పట్టికీ కథా సాహిత్యానికి తన వంతు సేవను అందించారు.

**32. గర్శకుర్తి శ్యామల :** సిరిసిల్లా పట్టణంలోని భావనారుషి నగర్ ప్రాంతానికి చెందిన వీరు కవితలు, నాటకాలు, గేయాలతో పాటు కథలను కూడా రాసారు.

**33. గజానన్ థామన్ :** మంథని పట్టణ ప్రాంతానికి చెందిన వీరు అనువాద రచయితగా సాహితీలోకానికి పరిచయం అయ్యారు.

**34. గులాబీల మల్లారెడ్డి :** హుస్నాబాద్ ప్రాంతానికి చెందిన వీరు వృత్తిరీత్య న్యాయవాది, ప్రవృత్తిరీత్యా కథకుడు, నాటకకర్త. జర్నలిస్టు పేరుతో కథాలోకానికి పరిచయమయ్యారు.

**35. గుండెడప్పు కనకయ్య :** వీణవంక గ్రామంలో జన్మించిన వీరు ప్రస్తుతం తెలంగాణ విశ్వవిద్యాలయంలో రిజిస్ట్రార్ గా తన వృత్తిని కొనసాగిస్తున్నారు. తన అసలు పేరు పులి కనకయ్య. తన కలం పేరు గుండెడప్పు కావున ఆ పేరుతోనే కొనసాగుతున్నారు. మేమిట్లుండం కథా సంపుటితో కథాలోకంలోకి అడుగుపెట్టారు. దళితస్పృహతో కథలను రాసారు.

**36. గూడూరి అమరావతి :** హుస్నాబాద్ ప్రాంతానికి చెందిన వీరు పది కథల వరకు రాసారు. గూడు నిట్టాడు కథతో ప్రసిద్ధి పొందారు.

**37. గూడూరి శంకరం :** సిరిసిల్లా మండల ప్రాంతానికి చెందిన వీరు పాపాయి కథతో కథాలోకంలోకి అడుగు పెట్టారు.

**38. గూడూరి సీతారాం :** సిరిసిల్లా ప్రాంతానికి చెందిన వీరు గూడూరి సీతారాం కథలు పేరుతో కథా సంపుటిని వెలువరించారు. పాతకొత్తలు అనే నవలను కూడా రాసారు.

**39. గోపు లింగారెడ్డి :** కరీంనగర్ మండలకేంద్రానికి చెందిన వీరు జానపద సాహిత్యానికి ఎనలేని కృషి చేసారు. ధర్మవడ్డీ కథతో కథాలోకంలోకి ప్రవేశించారు.

**40. గౌతమ్ నరసింహమూర్తి :** కరీంనగర్ పట్టణానికి చెందిన వీరు ఇంటర్వ్యూ కథతో కథాలోకానికి పరిచయమయ్యారు.

**41. చింతల దేవేందర్ :** వేములవాడ ప్రాంతానికి చెందిన వీరు రాసిన కథలన్ని వివిధ పత్రికల్లో ముద్రితమయ్యాయి. వీరి కథలన్ని కూడ చిన్నకథలకోవలోకి వస్తాయి.

**42. చెన్నమనేని రాజేశ్వరరావు :** కోనారావుపేట మండలంలోని నాగారం గ్రామంలో జన్మించిన వీరు రాజకీయ నాయకుడిగా సుపరిచితులు. పిట్టబ్రతుకు అనే ఒకేఒక్క కథను రాసారు.

**43. చైతన్యప్రకాశ్ :** ఎల్లారెడ్డిపేట మండలంలోని కొండాపూర్ గ్రామానికి చెందిన వీరు రేణ కథల సంపుటితో పాఠకలోకానికి పరిచయమయ్యారు. విప్లవరాజకీయాల నేపథ్యంలో కథలను రాసారు.

**44. చొప్పకట్ల చంద్రమౌళి :** వేములవాడ ప్రాంతంలోని భీమన్న వీధిలో నివసించిన వీరు భయం కథతో కథాలోకానికి పరిచయమయ్యారు.

**45. జయధీర్ తిరుమలరావు :** కరీంనగర్ ప్రాంతవాసి అయినప్పటికి వృత్తిరీత్యా వరంగల్ లో నివసించారు. వీరు రాసిన పురివిప్పిన కర్తవ్యం కథతో కథాసాహిత్యానికి పరిచయమయ్యారు. తన అసలు పేరు రేపల్లె తిరుమలరావు, తన స్నేహితుడైన పి.

జయధీర్ తో కలిసి జంటగా రాసిన కవిత్వంతో పురాణం సుబ్రహ్మణ్యశర్మ రెండు పేర్లను కలిపి జయధీర్ తిరుమలరావు అని పిలవడంతో అట్లాగే ఉండిపోయింది.

46. **జింబో (మంగారి రాజేందర్) :** వేములవాడ ప్రాంతానికి చెందిన వీరు జింబో కలం పేరుతో ప్రసిద్ధి పొందాడు. వృత్తిరీత్యా న్యాయవాదిగా ఉన్నప్పటికి ప్రవృత్తిరీత్యా అనేక కథలను రాసారు.

47. **జి. సురమౌళి :** కరీంనగర్ మండల కేంద్రంలోని విలాసాగర్ లో జన్మించిన వీరు రేడియో వార్తలను చదువుతూ శ్రోతలను మంత్రముగ్ధులను చేసారు. తెలంగాణ మాండలికంలో కథలను రాసారు. అంగుడుపొద్దు కథతో పరిచయమయ్యారు.

48. **జి. రాములు :** కరీంనగర్ జిల్లా ప్రాంతానికి చెందిన వీరు ఆత్మఘోష కథతో ఈ జిల్లాలో మొదటి కథను రాసి ప్రసిద్ధి పొందారు. పెరటిచెట్టు నవలను కూడా రాసారు.

49. **జి.చంద్రమౌళి :** వేములవాడ ప్రాంతానికి చెందిన వీరు పరంధామయ్య కథతో కథాసాహిత్యానికి పరిచయమయ్యారు.

50. **జువ్వాడి గౌతమరావు :** కరీంనగర్ మండలంలోని ఇరుకుళ్ళ గ్రామానికి చెందిన వీరు విశ్వనాథ సత్యనారాయణ గారికి చాలా ప్రీతిపాత్రులు. విరోధులు కథతో కథాసాహిత్యానికి పరిచయమయ్యారు.

51. **జూకంటి జగన్నాథం :** సిరిసిల్లా పట్టణంలోని విద్యానగర్ ప్రాంతానికి చెందిన వీరు వైపని కథా సంపుటిని వెలువరించారు.

52. **డింగరి నరహరి ఆచార్య :** కరీంనగర్ పట్టణ కేంద్రంలోని విద్యానగర్ ప్రాంతానికి చెందిన వీరు సంస్కృత పండితులు. కవిసామ్రాట్ కథతో కథాలోకానికి పరిచయమయ్యారు.

53. **తాడిగిరి పోతరాజు :** ఎల్కతుర్తి మండలంలోని కోతులనడుమ గ్రమానికి చెందిన వీరు గాజుకిటికీ కథా సంపుటి ద్వారా కథాలోకనికి పరిచయమయ్యారు. వీరిని గ్యాబ్రియల్ అనే పేరుతో పిలుస్తారు.

54. **తిరుపతి :** కరీంనగర్ మండల ప్రాంతానికి చెందిన వీరు పిడికిళ్ళు బిగుసుకున్న రాత్రి అనే కథతో కథాలోకానికి పరిచయమయ్యారు. ఈ కథ బద్లా కథా సంపుటిలో ప్రచురితమయింది.

55. **తుమ్మేటి రఘోత్తమరెడ్డి :** వరంగల్ ప్రాంతంలో జన్మించినప్పటికి కరీంనగర్ జిల్లాలోని గోదావరిఖని బొగ్గుగనుల్లో ఉద్యోగం చేసాడు. ప్రజాపోరాటాలు, వర్ధమానకాలంలో మనవ సంబంధాలు ఏవిధంగా విచ్ఛిన్నం అవుతున్నాయో తన కథల్లో స్పష్టంగా కనిపిస్తుంది.

56. **దేవి యాదగిరి :** కరీంనగర్ పట్టణంలోని జ్యోతినగర్ కాలనీకి చెందిన వీరు సిల్కడు కథ చాలా ప్రసిద్ధి పొందింది.

57. **నమిలికొండ జగన్ మాధవరావు :** బోయినపల్లి గ్రామానికి చెందిన వీరు అర్ధాంగి కథతో పాఠకలోకానికి పరిచయమయ్యారు.

58. **నలిమెల భాస్కర్ :** ఎల్లారెడ్డి పేట మండలంలోని నారాయణపూర్ గ్రామానికి చెందిన వీరు ప్రస్తుతం కరీంనగర్ పట్టణ ప్రాంతంలో నివసిస్తున్నారు. బహుభాషవేత్తగా ప్రసిద్ధిపొందాడు. మంద కథను రాసారు. వివిధ భాషలను నుండి అనేక కథలను అనువాదం చేసారు.

59. **నల్లాల లక్ష్మీరాజం :** జగిత్యాల మండలంలోని తక్కల్లపల్లి గ్రామానికి చెందిన వీరు వృత్తిరీత్యా పోలీసు అయినప్పట్టికి ప్రవృత్తిరీత్యా కథా రచయిత. తిరుగు ప్రయాణం అనే కథా సంపుటితో కథా సాహిత్యానికి తన వంతు సేవచేసారు.

60. **నేరెళ్ళ శ్రీనివాసగౌడ్ :** జగిత్యాల మండలంలోని హన్మాజిపేట గ్రామానికి చెందిన వీరు వృత్తిరీత్యా గీతకార్మికుడు, ప్రవృత్తిరీత్యా కథకుడు, నవలాకారుడు. బతుకుతాడు నవలను రాసాడు. గౌడ కులానికి చెందిన ప్రజల సమస్యలను, జీవితనుభవాలను తన కథల్లో ఇనుమడింపజేసారు.

61. **పల్లె సురేశ్ బాబు :** రామగుండం మండల ప్రాంతానికి చెందిన వీరు మనసులోగిళ్ళు, గుండెలో సవ్వడి అనే రెండు కథలను సాహితీలోకానికి అందించారు.

**62. పంజాల జగన్నాథం :** కరీంనగర్ పట్టణంలోని మంకమ్మతోట ప్రాంతానికి చెందిన వీరు మట్టివాసనలు కథాసంపుటితో సాహిత్యంలోకి వచ్చారు.

**63. పాములపర్తి వెంకటనరసింహారావు (పి.వి.నరసింహారావు) :** వంగర గ్రామంలో జన్మించిన వీరు బహుభాష పండితులు. భారతదేశ ప్రధానిగా కూడా పనిచేసారు. విజయ కలం పేరుతో కాకతీయ పత్రికలో గొల్లరామవ్వ కథను రాసారు.

**64. పి. చంద్ (యాదగిరి) :** గోదావరిఖని పట్టణ ప్రాంతంలోని ఇంక్లైన్‌కాలనీ కి చెందిన వీరు కార్మికులు, గిరిజనులు, రైతాంగానికి సంబంధించిన కథలను రాసారు. భూనిర్వాసితులు, జులుం కథా సంపుటాలను వెలువరించారు. తన అసలు పేరు యాదగిరి.

**65. పిట్టల రవీందర్ :** వీణవంక గ్రామానికి చెందిన వీరు జర్నలిస్టుగా రాజకీయాల్లో, చురుకుగా పనిచేసారు.

**66. పుల్లూరి జగదీశ్వర రావు :** వడ్కాపూర్ గ్రామానికి చెందిన వీరు వృత్తిరీత్యా ఉపాధ్యాయుడు అయినప్పటికీ బాల సాహిత్యాన్ని రాసారు. గుణపాఠం కథతో కథాలోకానికి పరిచయమయ్యారు.

**67. పెద్దింటి అశోక్ కుమార్ :** గంభీరావుపేట మండలంలోని మల్లారెడ్డి గ్రామానికి చెందిన వీరు వృత్తిరీత్యా ఉపాధ్యాయుడు, ప్రవృత్తిరీత్యా కథకుడు, నవలాకారుడు. ఊటబాయి, వలస బతుకులు, మా ఊరి బాగోతం, మాయిముంత, మానేరు కథా సంపుటాలను రాసారు.

**68. పెరికరాజు :** కరీంనగర్ పట్టణప్రాంతానికి చెందిన వీరు సైన్యంలో పని చేస్తున్నారు. దాదాపు ఇరవైకి పైగా కథలను రాసారు.

**69. బాలవేని రాజేశం :** పెద్దపల్లి మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన వీరు నానమ్మకల, మాబడిదొరగడి అనే రెండు కథలను రాసారు.

**70. బి.ఎస్. రాములు :** జగిత్యాల పట్టణ ప్రాంతానికి చెందిన వీరు అనేక కథలను రాసారు. కథేతర సాహిత్యాన్ని కూడా పాఠకలోకానికి అందించారు.

71. **బి. దామోదర్ రావు :** కరీంనగర్ పట్టణంలోని భగత్ నగర్ కాలనీకి చెందిన వీరు సింగిడి కథా సంపుటితో కథాసాహిత్యంలోకి ప్రవేశించారు.

72. **బి.విద్యాసాగర్ రావు :** కరీంనగర్ పట్టణ ప్రాంతానికి చెందిన వీరు పోలీసు శాఖలో డి.ఎస్.పి గా పనిచేసారు. కథకుడైన దేవరాజు మహారాజుతో కలిసి అనేక కథలను రాసారు.

73. **బి.వి.ఎన్. స్వామి :** కరీంనగర్ పట్టణంలోని రాంనగర్ కాలనీకి చెందిన వీరు నెలపొడుపు కథాసంపుటితో కథాసాహిత్యంలోకి అడుగు పెట్టారు.

74. **బుర్ర తిరుపతి :** కరీంనగర్ పట్టణంలోని భగత్ నగర్ కాలనీకి చెందిన వీరు వృత్తిరీత్యా జర్నలిస్టు. ప్రధానంగా కవిత్వం రాసే వీరు కొన్ని కథలను కూడా రాసారు.

75. **బెజ్జారపు వినోద్ కుమార్ :** కోరుట్ల పట్టణ ప్రాంతానికి చెందిన వీరు గవ్వలమూట కథా సంపుటితో కథాలోకానికి పరిచయమయ్యారు.

76. **బెజ్జారపు రవీందర్ :** పెద్దపల్లి పట్టణంలోని సురభి కాలనికి చెందిన వీరు నిత్యగాయాలనది కథాసంపుటిని కథాసాహిత్యానికి అందించి సాహితీసేవ చేసారు.

77. **బోయిన భాస్కర్ :** హుస్నాబాద్ గ్రామానికి చెందిన వీరు పత్రికారంగంలో పనిచేసారు. కవిత్వం ఎక్కువగా రాసే వీరు రెండు కథలను రాసారు.

78. **మలయశ్రీ :** కరీంనగర్ మండలంలోని రేకుర్తి గ్రామానికి చెందిన వీరు శతాధిక గ్రంథకర్తగా పేరొందారు. కరీంనగర్ జిల్లా సాహిత్య చరిత్ర పై విశేషమైన కృషిచేసి డాక్టరేట్‌ను అందుకున్నారు.

79. **ముప్పాళ లక్ష్మణరావు :** సారంగాపూర్ మండలంలోని భీర్‌పూర్ గ్రామానికి చెందిన వీరు గణపతి పేరుతో నక్సలిజంలో పనిచేస్తున్నారు. వీరు విప్లవ భావాలతో రాసిన కథ ఎత్తుండ్రి పిడికిళ్ళు. ఈ కథ చుక్క పేరుతో నేలతల్లి విముక్తి కోసం కథాసంకలనంలో ప్రచురితమయింది.

80. **ముదిగంటి పాపిరెడ్డి :** కరీంనగర్ మండల ప్రాంతంలోని వావిలాలపల్లి గ్రామానికి చెందిన వీరు వృత్తిరీత్యా ఉపాధ్యాయుడు అయినప్పటికి కథాసాహిత్యానికి తనవంతు కృషి చేసారు. వీడని బంధాలు కథాసంపుటిని వెలువరించారు.

81. **మొగురం గట్టయ్య :** కరీంనగర్ పట్టణప్రాంతానికి చెందిన వీరు కార్మిక జీవితాలను తన కథల్లో చిత్రించాడు. రాక్షసులు, దారులు అనే కథలను రాసారు.

82. **మేర్గు రవీందర్ :** గోదావరిఖని పట్టణప్రాంతానికి చెందిన వీరు జీతం కథను రాసి పాఠకలోకానికి పరిచయమయ్యారు.

83. **మేడిచర్ల ఆంజనేయమూర్తి :** కరీంనగర్ పట్టణ ప్రాంతానికి చెందిన వీరు ఒకే కథను రాసారు.

84. **మేజిక్ రాజా :** గంగాధర మండలానికి చెందిన వీరు మనసు కథను రాసారు.

85. **రామ శంకర్ :** గోదావరిఖని మండలంలోని జవహర్ నగర్ కాలనీకి చెందిన వీరు అంతర్మథనం కథతో కథాలోకంలోకి ప్రవేశించారు.

86. **రామభోజ :** తన అసలు పేరు బి. రాములు. రామభోజ పేరుతో కథలను రాసారు. జగిత్యాల మండలంలోని పొలాస గ్రామనికి చెందినప్పటికి వీరు కరీంనగర్ పట్టణంలోని సప్తగిరి కాలనిలో ఉన్నారు. వీరు ప్రధానంగా గేయకవి అయినప్పటికి మూడు కథలను రాసారు.

87. **రుద్రవరం ఎల్లయ్య :** హుస్నాబాద్ పట్టణంలోని టీచర్స్ కాలనికి చెందిన వీరు పుట్టకూడదు కథతో కథాలోకానికి పరిచయమయ్యరు.

88. **రేగులపాటి కిషన్ రావు :** కరీంనగర్ పట్టణంలోని సంతోష్ నగర్ కాలనికి చెందిన వీరు అనేక కథలను రాసారు. కథలే కాకుండా నవలలు కూడా రాసారు. వీరి భార్య విజయలక్ష్మి కూడా కథారచయిత.

89. **రేగులపాటి విజయలక్ష్మి :** కరీంనగర్ పట్టణంలోని సంతోష్ నగర్ కాలనికి చెందిన వీరు అనేక కథలను రాసారు. కథలే కాకుండా నవలలు కూడా రాసారు. వీరి భర్త కిషన్‌రావు కూడా కథారచయిత.

**90. వనమాల చంద్రశేఖర్ :** జగిత్యాల పట్టణంలోని తహసీల్ చౌరస్త దగ్గరలో నివాసముంటున్నారు. శిథిలాలు కథతో పాఠకలోకానికి పరిచయమయ్యారు.

**91. వాసాల నర్సయ్య :** మెట్‌పల్లి మండల ప్రాంతంలోని రాంమందిర్ దగ్గరలో నివసమున్న వీరు ఇటివలే స్వర్గస్తులయ్యారు. తపాలశాఖలో పనిచేసారు. బాల సాహిత్యాన్ని ఎక్కువగా రాసారు.

**92. వినోద్ :** కరీంనగర్ పట్టణ ప్రాంతానికి చెందిన వీరు రాసిన పునాది కథ బద్‌లా కథసంకలనంలో ప్రచురితమయింది.

**93. వి.ఆర్ అవధాని :** మంథని పట్టణ ప్రాంతానికి చెందిన వీరు తిరుగుబాటు అనే స్త్రీవాద కథను రాసారు. పతిపత్ని అనే నవలను కూడా రాసారు.

**94. వీరగోని పెంటయ్య :** కరీంనగర్ పట్టణంలోని భగత్‌నగర్ కాలనికి చెందిన వీరు ఊరవిస్కలపోరు కథతో కథాలోకంలోకి అడుగుపెట్టారు. వీరి కథలు సృజన పత్రికలో ప్రచురితమయ్యాయి.

**95. వేల్పుల నారాయణ :** గోదావరిఖని ప్రాంతంలోని పవర్‌హౌజ్ కాలనికి చెందిన వీరు రాసిన అగ్గి కథనల్లకలువలు కథా సంకలనంలో ప్రచురితమయింది.

**96. వేముల సత్యనారాయణ :** ఎల్లారెడ్డిపేట మండలంలోని తిరుమలనగర్ కాలనికి చెందిన వీరు వృత్తిరీత్యా అధ్యాపకుడు అయినప్పటికి సాహిత్యానికి తనవంతు సేవ చేసారు.

**97. శ్రీ దాస్యం లక్ష్మయ్య :** హుస్నాబాద్ గ్రామంలో జన్మించిన వీరు వృత్తిరీత్యా ఉపాధ్యాయుడు ప్రవృత్తిరీత్యా కవి, కథకుడు. వీరు రాసిన కథలన్ని కూడా తెలంగాణ మాండలికంలో రాసారు.

**98. షహనాజ్ ఫాతిమా :** తిమ్మాపూర్ మండలంలోని ఎల్.ఎం.డి కాలనికి చెందిన వీరు ఛోరీ బహూ తప్పేంటి? కథతో కథాలోకానికి పరిచయమయ్యారు.

**99. సరిపెల్లి కృష్ణారెడ్డి :** కరీంనగర్ పట్టణంలోని మంకమ్మతోట కాలనికి చెందిన వీరు ప్రధానంగా నవలారచయిత అయినప్పటికి కథలు కూడా రాసారు. బిగిసిన పిడికిల్లు కథ

ఆంధ్రజ్యోతి పత్రికలో ప్రచురితమయింది. ఉప్పెన, మంటలూ మానవత్వం అనే నవలలు రాసారు.

100. **సంకేపల్లి నాగేంద్ర శర్మ :** వేములవాడ గ్రామానికి చెందిన వాడైనప్పటికి కరీంనగర్ పట్టణ ప్రాంతంలో నివాసముంటున్నారు. వృత్తిరీత్యా ఉపాధ్యాయుడైనప్పటికి సాహితీవేత్తగా గుర్తింపు పొందాడు. నాగేంద్రశర్మ కథలు కథాసంపుటిని వెలువరించారు..

101. **సబ్బని లక్ష్మినారాయణ :** కరీంనగర్ పట్టణంలోని సాయినగర్ కాలనికి చెందిన వీరు నైజం కథతో పాఠకలోకానికి పరిచయమయ్యారు.

102. **సాహు :** అసలు పేరు శనిగరం వెంకటేశ్వర్లు. వరంగల్ జిల్లాలో జన్మించినప్పటికి తన బాల్యం, జీవితం మొత్తం హుజురాబాద్ లో సాగింది. రక్తపింజర కథలో గిరిజనుల జీవిత విశేషాలను చిత్రించాడు.

103. **సి.నారాయణ రెడ్డి (సినారె) :** హన్మాజిపేట గ్రామంలో జన్మించిన వీరు జ్ఞానపీఠ ఆవార్డు పొందారు. విశ్వంభర కవిత్వానికి కేంద్ర సాహిత్య అకాడమి అవార్డు పోందాడు. కవిత్వం, సినిగేయ రచయితగా ప్రసిద్ధిగాంచారు. కలీం–మీర్జా అనే కథ సారస్వతజ్యోతి పత్రికలో ప్రచురితమైంది.

104. **సుగంధ శ్రీనివాస్ :** మానకొండూరు మండలంలోని ఊటూరు గ్రామానికి చెందిన వీరు వృత్తిరీత్యా ఉపాధ్యాయుడైనప్పట్టికి కథాసాహిత్యానికి తనవంతు సాహితీసేవ చేసారు. అసలు పేరు చిప్పబత్తుల శ్రీనివాస్. కలం పేరు సుగంధ.

105. **వొడ్నాల సూర్య :** గోదవరిఖని పట్టణ ప్రాంతానికి చెందిన వీరు కర్రోడు కథతో కథాలోకానికి పరిచయమయ్యారు. వీరి కథలు నేటినిజం పత్రికలో ప్రచురితమయ్యాయి.

106. **వేముల ప్రభాకర్ గౌడ్ :** రాయికల్ గ్రామంలో జన్మించిన వీరు బతుకుతొవ్వ కథ సంపుటిని వెలువరించారు.

107. **నూతన్ రాజు ( పవన్ కుమార్ రాజు) :** ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల తిమ్మపూర్ గ్రామంలో జన్మించిన వీరు వేణన్న గా ప్రచారమయ్యాడు. విరసం ప్రచురించిన వెదురు వనాల వనం కథాసంపుటిలో వీరి రెండు కథలు అచ్చయ్యాయి.

**108.** **ఎం.శ్రీనివాస రావు :** గోదావరిఖని ప్రాంతానికి చెందిన వీరు మారు పేర్లతో రచనలు చేసారు. ఎం.ఎస్.ఆర్, కరుణాకర్, ప్రభాకర్ పేరుతో రచనలు చేసాడు. వీరు రాసిన రచనలను కాగడాగా వెలిగిన క్షణం పేరుతో విరసం ప్రచురించిన ఈ గ్రంథంలో హసీనా అనే కథ ఉంది.

**109.** **ఎర్రోజు సత్యం :** వేములవాడ మండలంలోని చీర్లవంచ గ్రామానికి చెందిన వీరు ఉపాధ్యాయులుగా పనిచేసారు. బాలల గేయాలు, కథలను ఎక్కువగా రాసారు.

**110.** **వెల్దండి శ్రీధర్ :** కోహెడ మండల కేంద్రంలో జన్మించిన వీరు 2005 నుండి కథలు రాస్తున్నారు. ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న వీరు మంచి పరిశోధకుడిగా పేరుపొందారు.

**111.** **పూడూరి రాజిరెడ్డి :** చందుర్తి మండలంలోని నర్సింగాపూర్ గ్రామంలో జన్మించిన వీరు 2008 నుండి కథలు రాయడం ప్రారంభించాడు. చినుకు రాలినది కథ మొదటి కథ.

**112.** **వెల్మల రాంరెడ్డి :** పూడూరు మండల కేంద్రానికి చెందిన వీరు విప్లవ భావాలతో కథలను రాసారు.

**113.** **దాస్యం సేనాధిపతి :** కరీంనగర్ పట్టణ ప్రాంతానికి చెందిన వీరు పరిష్కారం కథల సంపుటితో కథా సాహిత్యలోకానికి పరిచయమయ్యారు.

**114.** **కాసారపు సంజీవయ్య :** జగిత్యాల మండల కేంద్రంలోని పోచమ్మవాడకు చెందిన వీరు తెలంగాణ ఉద్యమానికి చెందిన కథలను రాసారు.

**115.** **చాడ లక్ష్మీనారాయణ :** మానకొండూరు మండల కేంద్రానికి చెందిన వీరు అధ్యాపకులుగా పనిచేసారు. కాశీయాత్ర పేరుతో తొమ్మిది నీతికథల బాల కథా సాహిత్యాన్ని రాసారు.

# పత్రసమర్పణ ధ్రువీకరణ పత్రాలు.


திராவிட மொழிகளில் சிறுகதைகள்
பன்னாட்டுக் கருத்தரங்கம்
Short Stories in Dravidian Languages
(International Seminar)
முனைவர் ப.சிவராஜி
தமிழ்த்துறைத் தலைவர்,
இசுலாமியாக் கல்லூரி (தன்னாட்சி) வாணியம்பாடி.
Dr. P.Sivaraji
HOD of Tamil
Islamiah College (A) Vaniyambadi
முனைவர் ஔவை இரா.நிர்மலா
Dr. Avvai R.Nirmala
முனைவர் ஞா.சுஜாதா
Dr.G.Sujatha
முனைவர் அன்னபூர்ணா
Dr. P.Anna Purna
முனைவர் மெருகு கிரிபாபு
Dr.Merugu Giri Babu
முனைவர் மு.கோமதி
Dr.M.Gomathi
முனைவர் எம்.இரவிக்குமார்
Dr.M.Ravi Kumar
கேப்டன் முனைவர் பா.வேலம்மாள்
Captain Dr. P.Velammal
முனைவர் சத்திய நாராயணா
Dr. T.Satya Narayana
திருமதி. எஸ்.ஜோதி
Smt. S. Jyothi
டாக்டர் எம்.பிரசாத்
Dr. M.Prasad
KMCPGS
PROSPER AND HELP OTHERS TO PROSPER

# திராவிட மொழிகளில் சிறுகதைகள்

பன்னாட்டுக் கருத்தரங்கம்

# Short Stories in Dravidian Languages

(International Seminar)

தொகுப்பாசிரியர்கள்

| | |
|---|---|
| முனைவர் ப.சிவராஜி<br>தமிழ்த்துறைத் தலைவர்,<br>இசுலாமியாக் கல்லூரி (தன்னாட்சி) வாணியம்பாடி. | Dr. P.Sivaraji<br>HOD of Tamil<br>Islamiah College (A) Vaniyambadi |
| முனைவர் ஔவை இரா.நிர்மலா | Dr. Avvai R.Nirmala |
| முனைவர் ஞா.சுஜாதா | Dr.G.Sujatha |
| முனைவர் அன்னபூர்ணா | Dr. P.Anna Purna |
| முனைவர் மெருகு கிரிபாபு | Dr.Merugu Giri Babu |
| முனைவர் மு.கோமதி | Dr.M.Gomathi |
| முனைவர் எம்.இரவிக்குமார் | Dr.M.Ravi Kumar |
| கேப்டன் முனைவர் பா.வேலம்மாள் | Captain Dr. P.Velammal |
| முனைவர் சத்திய நாராயணா | Dr. T.Satya Narayana |
| திருமதி. எஸ்.ஜோதி | Smt. S. Jyothi |
| டாக்டர் எம்.பிரசாத் | Dr. M.Prasad |

பார்த் பதிப்பகம்
ஜோலார்பேட்டை.

# நூல் விவரம்

நூல் பெயர் : திராவிட மொழிகளில் சிறுகதைகள்
(Short Stories in Dravidian Languages)

உரிமை© : முனைவர் ப.சிவராஜி
வெளியீடு : 22–12–2017 தி.பி.2048 மார்கழி 7
மொழி : தமிழ், தெலுங்கு, கன்னடம், மலையாளம், ஆங்கிலம்

: பதிப்பாசிரியர்கள் :

**Dr. P.Sivaraji**
HOD of Tamil
Islamiah College (A)
Vaniyambadi - 635 752.

**Dr.G.Sujatha**
HOD of Tamil
DKM Women's College (A),
Vellore.

**Dr.Merugu Giri Babu**
Bangalore University,

**Dr.M.Ravi Kumar**
Dept. of Linguistics
Sri Venkateswara University
Tirupatti. A.P.

**Dr. T.Satya Narayana**
Telugu Department
Aadikavi, Nanniya University
Rajmandrah. A.P.

**Dr. M. Prasad**
S.A. Telugu
Nellore A.P.

**Dr. Avvai R.Nirmala**
HOD & Tamil
Kanchi Maa-munivar
Tamil Post Graduate Study Centre
Puducherry - 8

**Dr. P.Anna Purna**
HOD of Telugu
St.Josepshs College for Women
Visak-4.

**Dr.M.Gomathi**
HOD & Tamil
C. Kandaswamy Naidu
Women's College (A)
Cuddlore

Tamil Chemmal Captain
**Dr. P.Velammal,** Principal
Sri Parasakthi Arts College,
Kuttralam

**Smt. S. Jyothi**
Asst. Professor
Department of Kannada.
Govt. Degree College, Bangarupet.

விலை : ரூ.800/–
பக்கங்கள் : 815+16 = 831
ஒளியச்சு : சு.ஜெகவீரன், சரவணா கிராபிக்ஸ், வேலூர்.
செல்: 98658 20640.

பதிப்பகம் : **பரிதி பதிப்பகம்**, ஜோலார்பேட்டை, வேலூர் மாவட்டம்
கைபேசி : 72006 93200

ISBN : 978-81-930-476-5-1
நூல்கிடைக்குமிடம் : முனைவர் ப.சிவராஜி
தலைவர், ஏலகிரி பாரதி தமிழ்ச் சங்கம்
புதுநகர், வாணியம்பாடி – 635 751. வே.மா.
தமிழ்நாடு. செல்: 90958 31291.

**ஆய்வுக் கட்டுரை கருத்துக்கள் கட்டுரையாளர்களைச் சாரும். கருத்துக்களுக்கு பதிப்பகமோ தொகுப்பாசிரியரோ பொறுப்பல்ல.**

140. కె.బి. కృష్ణ కథలు - భార్యాభర్తల సంబంధాలు ... 649
డా॥ రంకిరెడ్డి రామమోహనరావు

141. తెలుగులో మాజికల్ రియలిజం - తొలి తెలుగు మాజికల్ రియలిజం కథారచయిత ... 652
డా॥ కె.వి.యస్.డి. వరప్రసాద్,

142. సావినల్లి అంత్యకండ ఒందు హళే చడ్డి ... 655
KAVERAPPA H.M

143. చైతన్య దీపికలు - బలివాడ కథలు ... 660
డా. జడా సుబ్బారావు తెలుగు లెక్చరర్

144. స్త్రీవాదికథలు –కుటుంబ జీవనం ... 667
డా॥యం.గిరిబాబు

145. కుప్పిలి పద్మ 'ముక్త' కథా సంపుటి - స్త్రీ చైతన్యం ... 672
డా॥యం.ప్రసాద్

146. కరీంనగర్ జిల్లా కథాసాహిత్యం - వస్తు వైవిధ్యం ... 677
గంద్ర మహేశ్

147. గురజాడ కథానికలు - సంఘసంస్కరణ కృషి ... 681
డా॥ తరపట్ల సత్యనారాయణ

148. కేతు విశ్వనాథరెడ్డి గారి 'నమ్ముకున్న నేల' - రైతుల 'కరువు జీవిత చిత్రణ' ... 685
డాక్టర్ డి. గాయత్రి

149. బాల సాహిత్యంతో తెలుగు కథలు ... 689
చంద్రమౌళి నాగమహాలక్ష్మి

150. ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి నూరు చిన్న కథలు :
డా॥ ఎ. వెంకటరాం రెడ్డి ... 695

151. బాల కథా లహరి
డా॥ గుంటి గోపి ... 697

152. కలికి గాంధారి కథ - విశ్లేషణ
పెద్దపల్లి తేజస్వి ... 699

153. రెల్లు పూలజల్లు (చిన్న కథలు)
సుష్మా ధర్మ ... 708

154. చిన్న కథల్లో పాత్రచిత్రణ
Dr.DASARI RANGA ... 705

155. గిరిజన కథాసాహిత్యం - నంస్కృతి, ఆచారాలలో స్త్రీ
డా॥ లింగాల మంగమ్మ ... 712

156. గిరిజన కథాసాహిత్యం - ప్రకృతి వర్ణనలు
డా॥ నూనావత్ రాంబాబు, పోస్టు-డాక్టొరల్ ఫెలో, ... 716

# కరీంనగర్ జిల్లా కథాసాహిత్యం - వస్తు వైవిధ్యం

గండ్ర మహేశ్
పరిశోధక విద్యార్థి
హైదరాబాద్ విశ్వవిద్యాలయం
9989872717
gandra.mahi@gmail.com

146

తెలుగు, కన్నడ సాహిత్యాలకు తొలిసాహిత్యాన్ని అందించిన జిల్లా కరీంనగర్. ఈ జిల్లా కథలకు కాణాచి. ప్రాచీన కాలంనాటి గొప్పకథకులైన గుణాఢ్యుడు రాసిన బృహత్కథ, హాలుడు రాసిన గాథాసప్తశతి మొదలుకొని నేటి కథకులైన జి. సురమౌళి, గూడూరి సీతారాం, యశోదారెడ్డి, అల్లం రాజయ్య, కాలువ మల్లయ్య, సాహు, పెద్దింటి అశోక్ కుమార్, కె.వి. నరెందర్, బి.యస్. రాములు సుమారు 150 పైగా ఈ తరం కథకులు ఈ జిల్లాకు చెందినవారు. జిల్లా నుండి మొదటి కథ 1945లో మొదలుకొని నేటివరకు కొన్ని వేల కథలు వచ్చాయి. నేను తీసుకున్న కథా సాహిత్య పరిధి (1990-2010) కథల్లో కనిపించే వస్తువు గురించి మచ్చుకు కొన్నింటిని చర్చించదలచాను.

కథావస్తువుజి

కవి, రచయిత చెప్పే ప్రధాన విషయాన్ని వస్తువు అంటారు. "సాహిత్యంలో వ్యక్తమయ్యే ప్రధాన భాగాన్ని వస్తువనవచ్చు. రచయిత సాహిత్యంలో వివరించిన ఆశయాన్ని వస్తువుగా చెప్పవచ్చు." (సాహిత్యంలో వస్తు శిల్పాలు. 1997: 13)

"ఒకానొక దృగ్విషయంలో ప్రత్యేకంగా నియమబద్ధంగా ఉన్న మూలకాల క్రమ విధానాల మొత్తమే వస్తువు మనిషి మానవ సంబంధాలు సామాజిక జీవితం వస్తువు అవుతుంది." (సాహిత్య శిల్ప సమీక్ష.1986: 39.)

"వస్తురూపాల సారంశమే కథ, స్థలకాలాల్ని వదిలి జీవితముండదు. జీవితాన్ని చిత్రించే కథ స్థలకాలాల్ని వదలదు". (తెలుగు కథ ప్రాంతీయ అస్థిత్వం. 2015:257).

కరీంనగర్ జిల్లా కథాసాహిత్యం మొదటి నుండి తెలుగు సాహిత్యంలో ప్రాధాన్యతను సంతరించుకుంది. ఈ ప్రాంత కథలు కుటుంబ వ్యవస్థ గురించి, అట్టడుగు వర్గాల గురించి, స్త్రీల గురించి, పిల్లల, వృద్ధుల గురించి, విప్లవించే ప్రజల గురించి, వలస బతుకుల గురించి, కులవృత్తుల గురించే కాక అనేక అంశాలను వస్తువుగా స్వీకరించి కథలు రాసారు, రాస్తున్నారు.

మానవ సంబంధాలు:

ఈ జిల్లా నుండి వచ్చిన కథల్లో మానవ సంబంధాలకు సంబంధించి చాలా కథలే ఉన్నాయి. పి.యశోదారెడ్డి పుట్టింది మహబూబ్‌నగర్ జిల్లా అయినప్పటికీ మెట్టింది కరీంనగర్ జిల్లా. ఈమే రాసిన కథ "కోడలమ్మ ఎతలు" దీనిలో ఉమ్మడి కుటుంబంలో అత్త పెత్తనం వల్ల కోడలు ఎదుర్కొనే సమస్యలను మనముందుంచింది. పెద్దింటి అశోక్ కుమార్ రాసిన "తెగిన బంధాలు" కె.వి. నరేందర్ రాసిన "అమ్మ" "నాన్న" కథల సంపుటులు. అలాగే 'అత్తారింటికి దారేది కథ (1992)', "వెంటాడే పిలుపు" కథలు మరియు

"నడిపోడు" కథలో కుటుంబ సంబంధాలను ఈ విధంగా తెలిపాడు. "తండ్రి పెద్దకొడుకుతో ప్రతి విషయం చర్చించేవాడు. కన్నా అని ముద్దుగా పిలిచేవాడు. చిన్నోడిని తల్లి చింటూ అంటూ పిలిచేది. వీడ్రాజుకి ఏ ముద్దు పేరు రాలేదు. ఒరే..... నడిపోడా అనే పిలుపుతప్పా."(రాములు, బియస్(సంపా). 2003: 126) అంటూ కుటుంబంలో నడిపోడిగా పుట్టినప్పుడు వాడు మానసికంగా అనుభవించే బాధలను గురించి రాయడం జరిగింది.

కాలువ మల్లయ్య రాసిన "బామ్మర్ది" పి. చంద్ రాసిన "ఓ తండ్రి కథ", పైరిక రాజు రాసిన 'మా అమ్మ', కొక్కుల పద్మావతి రాసిన 'వారసురాలు, భారతి కథలు, వొడ్నాల సూర్య రాసిన 'తోడు' కథ, నేరెళ్ళ శ్రీనివాస్ గౌడ్ రాసిన 'బంధుత్వం' కథ, నల్లాల లక్ష్మిరాజం రాసిన 'రాజవ్వ కొడుకు' కథ, రేగులపాటి విజయలక్ష్మి రాసిన 'అలుపెరుగని మహిళ' కథ, ఎనుగంటి వేణుగోపాల్ రాసిన 'దాస్యం, మట్టి జీవితాలు, నిర?యం, రోగం, ముసలమ్మ' కథలు కూడా మానవ సంబంధాలను గురించి తెలుపుతున్న కథలు.ఇలా మానవ సంబంధాల గురించిన కథలు చాలానే వచ్చాయి.

**కార్మికులు:**

తమ జీవన భృతి కోసం పల్లెలు వదిలి పట్టణాలకు, విదేశాలకు వలస వెళ్ళి అక్కడ కార్మికులుగా మారి ప్రమాదపుటంచున పనిచేస్తూ సమస్యలను తెచ్చుకుంటున్న తీరును హోఈ జిల్లా కథకులు చాలా చక్కగా చిత్రించారు. ఈ జిల్లాలో ముఖ్యంగా మనకు కనిపించేవారు సింగరేణి బొగ్గు కార్మికులు, కూలి కోసం విదేశాలకు వలస వెళ్ళిన కార్మికులు. వీరిని గురించి ప్రత్యేక కథ సంకలనాలు, సంపుటాలు వచ్చాయి. సింగరేణి బొగ్గు కార్మికుల గురించి రెండు కథా సంకలనాలు వచ్చాయి.1. బొగ్గుపొరల్లో 2.కోల్ బెల్ట్ కథలు. ఈ కార్మికుల గురించి రాసి ఈ సంకలనాల్లో ముద్రితం కాని కథలు ఇంకా చాలానే ఉన్నాయి.

పెద్దింటి అశోక్ కుమార్ రాసిన 'వలస బతుకులు' అనే కథా సంపుటంలో "బిడ్డా.... ముత్తెమూ.... నా ముత్తెమసుంటి కొడుకు నువ్వు. వత్తన్న వత్తన్న బిడ్డ లగ్గం పెట్టుకోండ్రి అంటివి బిడ్డ లగ్గం పెట్టుకున్నంక పత్రిక పంపుర్రి అత్తనంటివి. పుస్తెగట్టె యాల్లదాక ఎదురుచూస్తిమి. నువ్వు రాలేదని అందరి గుండెలు చెరువులయ్యె. నీ బిడ్డయితే ఏడుసుకుంట కూసుండె. ఇంటి ముంగట పుట్టెడుమంది ఉంటె నువ్వొక్కనివి కానరాని దేశంల ఉంటివి. ఎందుకురాలేదో అని మేమంత బాధపడవడ్తిమి" (అశోక్ కుమార్, పెద్దింటి. 2004: 26), 'ఎడారి మంటలు' అనే కథలో కూలి కోసం విదేశాలకు వెళ్ళి అక్కడ వారు అనుభవిస్తున్న బాధలను, సమస్యలను గురించి వీటిలో రాయడం జరిగింది.నేరెళ్ల శ్రీనివాస్ గౌడ్ రాసిన 'పెద్దక్క' కథ, కటుకోజ్వల మనోహరాచారి 'కన్నీటి కారా?నా' కథలు వలస బతుకుల జీవితంగురించి రాయడం జరిగింది. కె.వి నరేందర్, ఎనుగంటి వేణుగోపాల్, బెజ్జారపు వినోద్ కుమార్ లాంటి కథకులు గల్ఫ్ కార్మికుల గురించి కథలు రాయడం జరిగింది.

**కర్షకులు:**

ఈ జిల్లా నుండి రైతును వస్తువుగా స్వీకరించి వచ్చిన కథలు కోకొల్లలుగా కనిపిస్తాయి. భూమినే నమ్ముకొని తమ జీవితాలను ముందుకు నడుపుకుంటున్న రైతు జీవితాన్ని గురించి, భూమి కోసం రైతు పడే ఆవేదనను ఈ జిల్లా కథకులు కళ్ళకు కట్టినట్లు చూపించారు. దున్నేవాడిదే భూమి, మిగులు భూముల పంపకం లాంటి ఆశయాలతో రైతుల భూపోరాట ఉద్యమాలు ఈ జిల్లా నుండే ప్రారంభం అయ్యాయని

చెప్పవచ్చు. అల్లం రాజయ్య రాసిన 'సృష్టికర్తలు' కథా సంపుటి అంతా రైతుల గురించిన కథలే కనిపిస్తాయి. ఒక పల్లెటూరి బక్క రైతుకు ప్రభుత్వ విధానాల ద్వారా సామాజిక న్యాయాన్ని అభివృద్ధిని అందుకోవడం అసాధ్యమైందనే తీరును 'అడివి మనిషి' కథలో తెలుపుతాడు. అల్లం రాజయ్య రాసిన ప్రతి కథ దాదాపు రైతును ఆధారం చేసుకొనే ఉంటుంది

నక్సల్బరీ, జగిత్యాల జైత్రయాత్ర ఉద్యమాలు పెద్ద ఎత్తున ఎగిసిపడటానికి ప్రధాన కారణం రైతు. అలాంటి రైతు జీవితాన్ని గురించి గణపతిగా పేరొందిన ముప్పాళ లక్ష్మణరావు రాసిన కథ 'ఎత్తండి పిడికిళ్లు', కాలువ మల్లయ్య రాసిన 'ఊరూరి కథ' తుమ్మేటి రఘోత్తమరెడ్డి రాసిన 'ఈ భూమి ఎవరిచ్చిండ్రు', 'నా పాత స్నేహితుడు', 'సవారి' కథలు, బి.ఎస్. రాములు రాసిన 'మమకారం', 'కర్షక', 'షురూ' కథలు, పి. చంద్ రాసిన 'సన్నజీవాలు' మొదలైన కథకులు రైతుల జీవితాల్ని గురించి కథలెన్నింటినో రాసారు.

**కుల వృత్తులు:**

ప్రపంచీకరణ నేపథ్యంలో నేడు అన్ని కులవృత్తులు ఛిద్రమైపోతున్నాయి. సంస్కృతీ వైభవ చిహ్నాలైన వృత్తి కళాకారుల పనితనం చిన్నబోయింది. కమ్మరి, కుమ్మరి, చేనేత, చాకలి, కల్లుగీత లాంటి వృత్తులు కనుమరుగౌతున్నాయి. వీరి బతుకుల్లోని బాధలను కొందరు కథకులు కథలను రాసారు. ప్రపంచీకరణ ప్రభావం వలన గ్రామాలలో ఒకరిపై ఒకరు ఆధారపడి జీవనం సాగించే పరిస్థితి పోయి యంత్రాలను నమ్ముకొని బతుకును వెళ్లదీసుకునే దౌరాగ్యం నేడు కలిగింది. గంగిరెద్దుల వాళ్లు, సాధనసూరులు, పంబాలోళ్లు, బుడబుక్కలోళ్లు, వీధి బాగోతాలు, చిందు బాగోతాలు మొదలైన వృత్తి కళాకారులు అంతరించిపోయి ప్రసార మాధ్యమాలు (T.V, Computers, Mobiles etc.) పెరిగిపోయాయి. ఈ కుల వృత్తుల పరిస్థితిని ఆధారం చేసుకొని మలయశ్రీ 'ఐరేని కుండలు' కథా సంపుటి, పెద్దింటి అశోక్ కుమార్ రాసిన 'తెగిన బంధాలు', 'కాగుబొత్త'కథలో "గెటవుట్ ఫ్రం హియర్... ముసలాడికి తెలివిలేదు నిన్ను నాపక్కనుంచాడు. మట్టివాసన భరించలేకున్నాను ఒళ్ళుకప్పుకోవడం కూడా తెలియదు. నీపేరేంటి..? చిన్నగా ఊపిరి పీల్చుకంటూఅడిగింది గోద్రేజ్ ఫ్రిజ్" (అశోక్ కుమార్, పెద్దింటి. 2002: 138). ప్రపంచీకరణలో వచ్చిన ఫ్రిజ్ మట్టికుండను కించపరుస్తూ మాట్లాడటంలో కుమ్మర వృత్తి, కుండ ఉపయోగం తరువాతి తరం వారికి తెలియకుండా పోతుంది.

బి.వి.ఎన్ స్వామి రాసిన 'కుంఠనం' కథ, వెల్దండి శ్రీధర్ రాసిన 'పొక్కిలి' కథ, బెజ్జారపు వినోద్ కుమార్ రాసిన 'సంశయం' కథ, నేరెళ్ళ శ్రీనివాస్ గౌడ్ రాసిన 'కాటమయ్య' కథ, కటుకోజ్వల మనోహరా చారి రాసిన 'దూరపు కొండలు', ఆడెపు లక్ష్మీపతి 'నాలుగు దృశ్యాలు', 'త్రిభుజపు నాలుగో కోణం' కథలు, వీరే కాకుండా కొక్కుల పద్మావతి, పంజాల జగన్నాథం, నాగేంద్ర శర్మ, వేముల సత్యనారాయణ లాంటి మొదలైన కథకులు కులవృత్తుల సమస్యలను చిత్రికరిస్తూ రాయడం జరిగింది.

**దళితులు:**

భూస్వామ్య వ్యవస్థ బలంగా ఉన్న తెలంగాణలో దళితులు అణచివేయబడ్డారు. దళితులు, దళితేతరులు దళితుల అనుభవాలను పరిస్థితులను, జీవన స్థితిగతులను వరి?స్తూ కథలు రాసారు. బి.యస్. రాములు రాసిన 'దక్షయజ్ఞం', కాలువ మల్లయ్య రాసిన 'ఎంగిలిచేత్తో', గుండెడప్పు కనకయ్య రాసిన'మేమిట్లుండం',

జింబో రాసిన 'చెప్పులు', జూకంటి జగన్నాథం రాసిన 'కళేబరం', దామోదర రావు రాసిన 'గొర్లు', 'ఎట్టి", 'ఊరిబాయి', ఆడెపులక్ష్మీపతి రాసిన 'రాబందులు' కథలలో దళితుల సమస్యలను కళ్లకు కట్టినట్లు చిత్రీకరించినారు.

రాబందులు కథలో "డప్పు చప్పుడులో ఏదో తేడా కనిపించింది. మునుపటి శ్రావ్యతలేదు వాద్యమూకి అప్పుడు చూసాడు దాని తోలు మధ్యగా పగిలిపోయి ఉన్నది... పది గజాల దూరాన రంగ నిర్జీవంగా శరీరం తూట్లుగా కనిపిస్తున్నది. ఎర్రటిమాంసం అగుపడుతున్నది బయటికి. దాన్ని ఎవడో – కాదు మాదిగ ఒగ్గడు కత్తితో కోస్తున్నాడు. కొంచెం కొంచెంగా ఎద్దు కుళ్ళినట్టె కొద్దిగా దుర్వాసన వేస్తుంది." (లక్ష్మీపతి,ఆడెపు. 1997: 110) ఈ విధంగా దళితుల జీవన విధానాన్ని మరియు దళితుల స్థితిగతులను తెలిపాడు. ఈ వస్తువులే కాకుండా రాజకీయ ఆర్థిక సామాజిక నేపథంలో వచ్చిన కథలు చాలానే వచ్చాయి. తదుపరి పరిశోధనను మా పర్యవేక్షకులతో నిరంతరం చర్చిస్తూ, వారి సలహాలను, సూచనలను పాటిస్తూ ముందుకు కొనసాగిస్తాను.

**ఆధార గ్రంథాలు:**


1. అశోక్ కుమార్, పెద్దింటి. 2002. "ఊటబాయి". సిరిసిల్ల: నయనం ప్రచురణలు.
2. అశోక్ కుమార్, పెద్దింటి. 2004. "వలస బతుకులు". హైదరాబాద్: విశాల సాహిత్య అకాడమీ.
3. మధుసూధనరావు. త్రిపురనేని. 1997. 'సాహిత్యంలో వస్తు శిల్పాలు' హైదరాబాద్, పరస్పెక్టివ్ ప్రచురణలు.
4. రాములు, బి.యస్.1999.'ఆధునిక కథా సరిత్సాగరం (కరీంనగర్ జిల్లా కథలు మొదటి సంపుటి)', కరీంనగర్. విశాల సాహిత్య అకాడనీ ప్రచురణ
5. రాములు, బి.యస్.2003.'ఆధునిక కథా సరిత్సాగరం (కరీంనగర్ జిల్లా కథలు రెండవ సంపుటి)', కరీంనగర్. విశాల సాహిత్య అకాడనీ ప్రచురణ
6. రాములు, బి.యస్.2011.'ఆధునిక కథా సరిత్సాగరం (కరీంనగర్ జిల్లా కథలుమూడవ సంపుటి)', కరీంనగర్. విశాల సాహిత్య అకాడనీ ప్రచురణ
7. రాములు, బి.యస్.2013.'ఆధునిక కథా సరిత్సాగరం (కరీంనగర్ జిల్లా కథలునాల్గవ సంపుటి)', కరీంనగర్. విశాల సాహిత్య అకాడనీ ప్రచురణ.
8. లక్ష్మీకాంతం, పింగళి. 1986. 'సాహిత్య శిల్ప సమీక్ష' హైదరాబాద్, శ్రీని అఫ్‌సెట్ ప్రింటర్స్
9. లక్ష్మీపతి, ఆడెపు. 1997. "నాలుగు దృశ్యాలు". గోదావరిఖని: ఆదిత్య పబ్లికేషన్.
10. శ్రీధర్, వెల్దండి. (సంపా). 2015. 'తెలుగు కథ ప్రాంతీయ అస్తిత్వం' హైదరాబాద్. విజయలక్ష్మి గ్రాఫిక్స్.
11. కనకయ్య గుండెడప్పు, 1998, "మేమిట్లుండం", హైదరాబాద్, సాయి గ్రాఫిక్స్.
12. చంద్, పి, 2004, "జులుం", కరీంనగర్, తెలంగాణ రచయితల వేదిక.


ISBN : 978-93-83637-60-7
अंतर्राष्ट्रीय संगोष्ठी
हिन्दी तथा अन्य भारतीय भाषाओं पर
वैश्वीकरण का प्रभाव
विश्व मैत्री
9 - 10 दिसम्बर 2016
संपादक
डॉ. पी. के. जयलक्ष्मी

GANDRA MAHESH
THUNGUR

# विश्व-मैत्री

## अंतर्राष्ट्रीय संगोष्ठी विशेषांक

## हिन्दी तथा अन्य भारतीय भाषाओं पर वैश्वीकरण का प्रभाव

**9-10 दिसंबर 2016**


संरक्षक
सिस्टर. आलिस मेरी
डॉ. सिस्टर. बैजी पी.डी.

प्रधान संपादक
डॉ. पी. के. जयलक्ष्मी

परामर्शदाता-मंडल
डॉ. सिस्टर. एन.डी. वेरोनिका
आचार्य के. लीलावती
आचार्य एस.ए.एस.एन. बर्मा
आचार्य वी. सिम्मन्ना
आचार्य आर.एस. सर्राजु

संपादक-मंडल
डॉ. एस. कृष्ण बाबु
डी.ए. रमणी
सिस्टर. के.सी. मेरी
डॉ. एस. दीप्ति
सी.एच. निर्मला देवी



संत जोसफ़ महिला महाविद्यालय (स्वायत्त)
St. Joseph's College for Women (A)
Reaccredited by NAAC with A Grade
Visakhapatnam - 530 004 (A.P.), Ph. : 0891-2558346
e-mail :sjcwvizag@gmail.com, web : www.stjosephsvizag.com

Vishw Maitri - International Seminar Souvenir

Edited by : Dr. P.K. Jayalakshmi, HOD Hindi, SJC

ISBN : 978-93-83637-60-7

Publisher :
**Quality Books Publishers & Distributors**
15, Siddhartha Nagar, Gooba Garden,
Kalyanpur, Kanpur-208016 (U.P.)
**Mob : 09044344050**
**Email : qualitybooks.knp@gmail.com**

Printers :
**Friendship Graphics**
Visakhapatnam
0891-6643352

* इस विशेषांक में प्रकाशित लेखों में व्यक्त विचार एवं दृष्टिकोण संबंधित लेखकों के हैं। संपादक-मंडल का उनसे सहमत होना आवश्यक नहीं है।

40. "ప్రపంచీకరణకు నిలువుటద్దం "కోకాకోలా" - పెరుగుపల్లి బలరామ్ 89
41. ప్రపంచీకరణ నేపథ్యంలో చితికిపోయిన దూదేకుల ముస్లిం జీవితం - పి. నస్రూర్ భాషా 91
42. ప్రపంచీకరణ యుగం: తెలుగు భాష, సంస్కృతులు- విమర్శనాత్మక అధ్యయనం - చంద్రయ్య ఎస్. 93
43. అన్నవరం దేవేందర్ కవిత్వం ప్రపంచీకరణ దృక్పథం - కె. రమేశ్ 96
44. ప్రపంచీకరణ - రాయలసీమ కథాసాహిత్యం - సి. దుర్గ 99
45. ముదిగంటి సుజాతారెడ్డి కథా సాహిత్యం - ప్రపంచీకరణ ప్రభావం - కళ్యాణి జిల్లా 101
46. జాజుల గౌరి 'మన్నుబువ్వ' కథల సంపుటి-ప్రపంచీకరణ ప్రభావం - కంతం కృష్ణ 103
47. 'ఒక రోజు పది గాయాలు' ప్రపంచీకరణ వ్యతిరేకత దీర్ఘ కవిత - పరిశీలన - ఇమ్మిడి మహేందర్ 106
48. ప్రపంచీకరణ నేపథ్యంలో కరీంనగర్ జిల్లా కథా సాహిత్యం - గంద్ర మహేశ్ 109
49. ప్రపంచీకరణ - తెలుగు భాషా పరిరక్షణ - డా॥ లింగాల మంగమ్మ 111
50. తెలుగు కథా సాహిత్యం - ప్రపంచీకరణ ప్రభావం - డా॥ అల్లంశెట్టి నాగజ్యోతి 113
51. ప్రపంచీకరణ కవిత్వం - వృత్తుల స్థితిగతులు - వి. పవన్ కుమార్ రెడ్డి 115
52. గోపి కవిత్వం - ప్రపంచీకరణ ప్రభావం - బి.పావని 117
53. 'జూకంటి జగన్నాథం' కవిత్వం - ప్రపంచీకరణ ప్రభావ చిత్రణ - గరిగె రాజేశ్ 120
54. ప్రపంచీకరణ సందర్భం : పెద్దింటి అశోక్‌కుమార్ గారి "దాడి" నవల- పరిశీలన - తోడిందల ప్రసన్న కుమారి 123
55. 'తూర్పుగాలి' నవల - ప్రపంచీకరణ ప్రభావ చిత్రణ - రవి. కుర్మకోరె 125
56. "ప్రపంచీకరణ : బంజారా. నానీలు" - ధారవత్ సంతోష్ కుమార్ 127
57. "జానపద కుల వృత్తులపై ప్రపంచీకరణ ప్రభావం" - డా॥ యస్.బి.టి.యస్.దేవి, 129
58. "సుద్దముక్క" కవితాసంపుటి - ప్రపంచీకరణ ప్రభావం - కదారి శ్రీధర్ 131
59. ప్రపంచీకరణపై ఉద్యమగీతం ,- 'కరీముల్లా' కవిత్వం - అందుగులపాటి శ్రీనివాసరావు 133
60. 'జిగిరి' నవల : ప్రపంచీకరణ ప్రతిఫలనం - పిల్లి సురేష్ 135
61. ప్రపంచీకరణ భారతీయ భాషల భవిష్యత్తు - శెట్టిపల్లి తిరుపాలు 137
62. ప్రపంచీకరణ కవిత్వం - తెలుగు సాహిత్య ప్రతిఫలనం - డా॥ ఏటూరు జ్యోతి 140
63. మెదక్ జిల్లా ఆధునిక కవిత్వం- ప్రపంచీకరణ ప్రతిఫలనం - విట్టబోయిన వెంకటేష్ 143
64. చేనేతను చిదిమేసిన ' ప్రపంచీకరణ ' - నీలం వెంకటేశ్వర్లు 145
65. ప్రపంచీకరణ-వృత్తి పనివారి జీవిత చిత్రీకరణ - జూటూరు అరుణ 147
66. ప్రపంచీకరణకు లోనైన తెలుగు నాటక రంగం - విశ్లేషణ - డా॥ బోనాల మురళి 149
67. గోరేటి వెంకన్న పాటలు - ప్రపంచీకరణ ప్రతిఫలనం - కె. కృష్ణయ్య 151
68. ప్రపంచీకరణ దృక్పథంలో - తెలంగాణ పాట - పల్లి చిన్నారావు 153
69. ప్రపంచీకరణ : పల్లె కన్నీరు పెడుతుందో పాట - ఆర్. గోపాల్ 155
70. గ్లోబలైజేషన్ కథలు - ప్రపంచీకరణ ప్రభావం - రాఘవేందర్ 157
71. 'కథావార్షిక' సంకలనాల్లో - ప్రపంచీకరణ ప్రభావ చిత్రణ (కథావార్షిక-2003, 2005) - మల్లేశ్ మంత్రి 159
72. ప్రపంచీకరణ - భాషా, సామాజికాంశాలు - వేముల శరణ్య 161
73. కాలువ మల్లయ్య కథలు - ప్రపంచీకరణ నేపథ్యం - లోకిరెడ్డి ఉమాశిరీష 163
74. సూర్యదినపత్రిక కవిత్వం ప్రపంచీకరణ దృక్పథం (2011) - బి.వి.ఎస్. గౌతమ 165
75. ప్రపంచీకరణ నేపథ్యంలో కనుమరుగవుతున్న (తెలంగాణ) మాండలికపు సొగసులు - డా॥ అదువాల సుజాత 167
76. ప్రపంచీకరణ ఫలితంగా అంతరించి పోతున్న తెలుగు భాష - బత్తుల రవీందర్ గౌడ్ 169
77. ప్రపంచీకరణ ప్రారంభ దశలోని తెలుగు కథానిక ఇల్లే కదా స్వర్గసీమ! - నల్లమోతు. సునీత 170

# 48. ప్రపంచీకరణ నేపథ్యంలో కరీంనగర్ జిల్లా కథా సాహిత్యం

**గంద్ర మహేశ్**, పరిశోధక విద్యార్థి
హైదరాబాద్ విశ్వవిద్యాలయం

"గ్లోబలైజేషన్ అనే పదం ఆధునిక కాలవాచి. ఈ పదానికి గ్లోబలీకరణ, ప్రపంచీకరణ, భౌమీకరణ, భౌగోళీకరణ, విశ్వీకరణ అనే పర్యాయ పదాలున్నప్పటికీ ప్రపంచీకరణ పదమే వ్యవహారంలో స్థిరపడింది" (శరత్ జ్యోత్స్నారాణి, ఎస్ (సంపా). 2007: 1). 1960లో ప్రపంచ ఆర్థిక ప్రయోజనార్థం వెలువడిన భావమే ప్రపంచీకరణ. దీనిని ప్రపంచంలోని ప్రజలందరిని ఏకం చేయడానికి పుట్టుకొచ్చిన పద్ధతిగా పేర్కొంటారు. 1985లో రాజీవ్‌గాంధీ, శ్యాం పిట్రోడాలు ఆర్థిక వ్యవస్థలో ప్రైవేట్ రంగానికి ప్రాధాన్యతను తీసుకొచ్చారు. దీని ప్రభావం వలన 1991లో భారత ఆర్థిక వ్యవస్థ చాలా దిగజారింది. 1991 గల్ఫ్ యుద్ధం, ప్రపంచ ఆర్థికమాంద్యం ప్రభావం మొదలైన విషయాలు ప్రపంచీకరణకు మార్గం తీసాయి. ఆర్థిక విధానంలో కొన్ని మార్పులు చేసుకోవాల్సిన అవసరం ఏర్పడింది. ప్రపంచీకరణ వలన సమాజంలో లాభాలు, నష్టాలు రెండూ ఉన్నాయి. "మార్కెట్ మాయాజాలం ఒక్కుమ్మడిగా మనిషిని ఒక ఆటాడించసాగింది. వ్యక్తికి వస్తు వ్యామోహం ప్రబలింది. సంఘంలోని అన్ని రంగాల్లోనూ కార్పోరేట్ కల్చర్ విజృంభించింది. మానవ సంబంధాల్లో డబ్బు ప్రాధాన్యం, పాత్రా చోటు చేసుకున్నాయి. 'మానవ సంబంధాలన్నీ ఆర్థిక సంబంధాలే' అనే నానుడి జనం నాలుకలకెక్కింది" (కాత్యాయనీ విద్మహే, 2015: 148). చిరు వ్యాపారులు నష్టపోవడం, వృత్తులు మాయమవడం, మానవ సంబంధాలలో మార్పులు రావడం, గ్రామీణ ప్రజలకు చదువు అందని ద్రాక్షగా మారడం, సమాజంలో డబ్బుకు ప్రాధాన్యత పెరగడం ఇలాంటి ప్రపంచీకరణ మార్పులు కరీంనగర్ జిల్లా కథా సాహిత్యంలో చోటుచేసుకున్నాయి.

ప్రపంచీకరణ అన్ని రంగాలపై ప్రభావాన్ని చూపింది. ఆర్థిక, రాజకీయ, సామాజిక, సాంస్కృతిక రంగాలతో పాటు సాహిత్య రంగాన్ని కూడా ప్రభావితం చేసింది. అలా ప్రజల్లోకి చొరబడిన ప్రపంచీకరణను సాహిత్యకారులు సాహిత్యంలోకి తీసుకొచ్చారు. సాహిత్యం సమాజం రెండూ ఒకదానితో ఒకటి ముడిపడి ఉంటాయి కనుక సమాజంలోని ప్రపంచీకరణ ప్రభావం సాహిత్యంలో కూడా మనకు కనిపిస్తుంది. సాహిత్యంలో చోటుచేసుకున్న ప్రధాన ప్రక్రియ కథ. కథ ప్రభావవంతమైనది, ప్రయోజనవంతమైనది. కథకి వ్యక్తి జీవితానికి చాలా దగ్గరి సంబంధం ఉంటుంది. కథ ద్వారా సమాజంలో జరుగుతున్న వాస్తవికతను కథకులు వివరించే ప్రయత్నం చేసారు. అలా జీవన విధానాలను తమ కథల్లో ఇనుమడింపజేసిన కథకుల్లో కరీంనగర్ జిల్లా కథకులు ముందువరసలో నిలబడ్డారని చెప్పవచ్చు. జి.రాములు, గూడూరి సీతారాం, కాలువ మల్లయ్య, అల్లం రాజయ్య, ముదిగంటి సుజాతరెడ్డి, పెద్దింటి అశోక్ కుమార్, కె.వి. నరేందర్, బి.ఎస్.రాములు, తుమ్మేటి రఘోత్తంరెడ్డి, బెజ్జారపు వినోద్‌కుమార్ మొదలైన కథకులు కరీంనగర్ జిల్లాకు చెందిన ప్రముఖ కథకులు. వీరు ప్రపంచీకరణ నేపథ్యంలో రాసిన కథల్లోని సమాజాన్ని చిత్రించడమే ఈ పత్ర ఉద్దేశ్యం.

**చదువు:** ప్రపంచీకరణలో భాగంగా ప్రభుత్వాలు అనుసరించే విధానాల వలన విద్య వ్యాపార సరుకుగా మారింది. ఉన్నత సామాజిక లక్ష్యసాధన కొరకు విద్యను సామాన్య జనం దగ్గరకు తీసుకుపోవలసి ఉండగా దీనిపై ఖర్చు చేసే వ్యయాన్ని వృధాగా భావించి ప్రైవేటీకరణ చేయడం వలన విద్యార్జన ధనార్జనగా మారింది. విద్యార్థులు చదువుకోవాల్సిన చోట చదువును కొనగలిగిన పరిస్థితి ఏర్పడి సామాన్య జనాలకి చదువు అందని ద్రాక్షగా మారుతుంది. ఒక నిరుపేద తెలివైన విద్యార్థి ప్రభుత్వ కళాశాలలో చేరితే అందులో సరిగ్గా చదువు లేకపోవడం వలన, ప్రైవేట్ కోచింగ్ తీసుకొనే స్థోమత లేక చదువు మానేసి కూలి పనికి వెళ్ళిన సన్నివేశాన్ని బి.ఎస్ రాములు 'వేపచెట్టు' కథలో వివరించారు.

**కుల వృత్తులు:** ప్రపంచీకరణ నేపథ్యంలో నేడు అన్ని కులవృత్తులు ఛిద్రమైపోతున్నాయి. సంస్కృతీ వైభవ చిహ్నాలైన కమ్మరి, కుమ్మరి, చేనేత, చాకలి, కల్లుగీత లాంటి వృత్తులు వృత్తి కళాకారుల పనితనం చిన్నబోయింది. కనుమరుగౌతున్నాయి. వీరి బతుకుల్లోని బాధలను కొందరు కథకులు కథలను రాసారు. ప్రపంచీకరణ ప్రభావం వలన గ్రామాలలో ఒకరిపై ఒకరు ఆధారపడి జీవనం సాగించే పరిస్థితి పోయి యంత్రాలను నమ్ముకొని బతుకును వెళ్లదీసుకునే దౌర్భాగ్యం నేడు కలిగింది. గంగిరెద్దుల వాళ్ళు, సాధనసూరులు, పంబాలోళ్ల, బుడబుక్కలోళ,

వీధి బాగోతాలు, చిందు బాగోతాలు మొదలైన వృత్తి కళాకారులు అంతరించిపోయి ప్రసార మాధ్యమాలు (T.V, Computers, Mobiles etc.) పెరిగిపోయాయి. ప్లాస్టిక్ వాడకం బాగా పెరగడంతో కుమ్మర్ల నోటి దగ్గరి బుక్క లాక్కున్నాట్లయింది. గొర్రెలపై ఆధారపడే గొల్లలు ఎనభై కుటుంబాలు పదిహేనుకొచ్చాయి. చాపలమ్ముకునేవారు పనిలేకుండయ్యారు. కూల్‌డ్రింక్ రాకతో గౌండ్లవారి కల్లు అమ్మడం తగ్గి సగం వ ృత్తికి దూరమయ్యారనీ, ట్రాక్టర్లతో కమ్మరం, వడ్రంగి మొదలైన వృత్తులన్నీ ధ్వంసమవుతున్నాయి. ముందు నగరాలు, పట్టణాలకే పరిమితమైన ప్రపంచీకరణ భూతం పల్లెలకు విస్తరించి నేతన్నలు, రైతుల ఆత్మహత్యలు పెరిగిపోయాయి. ఈ కుల వృత్తుల పరిస్థితిని ఆధారం చేసుకొని మలయశ్రీ, పెద్దింటి అశోక్ కుమార్, కాలువ మల్లయ్య, 'కాగుబొత్త' కథలో "గెటవుట్ ఫ్రం హియర్...ముసలాడికి తెలివిలేదు నిన్ను నాపక్కనుంచాడు. మట్టివాసన భరించలేకున్నాను ఒళ్ళుకప్పుకోవడం కూడా తెలియదు. నీపేరేంటి..? చిన్నగా ఊపిరి పీల్చుకుంటూ అడిగింది గోద్రేజ్ ఫ్రిజ్" (అశోక్ కుమార్, పెద్దింటి. 2002: 138). ప్రపంచీకరణలో వచ్చిన ఫ్రిజ్ మట్టికుండను కించపరుస్తూ మాట్లాడటంలో కుమ్మర వృత్తి, కుండ ఉపయోగం తరువాతి తరం వారికి తెలియకుండా పోతుంది.

**వ్యవసాయం :** ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న సామ్రాజ్యవాద ప్రపంచీకరణలో బూతద్దం పెట్టి వెతికినా మంచి కనిపించడం లేదు. వ్యవసాయ ఆధారిత దేశాలను అన్ని రకాలుగా ప్రపంచీకరణ కబలించింది. బహుళజాతి కంపెనీలు తయారుచేసిన మందులను అమ్ముకోవడం కోసం ఇతర దేశాలు నష్టపోయినా పర్వాలేదు మాకు మాత్రం లాభాలు రావాలనే దురాలోచన ప్రపంచీకరణలో ఉంది. విత్తిన విత్తనాలు మొలకెత్తక మందు కొడితే పురుగుకు బదులు కాయ చచ్చిపోయి, రైతులు నష్టాల బారిన పడి ఆత్మహత్యలు చేసుకున్న దుస్థితిని మనం ప్రత్యక్షంగానే చుస్తున్నాం. పంటకు మేలు చేసే ఎన్నో రకాల కీటకాలు, పురుగులు ఈ రసాయనిక మందులు వాడటం వలన చనిపోయాయి. పంటను ప్రకృతి సహజంగా కాపాడుకునే అవకాశాన్ని రైతు కోల్పోయాడు. మన దేశంలో అమ్ముతున్న పురుగుల మందులన్నీ బహుళజాతి కంపెనీలవే. పంటలు వేస్తే కల్తీ అందులతో ఉపయోగంలేక, మద్దతు ధర రాక, చేసిన అప్పులు తీరక ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి వచ్చిందని రైతు ఆత్మహత్యకు దారి తీసిన కారణాన్ని బలంగా వ్యక్తీకరించారు. ఇదే విధంగా కాలువ మల్లయ్య 'నేలతల్లి' కథను, నేరేళ్ళ శ్రీనివాస్ గౌడ్ 'అన్నదాత చెరువు' కథలను రాసారు.

**వలస:** ఈ ప్రపంచీకరణ నేపథ్యంలో ఎన్నో కులవృత్తులు నశించి బ్రతకడానికి ఏమి ఇక్కడ పని దొరకక విదేశాలకు వలసవెళ్ళి అక్కడ తన బంధువులకి దూరంగా అక్కడ పడే కష్టాలను 'ఎడారి మంటలు' అనే కథలో కూలి కోసం విదేశాలకు వెళ్ళి అక్కడ వారు అనుభవిస్తున్న బాధలను, సమస్యలను గురించి వీటిలో రాయడం జరిగింది. పెద్దింటి అశోక్ కుమార్ రాసిన 'వలస బతుకులు' అనే కథా సంపుటంలో "బిడ్డా...ముత్తెమూ...నా ముత్తెమసుంటి కొడుకు నువ్వు. వత్తన్న వత్తన్న బిడ్డ లగ్గం పెట్టుకోండ్రి అంటివి బిడ్డ లగ్గం పెట్టుకున్నంక పత్రిక పంపుర్రి అత్తనంటివి. పుస్తెగట్టె యాల్లదాక ఎదురుచూస్తిమి. నువ్వు రాలేదని అందరి గుండెలు చెరువులయ్యె. నీ బిడ్డయితే ఏడుసుకుంట కూసుండె. ఇంటి ముంగట పుట్టెడుమంది ఉంటె నువ్వొక్కనివి కానరాని దేశంల ఉంటివి. ఎందుకురాలేదో అని మేమంత బాధపడవడ్తిమి" (అశోక్ కుమార్, పెద్దింటి. 2004: 26). ఇలా అక్కడ పడే కష్టాలను వివరించాడు.

**ముగింపు:** మానవ సంబంధాలకు విలువలను ఏర్పరచుకొని మనిషి తన మనుగడను సాగించిననాడు సమాజం అభివృద్ధి చెందినదని భావించాలి. ఇలా రకాలుగా ప్రపంచీకరణ సామాన్య జనాలని దెబ్బ తీస్తుంది. దీన్ని గమనించి జాగ్రత్తపడాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

**ఉపయుక్త గ్రంథసూచి:** 1. అశోక్ కుమార్, పెద్దింటి. 2002. "ఊటబాయి". సిరిసిల్ల: నయనం ప్రచురణలు. 2. అశోక్ కుమార్, పెద్దింటి. 2004. "వలస బతుకులు". హైదరాబాద్: విశాల సాహిత్య అకాడమీ. 3.కాత్యాయినీ విద్మహే. 2007. "తెలుగు కథానిక 1980-2010 పరిశీలన". హైదరాబాద్: రైతునేస్తం ప్రెస్. 4.జగన్నాథం, జూకంటి. 2004. "వైపని", సిరిసిల్లా: పత్తిపాక గ్రాఫిక్స్. 5. దేవేందర్, అన్నవరం. 2002. "మరోకోణం (సామాజిక వ్యాసాలు)", కరీంనగర్, సాహితి ప్రచురణ. 6.నరేందర్, కె.వి. 2007. "సిటీ". జగిత్యాల్: పల్లవి ప్రెస్. 7. మల్లయ్య, కాలువ. 2010. "నేలతల్లి" హైదరాబాద్: వేదగిరి కమ్యూనికేషన్స్. 8. శరత్ జ్యోత్స్నారాణి, ఎస్. (సంపా). 2007. "తెలుగు కథాసాహిత్యం ఆధునిక దృక్పథాలు". హైదరాబాద్: కర్షక్ ఆర్ట్ ప్రింటర్స్.

ज्ञान-विज्ञान विमुक्तये

# संत जोसफ महिला महाविद्यालय (स्वायत्त) St. Joseph's College for Women (A)

*(Reaccredited by NAAC with A Grade)*

विशाखपट्टणम Visakhapatnam - 530 004

## अंतर्राष्ट्रीय संगोष्ठी प्रमाण पत्र | International Seminar Certificate

प्रमाणित किया जाता है कि श्री/श्रीमती/डॉ.............................................................................

ने संत जोसफ महिला महाविद्यालय (स्वायत्त) विशाखपट्टणम तथा दक्षिण भारतीय राजभाषा संस्थान के संयुक्त तत्वावधान में दि. 09-10 दिसम्बर 2016 को आयोजित ''हिन्दी तथा अन्य भारतीय भाषाओं पर वैश्वीकरण का प्रभाव'' विषयक द्वि-दिवसीय यू.जी.सी. अंतर्राष्ट्रीय संगोष्ठी में सक्रिय भाग लिया / प्रपत्र वाचन किया / सत्र-संचालन किया / वक्ता के रूप में भाग लिया।

Certified that Mr. / Ms. / Dr. Gandra Mahesh

has Participated / Presented a Paper / Chaired the Session / was Resource Person in the Two-Day U.G.C. International Seminar **"The Impact of Globalization on Hindi and other Indian Languages"** jointly organised by the Department of Hindi, St. Joseph's College for Women (A) and Dakshin Bharateeya Rajbhasha Sansthan on 9th -10th December 2016.

Title of the Paper : Prapancheekarana Nepathyamlo Karim Nagar Zilla Katha Sahithyam

| | | |
|---|---|---|
| डॉ. एस. कृष्ण बाबु | डॉ. पी.के. जयलक्ष्मी | डॉ. सिस्टर. षैजी पी.डी. |
| **Co-Convener, International Seminar** | **Convener, International Seminar** | **Principal** |
| **Chairman, D.B. Rajbhasha Sansthan, Visakhapatnam** | **Reader and HoD, Hindi St. Joseph's College for Women (A), VSP** | **St. Joseph's College for Women (A), Visakhapatnam** |

# DEPARTMENT OF TELUGU, UNIVERSITY OF MADRAS

## INTERNATIONAL SEMINAR

## Certificate

This is to certify that ....GANDRA MAHESH.... has participated / presided a session / presented a paper on KARIMNAGAR ZILLA KATHA SAHITYAM - VASTHU, SHILPAM in the International Seminar on " RESEARCH: YESTERDAY, TODAY AND TOMORROW " organized by the Department of Telugu, University of Madras, Chennai-600 005 on 24-25 February 2016.

DEPARTMENT OF TELUGU ★ UNIVERSITY OF MADRAS ★ CHENNAI - 5.

Dr. M. SAMPATH KUMAR, M.A.,Ph.D.,D.Litt.
PROFESSOR & HEAD
DEPARTMENT OF TELUGU
UNIVERSITY OF MADRAS
MARINA CAMPUS, CHENNAI - 600 005.

(M.SAMPATH KUMAR)
Seminar Director